**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 1

## మిస్టరీ

***నీవు ఉదయం హత్యచేసి పారిపోయావే!? అక్కడ నుంచి ఫోన్ చేస్తున్నా!! షాక్‌తిన్న అనిల్‌కు అంత చలిలోనూ చమటలు పోసాయి. అవి తుడుచుకుంటూ నోరు పొడారిపోతూంటే అడిగాడు వణుకుతున్న గొంతుతో 'మీరు పోలీసులా?' అని***

అది నిశిరాత్రి! దరిదాపు ఒంటిగంట సమయం కావస్తోంది. బయట అమావస్య చీకటి మూలంగా చిమ్మచీకట్లు ఆవరించి ఉన్నాయి. కన్నుపొడుచుకున్నా కానరాని అంధకారం. సన్నగా వానతుంపర మొదలైంది. జోరుగా ఈదురుగాలులు వీస్తున్నాయి. ఆగి ఆగి ఉరుములు ఉరుముతున్నాయి. మధ్య మధ్య అంధకారాన్ని చీల్చేయాలనుకుంటోందో ఏమో మెఋపు ఒక్కసారి అలా తళుక్కుమని మెరసి మాయమౌతుంది. గుండెలదిరిపడేలా ప్రశాంతతను భంగం చేస్తూ పిడుగులొకటి! మరీ బెంబేలు పెట్టేస్తూ ఆకాశాన్నే కాదు, ప్రపంచాన్నే భయకంపితుల్ని చేసే శబ్దంతో విరుచుకు పడుతూ వున్నాయి. వర్షం జోరు ఎక్కువైంది. గాలి హుషారు పెరిగింది. ఇంటా బయటా చిక్కని చీకట్లు. బయట కుక్కల అరుపులు. ఏడుపులు.

భవనమంతా చీకటి ఆవరించినా అందరూ హాయిగా ప్రశాంతంగా నిద్రపోయారు. గదిలో వున్న ఒక్క అనిల్ తప్ప!

అనిల్కి నిద్రరావటం లేదు. అతని శరీరం అలసిపోయింది. కళ్ళు ఎరుపెక్కాయి. శరీరం చలికి కంపిస్తూ, భయంతో వణుకుతుంది.

ఆలోచనలు బుర్రని వేడెక్కించేస్తున్నాయి. మెదడును తినేస్తున్నాయి. ఉదయం జరిగిన సంఘటన యింకా తన కళ్ళముందు పదే పదే మెదులుతోంది. కళ్ళుమూసుకున్నా, తెరిచినా, అదే దృశ్యం సినిమా రీలులా కళ్ళముందు భయంకరంగా గిరగిరా తిరుగుతోంది. బయటకు రావాలంటేనే అతను భయపడుతున్నాడు. అలాగని కాస్సేపయినా ప్రశాంతంగా వుండలేకపోతున్నాడు. పోనీ ఆ సంఘటనను మర్చిపోగలుగుతున్నాడా? అదీ లేదు!

ఒకవేళ అలసిపోయి కునుకుపడుతున్నా ఉలికులికి పడుతున్నాడు. సరిగ్గా అదే సమయంలో ఫోన్ రింగయింది. అతను తియ్యనా వద్దా అని ఆలోచిస్తూన్న కొద్ది అది అలా రింగవుతూనే వుంది.

చివరికి రిసీవర్ అందుకున్నాడు. మెల్లగా నోరు పెగిల్చాడు. హలో అన్నాడు.

అవతలనుండి సమాధానం లేదు.

'హలో... ఎవరూ? మిమ్మల్నే... ఎవరూ... మాట్లాడరేం?' అడిగాడు అనిల్.

'హలో మిస్టర్ అనిల్...'

'ఎవరూ?'

'మేమెవరైతే నీకేం??'

'మరెందుకు ఇంత అర్ధరాత్రిపూట ఫోన్ చేసారు?'

'చెప్తాముదా విను!' కంగారెందుకు? వ్యాపారాలకూ, వ్యవహారాలకూ, సెటిల్‌మెంట్స్ అర్ధరాత్రిళ్ళే బాగుంటాయి.!'

'నాతో మీకేం వ్యవహారం?'

'చాలా వుందిరా!'

'ఇంతకీ మీరెవరు? ఎక్కడి నుంచి చేస్తున్నారు?'

'మేమెవరన్నదీ నీకనవసరమని ముందే చెప్పాముగా! ఇక ఎక్కడి నుండి అంటావా? .... హీ.... హీ.... హీ...'

'చెప్పి తగలడు'

'ఏందిబే తగలడు - గిగలడు అంటున్నావ్! మర్యాద.... మర్యాద....'

'సరే.... చెప్పు'

'గుండెను గట్టిగా పట్టుకొని విను'

'నీవు ఉదయం హత్యచేసి పారిపోయావే... అక్కడ నుండి ఫోన్ చేస్తున్నా...!'

షాక్ తిన్న అనిల్‌కి అంత చలిలోనూ చమటలు పోసాయి. అవి తుడుచుకుంటూ నోరు పొడారిపోతుంటూ వణుకుతున్న గొంతుతో అడిగాడు. 'మీరు పోలీసులా?' 'కాదు'

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 2

## మిస్టరీ

***'మా మానాన మేము పైసలు తీసుకొని గమ్మునపోతాము. చప్పుడు చెయ్యము. నీవు చేస్తుంటే హత్యని మేము కళ్ళారా చూసాము. అందుకనీ, కేసు మాఫ్ అయిపోవాలన్నా, రచ్చకెక్కాలన్న మేమే సాక్షులం. కాబట్టి మమ్మల్ని శాంతం చెయ్యి!'***

'నీవు ఉదయం హత్య చేసి పారిపోయావే... అక్కడ నుండి ఫోన్ చేస్తున్నా...!'

షాక్ తిన్న అనిల్‌కి అంత చలిలోనూ చమటలుపోసాయి. అవి తుడుచుకుంటూ నోరు పొడారిపోతుంటూ వణుకుతున్న గొంతుతో అడిగాడు. 'మీరు పోలీసులా?' అని

'కాదు'

'మరి?...'

'కళ్ళారా చూసినవాళ్ళం... అక్కడ, అదీ ఇక్కడ మీ ఇల్లూ చూసుకున్నాం... పోలీసులకు అప్పగించాలా వద్దా అనుకుని నీవు డిసైడ్ చెయ్యాలి!'

'అంటే'

'అంటే ఏముందిలే! మేమడిగిన పైసలు అడిగిన కాడికి తెచ్చిపడేసిపో...'

'అలా చెయ్యకపోతే?'

'ఏముందీ.. అర్జంటుగా అరస్టయిపోతావు!'

'చేస్తే'

'మామానాన మేము పైసలు తీసుకొని గమ్మున పోతాము. చప్పుడుచెయ్యము. నీవు చేస్తుంటే హత్యని మేము కళ్ళారా చూసాము. అందుకనీ, కేసు మాఫ్ అయిపోవాలన్న, రచ్చకెక్కాలన్న మేమే సాక్షులం. కాబట్టి మమ్మల్ని శాంతం చెయ్యి!'

'ఎలా?'

'గదేబే! పైసలిచ్చి...'

'ఎంత?' 'ఏభైవేలు...'

''ఏభైవేలా?''

'అవును'

'నేనివ్వను. ...' అయితే జైలుకుబోతవు? ఉరికంబం ఎక్కుతవ్!!

'అసలు నేను ఎక్కడా, ఏ హత్యా ఎవరికీ చేయలేదు.'

'అయితే బయకు రాబే?'

'ఎందుకూ నిరూపిస్తాం అంటారా?'

'ఆవుమల్ల!'

'అసలు మీరెవరూ? శనిగాళ్ళలా నన్ను తగులుకున్నారు?'

'ఇదిగో సెప్తున్నా మల్ల... శనిగళ్ళు గినిగాళ్ళు గిట్టఅంటేనా... నీ పాలి యములోళ్ళం అవుతాం...!' అంటూంటే అనిల్ ఫోన్ పెట్టేసాడు. మళ్ళీ ఫోన్ రింగవుతుంది. అలా మళ్ళీ మళ్ళీ రింగవుతుంటూంటే... ఈసారి విసుగ్గా ఎత్తి...

'ఎవరూ...?' అన్నాడు.

'మేమేరా... ఫోన్ పెట్టేస్తే సరాసరి ఇంటికే వచ్చి మీ డాడీతో మాట్లాడి సెటిల్‌మెంట్ చేసుకుంటాం, ఆ పైసలు తెస్తావా లేదా?'

'ఎక్కడికి తేవాలి? ఎప్పుడు తేవాలి?'

'మరో రెండు గంటలకి - అంటే మూడవుతుంది. అప్పుడు...' అంటూ గుసగుసగా అడ్రస్ చెప్పాడు. అవతలివ్యక్తి! ఎక్కడికి రావాలి? డబ్బు ఎలా తేవాలి. ఎక్కడ వుంచి వెళ్ళాలి, అన్ని వివరాలూ చెప్పాడు. అంతావిని అనీల్ ఫోన్ పెట్టేసాడు.

ఇపుడేం చెయ్యాలా? అని ఆలోచించసాగాడు అనిల్. అతనికి ఏం ఆలోచన రావటం లేదు. మెదడంతా మొద్దుబారి పోయింది. జరిగిన సంఘటనల కన్నా' ఈ విషయం ఇంట్లో తెలిస్తే ముఖ్యంగా నాన్నకు తెలిస్తే... పోలీసులూ, కేసులూ కోర్టు అంటూ... అమ్మో ఇంక నాన్న... ఏమయినా ఉందా... ఉంటుందా. పరువుపోయి.... యిలా ఆలోచించే మరింత భయం, పిరికితనం, వణుకు కంగారు వస్తున్నాయి.

మౌనంగా మంచం మీద నుండి లేచి గదిలో అంటూ ఇటూ పచార్లు చేస్తూ ఆలోచించసాగాడు. ‘ఈ గొడవ - రహస్యం ఇక్కడితో ముగియాలంటే ఆ వెధవలెవరో వాళ్ళకి డబ్బిచ్చి తేగలగాలి. లేదా గుట్టు రట్టవుతుంది. అలా చేస్తే వీళ్ళ పీడ వదిలేటట్లు లేదు.’

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 3

## మిస్టరీ

***మీ నాన్నగారు కరెంటుపోయినప్పుడు వానవస్తున్నప్పుడే క్యాంపు నుంచి వచ్చారు. రాగానే నీ గురించి అడిగారు. నిద్దరపోయావని చెప్పారు. కానీ, నీవు ఆ గదిలో పచార్లు చేస్తూ ఏదో దీర్ఘాలోచనలో ఉన్నావని, ఇదిగో మమ్మల్ని ఇలా లేపి తీసుకువచ్చి చూపించారు.***

అలా చేస్తే గాని వీళ్ళ పీడ వదిలేటట్లు లేదు.. అది సరే, చేస్తే బాగానే వుంటుంది. కానీ డబ్బెక్కడిది? అంత డబ్బు తనకెక్కడిది? ఎవరిస్తారు? ఎవరి సహాయం కోరాలి... పోనీ నాన్నని అడిగితే! అమ్మో, నాన్న అంత మొత్తం ఇస్తాడా! పోనీ బామాయ్‌ని... ఆఁ బాబాయ్ అసలే ఇవ్వడు సరికదా, సవాలక్ష యక్ష ప్రశ్నలతో చంపుకు తింటాడు! మరెలాగ? ఏంచేయాలి? ఈ సమస్య తీరేదెలా?' అనుకుంటూ కాలుగాలిన పిల్లిలా, అంత చలిలోనూ ఉక్కపోస్తోంటే, అదీ ఏ.సి. ఉన్నాకూడా చమటలు పోస్తూంటే తుడుచుకుంటూనే గదిలో పచార్లు చేస్తున్నాడు అనీల్. అతని టెన్షన్ అటువంటిది మరి. ఎవరికీ చెప్పుకోలేడు - ఎవరినీ ఏడీ అడగలేడు. ఆఖరికి ఫ్రెండ్స్‌ని కూడా కలవలేని ఇరుకుల్లో చిక్కుకున్నాడు. అనుక్షణం ఏ పోలీసులు వచ్చి తలుపులు బాదుతారో అనే భయపడిపోతున్నాడు. ఇంకానయం, సమయానికి తండ్రిలేడు ఊళ్ళో అనుకున్నాడు మనసులో ఆనందిస్తూ...' అనవసరంగా రాంగ్ ట్రాక్‌లోకి వెళ్ళాను. ముళ్ళకంప నెత్తిన వేసుకున్నాను. దానికి తోడు చూసిన సాక్షులు ఈ బెదిరింపులు ఓ మైగాడ్...' అంటూ తలపట్టుకున్నాడు.

ఆలోచనకు అంతరాయం కలిగిస్తూ తలుపులు మీద ఎవరో ధనధన బాదుతున్నారు! అంతే! అనీల్ పై ప్రాణాలు పైకే పోయినట్లయ్యాయి. 'పోలీసులా!' అని అనుకుంటూనే తలుపులు తెరవనా వద్దా? కిటికీలోంచి దూకి పారిపోనా? అని ఆలోచిస్తున్నంతలోనే, మరింత హెచ్చుగా అవతలి నుంచి బాదుతున్న చప్పుడు మరింత హెచ్చింది. తప్పనిసరిగా అనీల్ తలుపులు తెరిచాడు.

అంతే! ఎదురుగా ఉన్న వ్యక్తులను చూసి షాక్ తిన్నాడు. నోరు అలా తెరుచుకుపోయింది. భయంతో!! నోట మాట రావడం లేదు...!

'నాన్నా... మీరా?' నోరు పెగలటంలేదు కంగారులో.

'ఆఁ నేనే! ఎఁ అలా కంగారుపడుతున్నావు?' అసలే ఆయన గొంతు కర్కసంగా ఉంటుంది. దానికి తోడు అనీల్ ఉన్న టెన్షన్‌లో ఆయన గొంత మరింత కర్కసంగా వినిపించింది.

'ఏం లేదు... ఏంలేదు...' తమాయించుకుంటూ అన్నాడు.

'ఇంత రాత్రిదాకా ఇంకా నిద్రపోకుండా ఏం చేస్తున్నావు?'

'నేను నిద్దురపోతున్నాను... కానీ, తలుపుబాదిన చప్పుడయితే లేచ్చి వచ్చాను....'

'అబద్ధాలు కూడా బాగా వంటపట్టాయన్నమాట...'

'లేదు నాన్నా.... నేను నిజమే చెప్తున్నా....' అంటూంటే పిన్ని కలగజేసుకుంటూ.

'మీ నాన్నగారు కరెంటుపోయినప్పుడు, వానవస్తున్నప్పుడే క్యాంపు నుంచి వచ్చారు. రాగానే నీ గురించి అడిగారు. నిద్దరపోయావని చెప్పారు. కానీ, నీవు ఆ గదిలో పచార్లు చేస్తూ ఏదో దీర్ఘాలోచనలో ఉన్నావని, ఇదిగో మమ్మల్నీ ఇలా లేపి తీసుకువచ్చి చూపించారు. చేలా సేపటినుంచే నీ సంగతి గమనిస్తున్నాం... ఏం జరిగింది బాబూ?' పిన్ని లాలనగా అడిగింది.

'ఏం లేదు పిన్నీ... నిద్దరపట్టలేదు అంతే!'

'ఏఁ ఎందుకు?' అడిగాడు తండ్రి గదమాయింపుగా.

'అబ్బ... ఊరుకో అన్నయ్య... వాడసలే ఎందుకో దేనికో భయపడ్తున్నట్లుగా కనిపిస్తున్నాడు. దానికితోడు నువ్వు మరింత భయపెడ్తే ఎలా?'

'దేనికి భయం? ఏం జరిగిందనీ... ఖూనీ ఏదయినా చేసి వచ్చాడా భయపడటానికి!'

ఆ మాటలకి అనీల్ ఖంగుతిన్నాడు.

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 4

## మిస్టరీ

***'నీ ప్రియురాలట... ఊహట... అమ్మయ్య బ్రతికించావ్.. ఇంకా ఆ బెదిరించిన వాళ్ళేమో అనుకున్నాను. అని మనసులోనే అనుకున్నా... మరుక్షణం తేరుకుని, ఖంగుతిని ప్రియురాలా? ప్రియులారిననీ నాన్నకు చెప్పేసిందా ఊహ..." ఎంత పని***

*చేసింది?' అసలు తను ఈసమయంలో ఎందుకు ఫోన్ చేయాలి? చేసినా ఫ్రెండునని చెప్పొచ్చుగా...*

'దేనికీ భయం? ఏంజరిగిందనీ .... ఖూనీ ఏదైనా చేసివచ్చాడా? భయపడడానికి!'

ఆ మాటలకు అనిల్ ఖంగుతిన్నాడు.

'ఎన్నడూ లేంది, నాన్న నోటి వెంట ఈ ఖూనీ అనేమాట వచ్చిందేమిటి? కొంపముంచీ...' అని అనుకుంటుండగానే

'నీ గురించీ, నీవు చేసే ఘనకార్యాల గురించీ, ఫోన్ వచ్చింది' తండ్రి మాటలు ఇంకా పూర్తవకుండానే అనిల్‌కి కాలికింది నేల కంపించినట్లయింది. భూకంపం వచ్చినట్లయింది. కళ్ళు తిరిగి తూలి పడబోయాడు.

పిన్నీ, బాబాయిలు పట్టుకున్నారు.

'ఏం జరిగిందిరా?' అన్నారు కంగారుగా.

'ఏం లేదు .... నిద్దర మత్తుగా వుంది అంతే!' జవాబిచ్చాడు. మళ్ళీతేరుకునే లోపల తండ్రి హెచ్చరించాడు.

'నీ గురించి ఫోన్ వచ్చింది'

'ఏమని?' 'నీకు తెలిదా'

'ఎలా తెలుస్తుంది? చెప్తేగా తెలిసేది'

'నిర్వాహాలు - వ్యవహారాలు' కూడా అఘోరిస్తున్నావన్నమాట బయట. చదువుకోరా ప్రబుద్ధుడా అని కాలేజీకి పంపిస్తుంటే-

'నేనా? ఏం చేసాను? ఎవరు చెప్పారు?'

'ఫోనులో...'

'ఎవరు?'

'నీకు ఫోన్ చేసినవాళ్ళే!'

'వాళ్ళా?'

'వాళ్ళుకాదు'

'మరి?'

'ఆమె...'

'ఆమె... ఆమెనా.... ఎవరామె?'

'నీ ప్రియురాలుట... ఊహట...' అమ్మయ్య బ్రతికించావ్. ఇంకా ఆ బెదిరించిన వాళ్ళేమో అనుకున్నాను. అని మనసులోనే అనుకున్నా. మరుక్షణం తేరుకుని ఖంగుతిని ప్రియురాలా? ప్రియురాలిననీ నాన్నకు చెప్పేసిందా ఊహ...' ఎంత పని చేసింది?' అసలు తను ఈ సమయంలో ఎందుకు ఫోన్ చేయాలి? చేసినా ఫ్రెండునని చెప్పొచ్చుగా. ప్రియురాలినంటూ ఎందుకు చెప్పాలి. ఫూల్.. అలా ఆలోచిస్తూండగా... తండ్రే మళ్ళీ

'నీ లవ్వర్ గురించి నాకు తెలిసిపోయిందని బాధపడుతున్నావా? లేక ఊహల్లో విహరించి తను గుర్తుకు రాగానే మైమరచి పోతున్నావా?... అందుకే అర్ధరాత్రయినా నిద్దరపోకుండా ఆమె గురించే ఆలోచిస్తూ ఆరోగ్యం పాడుచేసుకుంటున్నావా? అంటూ ఇంకా ఏదో తండ్రి అనబోతుంటే... మధ్యలో అందుకుని'

'నాన్నా! అటువంటిదేమీ లేదు... ఆ అమ్మాయొక ఫూల్ లాంటిది. కాకుంటే నీ దగ్గర ఆ వాగుడేమిటి? అదేమీ పట్టించుకోకు... ఇంతకీ ఎన్ని గంటలకు ఫోన్ వచ్చింది?'

'సుమారు పదిన్నరా. పదకొండు గంటల మధ్య...'

'పనిలేదా... సిగ్గులేదా... అర్ధరాత్రి ఫోన్‌చేయడానికి? నువ్వేం పట్టించుకోకు.'

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 5

## మిస్టరీ

***జరిగిన కథ:*** *అర్ధరాత్రి నిద్రపట్టక పచార్లు చేస్తున్న అనిల్‌కి ఓ ఫోన్‌కాల్ వస్తుంది. ఉదయం అతను చేసిన హత్యను తాము చూసామని, అడిగినంత డబ్బు ముట్టచెప్పకపోతే పోలీస్‌లకు పట్టిస్తామని వారు అనిల్‌ను బెదిరిస్తారు. ఇంతలో అనిల్ తండ్రివచ్చి అప్పటి వరకూ నిద్రపోనందుకు మందిస్తాడు.....*

*- ఇక చదవండి*

'నాన్నా! అటువంటిదేమీ లేదు... ఆ అమ్మాయొక ఫూల్ లాంటిది. కాకుంటే నీ దగ్గర ఆ వాగుడేమిటి? అదేమీ పట్టించుకోకు... ఇంతకీ ఎన్ని గంటలకు ఫోన్ చేసింది?'

'సుమారు పదిన్నరా - పదకొండు గంటల మధ్య.'

'పనిలేదా... సిగ్గులేదా... అర్ధరాత్రి ఫోన్‌చేయడానికి? నువ్వేం పట్టించుకోకు.'

'సరే, పడుకో.. యింక పచార్లు చెయ్యకు గదిలో... ఆరోగ్యం చెడుతుంది సరిగ్గా నిద్దరా, తిండీ, సరైన సమయానికి అందకుంటే శరీరానికి... తెలిసిందా?'

'బాబూ... కాస్త వేడిగా పాలుఏవైనా తాగిపడుకుంటావా' పిన్ని అడిగింది.

'వద్దు పిన్ని'

'పడుకో అనిల్... ఏదీ ఆలోచించకు... వెళ్ళి మేమూ పడుకుంటాము. చాలా పొద్దుపోయింది.' అక్కడ నుండి కదులుతూ అన్నాడు కామేశ్వరరావు.

'అలాగే బాబాయ్... నాన్నా గుడ్‌నైట్...' అంటూ యింక క్షణం ఆగకుండా వెళ్ళి పరుపుమీద వాలిపోయాడు అనిల్.

నర్సింహారావు తలుపు దగ్గరగా వేసి తనూ వెళ్ళి తన గదిలో నడుంవాల్చాడు.

గదిలో మంచం మీదకి వాలిన అనిల్‌కి అలసటా, నీరసం, మూలంగా కళ్ళు భారంగా అయి మూతలుపడ్డాయి. చిన్నగా కునుకు పట్టింది. అంతే! మరికాస్సేపట్లో మళ్ళీ ఫక్షను రింగవటం ఆరంభమైంది. దాని మోతకి అనిల్‌కి మెలకువ వచ్చింది. ఎదురుగా వున్న గడియారం వంక చూశాడు. దాదాపు నాలుగవ వచ్చింది. 'యింకేం, వాళ్ళే... నా ప్రాణానికి

యములాళ్ళలా బయలుదేరారు' అనుకుంటూ ఫోన్ కింద పెట్టేస్తే...? అని ఆలోచించి అమ్మో, ఆ రాక్షసులు ఇంటికి వచ్చినా వస్తారు. ఇంకేముంది అప్పుడు - అంతా నాన్న వాళ్ళకి తెలిసిపోతుంది. అప్పుడు తనపని గోవిందా' అని మళ్ళీ తనకితానే అనుకుని, రింగవుతున్న మొండి ఫోన్‌ని ఎత్తాడు.

'హలో...' మెల్లగా వణుకుతున్న కంఠంతో అన్నాడు.

'హలో, అంటూ పిల్లిలా యింకా అక్కడే వుండి పలుకుతున్నావ్ బే... ఏదీ, పైలు తీసుకుని మూడు గంటలకే ఈడకొచ్చి ఉంటానని చెప్పినవ్... ఎలావుంది ఒళ్ళు? పీసెస్ గిట్ల చెయ్యాల్నా ఏంది?' అంటూ అవతలి గొంతు రెచ్చిపోతూంటే అనిల్ మధ్యలో అందుకొని-

'అదికాదు... నా దగ్గర అంత పైసలు లేవు. పైగా నాన్నా వాళ్ళంతా నేనింకా పడుకోలేదని అడుగుతున్నారు వచ్చి.

'ఏందిరాః కథలు వినిపిస్తున్నావా? సైనమా కథలా టి.వీ. కథలా బే... మాకవన్నీ తెలువవు. ఇప్పటిప్పుడు మేమడిగిన పైసలుతో ఈడకురా... లేదా మేమే ఆడకు వస్తాం...'

'నాకు ఒక్కరోజు టైం ఇవ్వండి. ఇప్పుడెలాగా తెల్లారిపోతుంది. ఈ రోజు డబ్బు జాగ్రత్తచేసి రాత్రి పన్నెండు గంటలకల్లా మిమ్మల్ని కలిసి మీకిచ్చివెళ్తాను. ప్లీజ్... ఈ రోజుకి నన్ను ఒదిలివేయండి...'

'మాటమీద వుంటావా?' అవతలి గొంతు.

'ప్రామిస్...' అనిల్ వాగ్దానం.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 6

## మిస్టరీ

***జరిగిన కథ: అర్థరాత్రి నిద్రపట్టక పచార్లు చేస్తున్న అనిల్‌ని తండ్రివచ్చి అప్పటి వరకూ నిద్రపోనందుకు మందలిస్తాడు. బ్లాక్‌మెయిలర్ నుండి మళ్ళీ వచ్చిన ఫోన్‌తో అనిల్ కంగారుపడతారు. రేపురాత్రి వరకూ గడువు కోరతాడు.***

***- ఇక చదవండి***

'నాకు ఒక్కరోజు టైం ఇవ్వండి. ఇప్పుడెలాగా తెల్లారిపోతుంది. ఈ రోజు డబ్బు జాగ్రత్తచేసి రాత్రి పన్నెండు గంటలకల్లా మిమ్మల్ని కలిసి మీకిచ్చివెళ్తాను. ప్లీజ్... ఈ రోజుకి నన్ను ఒదిలివేయండి...'

'మాటమీద వుంటావాః' అవతలి గొంతు

'ప్రామిస్...' అనిల్ వాగ్దానం.

'ఒకే... ఈ విషయం పోలీసులకి గానీ, ఇంట్లో మీ పెద్దలకుగానీ తెలిస్తే అనుభవించేది నువ్వే.. నువ్వు 'ఆడ ఆడిని డిక్కీలో తొంగోబెడితే... మేము 'ఈడ' నిన్ను డిక్కీలో తొంగోబెడతాం... ఖబడ్దార్ బేటా.

'పదే పదే బెదిరింపు - హెచ్చెరికలు చేసి మరీ అవతలి నుంచి ఫోన్ పెట్టేసారు వాళ్ళు'

'అమ్మయ్య ఈ పూటకి బయించిపోయాను' అని కొద్దిగా రిలాక్స్వయ్యాడు అనిల్. తిరిగి మరికాసేపటికి నిద్రలోకి జారుకున్నాడు అలసటగా వుండడం వలన.

* * *

'బాబూ అనిల్... అనీల్.. బాగా పొద్దెక్కింది యింక లేవరా...' అనిల్పిన్ని వాణి వచ్చి లేపబోయింది.

'యింకాస్సేపు పడుకోని పిన్నీ... ఇప్పుడు లేచీ ఏంచేయాలి కనుక... విసుక్కుంటూ అడిగాడు దుప్పటిలోంచే.

'ఏం... కాలేజీకి వెళ్ళవా?' ఆశ్చర్యంగా అడిగింది.

'నిన్నటితోనే కాలేజీ లాస్ట్డే!

'అంటే...'

'ఈరోజు నుండీ హాలిడేస్... అందుకే లాష్ట్డే కదా మళ్ళా అవకాశం దొరకదనేగా... నిన్న ఆ ప్లాన్ చేసి అమలుచేసింది... డబ్బుపోయినా సరే... పగచల్లారింది. వెదవది... పొగరణిగింది..' అంటూ ఇంకా ఏదేదో మత్తుగా నిద్రమత్తులో వాగుతుంటే, వాణి కంగారుపడి తట్టిలేపుతూ... 'ఏమయ్యింది అనీల్.. ఏం జరిగింది? ఎవరి పొగరణిగింది? ఎవరినేం చేసావ్ ఆవేశంలో? డబ్బు పోవడమేమిటి?' అంటూ కుదుపుతూ, ప్రశ్నలమీద ప్రశ్నల వర్షం కురిపిస్తూ లేపుతుంటే... అనిల్కి నిద్రమత్తు దెబ్బకు వదిలిపోయింది. తనను తాను తమాయించుకొని

'అబ్బ, మంచి నిద్ర... చక్కటి కల పాడుచేసావుకదా అంటూ వాస్తవాన్న కలగా మార్చి నిజంగా అన్న మాటలని పలవరింతలుగా నమ్మించి, పిన్నిబారి నుండి 'ముఖం కడుక్కొని వస్తా!' అంటూ బాత్ రూమ్ వైపుకు వెళ్ళిపోయాడు అనిల్.

తర్వాత ముఖం కడుక్కొని వచ్చి, రోజూలాగా డైనింగ్ టేబుల్ దగ్గరకు రాకుండా సరాసరి తన గదిలోకే వెళ్ళిపోయాడు. వాణి తనే కాఫీ తీసుకువచ్చింది మౌనంగా అందుకుని కాఫీ సిప్‌చేస్తున్నాడు అనిల్. వాణి అతన్ని అలాగే తదేకంగా చూస్తోంది.

'ఏమిటలా చూస్తున్నావు పిన్నీ?' కప్పు అందిస్తూ అన్నాడు అనిల్.

'ఆఁ ఏంలేదు... చిన్నప్పటి అనిల్‌కి, ఇప్పటి ఈ అనిల్‌కి వయసూ, శరీరం పెరిగిందేకానీ, మరే మార్పూ బుర్రలోనూ, బుద్ధిలోనూ, చేష్టలలోనూ ఏం మారలేదు సరికదా, ఇంకాస్త చిన్నపిల్లాడిలా అనిపిస్తుంటే వింతగా ఉంది.

'నువ్వేమంటున్నావో నాకేం అర్థం కావటం లేదు.

'ఏదైనా వెధవపని, కానిపని, అల్లరిపని, కోతిచేష్టలు ఇవి చేసినప్పుడే నువ్వు ఈ గదిలి వదిలిపెట్టవు....'

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీ సీరియల్ - 7

## మిస్టరీ

***జరిగిన కథ: బ్లాక్‌మెయిలర్ నుండి మళ్ళీ వచ్చిన ఫోన్‌తో అనిల్ కంగారుపడి రేపురాత్రి వరకూ గడువు కోరతాడు. తరువాత కలత నిద్రలో పిన్ని లేపుతూంటే... డబ్బు పోయినా పగచల్లారింది... మళ్ళీ అవకాశం దొరకదనే కదా ప్లాన్ అముచేసింది. అంటూ కలవరిస్తాడు.***

***- ఇక చదవండి***

'నువ్వేమంటున్నావో నాకేం అర్థం కావటం లేదు...'

'ఏదైనా వెధవపని, కానిపని, అల్లరిపని, కోతిచేష్టలు ఇవి చేసినప్పుడే నువ్వు ఈ గదిని వదిలిపెట్టవు. ఈ గదిలో అలా అతుక్కుపోతావు. లేదా హాయిగా ఏ బెరుకూలేకుండా గల గలా మాట్లాడుతూ కళకళలాడుతూ తిరుగుతుంటావు. మరి ఇపుడేం పాడుపని చేసుకువచ్చావా అని ఆలోచిస్తున్నాను. నీబుద్ధి తెలుసు గనుక ...' పిన్ని తన తలనరాస్తూ, నవ్వుతూంటే అంటూంటే అనిల్ చిరుకోపం నటిస్తూ.

'పో పిన్నీ, నీకు నామీద అన్నీ అనుమానాలే.. అయినా అల్లరిపనులూ కోతిపనులూ యింకా చేస్తూ కూర్చోవడానికి నేనేమయినా చంటిపిల్లాడినా? నీకు నామీద ఇలాంటి అనుమానాలుంటే, నాన్నకి ఎవరి అమ్మాయిలను ఏమంటున్నానో, ఏం చెప్తున్నానో, ఎవరితో మాట్లాడినా ప్రేమిస్తున్నావా, అంటూ ఆయన అనుమానాలు.... ఇంకా బాబాయికి డబ్బులంతా ఎక్కడ తగలెట్టేస్తున్నానో, ఎవరికి దానధర్మాలు చేసేస్తున్నానో అని అనుమానం! ఇలా అందరికీ తలోవిధంగా అనుమానించడానికీ, ఆక్షేపించడానికి, ఆంక్షలు విధించడానికీ నేనేమయినా ఇంకా చిన్నపిల్లాడినా, పాలుతాగే పసిపాపాయినా, స్కూలుకెళ్తున్న స్కూల్‌బాయ్‌నా...' అని అనిల్ నొచ్చుకుంటూ అన్నాడు.

'మా ముందు నువ్వు ఎంత ఎదిగినా, ఎంత చదివినా, ఎంత వయసు వచ్చినా చిన్నవాడివేకదా! పైగా అనుభవం లేని వయసు నీది... కాబట్టే పెద్దలుగా అనుభవం ఉంది గాబట్టే అదుపు ఆజ్ఞలు విధించడం, ఓ కంట కనిపెట్టుకుని వుండడం! అందునా కోట్లకు వారుసుడవీ, ఈ యింటికీ మా ముగ్గురికీ వున్నదీ మిగిలిందీ నవొక్కడివే నలుసువి కాబట్టి నీ క్షేమం కోసం అనుక్షణం మాకళ్ళు నిన్ను కాపలా కాస్తూనే వుంటాయి బాబూ! ఇందులో నీవు నొచ్చుకోవలసింధీ చిన్నతనంగా అనుకోవలసిందీ ఏమీ లేదు... పిల్లల గుణం పెద్దవాళ్ళకు తెలీదా? అందుకే అలా అన్నాను. సరే, త్వరగా సాన్నం చెయ్యి... టిఫిన్ తిందువుగాని... అని అంటూ ఆమె గదిలోంచి వెళ్ళబోతుంటే.

'పిన్నీ, ఆకలిగా వుంది. ముందు టిఫిన్ ఇక్కడికే పంపించు. కాస్సేపాగి స్నానం చేస్తాను. నాకు కాస్త నోట్సు రాసుకునే పనివుంది కూడా.... నన్నెవరూ ఈ రోజంతా డిస్టబ్ చేయకండి అనిల్ అన్నాడు. ఆమె ఏమీ మాట్లాడకుండా, ఏదో అర్ధమయిన దానిలా, ఒకసారి వెనక్కి తిరిగి చూసి చిరుమందహాసం చేసి మరీ వెళ్ళిపోయింది.

పిన్ని అటువెళ్ళగానే గట్టిగా హాయిగా ఒకసారి ఊపిరి పీల్చుకున్నాడు. అమ్మో! పిన్ని చాలా గడుసైంది. తెలివైంది. ఆవలిస్తే చాలు పేగులు లెక్కపెడుతుంది. జాగ్రత్తగా వుంటాలి. ఎంత తెలివైనదైనా పిరికితనం కలది. అందువల్లే ప్రాబ్లమ్! అంతే, ఏ సమస్య పసికట్టినా ఇంతకు అంతా చేసి భూతద్దంలో చూసుకుంటూ మరీ భయపడిపోతుంది. అందరినీ భయపెట్టేస్తుంది. ఇంట్లో అంతర్జాతీయ లెవెల్‌లో మీటింగులు జరిపించేస్తూంది. ఆమెతో అదేభయం బాబూ... ఇలా అనుకున్నాడు తనకు తానే అలర్ట్ చేసుకుంటూ.

తర్వాత పిన్ని టిఫిన్ తెచ్చి దగ్గరుండి కొసరి కొసరి వేస్తూ తినిపించింది వద్దనా వినకఉండా 'ఇంకొకటి ఇంకొకటి' అంటూ.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీ సీరియల్ - 8

## మిస్టరీ

***జరిగిన కథ: కలత నిద్రలో పిన్ని లేపుతూంటే.. డబ్బుపోయినా పగ చల్లారింది... మళ్ళీ అవకాశం దొరకదనే కదా ప్లాన్ అమలుచేసింది... అంటూ కలవరిస్తాడు. పిన్ని కంగారుపడుతుందని మళ్ళీ మాట మారుస్తాడు. గదిలోనే వుంటున్న అనిల్‌తో పిన్ని అనుమానం వ్యక్తం చేస్తుంది.***

***- ఇక చదవండి***

ఆమెతో అదేభయం బాబూ ఇలా అనుకున్నాడు తనకు తానే అలర్ట్ చేసుకుంటూ.

తర్వాత పిన్ని టిఫిన్ తెచ్చి దగ్గరుండి కొసరి కొసరి వేస్తూ తినిపించింది వద్దన్నా వినకుండా ‘ఇంకొకటి ఇంకొకటి’ అంటూ.

‘ఏమిటి వాణీ.. వాంని ఇంకా చిన్నపిల్లవాడిని చేసేస్తూ గారం చేస్తున్నావు. అందుకే వాడింకా అలా బడుద్ధాయిలా డల్‌గా తయారవుతున్నాడు’. అంటూ ఎప్పుడువచ్చాడో నర్సింహారావు అటుగా వచ్చి మరదలి మీద మండిపడి, ఆ తర్వాత ఓ సూట్‌కేస్ చిన్న సైజుది ఒకటి అందించి ఆమెకి ‘జాగ్రత్తమ్మా వాణీ.. అందులో లక్ష రూపాయలు క్యాష్ వుంది. రేపు బ్యాంకులో జమకట్టాలి. అన్నాడు. ‘అలాగే బావగారూ.. బీరువాతలో పెడతా’ వాణి ఇంకేం మాట్లాడకుండా సమాధానమిచ్చింది ఆ సూట్‌కేస్‌ని పక్కన పెట్టుకుంటూ.

నర్సింహారావు అనిల్‌వైపు అదోలా ఒకసారి చూసి, ఏరా నీకు కాలేజీ లేదా ఈరోజు? అడిగాడు.

‘హాలిడేస్ ప్రారంభ ఈ రోజు నుంచి’

‘అంటే, యింక ఊరుమీద బలాదూర్ తిరగడానికి బయలుదేరుతావా?’

‘....’ మౌనం

‘లేదు... హాలిడేస్ అవ్వగానే ఫస్ట్ సెమిస్టర్ ఎగ్జామ్స్ వున్నాయి. అందుకనీ చదువుకునేది, చాలా నోట్సులు రాసుకునేదీ, పనులున్నాయి....’ అనిల్ అంటూంటే

‘హీ... హీ.. హ్హీహ్హీ...’ నరసింహారావుకి నవ్వు వచ్చింది. అది చూసి వాణీకి చిరుకోపం వచ్చింది.

‘ఏమిటండీ బావగారూ, పాపం వాడిని చూసి అలాగ నవ్వుతున్నారు? ఇందులో నవ్వాల్సిందేముంది?’

‘ఏముందంటావేమిటమ్మా? అంత బుద్ధిమంతుడిగా వీడెప్పుడయ్యాడా అని ఆలోచిస్తే తలుచుకుంటే నవ్వు వచ్చింది. అంతే! తప్పా నీకూ నీ కొడుక్కీ?’ అంటూ ఆయన తిరుగు సమాధానాన్ని ఆశించకుండానే అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

అనిల్, వాణీ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. వాణి ఇక ఏం మాట్లాడకుండా అక్కడి నుండి కదిలింది. అనిల్ సణుక్కుంటూ ఉడుక్కుంటూ తల తిప్పుకున్నాడు.

* * *

గదిలో వున్న అనిల్, రాత్రి వచ్చిన ఫోన్ గురించి - నిన్న జరిగిన సంఘటన తర్వాత అక్కడేం జరిగిందీ అన్న వివరాల గురించీ ఆలోచనలో పడ్డాడు. బాగా ఆలోచించి ఫ్రెండ్స్ అందరికీ ఫోన్లలో ట్రై చేస్తూనే వున్నాడు. కానీ ఏ ఒక్కరూ లైనులో దొరకలేదు. అలా గంటలు గంటలు ఫోన్ నొక్కుతూనే వున్నాడు దాంతో అతనిలో టెన్షన్ మరింత పెరిగింది. ‘ఏం చెయ్యాలి?’ ఇప్పుడేం చేయాలి? వెధవలు అంతా తప్పించుకొని పారిపోయినట్లున్నారు.

ఈ నేరమంతా నా ఒక్కడిమీదే రుద్దేయాలని ప్లాన్‌చేసుకున్నారు కాబోలు... నిజానికి ఈ నేరం నాది కాదు. వాళ్ళదికూడా.. నన్ను ఇరుకున పడేసి, కనీసం ఫోన్ చేయడమో, మెసేజ్ ఇవ్వడమో, లాంటిది ఏదయినా చేయకుండా, తాము తప్పించుకొని పారిపోయినట్లున్నారు ఈ వెధవలు... ఇప్పుడెలాగ?’ ఇలా ఆలోచిస్తూనే గదిలో గంటలు గడిపేసాడు. ఆఖరికి రాత్రి అవడం, భోజనం నిద్రకి ఉపక్రమించడం కూడా జరిగిపోయింది. ఎవరికీ ఇంట్లో ఏ సందేహం రానీకుండా తనలోని టెన్షన్‌ని తానే అనుభవిస్తూ గడపడం అనిల్‌కి చాలా ఇబ్బందిగా అనిపించింది.

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీ సీరియల్ - 9

## మిస్టరీ

***జరిగిన కథ: అనిల్ కాలేజీలో సెలవలు అవగానే ఎగ్జామ్స్ వున్నాయని నోట్సు ప్రిపేరు చేసుకోవాల్సి వుందని ఆబద్ధమాడి పిన్నిని మభ్యపెడతాడు. అప్పుడే వచ్చిన తండ్రి నరసింహారావు అది విని వెటకారంగా నవ్వి, లక్ష రూపాయలున్న బ్రీఫ్‌కేస్‌ను మరదలికిచ్చి భద్రపరచమని వెళ్ళిపోతాడు.***

**- ఇక చదవండి**

నిజానికి ఈనేరం నాది కాదు. వాళ్ళదికూడా... నన్ను ఇరుకన పడేసి, కనీసం ఫోన్ చేయడమో, మెసేజ్ ఇవ్వడమో, లాంటిది ఏదయినా చేయకుండా, తాము తప్పించుకొని పారిపోయినట్లున్నారు ఈ వెధవలు... ఇప్పుడెలాగ? ఇలా ఆలోచిస్తూనే గదిలో గంటలు గడిపేసాడు. ఆఖరికి రాత్రి అవడం, భోజనం నిద్రకి ఉపక్రమించడం కూడా జరిగిపోయింది. ఎవరికీ ఇంట్లో ఏ సందేహం రానీకుండా తనలోని టెన్షన్‌ని తానే అనుభవిస్తూ గడపటం అనిల్‌కి చాలా ఇబ్బందిగా అనిపించింది. తనలోని టెన్షన్‌ని తానే అనుభవిస్తూ వడపటం అనిల్‌కి చాలా ఇబ్బందిగానే అనిపించింది. పక్కమీద పడుకొని అటూ ఇటూ పొర్లాడుతున్నాడు. అంతకుమించి ఏమీ చేయలేక... టైము పదకొండు అయినట్లుగా, గడియారం గంటలుకొట్టి, చెప్పకనే అడగకనే చెప్పుతున్నాయి. అనిల్ గుండె గంటలుతోపాటు స్పీడ్‌గా కొట్టుకోసాగింది.

'మరోగంట! మరోగంటలో ఆ బ్లాక్‌మెయిలర్స్ ఫోన్‌చేస్తారేమో!... తల్చుకుంటేనే అనిల్ కాళ్ళూచేతులూ గడగడ వణకసాగాయి... అప్పుడు వాళ్ళకి తనేం సమాధానం చెప్పాలి... ఎలా తప్పించుకోవాలి... లేదా వాళ్ళు అడిగినంత డబ్బు తెచ్చి వాళ్ళ నోళ్ళు మూయించి ఎలా బైట పడాలి? అదే ఆలోచన పదేపదే అతనిలో...

ఇంకా గంట ఎందుకుః ఈలోగా ఓసారి హెచ్చరిస్తే పోలా? అని అనుకున్నారో ఏమో ఆ బ్లాక్‌మెయిలర్స్ ఫోన్ చేసారు మళ్ళీ! ఫోన్ రింగవటంతోనే అనిల్‌కి ముచ్చెమటలు పొసాయి. ఎత్తనా? వద్దా? అని ఆలోచిస్తూనే రిసీవర్ అందుకుని 'హలో...' అన్నాడు.

'ఆఁ.. మేమే... వస్తున్నావుగా ఓ గంటలో మా దగ్గరకు? మేం చెప్పిన చోటుకు? కఠినంగా గంభీరంగా వుంది అవతలి గొంతు!

'.....' మౌనం ఇటువైపు.

'ఏంఁ... నిన్నే...? హైలెవెల్‌లో గొంతు

'...' మళ్ళీ ఇవతల మౌనం !! 'అరే! లాభం లేదు... మేమే సరాసరి అక్కడికి వచ్చి...'

'వద్దు... వద్దు.... నేనే వస్తా... !!'

'చూస్తాం... వస్తాననీ... మనీ తెస్తానని... రాకపోయినా, మనీ తేకపోయినా, చూడు బిడ్డా నీ పనీ.... మా ఢథాకా...'

'లేదు, వస్తాను...' అయితే ఒక చిన్నమాట...'

‘ఏమిటది?’

‘ఇక్కడితో నన్ను వదిలేస్తారుగా?’

‘వదిలేయకా? నీతో కాపురం చేస్తామా బే...!’

‘ఇంక మళ్ళీ మళ్ళీ నన్ను డబ్బు గురించి అడగకూడదు. ఆ విషయం గురించి పదేపదే ఎత్తుతూ నన్ను బెదిరించకూడదు... తెలిసిందా.’

‘సరే...’

‘ఇక్కడితో ఈ విషయం వదిలేయాలి. మర్చిపోవాలి మీరు. అక్కడేం జరగలేదు. మీరు అక్కడేం చూడలేదు సరేనా?

‘సరే అన్నాముగా... నువ్వురా ముందు మనీతో...’ వేరొకరు ఎవరో రిసీవర్ లాక్కుని అన్నారు కోపంగా.

అనిల్ ఫోన్ పెట్టేసి, ‘ముదు వీళ్ళ గొడవ వదిల్చేయాలి లేకఉండా ఈ టన్షన్ నేను భరించలేకుండా వున్నాను. అనుకున్నాడు మనసులో. దీర్ఘంగా ఆలోచించాడు. అతనికి ఐడియా వచ్చింది ఉదయం పిన్నికి రాన్న యిచ్చిన డబ్బు - సూట్‌కేస్ గుర్తుకు వచ్చాయి. అంతే! అతని ముఖ్యం ట్యూబ్‌లైట్‌లా వెలిగిపోయింది. మెల్లగా గది తలుపు తీసుకొని బయటకు వచ్చాడు. అందరూ ఎందరి గదుల్లో వాళ్ళు పడుకున్నట్లున్నాడు. అంతే నిశ్శబ్దంగా ఉంది. వాతావరణం.

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 10

## మిస్టరీ

***జరిగినకథ: అప్పుడే వచిస్చున తండ్రి నరసింహారావు లక్షరూపాయలున్న బ్రీఫ్‌కేస్‌ను మరలదికిచ్చి భద్రపరచమని వెళ్ళిపోతాడు. అనిల్ తన స్నేహితులకు ఫోన్లుచేసి ఎవరూ కలవక టెన్షన్‌లో వుంటాడు. మళ్ళీ వచ్చిన బ్లాక్‌మెయిలర్స్ దగ్గరనుండి వచ్చిన ఫోన్‌తో కంగారుపడుతుంటాడు.***

- ***ఇక చదవండి***

మనసులో దీర్ఘంగా ఆలోచించాడు. అతనికి ఐడియా వచ్చింది. ఉదయం పిన్నికి నాన్నయిచ్చిన డబ్బు. సూట్‌కేస్ గుర్తుకువచ్చాయి. అంతే! అతని ముఖం ట్యూబ్‌లైట్‌లా వెలిగిపోయింది. మెల్లగా గది తలుపు తీసుకొని బయటకు వచ్చాడు. అందరూ ఎవరి గదుల్లోవాళ్ళు పడుకున్నట్లున్నారు. అంతే నిశ్శబ్దంగా ఉంది వాతావరణం.

సహజంగా డబ్బు – నగలు – దస్తావేజులు – డాక్యుమెంట్స్ - ఇలాంటి విలువైనవి వుంచే బీరువాలు ఒక గదిలో నాలుగువున్నాయి. ఆ గదిలోకి ఎవరూ వెళ్ళరు. ఎవరూ అక్కడ పడుకోరు. ఆ గదిని పవిత్రంగా దేవాలయంలా లక్ష్మీనివాసంగా ఉంచుతారు. అందుకే అతనికి ఆ గదిలోకి వెళ్ళడం, బీరువా తెరవడం ఏమంత కష్టం అనిపించలేదు. పైగా ఏ బీరువా తాళాలు ఎక్కడ, ఎలా సీక్రెట్‌గా పెడతారో కూడా అతనికి బాగా తెలుసు! అందుకనే సులభంగా తెరచి డబ్బు ఇవతలకి తేగలిగాడు.

గదిలోకెళ్ళడం, బీరువా తీయడం సూట్‌కేస్ తెరవడం – డబ్బు తీసుకోవడం – ఇవతలకి రావడం వరకూ ఎవరూ చూడనేలేదు! కానీ... బైక్‌స్టార్ట్ చేసుకుంటూ వెళ్ళిన శబ్దానికి వాణి లేచింది. కిటికీలోంచి తొంగి చూసింది. అనిల్ వెళ్తూ కనిపించాడు. ఓ చిన్న జిప్‌బ్యాగ్ అతను తన మెడకు వేళ్ళాడదీసుకుని, నడ్డి వెనకగా వచ్చేట్లు తగిలించుకున్నాడు. బ్యాగ్‌సేవ్‌గా ఉండడం కోసం, అయితే అదేమీ ఆమె గమనించలేదు. కానీ, ఇంత అర్ధరాత్రిపూట ఈ అనిల్ ఎక్కడు వెళ్తున్నట్లు? ఒకవేళ బావగారుగాని, ఈయనగానీ చూస్తే... అమ్మో! ఇంకేమయినా వుందాః' అని మాత్రం అనుకుంది గుండెలు రాసుకుంటూ భయంభయంగా! అంతే ఆక్షణం నుండి ఆమెలో కంగారు, భయం, ఆందోళన ఆమెకు నిద్రపట్టనీయకుండా చేసాయి. 'ఏమిటీ పిల్లాడు? ఇలా తయారయ్యాడు? అసలేం చేస్తున్నడు? ఈ అర్ధరాత్రిళ్ళు ఇలా ఎందుకు బయటకు వెళ్ళాలి?... వెళ్తున్నాడు?.. ఇలా ఆలోచిస్తూ నడుంవాల్చుకుంది. అంతేకాని ఆమెకు నిద్రపట్టలేదు.

* * *

అనిల్ వాళ్ళెవరో చెప్పిన ప్రదేశానికి వచ్చాడు. నిర్మలంగా నిర్జీవంగా నిశ్శబ్దంగా ఉంది ఆ స్థలం. చుట్టూ గుబుర్లలాంటి చెట్లు పొదలు దట్టంగా వున్నాయి. అందులో వాళ్ళు ఎక్కడ దాక్కున్నారో కూడా కనిపించడం లేదు. మాటలు వినిపించడం లేదు. కనీసం ఎండుటాకులను తొక్కుతున్న చప్పుళ్ళు పాదాల శబ్దాలు అడుగుల సవ్వడులు అయినా వినిపించడం లేదు. పైగా అమావాస్య చీకటేమో కారుమబ్బుల్లా చిమ్మచీకట్లు అంతటా నిండి వున్నాయి. కానీ వాళ్ళు చెప్పినట్లుగా ఒక చెత్తకుండీ మాత్రం ఎండుటాకులతో నింపి వుండటం కనిపించింది. మెల్లగా అటూ ఇటూ చూసి వచ్చి తనచేతిలో వున్న జిప్‌బ్యాగ్‌ను ఆ చెత్తకుండీ లోపలిగా అమర్చి మళ్ళీ పైన ఆకులు కప్పి ఇవతలగా బలబాద్దాడు. వాళ్ళెవరైనా వస్తారేమో, తీసుకుంటారేమో, తను చూద్దామని ఆ వచ్చేది బెదిరిస్తున్నదీ ఎవరా అని!! కానీ, ఎవరూ ముందుకు రాలేదు సరికాదా.... వాళ్ళు ఫోన్‌లో చెప్పినట్లుగా విజిల్స్ వేసారు అది కూడా ఏ ఒకవైపు నుంచోకాదు! నాలుగు వైపులనుంచీ నలుగురూ ఒకేసారి ఒకేలెవల్‌గా వేసారు సింబల్ ఈలలు! అంటే ఈలలు వినిపించగానే ‘మేంచూసుకుంటాం! వెంటనే బైకెక్కి వెళ్ళిపో... లేదా అందరం వచ్చి తలలు బద్దలు కొట్టి చంపేస్తాం కూడా నిన్ను...’ అని ముందే ఫోన్‌లో అన్ని విషయాలు, సింబల్స్, హెచ్చరికలు ముందే వాళ్ళు చెయ్యబట్టే అనిల్ యింకా ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా బైక్ స్టార్ట్ చేసాడు.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 11

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్ అర్ధరాత్రి లేచి నెమ్మదిగా డబ్బున్న బ్రీఫ్‌కేస్‌ను తీసుకుని వెళ్ళిపోతాడు. అతడు వెళ్ళడం పిన్ని చూసి ఆందోళన పడుతుంది. నిర్మానుష్యంగా వున్న ప్రదేశంలో చెత్తకుండీలో డబ్బున్న బ్రీఫ్ నుంచి బయలుదేరుతాడు.***

***- ఇక చదవండి***

నాలుగు వైపులనుంచీ నలుగురూ ఒకేసారి ఒకేలెవల్‌గా వేసారు సింబల్ ఈలలు! అంటే ఈలలు వినిపించగానే ‘మేంచూసుకుంటాం! వెంటనే బైకెక్కి వెళ్ళిపో... లేదా అందరం వచ్చి తలలు బద్దలు కొట్టి చంపేస్తాం కూడా నిన్ను...’ అని ముందే ఫోన్‌లో అన్ని విషయాలు, సింబల్స్, హెచ్చరికలు ముందే వాళ్ళు చెయ్యబట్టే అనిల్ యింకా ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా బైక్ స్టార్ట్ చేసాడు. కొద్దిగా ముందుకు వెళ్ళి ఆశగా ఆదుర్దాగా వెనక్కి తిరిగిచూసాడు. వాళ్ళెవరయినా ఆశగా ముందుకు వచ్చారేమో తనుకోవటానికి - తను చూసి పసిగడదామని! కానీ, అలా ఏమీ జరగలేదు! ఒక్క కొక్కెం లాంటి దానికి తాడు కట్టమడి వుంది. అది చెత్తకుండీలోంచి బ్యాగ్‌ను తగుల్చుకొని పైకి వెళ్తోంది. అది ఏవైపుకు ఎటు, ఏ చెట్టు మీదకు, లేదా ఏ పొదచాటుకు వెళ్తుందా అని ఆత్రుతతో నిలబడి చూస్తుంటే - మళ్ళీ విజిల్స్ వినిపించాయి - హెచ్చరికగా ‘ఫో ... ఫోరా...! అంటున్నట్లుగా... అంతేకాదు! ఎండిపోయిన ఆకుల మీద పరుగు పరుగున వస్తున్నట్లుగా పాదాల చప్పుళ్ళు వినిపిస్తున్నాయి. అది విని, ‘అమ్మో! వాళ్ళు చాలా మంది - నేను ఒక్కడినే!... ఇక్కడ ఉండడం అంత మంచిదికాదేమో - అని ఆలోచించి బైక్ మళ్ళీ స్టార్ట్ చేసి స్పీడ్‌గా పోనిచ్చాడు. కొంతదూరం వచ్చేసరికి మోటార్‌బైక్ ఆగిపోయింది. ‘హతోస్మి త్వరగా ఇల్లు చేరుకోవాలి. లేదంటే పెందరాళే కనుక వాళ్ళు లేచేస్తే... తను మునిగి పోవాలి..’ అనుకుంటూ బైక్ ఎ,దుకు ఆగిపోయిందో చూసుకుంటూ రిపేర్ చేయడం మొదలుపెట్టాడు. నడిచి వెళ్ళాలన్నా యిల్లు చాలా దూరం! ఇది ఊరి పొలిమేర పొదలాయే! ఉదయం బండికనిపించకపోతే నాన్న అడిగే యక్షప్రశ్నలకు తాను జవాబు చెప్పుకోలేడు. బాబాయి... ఇక పిన్ని.. తిట్లు.. బాబాయి శాపనార్థాలు, పనివాళ్ళ జాలిచూపులు... ఇవేం తను భరించలేడు. అలా అనుకునే ఆఖరికి ఓ రెండు మూడు గంటల సేపు వచ్చీరాని రిపేర్ చేసుకుని ఇంటికి బయలుదేరాడు అనిల్...

“ఏమిటో, నా రోజులు బాగోలేవు కాబోలు...!’ అనుకుంటూ తీరా ఇంటికి వచ్చేసరికి బయట వరండాలో సోఫాల్లో కూర్చొని ముగ్గురూ తన కోసం ఎదురుచూస్తూ కనిపించేసరికి అనిల్‌కి పైప్రాణాలు పైనే పోయినట్లయ్యాయి.

* * *

మెల్లగా తలదించుకుని బైకు ఓ పక్కగా ఆపి, లోపలికి నడవబోయాడు.

‘ఆగు! ఎక్కడికి వెళ్ళావో మీ పిన్ని చెప్పింది. ఇప్పుడెలావుంది నీ స్నేహితుడికి?’ నర్సింహారావు అడిగాడు.

అనిల్‌కి ఏమీ అర్థం కాలేదు. అసలే టెన్షన్‌లో అయోమయంలో వున్నాడు. దానికి తోడు వీళ్ళు మేల్కొని ఉండడం, ఎదురుగా కాచుకొని కూర్చోవడం - పైగా పిన్ని చెప్పింది ఎక్కడి కెళ్ళావో మీ స్నేహితుడికి ఎలా వుంది అని అడగటం ఇదంతా అనిల్‌కి అర్థం అవక పిన్నివైపు జాలిగా అభ్యర్థనగా చూసాడు. అది అర్థంచేసుకుని వాణి అనిల్‌కు సైగచేస్తూ.. ‘అదే బాబూ మీ స్నేహితుడికి ఏదో యాక్సిడెంటు అయిందని నిన్ను అర్జంటుగా సహాయంగా వుండడానికి రమ్మనమని రాత్రి నీకు ఫోన్ వచ్చింది కదా! నీవు వెళ్తూ వెళ్తూ నాకు చెప్పి వెళ్ళావుగదా... వచ్చేసరికి ఒకవేళ ఆలస్యమయినా కంగారుపడవద్దు.. నాన్నవాళ్ళకు కూడా అడిగితే చెప్పు... అంటూ వెళ్ళావు కదా... అదే విషయం అడుగుతున్నారు! మీ స్నేహితుడికి ఎలా వుంది? అంటూ... అని వాణి సర్దేసింది.

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 12

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్ అర్ధరాత్రి లేచి నెమ్మదిగా డబ్బున్న బ్రీఫ్‌కేసును తీసుకుని వెళ్ళిపోతాడు. ఇంటికి వచ్చేసరికి తండ్రి, బాబాయి, పిన్ని వాకిట్లో కూర్చొని వుండడం చూసి నిర్ఘాంతపోతాడు. తండ్రి ప్రశ్నకు సమాధానం చెప్పలేపోతే పిన్ని మాటసాయం చేస్తుంది.***

***- ఇక చదవండి***

వచ్చేసరికి ఒకవేళ ఆలస్యమయినా కంగారుపడవద్దు.. నాన్నవాళ్ళకు కూడా అడిగితే చెప్పు... అంటూ వెళ్ళావు కదా... అదే విషయం అడుగుతున్నారు! మీ స్నేహితుడికి ఎలా వుంది? అంటూ... అని వాణి సర్దేసింది. దానికి అనిల్ లేని నవ్వు తెచ్చుకుంటూ 'ఓ అదా! బాగా టైర్డ్‌గా వున్నాను కదా. వినిపించుకోలేదు నాన్నగారు అడిగిందేమిటో... ' అని ఓ క్షణం ఆగి.. 'ఫర్వాలేదు నాన్నా! దెబ్బలు బాగానే తగిలినా, ప్రాణానికేం అపాయం లేదన్నారు డాక్టర్లు. ఇంకా నా ఫ్రెండ్సుని అక్కడ కాపలాగా వుంచి నేను అలసటగా నిద్రగా వుందని వచ్చేసా... ' అంటూ పూర్తిగా పిన్ని మాటను కూడా కవర్ చేస్తూ లోపలికి వెళ్ళిపోయాడు. ఇంక ఎవరో ఏదీ అడగనూ లేదు. ప్రశ్నలతో విసిగించనూలేదు. 'థాంక్‌గాడ్!... అయితేనే వెళ్తుంటే పిన్ని నన్ను చూసిందన్నమాట! ఇంకా నయం! డబ్బు తీస్తుంటే పిన్ని చూసింది కాదు. అయినా సమయానికి అతికినట్లుగా ఓ మాంచి అబద్ధం చెప్పేసి, కాపాడేసింది నన్ను. థాంక్స్ పిన్నీ. అనుకుంటూ గదిలోకెళ్ళి డ్రస్ మార్చుకున్నాడు. ఆ తర్వాత ఎందుకో కాస్త ప్రశాంతత - కొంత భారం దిగినట్లుగాను అనిపించి నిద్రకు ఉపక్రమించాడు. నిద్రపట్టినంతసేపు కాలేదు. అందులో ఓ కమ్మని కల! అది చెదిరిపోయేసరికి ఉలిక్కిపడి మెలకువ వచ్చేసింది. పక్కంతా తడుముకుని దిండును గట్టిగా కౌగిలించుకొని, కలను మళ్ళీ నెమరువేసుకున్నాడు. తన పక్కన ఊహ తెల్లని నైటీతో జుట్టు విరబోసుకుని చిరుమందహాంతో తన మీద - కిందకీ పైకీ దొర్లుతూ, తనని అక్కడా ... ఇక్కడా... గిలిగింతలు పెడుతూ పెదాలను ఏదేదో చేసేస్తూ తనని పూర్తిగా మైకంలోకి తీసుకెళ్ళి, ఆనక తను తిరగబడేసరికి చటుక్కున చెయ్యి వదిలి తప్పించుకున్నట్లు కమ్మని కల!!

క్షణంపాటు తను అది నిజమే ననుకున్నాడు. కళ్ళుతెరచి నిజం తెలుసుకొని అది నిజంకాదు. కల అని తెలుసుకుని తలగడనే ఊహగా భావించి తపిస్తున్నాడు ఆ మంచం మీద సుతిమెత్తని పరుపుమీద వంటరితనంతో. మరి కాస్సేటికి స్పృహలోకి వచ్చి 'ఊహతో

ఎంత తియ్యని అనుభవం కలలో అయినా అనుభవించాను! ఇదే నిజం అయితే! ఎప్పటికి ఈ కల కల్లకాకుండా నిజం అయి తన తమకం తీరుస్తుందో... ప్చ్... ఊహా... నా ఊహా... కనీసం నువ్వయినా నాకు ఫంక్షన్ చెయ్యరాదా? నాకెంతో ఆనందం, నాకెంతో ఊరట కలిగించినదాన వవుతావు!' ఇలా ఊహ ఊహలో తేలిపోతూ, నిద్రలోకి ఆటోమేటిగ్గా జారుకున్నాడు తొలి రేయిశోభనం పెళ్ళికొడుకులా అనిల్!!

నిద్రలేచి చూసేసరికి ఇంట్లో తండ్రీ చిన్నాన్నా లేరు. అమ్మయ్యా! బ్రతికిపోయాను...' అనుకుంటూ బ్రష్ చేసుకుని వంటింటి వైపుకు నడిచాడు అనిల్. వాణి అతన్ని చూసి నవ్వలేదు సరికదా, కోపంగా చూసింది. కాఫీకప్పు అందిస్తూ 'నిజం చెప్పు, రాత్రి ఎక్కడికి వెళ్ళావు? ఇంట్లో పెద్ద రభస జరగడం, నువ్వో ముద్దాయిలా నిలబడడం నాకిష్టంలేకే, నీవు వెళ్తుంటే చూసినదాన్ని, నిద్దరపట్టకా, వాళ్ళు లేస్తే అడిగితే ఏం చెప్పాలా అని ఆలోచించుకుని ఆ ప్లాన్‌వేసి చెప్పాను. నేననుకున్నట్లే వాళ్ళు లేవడం, అడగటం కూడా జరిగింది. అక్కడ వాళ్ళ దగ్గర బ్రతికిపోయానని నవ్వనుకున్నా నాకు మాత్రం నిజం తెలియాలి... చెప్పు... అంత రాత్రివేళ ఎక్కడికి వెళ్ళి వస్తున్నావ్?' సూటిగా చూస్తూ, గట్టిగా అడిగింది.

'సరిగ్గా నువ్వు చెప్పిందే జరిగింది పిన్నీ... వెళ్ళివచ్చా...'

'ఏంఁ నాకే కాకమ్మ కబుర్లు చెబుతున్నావా?'

'లేదు పిన్నీ... నిజంగా జరిగింది అదే...!'

'ఒరేయ్ ! అనిల్! నిన్ను నేను కనకున్నా మీ అమ్మ పోయినప్పటి నుండీ కన్నతల్లినై పెంచాను.

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 13

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్ ఇంటికి వచ్చేరికి తండ్రి, బాబాయి, పిన్ని వాకిట్లో కూర్చొని వుండడం చూసి నిర్ఘాంతపోతాడు. తండ్రి ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోతే పిన్ని మాట సాయం చేస్తుంది. కానీ ఆమె ఎంత వత్తిడి చేసినా నిజం చెప్పలేకపోతాడు.***

***- ఇక చదవండి***

‘సరిగ్గా నువ్వు చెప్పిందే జరిగింది పిన్నీ... వెళ్ళివచ్చా...’

‘ఏం నాకే కాకమ్మ కబుర్లు చెబుతున్నావా?’ ‘లేదు పిన్నీ... నిజంగా జరిగింది అదే...!’

‘ఒరేయ్ ! అనిల్! నిన్ను నేను కనకున్నా మీ అమ్మ పోయినప్పటి నుండీ కన్నతల్లినై పెంచాను. కన్న కొడుకు కంటే ఎక్కువగా గారంగా పెంచుకువచ్చాను. నీమీద ఈగ వాలకుండా నిందపడకుండా కాపాడుకుంటూ వచ్చా అటువంటిది నాకే అబద్ధం చెప్తావా? నిజం చెప్పు... నా మీద ఒట్టేసి మరీ నా కళ్ళలోకి చూసి మరీ నిజంచెప్పు. అప్పుడు నేను నమ్ముతా’ అంటూ బలవంతపెట్టింది వాణి అతని మీద అనుమానం భయం ఎక్కువయి.

అనిల్ తలదించుకున్నాడు - ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో, అసలు నిజం, జరిగిందీ, చెప్పాలా వద్దో తేల్చుకోలేక పోతున్నాడు.

పిన్ని అతడిని వత్తిడి చేసింది మళ్ళీ మళ్ళీ చెప్పమంటూ... కానీ అనిల్‌కి పిన్ని సంగతీ, ఆమెకున్న భయం పిరికితనాల గురించి అతనికి తెలుసుకాబట్టి చెప్పటం వేస్ట్ అనుకున్నాడు. అందుకే నన్నేం అడగొద్దు... సమయం అవకాశం వచ్చినప్పుడు చెప్తాను. ఏ మంచైనా, చెడైనా ఏ బాధలున్నా నేను నీకు కాక ఎవరికి చెప్తాను పిన్నీ? కానీ నన్నిపుడేం అడగవద్దు. బలవంతం చేయకు’ అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయాడు. వాణి చేసేది లేకా అలా చూస్తుండిపోయింది.

* * *

ఓ రెండు రోజులు ప్రశాంతంగా గడిచాయి. ఆరోజు రాత్రి మళ్ళీ ఓ అర్ధరాత్రి వేళ ఫోన్ రింగయింది. మళ్ళీ ‘ఈ దరిద్రుపుగొట్టు ఫోను ఏమిటి? ఎక్కడి నుంచీ?’ అని అనుకుంటూ నిద్ర డిస్ట్రబ్ అయినందుకు తిట్టుకుంటూ, గడియారం వంక చూసి ‘అబ్బ.. పన్నెండు టైము’ అని గొణుక్కుంటూ రిసీవర్ ఎత్తాడు.

‘ఎవరూ?’ అంటూ అడిగాడు.

‘యూసఫ్’...

‘అంటే’...

‘అంటేనా... నీయవ్వ నాకొడుకుని చంపిన హంతకుడిని నువ్వే కదట్రా... నీ దోస్తులు చెప్పారు’.

ఆ మాట వినగానే అనిల్ నెత్తిమీద పిడుగుపడినట్లయింది. టక్కునలేచి కూర్చున్నాడు. అయినా ధైర్యంగా ‘నేనా.. నీ కొడుకుని చంపానా?’ ఇంతకీ నీ కొడుకు ఎవరు?

ఎప్పుడు ఎక్కడ చచ్చాడు?’ అంటూ ఎదిరించి ప్రశ్నించాడు పిరికితనంగా వుంటే లాభంలేదనుకుంటూ.

‘ఏరా నాతోనే పెట్టుకుంటున్నావు? నీకు మూడిందా ఏం? నా కొడుకెవరో తెలీదా? ఆడు ఎప్పుడు ఎక్కడ చచ్చిండో తెలీదా నీయబ్బ!... మైఖేల్ నా కొడుకు... నువ్వు వాడిని కాలేజీ గ్రౌండ్స్‌లో దారుణంగా చంపి పారిపోయావు... నీ దోస్తులంతా సాక్ష్యం నీవే చంపినట్లుగా చెప్తున్నారులే..!

‘నేనా...?’

‘అవ్... నువ్వే!’

‘నేనుకాదు... వాళ్ళే చంపిపారిపోయారు...’

‘కాదుబిడ్డా... నీవే చంపినావని అందరికీ తెలుసు’

‘అయితే ఏమంటావ్? నేను కాదు మొర్రో అంటూంటే నీవే చంపావ్ నీవే చంపావ్ అంటూన్నావు చంపుతున్నావు..’

‘ఆవ్.. అదే పదిచేస్తా వచ్చి... హత్యకు హత్యే బదులు... ’ ఏమంటావ్?

‘వద్దు... నన్ను చంపొద్దు.... నన్ను చంపొద్దు...’

‘మరి?’

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 14

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్‌ని పిన్ని ఎంత ఒత్తిడి చేసినా నిజం చెప్పలేకపోతాడు. రెండురోజులైనాక మళ్ళీ అర్ధరాత్రి మృతుడితండ్రి ఫోన్‌చేసి పోలీసులకు పట్టిస్తాను అని బెదిరిస్తూంటాడు... తానే హత్యచేయలేదని వాదిస్తాడు అనిల్...***

***(ఇక చదవండి)***

'కాదుబిడ్డా... నీవే చంపినావని అందరికీ తెలుసు'

'అయితే ఏమంటావ్? నేను కాదు మొర్రో అంటూంటే నీవే చంపావ్ నీవే చంపావ్ అంటూన్నావు చంపుతున్నావు..'

'ఆవ్.. అదే పదిచేస్తా వచ్చి... హత్యకు హత్యే బదులు... ' ఏమంటావ్?

'వద్దు... నన్ను చంపొద్దు.... నన్ను చంపొద్దు...'

'మరి?'

'ఆ హత్య నేను చెయ్యలేదు. నాకేం తెలీదు. నాకేం తెలీదు. ఎందుకిలా అందరూ నన్ను ఫోన్లలో చంపుకు తింటున్నారు?'

'పోనీ పోలీసులకు పట్టిపించాలి.... ఆడ కేసు నమోదుచేసుకుని పరిఫికేషన్‌లో వున్నారు ఆ పోలీసోళ్ళు.'

ఈడ ఎలాగా నీవే హంతకుడవని మాకూ తెలిసింది. మరి పట్టిపించాల్నా?...

'వద్దు .... వద్దు'

'మరి నే సెప్పింది నే అడిగింది ఇస్తావా?'

'సరే...'

'ఓ యాభైవేలు పట్టుకుని గుట్టకాడికిరా.... ఆడ కింద పోచమ్మ గుడి వుంది. ఆడపెట్టి పైసలు నీవు వెనక్కి తిరిగి చూడకుండా మరీ పో... ఆగినా నన్ను చూడాలి, కనిపెట్టాలి అనుకున్నా, నీ పైసలు నాకు ముట్టకుండా పోతే పోనీయ్... నిన్ను మాత్రం సాచ్చంచెప్పి ఉరికంబం ఎక్కించేస్తా...'

'అలా చెయ్యను... పైసలు అక్కడ పెట్టి పారిపోతా వెనక్కి తొంగికూడా చూడను'

'శెబాష్... అయితే ఓ గంట గడువిస్తున్నా పైసలు తీసుకుని గుట్టకాడికొచ్చేయ్!!'

'నా దగ్గర అంత డబ్బులేదు!'

'పోనీలే పాపం, నువ్వు గిట్ట ఏంచెస్తవ్ పైసలు లేకుంటే... నేనే పోలీసులతో వస్తా... వుట్టిచేతులతో సేత్తే బాగుండదు నీకాడికి... అందునా అసలు విసయం తెలిసి దాచకూడదు. పోయిందెవరో కాదు కదా! నా కొడుకే! పోనీ కొడుకు పోయినా పైసలు సూచయినా బతుకుదాం నిన్న ఒగ్దేద్దాం అనుకున్నా... ఏప్ా... నా ఆలోచన బాగోలేదు బాబా... నేనే వస్తున్నా... నీకాడకు...'

'ఏయ్ జోసఫ్... వద్దు... నేనే వస్తా ఓ గంటలో... అక్కడే చావు...' కసిగా అన్నాడు అనిల్.

'ఆ( ...!' కోపంగా అరిచాడ.

'అదే అక్కడే వుండు అనబోయి అలా అనేసా...' అంటూ ఫోన్‌పెట్టేసాడు అనీల్. తనను తాను తిట్టుకుంటూ కొట్టుకున్నాడు. గిల్లుకున్నాడు. జట్టుపీక్కున్నాడు, పిచ్చెక్కినవాడిలా. 'ఊరంతా పొగలా గుప్పుమని పాకిపోతుందే ఈ విషయం! ఇలా ఎంతమందిని చల్లార్చాలి. చల్లార్చగలను. డబ్బులిస్తూ.... పూటకొకడు నాపాలిట యముడిలా పుట్టుకొస్తుంటే ఎలా? ఊరంతా పాకిన ఈ మంట మాయింటికీ పాకి, అంటుకోదుకదా ఖర్మకాలి. ఇంకలాభంలేదు. ఈ ఖర్మనేను చెయ్యకున్నా పాపం నా తలకి గుదిబండలా తగులుకుంది. ఆలస్యం చేస్తే ఆ ౹త్రాష్టుడు అన్నంత పనీచేస్తాడు. పోలీసులతో వచ్చేస్తాడు. అని అనుకుంటూ లేచి గడియారం వంక ఒకసారి చూసుకొని సరాసరి బీరువాల గదిలోకి వెళ్ళాడు. మరో పది నిమిషాల్లో ఆ సూట్‌కేసులో మిగిలి వున్న యాభైవేలూ పట్టుకొని బయలుదేరాడు. ఈసారి బైకును కొద్ద దూరం లాక్కెళ్ళిమరీ స్టార్ట్ చేశాడు. అది ఇంటి దగ్గరే అయితే సౌండ్ వస్తుందని.

(సశేషం)

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 15

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్‌కి ఓరోజు అర్ధరాత్రి మృతుడి తండ్రి ఫోన్‌చేసి పోలీసులకు పట్టిస్తాను అని బెదిరిస్తుంటాడు... తానే హత్యచేయలేదని వాదిస్తాడు కానీ అతడు ఇంటికి వచ్చి తండ్రి దగ్గర విషయాలు చెప్పి అల్లరిపెడతాడని భావించి అతని డిమాండ్‌ను ఒప్పుకుంటాడు అనిల్....***

**(ఇక చదవండి)**

ఈ ఖర్మనేను చెయ్యకున్నా పాపం నా తలకి గుదిబండలా తగులుకుంది. ఆలస్యం చేస్తే ఆ భ్రష్టుడు అన్నంత పనీచేస్తాడు. పోలీసులతో వచ్చేస్తాడు. అని అనుకుంటూ లేచి గడియారం వంక ఒకసారి చూసుకొని సరాసరి బీరువాల గదిలోకి వెళ్ళాడు. మరో పది నిమిషాల్లో ఆ సూట్‌కసులో మిగిలి వున్న యాభైవేలూ పట్టుకొని బయలుదేరాడు. ఈసారి బైకును కొద్ధ దూరం లాక్కెళ్ళిమరీ స్టార్ట్ చేశాడు. అది ఇంటి దగ్గరే అయితే సౌండ్ వస్తుందని...

* * *

బైకు ఎంత స్పీడుగా నడిపిస్తున్నాడో అతనికే తెలియదు. మరో అరగంటలో గుట్టని చేరాడు. అక్కడ వాడు చెప్పినట్లే పోచమ్మ గుడి వుంది. అంతా నిర్మానుష్యంగా జనసంచారం, పశుసంచారం, కూడా లేకుండా నిశ్శబ్దంగా గాలిజోరు తప్ప మరేదీ లేకుండా వుంది. పోచమ్మ గుడిని ఆనుకుని కరెంటు స్థంభము వుంది. ఆ వెలుగే చుట్టూ కనిపిస్తుంది కాంతిగా. 'ఫర్వాలేదు, ఈ దొంగ వెధవలు, సినిమావాళ్ళలా కొండలు, గుట్టలు, నిర్జన ప్రదేశాలు, ప్రశాంతత కోసం, ముసుగుపనులు కానిచ్చుకోవడం కోసం, బాగానే లొకేషన్స్ ఏరుకుంటున్నారు. మొన్నటికి మొక్క వెధవలు - పుట్టలు, చెట్లు, పొదలు చూసుకున్నారు. వీళ్ళు కొండలు, గుట్టలు, వారెవ్వా... అచ్చా లొకేషన్స్... వీళ్ళ జిమ్మడ... అంటూ కసిగా రోషంగా తిట్టుకుంటూ వచ్చి ఆ డబ్బు బ్యాగ్‌ను పోచమ్మగుడి ముందు ఉంచి - అటూ ఇటూ చూసాడు. ఎవరూ కనిపించలేదు. కనిపించడానికి అదేమయినా పగలా? కారు చీకటి! కటిక చీకటి!! ఇంకా నయం స్థంబం వెలుతురయినా వుంది... ఇలా ఆలోచిస్తూ అనిల్ యింకాస్సేపు అక్కడే కూర్చున్నాడు. 'చూద్దాం! ఎవరు వస్తారో దీన్ని తీసుకెళ్ళటానికి అనుకుంటూ ఎవరూ రాలేదు కానీ, కాస్సేపట్లో రాళ్ళవర్షం అతడిమీద జోరుదారుగా విసరబడింది. దెబ్బలు తగలకుండా ఎంత తప్పించుకున్నా తలకు మాత్రం ఒకరాయి కాస్త గట్టిగానే తగిలి రక్తం కావటం ఆరంభమైంది. రుమాలుతో కట్టుకట్టుకుని వచ్చింది వెధవేకాదు వెధవలు - అయి వుంటుంది. అందుకే తనింకా వెళ్ళలేదని ఎక్కడి నుంచి చూసి చస్తున్నారో రాళ్ళు విసిరారు దరిద్రులు... ఇప్పుడు ఈ దెబ్బవల్ల ఇంట్లో గాయంవల్ల ఇంట్లో దొరకిపోతాను. ఏం చెప్పాలి వాళ్ళకి సమాధానం? అని గొణుక్కుంటూ బైకు స్టార్టు చేసాడు. మరికాసేపటికి ఇల్లు చేరి, పిల్లిలా శబ్దం చేయకుండా గదిలోకి దూరాడు. అప్పుడే బాత్రూమ్‌కి వెళ్ళివస్తున్న తండ్రి అనిల్ గదిలోకి వెళ్తూండటం మాత్రమే చూడగలిగాడు. ఇది వరకూ వచ్చి 'ఏరా అనిల్... నిద్దరపోలేదా యింకా?' అంటూ అడిగాడు. 'నాన్న చూసేసాడా ఖర్మ, నేను బయటి నుండి రావటం.... అనుకుంటూ 'లేదు నాన్నా ఇప్పుడే ఇదిగో ఇప్పుడే మెలకువ వచ్చింది. అంటూ పడుకున్నవాడు కాస్తా అనవసరంగా తలఎత్తి చూస్తూ

సమాధానం  ఇచ్చేసరికి తలకి కట్టుకున్న కట్టుకాస్తా నర్సింహారావు చూడనే చూసాడు. కంగారుపడుతూ 'అదేమిటిరా, ఆ తలకి కట్టు?' ఏం జరిగింది? ఎలా జరిగింది? ఇంట్లోనే వున్నావుగా...' అంటూంటే, అమ్మయ్యా... అయితే నాన్న నేను బయటి నుంచి రావడం చూడలేదన్నమాట! థాంక్ గాడ్!! అని మనసులో సంతోషపడిపోయాడు.

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 16

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్‌కి ఓరోజు అర్ధరాత్రి మృతుడి తండ్రి ఫోన్‌చేసి పోలీసులకు పట్టిస్తాను అని బెదిరిస్తూంటాడు... తానే హత్యచేయలేదని వాదిస్తాడు. కానీ అతడు ఇంటికి వచ్చి తండ్రి దగ్గర విషయాలు చెప్పి అల్లరి పెడతాడని భావించి అతని డిమాండ్‌ను ఒప్పుకుంటాడు అనిల్...***

***(ఇక చదవండి)***

తలకి కట్టుకున్న కట్టుకాస్తా నర్సింహారావు చూడనే చూసాడు. కంగారుపడుతూ 'అదేమిటిరా, ఆ తలకి కట్టు?' ఏం జరిగింది? ఎలా జరిగింది? ఇంట్లోనే వున్నావుగా...' అంటూంటే, అమ్మయ్యా... అయితే నాన్న నేను బయటి నుంచి రావడం చూడలేదన్నమాట! థాంక్ గాడ్!! అని మనసులో సంతోషపడిపోయాడు.

'ఏం లేదునాన్నా పెరట్లో చెట్టు కొమ్మతగిలింది. కాస్త చల్లగాలికని ఆరు బయటకు వెళ్ళి తిరుగుతూ తిరుగుతూ జామచెట్టుకిందకి వెళ్ళాను. ఆ కొమ్మ కిందగా వుంటుంది కదా. తగిలీ కాస్త రక్తం వచ్చింది అంతే!!' అంటూ తల రాసుకుంటూ 'మీరెళ్ళి పడుకోండి. ఇదేం పెద్దదెబ్బకాదు... చిన్నగాయం అంతే! అన్నాడు మళ్ళీ. అయినా ఆయన ప్రాణం గిలగిలా కొట్టుకుంది. మనసు విలవిలా తన్నుకుంది. అందరినీ లేపేసి హంగామా చేసేసి, గట్టిగా తలకి మందేసి మరీ కట్టుకట్టించాడు. పిన్ని అనిల్‌ను మళ్ళీ అనుమానంగా చూసింది. 'మళ్ళీ బయటికి వెళ్ళి వచ్చావాః అన్నట్లు అనిల్ ఆ చూపుకి అర్థం తెలుసుకొని తల తిప్పుకున్నాడు పట్టించుకోనట్లు, అర్థంకానట్లు.

'అయినా, ఈ అర్ధరాత్రిళ్ళు తిరుగుళ్ళూ, పచార్లూ, మేలుకోడాలూ, నిద్దరమానడాలూ, ఏమిట్రా అనిల్? ఈ మధ్య నిన్ను నేనూ, పిన్ని, బాగా అబ్జర్వ్ చేస్తున్నాము. పగలు ఇల్లు కదలవు. రాత్రిళ్ళు పెత్తనాలు.... ఏం జరుగుతోంది. ఏం ఉద్ధరిస్తున్నావు? ఇదంతా చూస్తుంటే నిన్ను అనుమానించక తప్పటం లేదు.' అంటూ కామేశ్వరరావు అనిల్‌ను నిలదీశాడు. అనిల్ ఏమీ మాట్లాడకుండా తల దించుకున్నాడు. మనసులో మాత్రం 'అమ్మ దొంగల్లారా? నన్ను వాచ్ చేస్తూనే ఉన్నారన్నమాట... అయినా అర్ధరాత్రిళ్ళు మీరిద్దరూ మాత్రం మేల్కొని ఏం చేస్తున్నట్లు?' అని గొణుక్కుని, ఆ తర్వాత నాలిక్కరుచుకొని, ఓహో మీరిద్దరూ దంతపులు కదూ. అర్ధరాత్రిళ్ళయినానేం మేల్కొవాలి తప్పదుకదా మరి? అయినా రేపు నేనూ ఊహామాత్రం ఇలా మేల్కోక చస్తామా? ఏం అని ఊహగుర్తుకు రాగానే, మెలికలు

తిరుగుతూ పక్కన నవ్వేస్తూంటే అందరూ అతని వింతధోరణికి ఆశ్చర్యపోయారు. అంతేకాదు కంగారుగా ఒకరి ముఖాలు ఒకరు చూసు కున్నారు. వీడికేమయింది అసలు ఇలా వింతగా ప్రవర్తిస్తున్నాడు?' అనుకున్నారు ఎవరికి వారే మనసులో నర్సింహారావు మాత్రం అన్నాడు 'బాబాయి అడిగినదానికి సమాధానం చెప్పవేంరా? పైగా పిచ్చాడిలా దెయ్యం పట్టినవాడిలా దెయ్యం పట్టిన వాడిలా ఆ నవ్వేమిటి? నీలో నువ్వే.. అసలేం జరిగింది నీకు... వంట్లో బాగుంటోదా? అన్నాడు కోపంగా.

'ఐయామ్ ఆల్‌రైట్... నాకేం కాలేదు. ఫర్‌ఫెక్ట్‌గా ఉన్నాను. నన్ను విసిగించక వెళ్ళి పడుకోండి అందరూ నా ప్రతి కదలికా మీ అందరికీ అనుమానమే! ఈ డబ్బున్నవాళ్ళింట్లో పుట్టడం, అదే ఒకే ఒక వారసుడవటం అంతకన్నా ఇంకో నరకం వుండదు. ప్రతి విషయంలోనూ ప్రాణం పెట్టుకుంటూ.. చంపుకు తినేస్తుంటారు... ఛీ... విసుక్కుంటూ. అందరినీ కలిపి కోపంగా విసుక్కోవటం తిట్టడం మొదటిసారిగా, అనిల్ చేసే సరికి అందరి మనసులో సందేహం చెలరేగింది.

'వీడికేమయింది? మననే తిట్టే వరకూ వచ్చాడు. ఓ క్షణం తనలో తానే ముసిముసిగా నవ్వుకున్నాడు. మరుక్షణం కోపంగా విరుచుకుపడుతున్నాడు.'

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 17

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్‌కి ఓరోజు అర్థరాత్రి మృతుడి తండ్రి ఫోన్‌చేసి పోలీసులకు పట్టిస్తాను అని బెదిరిస్తుంటాడు... తానే హత్యచేయలేదని వాదిస్తాడు కానీ అతడు ఇంటికి వచ్చి తండ్రి దగ్గర విషయాలు చెప్పి అల్లరిపెడదామని భావించి అతని డిమాండ్‌ను ఒప్పుకుంటాడు అనిల్...***

***(ఇక చదవండి)***

'వీడికేమయింది? మననే తిట్టే వరకూ వచ్చాడు. ఓ క్షణం తనలో తానే ముసిముసిగా నవ్వుకున్నాడు. మరుక్షణం కోపంగా విరుచుకుపడుతున్నాడు.'

* * *

నిద్రలేస్తూనే వాకిట్లో ఏదో సందడిగా, హడావిడిగా, మాటలు విన్పిస్తూండడం వినీ అనిల్ వీధి వైపుకు వచ్చాడు. జామచెట్టు కొమ్మలు దగ్గరుండి మరీ కొట్టించేస్తూ వుండడం తండ్రి పురమాయింపులూ వినీ, చూసీ, చాలా బాధపడ్డాడు అనిల్. తనకు ఆ చెట్టువల్ల గాయం తగిలిందని కాబోలు, తండ్రి పనికట్టుకొని మరీ ఆ చెట్టుకొమ్మలన్నింటినీ తెగ నరికించేస్తున్నాడు. అరెరే తనెంత పాపం చేసాడు. ఆఖరికి చెట్టుమీద కూడా అబద్ధం చెప్పి అభాండం వేసి కొట్టించేయడానికి కారకుడయ్యాడు. పాపం జామ చెట్టు!ఏ' దానికేం తెలీదు... తను పట్టి అబద్ధాలకోరునని ... అందుకే కాబోలు తనకిన్నాళ్ళూ కావల్సినన్ని కాయలూ పళ్ళూ అందించింది. ఇలా అనుకుంటూండగానే అతని కళ్ళు చెమర్చాయి. దానికి కారణం లేకపోలేదు. ఆ చెట్టన్నా దానికాయాలన్నా, ఆ చెట్టు తియ్యనిపళ్ళన్నా తనకి చాలా యిష్టం. తనకి జామకాయలంటే చాలా యిష్టమని నాన్న ఈ చెట్టు నాటించారు. ఇంటి వెనకయితే ఎక్కినప్పుడు కనిపించననీ, ఇంటిముందరే నాటించారు. మొక్కగా నాటితే అది పెరిగీ పెద్దపై కాయలందించే సరికి తానూ పెద్దవాడైపోయాడు. ఇపుడా చెట్లెక్కే సరదాలే లేవు. పాపం పిన్ని! తనను అమ్మ పోయిన దగ్గరనుండీ అమ్మకంటే ఎక్కువగా ఆదరిస్తూ పెంచుకొచ్చింది. అలాంటి పిన్నినీ తను విసుక్కుంటున్నాడు. కసురుకుంటున్నాడు. ఏం చేయాలి? పరిస్థితి అలాంటిది. ఇలా తనలో తానే మధనపడిపోతూ కళ్ళు తుడుచుకుంటూ నెమ్మదిగా తండ్రి దగ్గరకు వచ్చాడు. నర్సింహారావు కొడుకుని ఆప్యాయంగా చూసాడు. నాన్నా! పొద్దున్నే ఇదేంపని?' అన్నాడు అనిల్.

‘నీకు గాయం చేసిందిగా... అందుకనీ దీనికి శిక్ష!’

‘మరి పళ్ళూకాయలూ తినిపించిందిగా!’

‘అందుకే వేళ్ళూ. కాండం వుండనిస్తున్నా!’

‘మీరిలా చేయడం ఏమీ బాగోలేదు... ఇది నాకోసం ఒకప్పుడు మీరే నాటించారు.

‘అవును... అది నీకే గాయం చేస్తే యింకెందుకు మనింట్లో? అందుకే నరికించేస్తున్నా. ఈ చెట్టేకాదు.. ఏది, ఎవరు, నీకు గాయం కానీ, హానికానీ, జరిపించినా, చూసి సహించి ఊరుకోను. ఖండఖండాలుగా నరికించేస్తాను. నామరూపాల్లేకుండా చేయించేస్తాను. ఏదయినా నీ తర్వాతే నాకు! ఆఁ అంటూ మీసం మెలివేసుకుంటూ కోపంగా మాట్లాడుతుంటే అనిల్ తలదించుకొని యింకేం మాట్లాడకుండా వెనక్కి వచ్చేసాడు. ఒక్కక్షణం తల్లడిల్లి పోయాడు. తనవల్ల ఎన్ని ఘోరాలు జరిగిపోతున్నాయి. తనెంత పాపం కూడబెట్టుకుంటున్నాడో కదా!

తండ్రి డాక్టరుని పిలిపించి తలకు తగిలిన గాయం గురించి - తన హెల్త్‌చెకప్ చేయించి చాలా హంగామా చేసేసాడు. అప్పటి నుండీ అలా డల్‌గా అనీజీగా ఫీలవుతో మంచానికి కరుచుకుపోయాడు ఆగదిలోనే.

ఓ నాలుగు రోజులు గడిచేసరికి కొద్దిగా గాయం తగ్గినట్లయింది. హాయిగా రిలాక్స్‌డుగా ఉన్నట్లనిపించింది. పైగా పటువంటి ఫోనుల బెడదా లేకుండా మనశ్శాంతిగా వుంది.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 18

## మిస్టరీ

***జరిగినకథ: నిర్మానుష్య ప్రదేశంలో క్యాష్‌బ్యాగ్‌నట్టదు వుంచి తిరిగి వచ్చేటప్పుడు ఆగుతాడు అనిల్. వెనుక నుండి పరిగెత్తి వస్తున్న చప్పుళ్ళు విని భయంతో బైక్ మీద వస్తూంటాడు. దారిలో బండి చెడిపోతుంది. ఎలాగో ఇంటికి చేరుతాడు వాకిట్లో పిన్ని, బాబాయి, తండ్రిని చూసి షాక్‌తింటాడు.***

***(ఇక చదవండి)***

ఓ నాలుగు రోజులు గడిచేసరికి కొద్దిగా గాయం తగ్గినట్లయింది. హాయిగా రిలాక్స్‌డ్‌గా ఉన్నట్లనిపించింది. పైగా పటువంటి ఫోనుల బెడదా లేకుండా మనశ్శాంతిగా వుంది. కాస్త తిండి తింటూ, కంటికి కాస్త నిద్రపోయి ప్రశాంతంగా వున్నాడు. అప్పుడప్పుడూ జరిగిన సంఘటన కళ్ళ ముందు ప్రత్యక్షమౌతూ తనను బాధిస్తూనో, భయపెడుతూనో వుంది. ఏమిటో, ఎందుకు అలా జరిగిపోయిందో తల్చుకుంటేనే ఒళ్ళు గగుర్పొడుస్తోంది. అలా అనుకుంటూ తలుచుకుంటూ బాధ పడకుండానూ, భయపడకుండానూ వుండ లేకపోతున్నాడు. ఇంట్లో ఒంటరితనం, అశాంతి, టెన్షన్‌నీ భరించలేకపోతున్నాడు. ఏది ఏమయితేనేం... కాస్త నయం ఇప్పుడు... ఏ ఫోనులూ, బెదిరింపులూ, రావడం లేదు అని అనుకుంటూ ఆనందంగా కళ్ళుమూసుకున్నాడు. ఓ గంట తర్వాత - సుమారు పదకొండున్నర గంటలకు మళ్ళీ ఫోన్ వచ్చింది. తియ్యనా? వద్దా? అని భయపడ్తూనే ఫోన్ అందుకున్నాడు. అవతలనుండి 'హలో' అంటూ ... ఓ కమ్మనికంఠం! తను కోరుకుంటున్న, కావాలనీ, రావాలనీ వేచిచూస్తున్న కంఠం!! తనదీ అనిపించుకున్న, తను ఎదురుచూస్తున్న తియ్యని కంఠం!!!

వినిపించగానే అనిల్ మనసులో ఆనందం అంతెత్తున నిలిచింది. ఎండిపోతున్న మావిచెట్టు మళ్ళీ లేక ఆకు తొడిగి పూత పూసినట్లయింది. వెయ్యి ఏనుగులబలం ఒక్కసారిగా వచ్చినట్లయింది. ఆనందంతో నోరు పెగలడం లేదు. పెదాల అదురుతూ బెదురుతూ వున్నాయి.

'హలో...' మళ్ళీ అవతరి కంఠం వినిపించేసరికి తను తేరుకుని 'హలో ఊహ్... నువ్వేనా.. ఇన్నాళ్ళకీ నీకు నేను గుర్తుకు వచ్చానా?' చిరుకోపం నటిస్తూ అడిగాడు.

'నీకు అదీ లేదుగా... ఆఖరికి చూసీ చూసీ నేనే ఇంక ఆగలేక ఫోన్‌చేశాను' అంది.

'అది సరే, ఎలా వున్నావు?' అడిగాడు ఆప్యాయంగా

'నీకోసం బెంగపడిపోతూ, ఇంట్లో కష్టడీలో మగ్గలేకా, బయటికి వచ్చి నిన్ను కలపలేకా, ఈ దిక్కుమాలిన హాలిడేస్ ఎందుకొచ్చాయినా భగవంతుడా అని అల్లాడుతూ వున్నాను. నిన్ను చూడకుండా వుండడం నావల్ల కావడం లేదు. చాలా భారంగా రోజులు గడుస్తున్నాయి. మరి నువ్వో?' అడిగింది ఊహ అనుక్షణం నువ్వే గుర్తుకు వస్తున్నావు. నీతలపులతో, నువ్వే నాపక్క ఉన్నావనుకుంటూ, సుతిమెత్తని నీ తనువే ఈ దిండులో చూసుకుంటూ, దానికే ముద్దులన్నీ ఇచ్చేస్తూ వున్నాను. నువ్వు ఎప్పటికి నాదానవయి నా విరహం, నా తాపం తీరుస్తావు ఊహా...?'

'ఏయ్ ఏమిటా పిచ్చిమాటలు?' అంత ఓర్చుకోలేనివాడివా? నీ విరహం. నీ తాపం కట్టిపెట్టు. దేనికయినా సమయం సందర్భం కలిసి రావాలి. అందాకా అంతే! అంటే ముందు మన చదువులు పూర్తికావాలి. ఆ తర్వాత పెద్దలకు చెప్పాలి. వాళ్ళని ఒప్పించాలి. మెప్పించాలి. ఆనక వాళ్ళ అంగీకారంతో అక్షింతలను.. అవతల నుండి కిలకిలా నవ్వు వినిపించింది.

'ఏయ్ ఊహా! అదిగో ఆ నువ్వే! ఆ నవ్వే నన్ను పిచ్చివాడ్ని చేస్తుంది. మగవాడికి మత్తెక్కిందంటే ఏం చేస్తాడో ఏం జరుగుతుందో తెలుసుగా...!'

'తెలుసులే! పెద్ద మగాడివి. ఏదో చేసేస్తావ్ట!!'

ఊహా... నన్ను రెచ్చకొట్టకు. కవ్వించకు. నేను గానీ వచ్చానంటే కిస్సులతో నిన్ను ఉక్కిరిబిక్కిరి చేసేస్తా! బుగ్గలన్నీ బూరెలు చేసేస్తా, పెదాలని పిప్పరమెంట్లలా చప్పరించేస్తా...'

'ఛీ... పో... యూ నాటీబాయ్!'

'హ్వ హ్వ హ్వ!!!' విరగబడే నవ్వుతో ధడేలుమని కిందపడ్డాక గానీ తెలివిలోకి రాలేదు అనిల్. కళ్ళు తెరచి చూసుకొని వళ్ళు దులుకొని లేచి ఒకసారి గదంతా కలయజూసాడు. ఎక్కడున్నఫోన్. అక్కడే భద్రంగా రిసీవర్‌తో ఉంది.

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 19

## మిస్టరీ

***జరిగినకథ: నిర్మానుష్య ప్రదేశంలో క్యాష్‌బ్యాగ్‌ను వుంచి తిరిగి వచ్చేటప్పుడు ఆగుతాడు అనిల్. వెనుక నుండి పరిగెత్తి వస్తున్న చప్పుళ్ళు విని భయంతో బైక్ మీద వస్తూంటాడు. దారిలో బండి చెడిపోతుంది. ఎలాగో ఇంటికి చేరుతాడు. వాకిట్లో పిన్ని, బాబాయి, తండ్రిని చూసి షాక్‌తింటాడు.***

***(ఇక చదవండి)***

రిసీవర్ బద్రంగా తన చేతిలోకాక ఫోన్‌పైనే ఉండటం చూసీ, బాధగా అయితే, అయితే, నేను మాట్లాడిందంతా నిజంగా ఫోనులోకాదా, కలలో ఫోనా! అయితే ఊహ నాకేం ఫోను చెయ్యలేదా... కమ్మటికల... అందులో ప్రియురాలితో రొమాంటిక్ సంభాషణలు - అయ్యో కలలోనే అంతే తియ్యగా ఉంటే ఆ సంభాషణలు, అనుభవించినంతే తియ్యని అనుభూతి కలిగిందంటే, నిజంగా ఊహ ఫోన్ చేస్తే.... ఇలాగే మాట్లాడుకుంటే ... అలా ఆలోచిస్తూ నిజంకాని తన కలని తిట్టుకుంటూ అస్తమానం ఫోను ధ్యాసా, ఊహగురించిన ఊహలే, ఇలాంటి కలను తెప్పించి ఉంటాయి. అనుకుంటూ, పక్కమీదకు ఒరిగాడు సరిగ్గా తెలతెల్లవారతూంది. ఫోన్ చెవుల్లో శంఖం ఊదుతున్నట్లుగా ఒకటే మోతగా మోగుతుంటే, అనీల్‌కి మెలకువ వచ్చింది. ఊహల తలపుతో ఉన్నాడేమో ఊహా... ఊహా... నువ్వేనా?" అంటూ రిసీవర్ ఎత్తేడు.

అవతలి గొంతు కర్కసంగా...

"ఏంటిరా నీ మొహానికి ప్రేమలూ, అమ్మాయిలూ, కూడానా?" అడిగింది.

"ఏయ్ ఎవరు నువ్వు? నా ఊహని పిలు.... అనీల్ కోపంగా అరిచాడు.

"నేనెవరో తెలిసే మాట్లాతున్నావా? పోలీస్ ఆఫీసర్‌ని మాట్లాడుతున్నాను...."

"పోలీస్ ఆఫీసరా? ఇప్పుడు, ఈ వేళ్టి సమయంలో, మీరు నాతో,....."

"అవును, పనుండే మాట్లాడుతూన్నాను, ఏం, ఒక ఖూనీకోరుతో మాట్లాడాలన్నా సమయం సందర్భం ముహూర్తం చూసుకుని మాట్లాడాలా?"

"అలా అని కాదు సార్!"

"మరి?,..."

"నాతో మీకేం పని ఉందని..."

"నేను కొత్తగా డ్యూటీలో గతరాత్రి వచ్చి చేరాను. అంటే ఉదయమే చేరినా రాత్రినుండే కేసులు చూడటం ఆరంభించాను. నామీద అనుమానం వ్యక్తం చేసారు. హత్యకేసులో అదే మీ కాలేజీ స్టూడెంటుం మైఖేల్‌ని నీలేగ్రౌండ్‌లో చంపినట్లుగా. మరి ఈ కేసుని టేకప్ చెయ్యాలా వద్దా? దీన్ని సాగదీసి నీకు ఉరిశిక్ష పడేలా చెయ్యాలన్నా, దీన్ని మాఫ్‌చేసి, ఏ కారణాలు, సాక్ష్యాలు దొరకలేదంటూ, కొట్టిపారేసి, అసలు ఈ ఫైలే మాయం చేసెయ్యాలన్నా అంతే నా చేతిలో ఉంది. అయితే ఇంత పెద్దపనికి బాగా ఖర్చవుతుంది. గొప్పింటి అబ్బాయివికదా వీధినపడతావా? గుట్టుగా తప్పించుకుంటావా? అంతే నాయిష్టం నా జీవితం - మీ యింటి పరువు, మీ యింట్లో ఉన్న వారందరి ప్రాణాలతో కూడినది. బాగా ఆలోచించి చెప్పు"

"సార్ ... ప్లీ

జ్, కేసులేకుండా, అసలూ ఫైలేలే కుండా, చేసెయ్యండి సార్..."

అవతరివైపు నుంచి నవ్వు వినిపించింది.

"సార్ ప్లీజ్ సార్..."

"అయితే, ఐదు లక్షలు కానుకగా చెల్లించాలి, ఇవ్వగలవా?"

"అమ్మో, అంతే పెద్ద మొత్తమా?"

"అయితే సారు నీ యిష్టం..."

"రెండు సార్..."

"నో ... వర్కవుట్ అవ్వదు..."

"పోనీ మూడు సార్ ..."

"షటప్, ఫోన్ పెట్టెయ్యి..."

"సార్..."

" ఏమిటయ్యా, ఇదేమయినా కూరల మార్కెట్లో బేరమా?

నానోటి నుంచి ఒక్కసారే వస్తుంది. ఒక సంఖ్య. అది మారదు ఎట్టిపరస్థితుల్లోనూ...."

“సరే సార్ ... మీ యిష్టం ... అలాగే కానియ్యండి...”

“అయితే రేపు రాత్రి సరిగ్గా పన్నెండు గంటలకి మీ వీధి చివరకు రా! అక్కడ ఒక కుక్క ఉంటుంది! అది నీవిచ్చిన సూట్‌కేస్ అందుకునీ, నా దగ్గరకు పట్టుకొచ్చి యిస్తుంది.”

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 20

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్‌కి ఓరోజు అర్ధరాత్రి మళ్ళీ ఫోన్ వస్తుంది. ఈసారి పోలీస్ స్టేషన్ నుండి తాను ఎస్సైనని కేసును మాఫీచేయాలంటే 5 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తూంటాడు... ఇంటికి వచ్చి తండ్రి దగ్గర విషయాలు చెప్పి అల్లరి పెడతాడని భావించి అతని డిమాండ్‌ను ఒప్పుకుంటాడు అనిల్.***

***(ఇక చదవండి)***

" ఏమిటయ్యా, ఇదేమయినా కూరల మార్కెట్లో బేరమా? నానోటి నుంచి ఒక్కసారే వస్తుంది. ఒక సంఖ్య. అది మారదు ఎట్టిపరస్థితుల్లోనూ...."

"సరే సార్ ... మీ యిష్టం ... అలాగే కానియ్యండి..."

"అయితే రేపు రాత్రి సరిగ్గా పన్నెండు గంటలకి మీ వీధి చివరకు రా! అక్కడ ఒక కుక్క ఉంటుంది! అది నీవిచ్చిన సూట్‌కేస్ అందుకునీ, నా దగ్గరకు పట్టుకొచ్చి ఇస్తుంది."

'కుక్కా?...'

'అవునోయ్, కుక్కనికాక ఏనుగుని పంపించమంటావా? చెప్పింది చెయ్...!'

'అదికాదుసార్! అది మొరగదా? అరుస్తూ కరిస్తే, కరుస్తూ అరిస్తే..'

'అయితే చావ్... ఫైలు తెరుస్తా!'

'వద్దుసార్.... వస్తాను... ఫైలు తెరవకండి నా బ్రతుకుని క్లోజ్ చేయకండి... కానీ, ఒక్కటే డౌట్ సార్?"

'ఏంటో చెప్పిచావ్.. నీతో ఇలా తెల్లార్లూ మాట్లాడుతూ బేరసారాలు చేసుకుంటూ నీకు నచ్చచెప్పుకుంటూ కూర్చుంటే అవతల మీ మీగతా ఎస్ఐలు, సిఐలు, కానిస్టేబుల్స్ లేచి కూర్చుంటారు. మనం ఇంక నిన్ను రక్షించలేం తెల్సిందా?'

'తెల్సింది సార్... కానీ నా డౌటల్లా కుక్క ట్రైనింగ్‌దా? కాదాని? గొణుగుతున్నట్లు అడిగాడు.

'ట్రైన్డ్ డాగ్ అది! అందుకే అది చెప్పింది చేస్తుంది! నీకేం భయం లేదు. క్యాష్‌తో వీది చివరకు పన్నెండు గంటలకల్లా వచ్చి వుండు. దట్సాల్.... అంటూ ఫోన్ పెట్టేసాడు ఆ ఫోన్‌లో మాట్లాడిన వ్యక్తి.

అనిల్ ఇక పడుకోలేదు. ఒక విధంగా అతనికి ఆనందం అనిపించింది. పోలీసాఫీసర్ కలుగజేసుకుని ఫైల్ క్లోజ్‌చేస్తే ఇంక ఏ బ్లాక్‌మెయిలర్స్‌తోనూ బాదలు వుండవు. హాయిగా నిబ్బరంగా తిరగవచ్చు. బయటకూ హాయిగా వెళ్ళవచ్చు. ఎవరికీ భయపడనక్కర్లేదు. ఇలా ఇంటిపట్టునే దాక్కోనక్కర్లేదు. డబ్బుపోతే పోయింది సేవ్ అయిపోవచ్చు. మనశ్శాంతిగా వుండొచ్చు. యింక కష్టాలు గట్టెక్కినట్లే! వెధవ డబ్బు పోతే పోయింది. బీరువాల్లో బోలెడంత మూలుగుతోంది. వీళ్ళకి లెక్కా? పాడా? అయినా ఇదంతా నా కోసమేకదా, ఈ డబ్బంతా నాదేకదా! నా సుఖం కోసమే కదా! ముందు ప్రాణాలు, పరవూ దక్కించుకుంటేనే కదా సుఖపడగలిగేది ఈ డబ్బుతో. అందుకే వాడుకుంటాను నా సుఖం కోసం ఇలా తనకుతానే ప్రశ్నా జవాబూ చెప్పుకుంటూ చాలా ఆలోచించి ఆనందంగా నిర్ణయానికి వచ్చాడు. ఆ హాయిలో తెలతెలవారుతున్న సమయంలో చల్లచల్లని వాతావరణం వల్ల కమ్మని నిద్రపట్టేసింది.

ఉదయం బాగా ఆలస్యంగా లేచాడు అనిల్.

అనుకోకుండా తండ్రి అంతకు ముందురోజు క్యాంపుకు వెళ్ళాడు. రేపటికి వరకూ రాడు. పిన్నీ బాబాయ్ బయటకు వెళ్ళారు ఇల్లు తనకి అప్పగించి. ఇంట్లో పనివాళ్ళు తప్ప ఎవరూ లేరు. మగత వదల్చుకొని ఆ వచ్చిన సదవకాశం దేవుడే తనకు కల్పించాడనుకుంటూ ఆనందంగా బీరువాల గదిలోకి వెళ్ళాడు. ఆరోజు ఒక్కొక్క బీరువా పూర్తిగా తెరిచి, నగలు - వెండి, నోట్లకట్టలు కుప్పలు కుప్పలుగా రాశులుగా ఎక్కడడెక్కడున్నాయో అన్నీ క్షుణ్ణంగా గమనించాడు. ఒక ఖాళీ సూట్‌కేస్‌లో 5 లక్షల క్యాష్ వుంచి తన గదిలో దాచుకుని, ఏమీ ఎరగనట్లుగా అన్ని బీరువాలకు తాళాలు వేసాడు.

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 21

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్‌కి ఓ రోజు అర్ధరాత్రి మళ్ళీ ఫోన్ వస్తుంది. ఈసారి పోలీస్ స్టేషన్‌నుండి. తాను ఎస్సైనని కేసును మాఫీచేయాలంటే 5 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తూంటాడు... ఇంట్లో ఎవరూలేని సమయంలో బీరువాలోంచి 5 లక్షలు తీసుకుంటాడు***

***(ఇక చదవండి)***

ఆరోజు ఒక్కొక్క బీరువా పూర్తిగా తెరిచి, నగలు - వెండి, నోట్లకట్టలు కుప్పలు కుప్పలుగా రాశులుగా ఎక్కడడెక్కడున్నాయో అన్నీ క్షుణ్ణంగా గమనించాడు. ఒక ఖాళీ సూట్‌కేస్‌లో 5 లక్షల క్యాష్ వుంచి తన గదిలో దాచుకుని, ఏమీ ఎరగనట్లుగా అన్ని బీరువాలకు తాళాలు వేసాడు. ఆ తాళం గుత్తులు ఎక్కడ ఎలా, సీక్రెట్ ప్లేస్‌లో దాచి ఉంచబడ్డాయో, అక్కడ దాచి ఉంచాడు యధాప్రకారంగా. నెమ్మదిగా తన గదిలోకి వెళ్ళి తన స్నేహితులకు ఫోన్ చేయడం మొదలు పెట్టాడు. కానీ ఫలితం శూన్యం. ఎవరూ లైన్‌లో దొరకలేదు. ఆఖరికి ఊహకూడా! అతని మనసు బాధపడింది. అందరూ ఏమయినట్లు? ఎవరూ లేరు, ఎవరూ రారు, కనీసం ఫోన్ చేయడం లేదు. పోనీ తనే వెళ్దామన్నా బయట పరిస్థితి ఎలా వుందో? అయినా మర్డర్‌కేసు పోలీసులు ఇన్నాళ్ళు ఎందుకు ఆగినట్లు? వెంటనే అనుమానితులను అరెస్ట్ చేస్తారుకదా? మరి ఇదేమిటి ఈ కేసు విషయంలో ఎటువంటి హడావిడీ, అరెస్టులూ, వారెంటులూ, ఇన్వెస్టిగేషన్‌లూ కనిపించడం లేదు. పోలీసులు కేసును ముందు డల్‌గా టేకప్‌చేసి, తరువాత రంగంలోకి దిగుతారేమో! అందుకే పోలీస్ ఆఫీసర్ ఇన్నాళ్ళకి తనకు ఫోన్ చేసాడు. క్యాష్ ఇస్తే కేసుకొట్టేస్తానని, డబ్బుపోయినా ఈ మెంటల్ టార్చర్ నుండి రక్షింపబడొచ్చు. ఇలా ఆలోచిస్తూనే వున్నాడు హాల్లో కూర్చొని. పిన్నీ, బాబాయిలు వచ్చింది కూడా అతను గమనించనేలేదు.

'నీరసంగా వున్నావు. రా బాబూ భోజనం చేద్దూగాని' అంటూ పిన్ని పిలుపుకి ఆలోచన తెగి ఇహలోకంలోకి వచ్చాడు.

'మీరు వచ్చి ఎంతసేపయింది పిన్నీ? అని అడిగాడు.

'ఇపుడే' సమాధానమిచ్చింది వాణి.

తన పరిస్థితికి తనకే నవ్వు వచ్చింది అనిల్‌కి వెళ్ళి కంచం ముందుకూర్చున్నాడు ఏమీ మాట్లాడకుండా!!

ఫోన్ వచ్చిన ప్రకారం రాత్రి పన్నెండు గంటలకు అనిల్ బ్రీఫ్‌కేస్‌తో బయటకు వచ్చాడు. అటూ ఇటూ చూసాడు. ఎవరూ లేరు అక్కడ. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళి చిన్నగా వీధి చివరకు చేరాడు. అక్కడా ఎవరూ లేరు. కానీ ఓ కుక్కమాత్రం నాలిక చాచుకొని, చొంగ కార్చుకుంటూ... తనవైపుకు పరుగు పరుగున వస్తోంది. 'కుక్కతో రాయబారాలు, పనులు చేయించుకోవడాలు ఏమిటో? ... విడ్డూరంగా వుంది' అనుకుంటూండగానే అది కాస్తా దగ్గరకు వచ్చి ఫ్యాంటును పట్టుకుని చుట్టూ తిరగసాగింది.

మెళ్ళో బెల్టు వుంది. నల్లగా, ఎత్తుగా పోతులా వుంది. అరవలేదు సరి కదా ఫ్యాంటునే పట్టుకొని గుంజేసింది. దాంతో అనిల్ ఆ బ్రీఫ్‌కేస్ లాంటి సూట్‌కేసును కింద వుంచి దానికి దణ్ణంపెట్టాడు. 'వెళ్ళు... తల్లీ... వెళ్ళు... అరవకా, మొరగకా, కరవకా...' అంటూ ... అది ఆ సూటుకేసుకను అంత బరువున్నా నోటితో కరుచుకొని ఈడ్చుకుంటూ మరీ లాక్కుపోయింది. అది వెళ్ళిన ఓ పది నిమిషాలకు అనిల్‌కు డౌట్. వచ్చి దారివంక చూశాడు. ఆ కుక్క లాక్కెడితే దారిపొడుగునా బ్రీఫ్‌కేసు గీతలు పడ్డాయి. దారి పొడుగునా మట్టి రోడ్డు కాబట్టి వాటి ఆనవాలుగా ఆ గుర్తులు ఎవరింటి వరకూ వెళ్ళాయి? కనిపెడదామనుకుంటూ నడిచాడు.

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 23

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్ నేలలో గుర్తులు ఆదారంగా పక్కవీది చివర వరకూ వెళ్ళిచూసి ఫలితం లేక తిరిగి ఇంటికి వస్తాడు. వాకిట్లో వున్న ఇంట్లోని సభ్యులను చూసి ఖంగుతింటాడు. అనిల్‌కి ఏదైనా గాలి పట్టిందేమోనని భావిస్తారు పిన్ని, బాబాయి, తండ్రి...***

***(ఇక చదవండి)***

ఉదయం లేచి చూసేసరికి హాల్లో నరసింహారావు, కామేశ్వర రావు, ఎవరో ఇద్దరు భూతవైద్యుల్ని పిలిపించి మాట్లాడుతున్నారు.

అది చూసిన అనిల్‌కు గుండె ఢాం అంది. ‘నిజంగానే నీళ్ళు అన్నంతపనీ చేస్తున్నారే! ఇప్పుడెలా?’ అనుకుంటూ మెల్లగా వాళ్ళెవరూ తనను చూడకుండా వాష్‌బాసిన్ వైపుకి నడిచారు బ్రెష్ చేసుకుందామని బయటకు వెళ్ళాలంటే హాల్లోంచే వాళ్ళ ముందు నుంచే వెళ్ళాలి. అపుడు వీళ్ళు చూసి ఆపి, అడ్డమైన ప్రశ్నలూ అంత పొద్దున్నే వేస్తే తను భరించలేడు. అందుకే ఇటువైపు కదిలాడు.

ముఖం కడుక్కొని, మెల్లగా రత్తాలు చేత కాఫీ తెప్పించుకొని తాగి, టెర్రస్ మీదకు వెళ్ళాడు. వీళ్ళు ఆ మాటలు ఈ మాటలూ మాట్లాడుకున్నాక ఆఖరుకి మంత్రగాళ్ళు అబ్బాయిని చూపిస్తారా?’ అంటూ అడిగారు.

‘పడుకున్నట్లు వున్నాడు ఇంకా లేవలేదు. ఇదిగో, ఇదే బాగోతం వాడితో ... రాత్రి పడుకోడు. పగలు ఓ పట్టాన లేవుడు. ఎవరినీ పలుకరించడు. ఎవరు పలకరించినా దేనికీ సమాధానం చెప్పడు. అదో ధోరణిగా వుంటున్నాడు ఈ మధ్యన’ నర్సింహారావు చెప్పాడు.

‘మేమున్నాముగా! చూసాక అన్ని విషయాలు ఇట్టే పసిగడతాము. మీరేం కంగారుపడకండి. మాకు మీ పిల్లాడ్ని వదిలేయండి. మేం చూసుకుంటాం. మళ్ళీ మీ పిల్లాడ్ని మీకు మునిపటికంటే బాగా తయారుచేసి ఇస్తాం... మామీద నమ్మకం వుంచండి గురువు అన్నాడు నర్సింహారావుతో.

‘అయితే అబ్బాయిని లేపమంటారా? పిలుచుకు రమ్మంటారా?’

‘ఊఁ...’

‘రంగయ్యా! ... బాబుని లేపు. ముఖం కడుక్కొని ఇక్కడకు రమ్మను. నేను చెప్పాననీ లేపి తీసుకురా!... అన్నాడు నర్సింహారావు పని వాడిని పిలిచి.

‘నేను పిలుచుకువస్తా అన్నయ్యా...’ అంటూ కామేశ్వరరావు లేవబోతే... ‘ఎందుకురా, రంగయ్య లేపుతాడు లే... మననెవరిని చూసినా విరుచుకుపడతాడు. ఈ సమయంలో అందుకే రంగయ్యనయం... ఆ తిట్లేవో వాడే తింటాడు...’ అంటూ నవ్వాడు రంగయ్య వెళ్ళి మరునిమిషంలోనే పరుగెత్తుకు వచ్చి ‘అయ్యా! బాబుగారు లేరు లోపల!’ అన్నాడు.

‘అయితే అక్కడో ఇక్కడో వుంటాడు చూడు!’ కామేశ్వరరావు అన్నాడు.

‘మళ్ళీ మనం చూడకుండా రాత్రి కానీ ఉడాయించాడా బయటికి’ సందేహం వెలిబుచ్చాడు నర్సింహారావు.

‘ఎక్కడికీ వెళ్ళి వుండడు. కంగారు పడకండి’ అని, ‘ఇల్లంతా, వాకిట్లో, పెరట్లో అంతా చూసిరా రంగయ్యా!’ అంటూ వాణి సర్దిచెప్పింది. రంగయ్య అంతా వెతికి కాసేపట్లో తిరిగి వచ్చాడు ‘అయ్యా... బాబుగోరు ఎక్కడా లేరు’ అంటూ ...

అందరికీ కాఫీలు పట్టుకొస్తూ అది విన్న రత్తాలు ‘అయ్యా! చిన్నబ్బాయి గురించా వెతుకుతుండారు?’ అని అడిగింది. అడుగుతూనే కాఫీలు అందరికీ అందించింది.

‘అవునే... నువ్వు గానీ చోసావా వాడినిః’ వాడి అంది

‘బాబుగారు ఇందాకే లేచి, ముఖం కడుక్కొని, నేనిచ్చిన కాఫీ తాగి, పైకివెళ్ళి కూర్చున్నారమ్మా! సల్లగాలి వుంది అక్కడకు పోయి కూర్చుంటానంటూ ఎల్లారమ్మా!’ అంది రత్తాలు.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 24

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్‌కి ఏదైనా గాలి పట్టిందేమోనని భావిస్తారు పిన్ని, బాబాయి, తండ్రి .... మంత్రగాళ్ళని పిలిపించి రోగనివారణ చేయాలని భావిస్తారు. అనిల్ నిద్రలేచేసరికి వాకిట్లో వున్న మంత్రగాళ్ళని చూసి మేడపైకి వెళ్ళి కూర్చుంటాడు.***

***(ఇక చదవండి)***

'బాబుగారు ఇందాకే లేచి, ముఖం కడుక్కొని, నేనిచ్చిన కాఫీ తాగి, పైకివెళ్ళి కూర్చున్నారమ్మా! సల్లగాలి వుంది అక్కడకు పోయి కూర్చుంటానంటూ ఎల్లారమ్మా!' అంది రత్తాలు.

'వీడికి అక్కడేం పని? అక్కడ వంటరిగా కూర్చొని ఏం చేస్తున్నట్లు? ఏ క్షణాన ఏం చేస్తాడో అర్థంకాక భయంతో చావాల్సి వస్తోంది. రంగయ్యా! వెళ్ళి జాగ్రత్తగా తీసుకురా అబ్బాయిగారిని!' అని నర్సింహారావు విసుక్కుని, తిరిగి ఆ మంత్రగాళ్ళలోని గురువును చూస్తూ.

'మీరెలాగయినా వాడిని మామూలు మనిషిని చేయండి. ఎంత డబ్బు ఖర్చయినా ఫర్వాలేదు. మాకేం బాధలేదు. ఖర్చుని ఆనందంగా భరించగలను. కానీ నా కొడుకు ఆ ప్రవర్తనని భరించలేకుండా వున్నాను. మాకున్న నలుసు వారసుడు వాడొక్కడే డాక్టరు చెకప్ చేసి మొన్న గాయం తగిలినప్పుడు, హెల్త్‌రీత్యా ఏం ప్రాబ్లెమ్ లేదని చెప్పారు. కానీ గాలీ ధూళీ ఉన్న ఈ పిచ్చి చర్యలను వాళ్ళేం కనిపెట్టగలరు? అందుకనే మిమ్మల్ని పిలిపించాం!' అంటూ వాపోతుంటే... 'మీరేం కంగారుపడకండి. మేం చూసుకుంటాం!' అంటూ హామీ ఇచ్చాడు.

మరి కాసేపట్లో రంగయ్యతో అనిల్ వచ్చాడు, వస్తూనే 'ఏమిటి పిలిచారట?' అంటూ అడిగాడు.

'వీళ్ళు నీకోసం వచ్చాడు'

'వీళ్ళా? వీళ్ళేం నా ఫ్రెండ్స్ కారే..'

'ఫ్రెండ్స్ అని కాదోయ్ వచ్చింది...' నీకు వచ్చిన అనారోగ్యం ఏమిటో తెలుసుకుందామని...'

'వీళ్ళేమయినా డాక్టర్లా.'

'ఆ(...! అటువంటివారే! నీకొచ్చిన ఈ వింతజబ్బుని నయం చేసేందుకు, వీళ్ళు ఆ రకం జబ్బుని నయం చేసే డాక్టర్లు!! రా... వచ్చి అలా కూర్చో... ఎదిరించకు...! నాకు కోపం, ఆవేశం తెప్పించకు!!...' అంటూంటే

అనిల్ చిరాగ్గా మొఖం పెట్టి, 'లేకుంటే ఏమిటిది? ఎవరో మంత్రగాళ్ళనీ, తంత్రగాళ్ళనీ మీకు పైసలు ఎక్కువున్నాయి కదాని తీసుకవచ్చి అక్కడికి నాకేదో దెయ్యమో, భూతమో పట్టినట్లు రోగం కుదర్చాలి... వైద్యం చేయించాలి అంటూ నన్ను విసిగిస్తూంటే నేను ఊరుకుంటానా? సహిస్తానా? అంటూ ఎదురు ప్రశ్న వేశాడు. అంతే కాకుండా వాళ్ళని చూస్తూ, 'ఈ మంత్రగాళ్ళు పైసలకోసం ఎటువంటి రోగాలనైనా అంటగడతారు. వాళ్ళ సంపాదన కోసం, పబ్బంగడపడంకోసం, అలాంటివాళ్ళను నమ్మి ఇంట్లోకి ఎందుకు రానిచ్చారు? పైగా సింహాసనం ఇచ్చి మరీ కూర్చోబెట్టారు. ఇంకేం, అదీ ఇదీ చెప్పి సంచులు నింపుకొని పోతారు. దాని కన్నా బీదలకు, లేనివాళ్ళకు దానం ధర్మం చేయండి. పుణ్యమయినా వస్తుంది. ఇలాంటి పోతుల్ని సాకేకన్నా అంగవైకల్యం ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయండి...' అంటూ అనీల్ స్పీచ్ యిచ్చాడు.

'అవన్నీ తర్వాతోయ్! ముందు నీ ఆరోగ్యం ముఖ్యం మాకు'

'నాకేం దుంగలా వున్నాను'

'అని నువ్వనుకుంటే సరిపోతుందా? మేమూ అనుకోవాలి!'

'అయితే డాక్టర్ని పిలవండి... ఈ మంత్రగాళ్ళెందుకు?'

'నీకు పట్టిన రోగానికి వీళ్ళే తగిన వైద్యులు' అంటూ నర్సింహారావు అంటూంటే గురువు మంత్రగాడు ఇక లాభం లేదు. ఈ కుర్రాడ్ని ఎక్కువగా మాట్లాడనీయకూడదు. వీడు బాగానే తెలివిలోనే వున్నాడు. ఏ జబ్బూ లేదు'

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 25

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్ నిద్రలేచేసరికి వాకిట్లో వున్న మంత్రగాళ్లని చూసి పేడపైకి వెళ్ళి కూర్చుంటాడు. రంగయ్యచే పిలిపిస్తాడు తండ్రి అనిల్‌ని. వచ్చినవాళ్ళతో ఆగ్రహంతో మాట్లాడతాడు అనిల్. తండ్రి వారిస్తాడు.***

***(ఇక చదవండి)***

'నీకు పట్టిన రోగానికి వీళ్ళే తగిన వైద్యులు' అంటూ నర్సింహారావు అంటూంటే గురువు మంత్రగాడు ఇక లాభం లేదు. ఈ కుర్రాడ్ని ఎక్కువగా మాట్లాడనీయకూడదు. వీడు బాగానే తెలివిలోనే వున్నాడు. ఏ జబ్బూ లేదు. ఇంకాసేపు వీడు ఇక్కడుంటే తమనే తరిమి కొట్టి, వుత్తిచేతుల్తో పంపిస్తాడు. వస్తూనే అనుకున్నాం 'తంతే బూరెల బుట్టలో పడ్డాంరా' అని, ఇదీ అదీ అంటగట్టి మంచి గిరాకీ, బాగా డబ్బు గుంజేయొచ్చు అని. తీరా ఈ వెధవ బాగానేవున్నాడు లాజిక్‌గానే మాట్లాడుతున్నాడు. 'కథనడవాలి - కడుపు నిండాలి' అంటే ముందు వీడిని ఇక్కడ నుంచి లోపలికి గెంటేసి ఆపైన ఎత్తులు, జిత్తులు వేసి ఈ ముసలాళ్ళని పడగొట్టి ఖజానా సాధ్యమైనంత లాక్కోవాలి' అని మనసులో అనుకుంటున్నాడు.

అనిల్ మీద కోపం, కసి, పెరిగిపోయాయి గురువులో దాంతో 'దయవుంచీ ఎవరూ అబ్బాయిని రెచ్చగొట్టకండి. లోపలికి తీసుకెళ్ళండి' అన్నాడు చాలా తాపీగా మామూలుగా.

'ఒకళ్ళు నన్ను లోపలిం తీసుకెళ్ళడం ఏమిటి? నేనేమయినా, కుంటివాడినా, గుడ్డివాడినా, ముందు మీరే బయటికి వెళ్ళండి, మా వాళ్ళని మూర్ఖుల్ని చేయక...' అనిల్ రెచ్చిపోతే అంటూంటే... నర్సింహారావు మందలించాడు కొడుకును.

'అనిల్ లోపలికి వెళ్ళు... ఇంకేం మాట్లాడకు.... 'వాళ్ళని మేమే పిలిపించాం. వాళ్ళకయి వాళ్ళేమీ రాలేదు. అసలు వాళ్ళెక్కడికీ రారట. ఏదో నామీద, మన అంతస్తూ, కుటుంబ గౌరవం చూసి పిలవగానే వచ్చారు. నువ్వు ఇంకేం మాట్లాడకుండా లోపలికి పో! నీ వాగుడే చెప్తోంది నీకేదో పట్టిందని. లేదంటే నేనాడయినా ఇలా ఎదిరించి మా ముందు నిలబడ్డావాః మాట్లాడావా?' అంటూంటే...

'ఎక్కడికీ రానివాళ్ళు ఇక్కడికి మాత్రం ఎందుకు వచ్చినట్లు? బాగా ముడుతుందని! వేసినవేషాలు ఇక్కడ చెల్లుతాయని' అంటూ గొణిగి అనిల్ లోపలికి వెళ్ళిపోయాడు. నా ఖర్మకాకుంటే ఏమిటిదంతా? బయట ఆ బాధా... ఇంట్లో ఈ బాధా! గొడవ సర్దుమణిగేదాకా ఇంటి పట్టునే కామ్‌గా కూర్చుందాం అనుకుంటే వీళ్ళు నన్ను వుండనిచ్చేటట్లు లేదు. లేనిపోనివేవో అంటగడుతున్నారు. ఇప్పుడెలా? ఏం చేయాలి? వీళ్ళని నమ్మించి తప్పించడం ఎలా? మనశ్శాంతి లేకా నేను సైలెంట్‌గా వుంటే, వీళ్ళు నాకేదో అయిందనుకుంటున్నారు... చెప్పినా వినరు. చెప్తున్నా అర్థం చేసుకోరు' ఇలా అనుకుంటూ అనిల్ తలపట్టుకుంటూ తన గదిలోకి వెళ్ళికూర్చున్నాడు. రంగయ్య గదివరకూ వెళ్ళి మళ్ళీ వెనకు వచ్చాడు.

అనిల్ అటు వెళ్ళగానే నర్సింహారావు గురువుతో ‘చూసారుగా, వాం వాలకం! మాట్లాడే మాటలు?... ఏమంటారు మీరు? అంటూ అడిగారు.

‘అదీ ఇదీ అని ఏదీ చెప్పలేము. కానీ అబ్బాయిలో ఇదివరకు కన్నా బాగా మార్పు వచ్చింది. అదేదో మీరే చెప్పాలి.’ వాణి మధ్యలో కలగజేసుకుంటూ అంది గురువుతో.

‘అన్నయ్య మాట్లాడుతున్నారుగా నువ్వూరుకో వాణీ’ హెచ్చరించాడు భార్యని కామేశ్వరరావు.

మంత్రగాడు దండం తిప్పుతూ, చేతులు చూసుకుంటూ, వేళ్ళు లెక్కపెడుతూ, తన దగ్గరున్న పుస్తకాల్లో తిరగేస్తున్నాడు.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 26

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్ ఇంట్లోకి వచ్చిన మంత్రగాళ్ళని లెక్కలేనట్లు మాట్లాడుతాడు. తండ్రి అతన్ని వారించి లోపలికి వెళ్ళమని చెప్తాడు. ఇంటా బయట బాధలకు సతమతమవుతూ తలపట్టుకుని కూర్చుంటాడు అనిల్.***

***(ఇక చదవండి)***

'అన్నయ్య మాట్లాడుతున్నారుగా నువ్వూరుకో వాణీ' హెచ్చరించాడు భార్యని కామేశ్వరరావు.

మంత్రగాడు దండం తిప్పుతూ, చేతులు చూసుకుంటూ, వేళ్ళు లెక్కపెడుతూ, తన దగ్గరున్న పుస్తకాల్లో తిరగేస్తున్నాడు. అంకెలు గీతలు, రాతలు చూస్తూ, నోటితో ఏదో మంత్రం ఉచ్చరిస్తూ చాలాసేపు చేశాడు. ఓ తెల్ల కాగితం తీసుకుని దానిమీద ఏవేవో గళ్ళు చదరంగంలా గీసుకొని పొడిపొడి అక్షరాలలో ఒక పేపరు పైనా నంబర్లు వేసుకుంటూ మరో పేపరు పైనా రాసుకుని అవి కింద టీపాయ్‌మీద ఉంచి, మధ్యలో నాలుగేసి నిమ్మకాయలను పెట్టాడు. కళ్ళు మూసుకుని మంత్రిస్తున్నట్లుగా చేసాడు. అవి అటూ ఇటూ కదుల్తూ సంఖ్యలను అక్షరాలను రాయి. ఇంతకీ వాళ్ళు చేసిందేమీ లేదు. వీళ్ళెవరూ చూడకుండా టీపాయ్‌ని కదిపాడు గురువు. అసి గోల్‌గా వుండడం మూలంగా కదిలి ఒక చోటకు వచ్చి ఆగిపోయాయి. అది అందరూ విడ్డూరంగా చూస్తున్నారు. 'ఇదేమిటి? నిమ్మకాయలు కదిలి వచ్చి గళ్ళలో నిలిచాయి? అనుకున్నారు? పైగా ఆశ్చర్యాన్ని వ్యక్త చేస్తూ పైకే అనేసారు. దాంతో గురువుకి మరింత ధైర్యం, సాహసం ఎక్కువయి ఎవరూ చూడకుండా శిష్యుడికేసి చూస్తూ కన్నుగీటి ఓ వెకిలినవ్వు నవ్వాడు. గెడ్డం దువ్వాడు ఎడమచేత్తో మీసం మెలేసుకున్నాడు. కళ్ళెర్రచేస్తూ పళ్ళికిలిస్తూ వికటంగా ఓ పెద్దనవ్వు నవ్వాడు. అది అచ్చం పిడుగు పడినట్లు, ఉరుము ఉరిమినట్లు గమ్మత్తుగా వుంది. దానికి ఈ ముగ్గురూ భయపడ్డా, రంగయ్య రత్తమ్మలు మాత్రం ఫక్కున నవ్వారు. గురువు వాళ్ళని కోపంగా, ఆగ్రహంగా చూసాడు. అది చూసిన అన్నదమ్ములు వాళ్ళిద్దరి వైపు చురచురా చూసారు. 'లోపలికి పొండి' అంటూ సైగచేశారు. వాళ్ళు ఇష్టం లేకున్నా ఈ వింత చూడాలని ఉన్నా అయ్యగార్లు చెప్పారు కాబట్టి ఇంక లోపలికి వెళ్ళక తప్పింది కాదు. మంత్రగాడు అనిల్ పేరు, పుట్టినతేదీ, ఘడియ, నక్షత్రం, వారం, వర్జ్యం, ఏం చదువుతున్నదీ, వాళ్ళమ్మ ఎపుడు పోయిందీ అంతా అడిగిరాసుకుని, మంత్రాలు, తంత్రాలు వల్లిస్తూ తమకు తోచిన మంత్రాలు ఒక్కటీ ఎవరికీ

అర్థంకాకుండా వినిపించీ వినిపించకుండా వల్లించాడు. దాంతో వీళ్ళు ముఖాలు చూసుకుంటూ గడిపారు. రంగయ్య మంచి మాంత్రికుణ్ణే పట్టుకొచ్చారు పొద్దున్నే అనుకుంటూ. ఈ భాగోతం చాలాసేపే సాగింది. ఆ తర్వాత గురువు అనిల్ తండ్రికేసి విచారంగా చూసాడు. బాధగా తలదించుకున్నాడు.

'ఏముంది? ఏం జరిగింది? అబ్బాయి విషయంలో? అంటూ ఆదుర్దాగా అడిగాడు నర్సింహారావు.

'ఇంకా ఏం జరగాలి? అబ్బాయికి ఎవరో చేతబడి చేయించారు. అది పనిచేసే సమయాలు, అది పనిచేయని సమయాలు వుంటాయి. అందుకనే దాని పవర్ పని చేస్తున్నప్పుడు ఒకలా, పవర్ కట్ అయినప్పుడు ఒకలా...' అంటూంటే మధ్యలో వాణి అందుకుని... 'అంటే కరెంట్ పోయినప్పుడా?' అని ఆత్రంగా అడిగింది.

'పవర్ అంటే పోల్నుండి వచ్చే పవర్కాదమ్మా కట్ అవడానికి... ఈ పవర్ వేరు' అంటూ నర్సింహారావు తనకేదో బాగా అర్థమయినట్లు మరదలికి చెప్పాడు నరసింహారావు.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 27

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్ నిద్రలేచేసరి వాకిట్లో వున్న మంత్రగాళ్ళని చూసి మేడిపైకి వెళ్ళి కూర్చుంటాడు. రంగయ్యచే పిలిపిస్తాడు అనిల్‌ని. వచ్చిన వాళ్ళతో ఆగ్రహంతో మాట్లాడతాడు అనిల్. తండ్రి వారిస్తాడు.***

***(ఇక చదవండి)***

మధ్యలో వాణి అందుకుని... 'అంటే కరెంట్ పోయినప్పుడా?' అని ఆత్రంగా అడిగింది.

'పవర్ అంటే పోల్‌నుండి వచ్చే పవర్‌కాదమ్మా కట్ అవడానికి... ఈ పవర్ వేరు' అంటూ నర్సింహారావు తనకేదో బాగా అర్థమయినట్లు మరదలికి చెప్పాడు నరసింహారావు. 'అవును బాగా చెప్పారు... పవర్ అంటే ఇది కరెంటుకాదు. దుష్టశక్తుల ప్రభావం అన్నమాట... చేతబడి చేయించినవాళ్ళు తమ కోర్కెలు చెప్పుకొని దుష్టశక్తుల్ని పంపిస్తారు. అవి వాటి ప్రతాపాన్ని చూపిస్తాయి. ఆ మనిషి మీద అయితే అతను ఏ దేవుని సన్నిధికో, గుడికో, ఫోటో పట్టుకోనో, ఉంగరం దేవుడిది ధరించో, ఇలా చేస్తున్న సమయాల్లో ఆ దుష్టశక్తుల పవర్ అతని మీద పనిచెయ్యదు. అని కూడా అతను యాంత్రికంగా తనకు తెలియకుండానే చేస్తుంటాడు. కాబట్టి వాటి పవర్ పనిచెయ్యదు. కాసేపుకన్నా అతడు దేవుడ్ని పట్టుకుని వేలాడడుకదా. ఉంగరం సహితం ఈ శక్తుల ప్రభావం వల్ల చిరాగ్గా అనిపించి పక్కన పారేస్తాడు. అప్పుడు పక్కన పారేస్తాడు. అప్పుడు మళ్ళీ ఈ దుష్టశక్తుల ప్రభావం అతనిపై పడుతుంది.

... అంటూంటే మళ్ళీ వాణి.. 'అంటే కట్ అయిన పవర్ మళ్ళా వస్తుందన్నమాట....' అని అడుగబోతోంటే నర్సింహారావు ఆమె వంక ఉరిమి చూసాడు.

మంత్రగాడు ఆమెను చురుగ్గా చూస్తూ, మీకు మాపై నమ్మకం లేదా?' అని అడిగాడు.

'ఎందుకు లేదూ? నమ్మకం' లేకుంటే ఎందుకు పిలిపిస్తాం? కానీ, ఆశ్చర్యంగా వింతగా అనిపిస్తూంటే సందేహాలు తీర్చుకుంటున్నా...' అది

'ఇంతకీ ఏమంటారు? ఏం చేద్దామంటారు? కామేశ్వరరావు అడిగాడు.

'చెప్పానుగా, చేతబడి చేయించారని... ఇతనికి ఇంత ఆస్తి దక్కకూడదని. వారసుడు కాకూడదని, హతం చేయాలని అవతలి వ్యక్తులెవరో కంకణం కట్టుకొని ఈ పనికి పూనుకున్నారు. అన్ని నిజాలూ బయటికి వాశ్రీస్తయి. మీ అబ్బాయి బాగుపడతాడు. కానీ మాగా ఖర్చవుతుంది! మీరు మొదలుపెట్టమంటే ఆదివారం నుండీ మొదలెడుతాను ఇక్కడే ఆ చేతబడిని వదిలించే పనిని...' స్పష్టంగా చెప్పాడు మంత్రగాడు.

'సరే అలాగే కానివ్వండి', అంటూ కొంత చేసినందుకు అడ్వాన్సు గాను, వస్తువులు కొనడానికిగాను, కొంత పైకం, మొత్తం మీద బాగానే వదిలించుకున్నాడు నరసింహారావు. వాళ్ళు సరుకులతో సహా ఆదివారం ఉదయం వస్తాం' అని వెళ్ళిపోయారు.

ఆరోజు ఆదివారం. సరిగ్గా ఎనిమిది గంటలకల్లా మూటాముళ్ళు, మంత్రతంత్రాలకు కావలసిన సరంజామా అంతా తీసుకుని గురుశిష్యులు వచ్చారు. హాల్లో వున్న వాణి వారిని చూసి... వచ్చేసారా? రండి., ...రం డి.... మీ కోసమే ఎదురు చూస్తున్నాం.' అని ఆహ్వానించి హడావిడిగా లోపలికి వెళ్ళి కామేశ్వరరావునీ, నర్సింహారావునీ పిలుచుకు వచ్చింది. నర్సింహారావు వారిని చూసి నవ్వి, 'సరిగ్గా చెప్పిన సమయానికే వచ్చేసారే! అంటూ లోనికి ఆహ్వానించాడు.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**మహిళ - డైలీసీరియల్ - 28**

## మిస్టరీ

***జరిగినకథ: అనిల్ నిద్రలేచేసరి వాకిట్లో వున్న మంత్రగాళ్ళని చూసి మేడిపైకి వెళ్ళి కూర్చుంటాడు. రంగయ్యచే పిలిపిస్తాడు అనిల్‌ని. వచ్చిన వాళ్ళతో ఆగ్రహంతో మాట్లాడతాడు అనిల్. తండ్రి వారిస్తాడు.***

***(ఇక చదవండి)***

హాల్లో వున్న వాణి వారిని చూసి... వచ్చేసారా? రండి., ...రం డి.... మీ కోసమే ఎదురు చూస్తున్నాం.' అని ఆహ్వానించి హడావిడిగా లోపలికి వెళ్ళి కామేశ్వరరావునీ, నర్సింహారావునీ పిలుచుకు వచ్చింది. నర్సింహారావు వారిని చూసి నవ్వి, 'సరిగ్గా చెప్పిన సమయానికే వచ్చేసారే! అంటూ లోనికి ఆహ్వానించాడు.

'రండి అలా కోర్చోండి. ముందు కాస్త కాఫీ టిఫిన్‌లు ఏమయినా పుచ్చుకుంటారా? అడిగాడు.

'అలాగే!' అంటూ వచ్చి గురువు సోఫాలో చతికిల పడ్డాడు. శిష్యుడు కూడా తమ సరంజామా ఒక పక్కగా సర్దివచ్చి కూర్చున్నాడు.

కాఫీ టిఫిన్ల పని పూర్తికాగానే గురువు నరసింహారావుతో 'మాకు ఓ గది కేటాయిస్తే అక్కడ వుంటాం! ఈ పని మొదలు పెట్టాక ఊరికే బయటికి వెళ్ళకూడదు మేము. స్థిరంగా వుండి పని మొదలుపెట్టి, పని పూర్తయినాకే వెళ్ళాల్సి వుంటుంది మేము. అందుకే సహజంగా మేము మా యింటికే ఎవరినైనా రప్పించుకుంటాము. కానీ మీ విషయం అలా కాదుకదా! అందుకే మీకు మావల్ల ఇబ్బందీ - అసౌకర్యమూ కలిగిస్తున్నామని బాధగా వుంది...' అని అంటూంటే నరసింహారావు నొచ్చుకుంటూ... 'అరెరే... ఎంత మాట... ఎంతమాట... మాకే ఇబ్బందిలేదు... మీరు ఎన్నాళ్ళుపని జరిపినా ఇక్కడే వుండొచ్చు మీకు మేము ఎలాంటి ఇబ్బందీ కలిగించము. పైగా కావలసినవన్నీ సమకూరుస్తాము. ఎంత డబ్బు ఖర్చుపెట్టమన్నా రెడీ... చెప్పానుగా మాకు కావల్సిందల్లా మా పిల్లాడు బాగయిపోయి మాకు దక్కాలి. అంతే! అని చెప్పాడు.

ఆ మాటకీ ఆయనిచిస్చిన హామీకి మాంత్రికుడి గుండె చల్లబడింది. మనసులో ఎంతో ఆనందించాడు. తర్వాత రంగయ్య తీసుకెళ్ళి వాళ్ళకి రూము చూపించాడు. ఉండటానికీ,

పూజలు చేయడానికీ, వాళ్ళిద్దరినీ గదిలో దించి రంగయ్య వెళ్లిపోగానే 'శిష్యా... కోటలో పాగా అంటే ఇదేనేమోరా...!' అన్నాడు గురువు. దానికి శిష్యుడు 'కాదు, పాము పుట్టలో చెయ్యిపెట్టడం అంటే ఇదే...' అన్నాడు వ్యంగ్యంగా. దానికి ఆశ్చర్యంగా కోపంగా గురువు 'ఏమిటిరా తప్పుడు కూతలు కూస్తున్నావు? అన్నాడు.

'కాకుంటే ఏమిటి గురూజీ పనిచేస్తూ వస్తూపోతూ వుంటే మెరుగుగానీ, ఇక్కడే వుండిపోతే... ఏమాత్రం పెద్దాయనకి అనుమానం వచ్చినా, మన చేష్టలు పనులు నచ్చకపోయినా నమ్మకం పోయినా ఆ పిల్లాడికి పట్టిన దెయ్యం వదలకపోయినా డబ్బు ఖర్చు అయినందుకు మనని ఉతికేయడా ఏం? అని తన అనుమానం వ్యక్తం చేసాడు శిష్యుడు.

'ఏం ఫర్వాలేదు, నేనున్నాను అన్నీ చేసుకుంటాను. ఇదే ఆవకాశంగా మనం బోలెడంత సంపాదించుకుని మూటకట్టుకుని బయటపడాలి! తెల్సిందా! నేను చూసుకుంటాను అంతా! నువ్వు నోరుమూసుకుని నన్ను అనుసరించు చాలు.' వార్నింగు ఇచ్చాడు గురువు. శిష్యుడు ఠక్కున నోరు మూసుకున్నాడు తలాడిస్తూ.

తర్వాత ఇద్దరూ స్నానాలనీ ముగించి ఒకచోట ఆసనం సేసుకుని కూర్చున్నారు. గురువు నీళ్ళతో ఒకచోట ఆకలి ముగ్గులాంటి గీతలు, చక్రాలుగాను, శంఖాలుగాను, చదరంగంలాగాను, గళ్ళుగళ్ళుగా వేసాడు.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**మహిళ - డైలీసీరియల్ - 29**

**మిస్టరీ**

***జరిగినకథ: తర్వాత ఇద్దరూ స్నానాలవీ ముగించి ఒకచోట ఆసనం వేసుకుని కూర్చున్నారు. గురువు నీళ్ళతో ఒకచోట ఆకలి ముగ్గులాంటి గీతలు, చక్రాలుగాను, శంఖాలుగాను, చదరంగంలాగాను, గళ్ళుగళ్ళుగా వేస్తాడు...***

***(ఇక చదవండి)***

తర్వాత ఇద్దరూ స్నానాలనీ ముగించి ఒకచోట ఆసనం సేసుకుని కూర్చున్నారు. గురువు నీళ్ళతో ఒకచోట ఆకలి ముగ్గులాంటి గీతలు, చక్రాలుగాను, శంఖాలుగాను, చదరంగంలాగాను, గళ్ళుగళ్ళుగా వేసాడు.

పసుపు కుంకుమ చల్లి అందులో చిన్నా పెద్దా గవ్వలు, ఆల్చిప్పలు, నత్తగుల్లలు, చిన్నాపెద్ద శంఖాలు, అవి అన్నీ అమర్చి, అక్కడక్కడ కొన్ని ఎముకలు ఉంచి నాలుగువైపులా నాలుగు పుర్రెలను పెట్టి, సుమారు ఓ యాభై నిమ్మకాయలను మ్యద మద్యలో పెట్టాడు. అంతేకాదు, తాను వేసిన ముగ్గుల్లో మరో పాతిక నిమ్మకాయలు, ఓ ఇరవై తోటకూర కట్టలు, తప పక్కగా ఉంచుకున్నాడు. తామిద్దరు జుట్టువిరబూసుకుని, మొఖంనిండా వంటినిండా పసుపు పులుముకుని, కుంకుమ బొట్టు భయంకరంగా పెట్టుకుని, చేతులకి, గుండెలకి, బుజాలకి విభూది గీతలు వేసుకుని, పుర్రెలతో నిండిన పసుపు వస్త్రాన్ని చిన్న టవల్‌లా కట్టుకుని భయంకరాకారులుగా తయారయి కూర్చున్నారు. పైగా, అగరవత్తులు ఓ పాతిక ఒకేసారి వెలిగించారేమో, ఇంటినిండా గది నిండా పొగలు అలుముకున్నాయి. సాంబ్రాణి వేసారు. బాగా పొగవచ్చేలా! మొత్తానికి గదిని గందరగోళంగా మార్చారు! మనుష్యులూ భయంకరంగా తయారయ్యారు. గదిలోంచే "రంగయ్య రంగయ్య" అంటూ అరిచాడు గురువు రంగయ్య వచ్చాడు. వస్తూనే ఆ గదినీ, ఆవాయావరణాన్నీ చూసి బయపడ్డాడు. గుమ్మం దగ్గరే ఆగి పోయాడు. "అమ్మో అనుకుంటూ ఏం భయంలేదు, ఇలాదరా" అంటో గరువు పిలిచాడు. రంగయ్య లోపలికి వచ్చాడు. "కిటికీ తలుపులన్నీ మూసెయ్యి. ఈ గది తలుపు కూడా మూసేసి అయ్యగార్లనీ అమ్మగారినీ పిలుచుకురా" అన్నాడు. రంగయ్య మాంత్రికుడు చెప్పినట్లుగానే కిటికీలన్నీ మూసేసి వచ్చి, మాంత్రికుడు అమర్చిన ముగ్గులు పుర్రెలు నిమ్మకాయలు, గవ్వలు వీటిని ఆశ్చర్యంగా చూస్తూ నిలబడితే.. "ఏం చూస్తున్నావు? వెళ్ళి సార్లని పిలుచుకురా" అంటూ గురువు గదమాయించాడు అలాగే ..." అంటూ రంగయ్య తలుపు దగ్గరగా వే-సి బయటకికి వచ్చాడు. ఆదరబాదరగా రంగయ్య

రావటం చూసి "ఏం కావాలి రంగయ్య?" అంటూ వాణి అడిగింది. "అమ్మా - మిమ్మల్నీ అయ్యగార్లనీ, ఆ గురువుగారు రమ్మంటున్నారు." అలాగా! వస్తున్నాం పద" అంటూ నర్సింహారావునీ, కామేశ్వరరావునీ కూడా పిలుచుకుని వాణి గదిలోకి వచ్చి అంతే చీకటిగాను పొగగాను, భయంకరంగాను ఉండటం చూసి కాస్త కంగారుపడిందనే చెప్పొచ్చు. పైగా ఊపిరాడనీయక ఆ పొగ ఒకటి. దాంతో వాణీకి బాగా దగ్గు వచ్చింది. అయినా సర్దుకుని లోపలికి వచ్చింది భర్త, బావగారితోపాటు, "రండి, వచ్చి అలా కూర్చోండి..." గురువు అన్నాడు. "అలాగే..." వచ్చి ముగ్గురునే కాస్త దూరంగా గురువు చెప్పినచోట కూర్చున్నారు. గురువు "హారం హ్రీం హైం...ఓం... హీం... అం... హ్రం... దబ్ర అబ్రకా... అబ్రక దబ్రా... అబ్రా దబ్రకా... దబ్ర అబ్రకా.. శాకినీం ఢాం, ఢాకినీం ఢాం" అంటూ ఇలా చాలా సేపు పటిస్తూ, అరుస్తు మంత్రిస్తూ అక్కడివి ఇక్కడివి, ఇక్కడివి అక్కడికీ మారుస్తూ నిప్పులు దట్టంగా లేసాడు. ఓ గంటా రెండు గంటలు గడిచాక " అబ్బాయిని తీసుకురండి" అన్నాడు. మీరు కూర్చోండి రంగయ్య రత్తమ్మలు వెళ్ళి తీసుకొస్తారులే అంటూ వీళ్ళతోపాటు లోపలికి దారిన రంగయ్య ఆ మాటలు విని బయటికి వచ్చాడు. రత్తమ్మ గుమ్మం బయటే కావలిగా కూర్చుంది. "రత్తమ్మ రా ... చినబాబుగారిని పిలుచుకు

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 30

## మిస్టరీ

***జరిగినకథ: మంత్రగాళ్ళు అనిల్ ఇంట్లోనే గదిలో వుండేందుకు ఏర్పాట్లు జరిగాయి. వాళ్ళు గదంతా ముగ్గులేసి పుర్రెలు, శంఖాలు వగైరాలతో అలంకరించి, ధూపాలతో గదినింపేసి పెద్దవాళ్ళను పిలమంటారు. కొంత తతంగం తరువాత అనిల్‌కోసం కబురుచేస్తారు.***

***(ఇక చదవండి)***

ఆదరాబాదరాగా రంగయ్య రావడం చూసి 'ఏం కావాలి రంగయ్యా?' అంటూ రత్తమ్మ అడిగింది.

'రత్తమ్మా రా... చినబాబుగారిని పిలుచుకు రమ్మంటున్నారు' అన్నాడు. రత్తమ్మ రంగయ్యని అనుసరించింది.

'బాబుగారూ.. నాన్నగారు మిమ్మల్ని రమ్మంటున్నారు!' రత్తమ్మ చెప్పింది

'ఎందుకూ?'

'ఏమోనండీ!' రత్తమ్మను ఏమీ చెప్పనీయకుండా రంగయ్యే బదులిచ్చాడు.

'సరే వస్తానులే మీరు వెళ్ళండి'

'కాదుబాబూ మిమ్మల్ని వెంటబెట్టుకొని రమ్మన్నారు. మీరు రాకుంటే మిమ్మల్నేకాదు, మమ్మల్నీ కూకలేస్తారు!' రత్తమ్మ అంది.

'అయితే పద... అవునూ, ఈ పొగేంటి ఇల్లంతా?' అంటూ వెనకే నడిచాడు. దానికి వాళ్ళు బదులివ్వనే లేదు. అనిల్ వాళ్ళవంక చూసి మళ్ళీ మళ్ళీ అడిగాడు అనుమానంగా.

'రండి బాబు మీరే చూసి తెల్సుకుందురు గానీ!' అంటూ రంగయ్య గదిలోకి నడిచాడు. రత్తమ్మ బయటే వుండిపోయింది. అనిల్ లోపలికి వచ్చాడు. వస్తూనే ఊపిరాడనంతగా దగ్గడం మొదలుపెట్టాడు. చీకటి, పొగలు, పుర్రెలు, ఎముకలు, అంతా గందరగోళంగా అనిపించింది అతనికి, అందుకే అక్కడే నిలబడిపోయాడు. అది చూసి వాణి, 'ఇలారా బాబూ... వచ్చి ఇలా కూర్చో..' అంటూంటే 'అతను కూర్చోవలసింది అక్కడ కాదు ఇక్కడ... ఇక్కడ ఈ ముగ్గులో!' అన్నాడు మాంత్రికుడు.

'నేను కూర్చోను... అయినా ఇదంతా ఏమిటి? ఎవరికోసం? మీకేమయినా పిచ్చికానీ, దెయ్యంకానీ పట్టిందా?' అంటూ అరచినంత పనిచేశాడు.

'మాకు కాదు పట్టింది... నీకు ... నీకే చేతబడి జరిగిందట. అది పోడానికే ఇదంతా... రా. వచ్చి కూర్చో, ... నోరుమూసుకుని గురువు చెప్పింది చేయి!' అంటూ తండ్రి మందలించాడు.

'రా! అనిల్.. వచ్చి అలా కూర్చోమ్మా!' బాబాయి నచ్చచెప్పబోయాడు.

'నాకిలాంటివంటే నమ్మకం లేదు. అంతకన్నా ఇష్టంలేదు. నాకీ మంతాలూ తంత్రాలూ, మంత్రగాళ్ళూ అంటే అసహ్యం. నేను చస్తే వచ్చి కూర్చోను' అంటూ వెళ్ళబోతుంటే..

'ఎవరక్కడ? ముందు ఆ తలుపులు బిడాయించేయండి. అయ్యా మీరు నలుగురూ కలిసి ఆ పిల్లాడిని తీసుకువచ్చి ఇలా కూర్చోపెట్టి గట్టిగా కదలనీయకుండా పట్టుకొని ఉండండి!!' అంటూ గురువు రౌద్రంగా అరిచాడు.

వెంటనే బయట కాపలాగా వున్న ర్తమ్మ తలుపులు గడియబెట్టింది. బయట తండ్రి, బాబాయి, పిన్ని, రంగయ్యలు అనిల్‌ని బలంతంగా పట్టుకొని లాక్కొచ్చి ముగ్గుమీద కూర్చోబెట్టారు. అయినా అనీల్ 'ఒరేయ్ మంత్రగాడా! నన్ను అడ్డం పెట్టుకొని, నా యింట్లోచేరి పాగావేస్తావురా? ఈ నిమ్మకాయలు ఏమిట్రా? ఈ గవ్వలు ముత్యపు చిప్పలు శంఖాలు ఏ సముద్రపు ఒడ్డున ఏరుకు వచ్చావురా? ఈ పుర్రెలు, ఎముకలు బాగానే ఏరుకొచ్చావే! స్మశానాల్లో బాగా తిరుగుతుంటావా? నువ్వు కాటికాపరివా? న్మకాయలు అమ్ముకునే వాడివా? అన్నీ ఏరుకుని మరీ వచ్చావ్? అంటూ ఇంకా ఏదేదో అంటూంటే ఎవరూ అతన్ని వారించాలని చూడలేదు. ఎందుకంటే వాళ్ళకి ముందే రంగయ్య అనిల్ దగ్గరకు వెళ్ళగానే గురువు చెప్పనే చెప్పాడు. 'అతను చేతబడిచే బాధపడుతున్న వ్యక్తిగదా! రాగానే ఇవన్నీ చూసి ఇందంతా గమనించి, పిచ్చిపిచ్చిగా అయిష్టతగా మాట్లాడుతాడు.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 31, 32

## మిస్టరీ

***జరిగినకథ: మంత్రగాళ్ళు అనిల్ ఇంట్లోనే గదిలో వుండేందుకు ఏర్పాటు జరిగాయి. వాళ్ళు గదంతా ముగ్గులేసి పుర్రెలు, శంఖాలు వగైరాలతో అలంకరించి, ధూపాలతో గదినింపేసి పెద్దవాల్ళను పిలవమంటారు. కొంత తతంగం తరువాత వచ్చిన అనిల్ అవన్నీ చూసి చిందులు తొక్కుతాడు...***

**(ఇక చదవండి)**

ఎవరూ అతన్ని వారించాలని చూడలేదు. ఎందుకంటే వాళ్ళకి ముందే రంగయ్య అనిల్ దగ్గరకు వెళ్ళగానే గురువు చెప్పనే చెప్పాడు. 'అతను చేతబడిచే బాధపడుతున్న వ్యక్తిగదా! రాగానే ఇవన్నీ చూసి ఇందంతా గమనించి, పిచ్చిపిచ్చిగా అయిష్టతగా మాట్లాడుతాడు. అవేం మీరు పట్టించుకోకండి. అతని వ్యాధి ఎంతగా ముదిరిపోయిందో అందుకే అతని ఎవరూ ఎదురు సమాధానం చెప్పలేదు.

'ఒరేయ్ మాంత్రికుడా... ఇలా జనాలని, అమాయకులనీ, మోసం చేస్తూ గెడ్డం మీసం పెంచి భయపెడ్తూ వచ్చీరాని మంత్రాలు వల్లిస్తూ డబ్బుల కోసం ఈ వేషం కట్టకపోతే పబ్బంగడుపుకోవడానికి వేరే యింకే పనయినా చూసుకోరాదుట్రా... ఈ పుర్రెలు, ఎముకల కోసం అనవసరంగా స్మశానమంతా గాలించి తిరిగి ఏరి కోరి తెచ్చుకున్నావా? అంత ఖర్మెందుకురా డబ్బుకోసం? కష్టపడొచ్చుగా? అంటూ యింకా ఘాటుగా అంటూంటే... 'ఇంక లాభం లేదు వీడు బాగా స్పృహలోనే వుండి వాగేస్తున్నాడు. వీటివల్ల మొదటికే చెటేటట్లుంది! బాగా చితకబాదినోళ్లు హూనం చేసేసి, మంచాన వళ్ళు నొప్పులతో పడేస్తా! వీడిని దెయ్యం పట్టిందన్న వంకతో' అనుకుని గురువు నిమ్మకాయలు అతని తలమీద బలవంతంగా పెట్టి ఓ పాతిక కాయలు కోసి, రసంపిండీ, తోటకూరతో మధ్యలో చింతబరికెలు దూర్చి చావబాదాడు అనిల్‌ను. 'దెయ్యమా! పోతావా పోవా... ఎవరు పంపిస్తే వచ్చావు? ఎవరు చేతబడి చేయగా వచ్చావు. కోట్లకు వారసుడని అతన్ని చంపి మింగేయమని వీరి విరోధులు ఎవరు పంపగా వచ్చావు? అంతా వివరంగా చెప్పి - ఆ తర్వాత ఇతన్నీ ఈ ఇంటినీ వదిలి వెళ్ళిపోతావా లేదా? బద్మాష్...' సమాధానం చెప్పు! చెప్తావా లేదా?... నేనంటే ఎవరనుకున్నావ్...? అంటూ చింతబరికెతో తెగబాదేసాడు.

'కుయ్యో... మొర్రో నాకేం దెయ్యం పట్టలేదు. నాకెవరూ ఏ చేతబడీ చేయించలేదు. ఇంకా ఈ కాలంలోనూ, ఈ చాదస్తాలేమిటి మీ బొంద. వీడు డబ్బుకోసమనీ వచ్చాడు. అందుకు నేను అడ్డుతగులుతున్నాననీ ఏదో వంకతో నన్ను ఇలా దయ్యం గియ్యం అంటూ బాదేస్తున్నాడు. పిన్నీ నీవయినా అర్థంచేసుకో... బాబాయ్ చదువుకున్నవాడివి మూర్ఖంగా ప్రవర్తించకు.. రక్షించు... వీడి బారి నుండి... నాన్న! ఏమిటి నాన్నా నీ చాదస్తం... వీడు మీ ముందే నన్ను కొట్టి చంపేస్తున్నాడు,.. వీడిని శిక్షించండి... నన్ను రక్షించండి...' అంటూ గగ్గోలు పెట్టి అరుస్తున్నా వినకుండా అందరూ కలిసి అనీల్‌ని పట్టుకొని గురువుకు సహకరించారు.

గురువు ఉగ్రరూపంతో అతణ్ణి దండిస్తూంటే జాలనిపించినా, 'వాడి మంచికోసం కాస్త కటువుగా వుండక తప్పదు' అనుకుంటూ వాళ్ళు పట్టుకొని మరీ దెబ్బలు కొట్టించారు. కాసేపటికి అనీల్ నీరసంగా పడిపోయాడు. అందరూ కంగారుపడ్డారు. కానీ గురువు

మందలించాడు. ‘ఎవరూ అతన్నేం పట్టించుకోకండి, నా వైద్యం అయ్యేవరకూ!’ అని. ఆ తర్వాత అనిల్‌ను తీసుకెళ్ళి గదిలో పడుకోబెట్టారు. అనిల్‌కి మూలికల ఔషధం అంటూ పిన్నిచేతే నిద్ర మందు వేయించేశాడు తెలివిగా, ఎందుకంటే అతను తెలివిలో వుంటే స్పృహ వస్తే తనకే ముప్పని.

మొత్తానికి ఎలాగయితేనేం ఇదే విధంగా ఓ వారంరోజులపాటు చేసాడు గురువు.

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 33

## మిస్టరీ

***జరిగినకథ: తనకే దెయ్యం పట్టలేదని కేకలేసే అనిల్‌ను అతని బంధువులచేతే పట్టించి బలవంతంగా చికిత్స మొదలుపెడతాడు. గురువు బాగా నీరసించిపోయేదాకా చేసి నిద్రమాత్రలు తెలివిగా వాణిచేత ఇప్పించి పడుకోబెడతాడు.***

***(ఇక చదవండి)***

అనిల్‌కి మూలికల ఔషధం అంటూ పిన్నిచేతే నిద్ర మందు వేయించేశాడు తెలివిగా, ఎందుకంటే అతను తెలివిలో వుంటే స్పృహ వస్తే తనకే ముప్పని.

మొత్తానికి ఎలాగయితేనేం ఇదే విధంగా ఓ వారంరోజులపాటు చేసాడు గురువు. యింకా అనిల్‌కి నయం కాలేదని అందరూ విచారిస్తుంటే.. 'ఓపిక పట్టండి, అతనికి పట్టిన దెయ్యం అంత సామాన్యమైనదేం కాదు వదలిపోవడానికి! అయితే, ఈ వారం చికిత్సలో తేలిందేమిటంటే... మీ ఇంటి వెనుకవైపునే ఓ గోతిలో చేతబడి బొమ్మ దాగివుంది. అది ముందుగా తీసేద్దాం పదండి' అన్నాడు. అది విని శిష్యుడు 'గురూజీ... దాన్ని నేనుకదా తీయాల్సింది!' అన్నాడు. 'అవును శిష్యా... చోటు చూపిస్తా, నీవే తీద్దువుగానీ, ఈ రంగయ్య గొయ్యి తవ్వుతాడు.' అన్నాడు కళ్ళురుజేస్తూ. ఎందుకంటే దాన్ని పాతిపెట్టిరమ్మని, ఇంటి వెనక్కి బొమ్మ ఇచ్చి పంపింపి తానే అయినా ఆచోటు శిష్యుడికే తెలుసు!' ఆ అవసరం రాగానే నువ్వు తియ్యి ఆ బొమ్మని' అంటూ తనే అతనికి చెప్పాడు. అయితే ఆ వెర్రి శిష్యుడు ఆ సంగతి ఎక్కడ అమాయకంగా వాగేస్తాడోనని భయపడి గురువు కళ్ళురుచేసాడు శిష్యుడి వంక చూసి. ఆ తర్వాత అందరూ కలిసి ఇంటి వెనకకి వెళ్ళారు. శిష్యుడు కంగారుపడుతూ పాతిన చోటుకు ఉరుకులూ పరుగులతో పోతూ వుంటే గురువు వారించి మందలించి, ఆ తరువాత - తానే రంగయ్యకు త్రవ్వాల్సిన చోటు చూపించాడు. అందరి ముందూ తవ్వించాడు. బొమ్మ బయటపడింది. శిష్యుడు అది తీసి గురువుకిచ్చాడు. తవ్వుతున్నప్పుడు గునపం దెబ్బలకి ఆ బొమ్మ చేతులు, కాళ్ళూ, తలా విరిపోయాయి. అది చూసి శిష్యుడు ఇదేమిటి? బొమ్మ బాగానే వుండాలి గదా, విరిగిపోయి వుందేమిటి?' అన్నాడు. అతని వెదవ్వాగుడుకి గురువు వళ్ళు మండి పళ్ళు పటపటా కొరుకుతూ, 'నోర్మూసుకుచావు!' అని గొణిగి 'అంతేమరి, చేతబడి అంటే మాటలా? ఇలాగే అవుతారు. ఆ చేతబడికి గురయిన వ్యక్తులు కూడా! ఇంకానయం, అదృష్టం బాగుండీ నన్ను వీళ్ళు ముందుగానే

పిల్చుకున్నారు. లేదంటే మరో వారంలో వీళ్ళబ్బాయి బ్రతుకూ ఇలాగే ముక్కలుగా ఆ దెయ్యం చేతిలో అయివుండేది.' అని చెప్పి శిష్యుడికి వాళ్ళంతా కూడా చూస్తూ వింటున్నపుడే చెప్పి, బాబుగారూ, మీరేం ఇంక దిగులు పడకండి. బొమ్మ దొరకిందిగా, మరో వారంలో పూర్తి వైద్యం జరిగిపోయి మీ అబ్బాయికి నయం అయి, మామూలు మనిషిగా, ఆరోగ్యంగా తయారవుతాడు.' అంటూ తిరిగి ఇంట్లోకి నడిచాడు. అందరూ అతన్ని అనుసరించారు.

ఈ వారం నిద్రమాత్రలు, చావు దెబ్బలతో అనిల్ చాలా నీరసించిపోయాడు. పూజకి అన్ని ఏర్పాట్లూ రోజూ లాగే యధావిధిగా ఏర్పాటు చేశాడు గురువు. ఆ రోజంతా కూడా అనిల్‌ని నానా నరకం పెట్టాడు గురువు మాంత్రికుడు. మధ్యలో ఒకసారి శిష్యుడు గురువు చెవిలో 'వీడి దెయ్యం మాట దేవుడెరుగు! డబ్బుమాట ఎలాగున్నా నిజం తెలిసిందంటే...

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 34

## మిస్టరీ

***జరిగినకథ: వారం రోజులు అనిల్‌కి బాగా చికిత్సచేసిన తరువాత ఇంట్లో పెరట్లో ఒకమూల తవ్వమని ఒక చేతబడి చేసిన బొమ్మని తీయిస్తాడు గురువు. బొమ్మ దొరికింది కనుక ఇక రోగం తగ్గుముఖం పడుతుందని చెప్తాడు.***

***(ఇక చదవండి)***

ఆ రోజంతా కూడా అనిల్‌ని నానా నరకం పెట్టాడు గురువు మాంత్రికుడు. మధ్యలో ఒకసారి శిష్యుడు గురువు చెవిలో 'వీడి దెయ్యం మాట దేవుడెరుగు! డబ్బుమాట ఎలాగున్నా నిజం తెలిసిందంటే... మీ, నా బ్రతుకు డౌటే! పారిపోదామా ఇంక?' అని ఊదాడు. 'లేదు! నా జోలీ నిండాలి. వాళ్ళ ఖజానా ఖాళీ అవ్వాలి. అందాకా నేను రాను ఈ యింటి నుండి' అంటూ మళ్ళీ పూజలో మునిగాడు ఆ రాత్రి వరకూ నానా హంగామా చేస్తూ అనిల్ తుప్పు వదిలిస్తూనే వున్నాడు. మాంత్రికుడు చింతబరిక మధ్యలో దాచి తోటకూరతో బాగా దేహశుద్ధి చేస్తూనే వున్నాడు. తండ్రీ, పిన్ని, బామాయి దెబ్బ దగలడం లేదనుకుంటున్నారు.ఆఖరికి గదిలోకి పంపగానే అనిల్ విపరీతంగా ఒళ్ళు నొప్పులని రుద్దుకుంటూ ఏడ్చాడు. 'ఎవ్వరూ నమ్మరేం నాకు ఏమీ కాలేదంటే... నాకున్న మనోవ్యధ ఎవరికీ చెప్పుకునేది కాదు. చెప్తే తెలిస్తే, మీరంతా ఇంతకన్నా చీరేస్తారాయె! అందుకే నిజం దాచి ఈ చిత్రవధను అనుభవిస్తున్నాను' అనుకుంటూ రోదిస్తూ 'నా బ్రతుకేంటి? నేనేంటి? నా రోజులు ఎంత ఆనందంగా గడిచాయి. ఇన్నాళ్ళూ! ఓ తప్పువల్ల నా బ్రతుకు ఇంతకు దిగజారిందా?' అనుకుంటూ ఏడుస్తూ గతంలోకి జారుకున్నాడు అతని ఆలోచనలలో...!!

ఆరోజు కాలేజీ ఓపెన్ అయింది. అంతవరకూ అక్కడ డిగ్రీ కోర్సు వరకే ఉండేది. కానీ ఆ ఇయరే ఎమ్.బి.ఎ. కోర్సుకూడా పెట్టడం జరిగింది. ఆ కాలేజీలో డిగ్రీ పాసయిన వాళ్ళే కాకుండా పై కాలేజీల వాళ్ళు కూడా చాలామందే వచ్చి ఆ కోర్సులో జాయిన్ అయ్యారు. మొత్తానికి కాలేజీ ఆవరణ అంతా కోలాహలంగా వుంది. కొత్తగా చేరిన విద్యార్థులు కొత్తదనంతోను, రిజర్వ్‌డ్‌గాను, కామ్‌గా ఎవరిదారిన వారున్నా, పాత విద్యార్థులు మాత్రం ఒకరినొకరు విష్ చేసుకుంటూ, షేక్‌హ్యాండ్స్ ఇచ్చుకుంటూ, పలకరించుకుంటూ, నవ్వులతో ఒకరినొకరు సరదాగా చరుచుకుంటూ, వెక్కిరించుకుంటూ ఆవరణంతా గందరగోళంగా తయారుచేస్తున్నారు. ఊహా, స్వప్న, రోజా, సుధ, రాణి వీళ్ళంతా డిగ్రీలో మంచి ఫ్రెండ్స్. వీళ్ళకి మంచి లవర్స్ కూడా వున్నారు. ఊహ అనిల్‌ను, స్వప్న ప్రవీణ్‌ను ప్రేమించారు.

పవన్ రోజాని, వివేక్ సుధను ప్రాణానికి మిన్నగా ప్రేమించారు. ఇలా ఈ అయిదుగురూ మంచి ప్రేమికులుగా కాలేజీలో ముద్ర వేయించుకున్నారు. ప్రేమా, స్నేహం, సరదాలు, తిరుగుళ్ళు, అచ్చట్లు, ముచ్చట్లు ఇవి ఎలా వున్నా ఆ లవ్ జంటలలో చదువు మాత్రం ఆశక్తిగానే చదివి మంచి మార్కులు మంచి ర్యాంకులు కొట్టేసారనే చెప్పొచ్చు! అనిల్‌కి యింకపై చదువు చదవాలని లేదు. తరగని కోట్ల ఆస్తికి తానొక్కడే వారసుడు! చదివినా ఉద్యోగాలు చేయాలా? ఊళ్ళేలాలా? ఎవరిని ఉద్ధరించాలి గనుక? ఇలాంటి ఆలోచనలతోనే కాలేజీలో డిగ్రీ అయిపోగానే 'యింక నేను చదువుకు పుల్‌స్టాప్ పెట్టేస్తున్నా' అంటూ డిక్లరేషన్ ఒకటి ఇచ్చి బయటపడ్డాడు. అయితే ఆరోజు అందరూ మీట్ అయ్యారు అనీల్ తప్ప. అందరూ ఆమెను ఆటపట్టిస్తూ ఏడిపించారు కూడా...

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 35

## మిస్టరీ

***జరిగినకథ: వారం రోజులు అనిల్‌కి మాగా చికిత్సచేసిన తరువాత ఇంట్లో పెరట్లో ఒకమూల తవ్వమని ఒక చేతబడి చేసిన బొమ్మని తీయిస్తాడు గురువు. బొమ్మ దొరికింది. కనుక ఇక రోగం తగ్గుముఖం పడుతుందని చెప్తాడు.***

***(ఇక చదవండి)***

చదివినా ఉద్యోగాలు చేయాలా? ఊళ్ళేలాలా? ఎవరిని ఉద్ధరించాలి గనుక? ఇలాంటి ఆలోచనలతోనే కాలేజీలో డిగ్రీ అయిపోగానే 'యింక నేను చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టేస్తున్నా' అంటూ డిక్లరేషన్ ఒకటి ఇచ్చి బయటపడ్డాడు. అయితే ఆరోజు అందరూ మీట్ అయ్యారు అనీల్ తప్ప. అందరూ ఆమెను ఆటపట్టిస్తూ ఏడిపించారు కూడా...

'ఏయ్ ఊహా! ఈ సారి నీ అనిల్ చదువులో నీకు తోడుగా లేడుగా. మరి ఎలా కాన్సన్ట్రేషన్ చేసి చదువుతావ్!' రాణి అడిగింది.

'ఎలాగా? ఇలాగా..!' అంటూ ఆమె తల మీద.

'పాపం ఊరుకోండే... అసలే అది మనసులో ప్రియుడికోసం కుమిలిపోతోంది. అయినా ఏదో చదువుకోక తప్పదుకదా వాళ్ళ అన్నయ్య బలవంతం మీద.. అందుకే దానికి ఇష్టం లేకున్నా అనిల్ తోడుగా రాకున్నా చదువులోకి దిగుతోంది.' స్వప్న అంటూంటే ఊహ ఉడుకుమోత్తనంగా 'అవునే... నిజంగా నేను మా అన్నయ్య బలవంతంమీదే వచ్చి చదువుతున్నాను. అనీల్ లేని చదువు నాకు చదవాలని లేదు. బోర్ కూడా!' అంది. అంతేకాదు, 'మీకేం మీరంతా జంటలుగానే వున్నారు. మీకే బాధా తెలియదు. ఎంత లేదన్నా కలిసి చదువుకున్నవాళ్ళం. అనిల్ లేకున్నా రాకున్నా నాకు మాత్రం బాగుండదా? అలా అని మీరు ఏడిపించాలా ఏం? గుర్తు చేస్తూ మరీ... ' కాస్త బాధగానే అంది పాపం ఊహ. ఆ మాటకి అందరూ సైలెంట్ అయిపోయారు. మైఖేల్, వివేక్, మాత్రం 'ఊహా నీకెలా వున్నా మేము మాత్రం అనిల్ లేని లోటుతో బోర్‌గా ఫీలవుతూ బాధపడుతున్నాం. అదీకాక అందరిలో వాడే ధనవంతుడు. మనందరినీ ఏలోటూ లేకుండా చోసుకునేవాడు. డబ్బు, ఫీజులు సర్దేవాడు. తిండి తినిపించేవాడు. అనిల్‌లేని, రాని లోటు మాకే ఎక్కువ బాధనిపిస్తుంది.' అన్నారు.

‘అతను మాకు మంచి స్నేహితుడు! చదువు మానాలకునే ఆలోచన ఎందుకొచ్చిందో..? ఈ డిగ్రీ అయినా ఊహ్ నీవల్లే పూర్తి చేశాడు. శ్రీమంతుల బిడ్డకదా... చదువు మీద ధ్యాసలేదు. ఆ అవసరమూ లేదు మనలా...’

ప్రవీణ్ అన్నాడు విచారంగా ఫేస్ పెట్టి.

‘ఊరుకోండిరా... అనిల్ మనలో ఒకటిగా చదువకున్నా మనకి ఫ్రెండ్ కాకపోతాడా, ఊహకి మనసులో స్థానం సంపాదించకపోతాడా? చదువంటావా? అతని ఇష్టం!’ అంటూ పవన్ అన్నాడు.

ఇలా అనిల్ గురించి సంభాషణలే సాగుతున్నాయి. వారందరి మధ్య మాటల్లో ఇంతో కాలేజీలో మొదటి బెల్ అయ్యింది. మూడవసారి బెల్ వచ్చాక అందరూ ఎవరి క్లాసుల్లోకి వారు వెళ్ళాలి. ఇంకా మొదటి బెల్ కదాని అందరూ అక్కడే నిల్చున్నారు. ఇంతలో రయ్ మంటూ దూసుకువచ్చి బైక్ ఆగింది. అందరూ చూసి ఆశ్చర్యపోయారు. అనిల్ నవ్వుకుంటూ దగ్గరకొచ్చి ‘హాయ్ ఫ్రెండ్స్’ అన్నాడు. అందరూ ఆశ్చర్యం నుండి ఒకేసారి బయటపడి ‘వాటే సర్ప్రైజ్’ అని ఆనందంలో అరిచాడద.

‘పస్... మీ అందరికీ సర్ప్రైజ్ ఇవ్వాలనే నేనింక కాలేజీకి రానన్నాను.

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 36- ఎ

## మిస్టరీ

***జరిగినకథ: వారంరోజులుగా చేతబడి గురువు చేతిలో చికిత్సలు పొందిన అనిల్ గదిలో ఒళ్ళు నొప్పులతో బాధపడుతూ గతం గురించి ఆలోచిస్తుంటాడు... తాను ఎం.బి.ఎ.లో చేరిన రోజులు ఎంత ఆనందంగా గడిచాయో నెమరువేసుకుంటుంటాడు...***

***(ఇక చదవండి)***

'హాయ్ ఫ్రెండ్స్' అన్నాడు. అందరూ ఆశ్చర్యం నుండి ఒకేసారి బయటపడి 'వాటే సర్‌ప్రైజ్' అని ఆనందంలో అరిచాడద.

'యస్... మీ అందరికీ సర్‌ప్రైజ్ ఇవ్వాలనే నేనింక కాలేజీకి రానన్నాను. నా ఊహకోసమయినా నేను చదవాలిగదా, రావాలిగా... అందుకే మనసు మార్చుకుని మళ్ళీ మీ అందరితో కలిసి చదవాలనే వచ్చాను. మీ అందరికన్నా ముందే నేనూ ఫీజు కట్టాను. ఎంట్రన్స్‌పాసయి సీటు రిజర్వ్ చేసుకున్నాను. తెలిసిందా డియర్ ఫ్రెండ్స్...' అంటూ మరోసారి అందంగా నవ్వాడు. అందరికీ ఆచ్చరమే కాదు... ఆనందమూ కలిగింది అనిల్ రాకతో...' ఎంట్రెన్స్ ఎగ్జామ్స్‌లో అనిల్‌ను మనం చూడలేదు... కనిపించకుండా వచ్చి కూర్చొని రాసుంటాడు దొంగ...' అని అందరి మనసులో ఒకే ఆలోచన. ఊహ ఆనందానికి హద్దులే లేవు. అమాంతం అతని చేతలు పట్టుకొని ఊపేసింది. అందరూ సరదాగా నవ్వుకుంటూ ఆనందిస్తూండగా మూడవ బెల్ కూడా అయింది. మొదటిరోజు ఎమ్.బి.ఎ. క్లాసులకి అందరు మిత్రులూ కలిసి హాజరయ్యారు. క్లాసులు పూర్తవగానే మాట్లాడుకుంటూ అందరూ బయటికి వచ్చారు. అనిల్ అన్నాడు 'అందరం కలిసి సరదాగా హొటల్‌కి వెళ్ళి పార్టీ చేసుకుందామా? ఈ రోజు చాలా రోజుల వ్యవధి తరువాత కలిసిన రోజుకదా! సరదాగా సెలబ్రేట్ చేసుకుందాం. ఎంత ఖర్చయినా ఫర్వాలేదు. ఏమంటారు? అని అందరి వంకా చూస్తూ అన్నాడు.

'ఒకే... బాస్... నీవు ఆఫర్ ఇచ్చినా ఆర్డర్ పాస్ చేసినా మేము ఏరోజు కాదన్నామనీ?' మైకేల్ అన్నాడు.

'అవును గురూ మామంతా పూర్ ఫామిలీ కుర్రాళ్ళం. ఏదో చదువుకోగలమే కానీ, బారీగా ఖర్చులు విందులు పార్టీలు ఇవ్వలేముకదా! పవన్ అన్నాడు.

‘అవును అనీల్... నీచేతే భారీగా దండిగా ఖర్చులుచేయిస్తూ అనుభవిస్తున్నాము జల్సాలు.. పార్టీలు.. రేపటి రోజు నీవు రాకున్నా, మారిపోయినా మాకు చాలా కష్టంగా వుంటుంది. ఈ అలవాట్లకి లోనయి. భయంగా వుంటుంది గురూ రేపటిరోజును తలుచుకుంటే... అంతెందుకు? ఇంక నీవు చదవవు, రావు అనుకుంటేనే తట్టుకకోలేకపోయాము ఉదయం’ అంటూ వివేక్ అభిమానాన్ని వ్యక్తపరిచాడు. అంతా విని అనిల్ నవ్వి ‘మీరంతా అలా అంటే నాకు బాధగా వుంటుంది. ఎంతో ఆనందం సంతోషం పంచుకోవటం కంటే నాకేం కావాలి? నాకా ఎవరూ తోడబుట్టినవారు లేరు ఆస్తిలో వాటాలకి. నాదా తరగని ఆస్తి. అన్ని కోట్లు నేనొక్కడినే తినగలనా? అందుకే డబ్బు ఖర్చయినా మీ అందరి ఆనందం నాకు పరమానందంగా అనిపిస్తుంది. డోంట్‌వర్రీ... మళ్ళీ ఎప్పుడూ డబ్బుల ప్రస్తావన తేకండి.. పదండి ఫస్ట్‌డేని జాలీగా గడుపుదాం. అంటూ అందరితో పాటు కదిలాడు అనిల్. ఎవరి బైకుమీద వాళ్ళ గర్ల్‌ఫ్రెండ్‌ను ఎక్కించుకుని సరాసరి అందరూ వాళ్లకి అభిమాన పాత్రమయిన హొటల్‌కు వెళ్ళి ఆగారు. అందరూ కలిసి ఎవరెవరకి ఏది ఇష్టమో అవి తెప్పించుకుని తిన్నారు. అనిల్ బిల్ పే చేసాడు. తిరిగి ఇళ్ళకు బయలుదేరారు. అనిల్ ఊహను ఆమె ఇంటికి కాస్త ఇవతలగా దింపి బై చెప్పి వెళ్ళిపోయాడు.

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 36 బి

## మిస్టరీ

***జరిగినకథ: సుశీల్ గ్రూపువారంతా ఎంట్రెన్స్ పాసయి ఎమ్.బి.ఏ.లో సీటు సంపాదించుకొని పై కాలేజీల నుంచి వచ్చి ఈ కాలేజీలో చేరిన కొత్త వేరే! అనీల్ గ్రూపులో అదే కాలేజీలో డిగ్రీ పూర్తి చేసుకుని ఎమ్బిఏలో సీటు సంపాదించుకుని వచ్చి చేరిన పాత విద్యార్థులే మరో పదిమంది వరకూ వచ్చి వీరి స్నేహం చూసి వారితీచేరార***

***(ఇక చదవండి)***

యధావిధిగా కాలేజీ రన్ అవుతోంది. అనీల్ సంపన్నుడు ఖర్చు చేసేవాడు అయినా అధికారదాహం లేదతనికి. కానీ మైఖేల్‌కి ఆ అలవాటు ఉంది. కాలేజీలో ప్రతి విషయంలో ప్రతి ఒక్కరి విషయంలో మంచి చెడ్డలు ఏవి జరిగినా, చూసినా, అన్నింట్లో తలదూరుస్తూంటాడు. ఒకందుకు ప్రిన్సిపాల్ అతన్ని ఆ విషయంలో మెచ్చుకుంటూనే ఉంటాడు. బాధ్యతగల కమాండింగ్ ఉన్న విద్యార్థి మైఖేల్ అంటూ కాలేజీలో మరో గ్రూపు వీళ్ళ ఐదుగురిదే కాక, మరో పదిమంది కలిసి ఓ చిల్లరి అల్లరి గ్రూపుగా ఏర్పడ్డారు. దాని లీడరు సుశీల్. ఆ పదిమందీ కలిసి కాలేజీలో ఏదోరకం అల్లర్లు సృష్టించడం, ఆడపిల్లల్ని ఆటపట్టించడం జోలికే రాడుకానీ, ఊహని కలవాలి, ఊహతో స్నేహం చేసుకోవాలి, ఊహతో మాట్లాడాలి అన్న తపనతో ఆమె వెంటపడుతూంటాడు. అది ఆమెకు నచ్చదు. సుశీల్ గ్రూపువారంతా ఎంట్రెన్స్ పాసయి ఎమ్.బి.ఏ.లో సీటు సంపాదించుకొని పై కాలేజీల నుంచి వచ్చి ఈ కాలేజీలో చేరిన కొత్త వేరే! అనీల్ గ్రూప్‌తో అదే కాలేజీలో డిగ్రీ పూర్తి చేసుకుని ఎమ్.బి.ఏ.లో సీటు సంపాదించుకుని వచ్చి చేరిన పాత విద్యార్థులే మరో పదిమింది వరకూ వచ్చి వీరి స్నేహం చూసి వారితీ చేరారు. షంతే సవ్యంగానే కొత్త కోర్సు ప్రారంభమయి సాగిపోతున్న సుశీల్ ప్రవర్తన మైఖేల్‌కి నచ్చక కాలు దువ్వుతూండేవాడు అప్పుడప్పుడు. సుశీల్‌కి ఆవేశం, కోపం, ఉద్రేకం ఎక్కువ. మైఖేల్‌కి అదికార దాహం ఎక్కువ. అందువల్ల ఊహ తన ప్రాణస్నేహితుడు అనీల్‌కి లవ్వర్ అయినందువల్ల అనీల్ ఏమీ అనకున్నా సుశీల్‌తో మైఖేల్ మాత్రం పోరాడేవాడు. ఆమెతో నీకే స్నేహం పోరా పో అంటూ దానికి సుశీల్ మరింత పట్టుదలగా ఊహని పలకరించేవాడు. ఆరోజు ప్రిన్సిపాల్ స్టూడెంట్స్ అందరినీ ఏకమొత్తంగా హాజరుపరచి హాలులో ఈ కాలేజీ బాగోగులకు, మంచి చెడ్డలు చూసుకునేందుకు ఓ బాధ్యతగల విద్యార్థి అవసరం. అందుకని మైఖేల్‌ని నేను సజెస్ట్ చేస్తూ లీడర్‌షిప్ ఇవ్వాలనుకుంటున్నాను. మీ కాలేజీ పిల్లలందరి బాద్యతలు, మంచి చెడ్డలు

చూసుకోవడం కోసం, పట్టించుకోవడం కోసమే విద్యార్థులకు ఓ లీడర్ అవసరం! అది అతనయితే చేయగలడు, తీర్చగలడు అనే నమ్మకం నాకుంది కనుక. ఈ నిర్ణయం తీసుకున్నాను. ఏమంటారు మీరంతా? అన్నారు. అందరు ఆయన నిర్ణయానికి ఓ.కె. సార్ అన్నారు. హర్షించారు. ప్రశంసించారు. కానీ సుశీల్ గ్రూపు వారంతా, ఆ పని మా బ్రదరు అదే సుశీల్ కూడా చేయగలడు, ఆ పట్టమేదో వీడికే కట్టండి. అంటూ అరిచాడు. ప్రిన్సిపాల్ ఆలోచించి ఇరుపార్టీలు ఏర్పడటం వలన తగాదాలకు చోటు ఉంటుంది. రెండు పార్టీలు కలిసికట్టుగా ఉంటేనే కాలేజీలో ప్రశాంతత, విద్య ఏ ఆటంకం లేకుండా సాగటం జరుగుతుంది. అయితే అవి నిర్విఘ్నంగా సాగాలని ఆశిస్తూ నేను ఓ ఆలోచన చేసాను. మీ రెండు పార్టీలు కలిసి  పనిచేయాలి. కలిసికట్టుగా ఉండాలి. అందుకనే మైఖేల్ మొదటి లీడర్‌గాను, సుశీల్ రెండవ లీడర్‌గాను ఉండి, ఈ కాలేజీ విద్యార్థుల మంచి చెడ్డలు, బాధ్యతలు, ఫంక్షన్స్ విషయాలు, అన్నీ బాధ్యతగా చూసుకోవాలని ఆదేశిస్తూ నిర్ణయించడం జరిగింది.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**మహిళ - డైలీసీరియల్ - 37**

**మిస్టరీ**

***జరిగినకథ: ఎం.బి.ఏ. చదువుతున్న స్టూడెంట్సు అంతా సరదాగా గడుపుతుంటారు. వారిలో మైఖేల్‌కు అదికారదాహం ఎక్కువ. అన్ని పనుల్లో తానుండాలనుకుంటాడు. అన్ని విషయాల్లో జోక్యం చేసుకుంటాడు. కాలేజీకి ఏకగ్రీవంగా లీడర్‌గా ఎన్నికవుతాడు. ప్రిన్సిపాల్ ఎన్నికలులేకుండా మైఖేల్ పేరును ప్రపోజ్ చేస్తాడు.***

***(ఇక చదవండి)***

మీ రెండు పార్టీలు కలిసి పనిచేయాలి. కలిసికట్టుగా ఉండాలి. అందుకనే మైఖేల్ మొదటి లీడర్‌గాను, సుశీల్ రెండవ లీడర్‌గాను ఉండి, ఈ కాలేజీ విద్యార్థుల మంచి చెడ్డలు, బాధ్యతలు, ఫంక్షన్స్ విషయాలు, అన్నీ బాధ్యతగా చూసుకోవాలని ఆదేశిస్తూ నిర్ణయించడం జరిగింది. దీనికి మీకందిరికీ ఒప్పందమేనా? అంటూ అడిగారు. ఓ నిమిషం వాళ్ళలో వాళ్ళు సుశీల్ గ్రూపు వాళ్ళు గొణుక్కున్నా, ఆలోచించుకొని, 'సరేసార్ మీ ఇష్టం' అన్నారు. మొత్తానికి ఫంక్షన్ల గొడవలు, హంగామాలు, లేకుండానే లీడర్‌షిప్‌లు అంటగట్టి ప్రశాంతంగా కాలేజీ విద్యార్థుల బాధ్యతలు అప్పగించారు ప్రిన్సిపాల్. అందరూ ఆనందం వ్యక్తం చేసి ఎవరి క్లాసులకి వాళ్ళు వెళ్ళిపోయారు.

క్లాసులో మైఖేల్‌ని అందరూ అభినందించారు. మైఖేల్‌కి అసలే అధికారదాహం ఎక్కువ. పదవి పట్టం వచ్చేవరికి అతనిలో చెప్పలేనంత ఆనందం కలిగింది.

అనిల్ అన్నాడు నవ్వుతూ... 'వారెవ్వా... క్యాబాత్‌హై! మీ నాన్నగారు జోసఫ్‌గారు కార్మికుల లీడర్. నువ్వు ఈ కాలేజీ లీడర్‌వి. లీడర్‌షిప్ మీ వంశపారంపర్యం అన్నమాట!'

'అలాంటిదేం లేదుకానీ... ఒరేయ్ నీకెన్నిసార్లు చెప్పాలిరా. మానాన్న పేరు జోసెఫ్‌కాదు... యూసఫ్ అని... అయినా జోసఫే అంటావేరా భడవా...' నవ్వుతూ అడిగాడు.

'అవుననుకో.. యూసఫ్ అంటం మర్చిపోతూ జోసఫ్ అనడం అలవాటై పోయింది ఇకనుంచీ జోహపే అంటాను. యూసఫ్ అనను సరేనా? అరెరే మళ్ళీ... ఛీ... ఇకపై యూసఫ్ అంటాలేరా.. సరేరా?' అంటూ మళ్ళీ నవ్వుతో సమాధాన మిచ్చాడు. అనీల్.

మైఖేల్‌కి పేర్లు మార్చిపిలిచినా, పలికినా ఇష్టం వుండదు. కాస్త ముక్కుసూటి మనిషి. సిస్టమ్స్ ఫాలో అవుతాడు. క్లాస్ అవర్స్ అవగానే అందరూ బయటికి వచ్చారు. కాసేపు సరదాగా కాలేజీ ఆవరణలో గపిడి, కబుర్లు చెప్పుకుని, ఎవరికి వారు 'బై...బై'లు చెప్పుకుని విడిపోయారు. గేటు ఇవతలకి రాగానే ఊహని సుశీల్ కలిసి 'ఇంటి వరకూ డ్రాప్ చేయనా?' అంటూ అడిగాడు.

'నో థాంక్స్' అంటూ ఊహ సాగిపోయింది ముందుకు. అయినా సుశీల్ వెంటపడ్డాడు బైకుతో. అది చూసి అనిల్ ఊహ దగ్గరకు బైక్‌తో వచ్చి 'రా... ఊహ్..' అంటూ ఎక్కించుకొని, ఒకసారి సుశీల్ వంక కోపంగా చూసి 'బై' అంటూ విష్‌చేసి మరీ ఆమెతో మందుకు కదిలిపోయాడు.

సుశీల్ అనీల్ మీద కసిగా ఓ చూపు విసిరి కాలునేలకేసి రాశాడు. 'నీ అంతు చూస్తా!.. నా సంగతి తెలిసేలా చేస్తా! నేనేంటో నిరూపిస్తా... ఫోజుకొట్టే నాయాలా!...' అంటూ తిట్టుకొని సాగిపోయాడు అక్కడినుండి.

* * *

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

**మహిళ - డైలీసీరియల్ - 38**

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీలో ఎన్నికలు వగైరాలు లేకుండా మైఖేల్‌ను ఫస్ట్ లీడర్‌గా, సుశీల్‌ను సెకండ్ లీడర్‌గా అందరి బాధ్యతలు నిర్వహించమని ప్రిన్సిపాల్ చెప్పారు. ఆప్రకారంగా నడుచుకుంటూంటారు. ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు.***

***(ఇక చదవండి)***

ఆరోజు కాలేజ్ లాస్ట్ అవర్స్‌లో స్టూడెంట్స్ అంతా కలిసి సరదాగా పిక్నిక్ వెళ్ళిరావాలని ప్లాన్ చేసుకున్నారు. అదేమాట ఒకరికొకరుగా అందరి నోటా వెళ్ళి అందరి చెవుల్లోనూ పడింది. అందరూ కలిసి ఒకేచోట గుమిగూడి సమావేశమై పిక్‌నిక్‌ని వెళదామంటే వెళ్లాం అనుకున్నారు. అనిల్ ‘ముందు ఈ విషయం ప్రిన్సిపాల్ గారి ముందు ఉంచి పర్మిషన్ తీసుకోవాలిగా’ అన్నాడు అందరినీ ఉద్దేశించి.

‘అవును పర్మిషన్ తీసుకోవాలి.... మీ అందరి తపరుపనా మాట్లాడి అది నేతెస్తాగా! ఇంతకీ ఎక్కడికెళదామని మీ అందరి అభిప్రాయం? ‘మైఖేల్ అన్నాడు.

‘ఎక్కడికో అక్కడికి...’ ప్రవీణ్ అన్నాడు.

‘అలా అంటే కుదరదు... ముందు ప్లేస్ కూడా ఆలోచించుకుని నిర్ణయించుకోండి. ఆ తర్వాతే ప్రిన్సిపాల్ గారి ముందు విషయం ఉంచి పర్మిషన్ అడుగుదాము....’ మైఖేల్ చెప్పాడు.

‘అనీ నిజమే ... ఎక్కడికి వెళ్తున్నామో ఆయనకి చెప్పాలికదా! ఆ పిక్నిక్ స్పాట్ ఏదో ఎక్కడో కూడా ప్లాన్ చేసుకుందాం! ఆ తర్వాతే పర్మిషన్!’ అంటూ ఊహ? అంది.

అందరూ కలిసి ఒక ప్రదేశాన్ని చెప్పసాగారు. ఇది కాదనివాళ్ళు, అది కాదని వీళ్ళు ఇలా చాలాసేపు కుమ్ములాడుకున్నారు ఆలోచనలతో. ఆఖరికి ఒక స్పాట్ ఎన్నుకున్నారు. అందరికీ అది నచ్చింది. ‘సరే’ అంటే సరే అనుకున్నారు. ఆ సాయంకాలమే కొంతమంది ప్రిన్సిపాల్ ముందుకు వెళ్ళి విషయం చెప్పారు. ‘సరదాగా కాలేజీ తరుపున స్టూడెంట్స్ అంతా కలిసి పిక్నిక్‌కి వెళ్ళి ఎంజాయ్ చేసివస్తాము’ అంటూ అడిగారు కోరస్‌గా.

'ఎవరో ఒకరు విషయం చెప్పండి అర్ధమయ్యేలా! అంతేగాని అందరూ కలిసి సినిమా పాటల్లో కోరస్‌లాగా అరవకండి శృతికలిపి' అంటూ ప్రిన్సిపాల్ విసుక్కున్నారు. అపుడు సుశీల్ ముందుకొచ్చి విషయం వివరించాడు. దానికి మైఖేల్ వంతపాడాడు.

అంతా విని ప్రిన్సిపాల్ ఆనందంగా 'అయితే మీ స్టూడెంట్స్‌లో అన్ని గ్రూపులవారూ కలిసి వున్నట్లేనా? ఏ గొడవలూ మీలో మీకు లేవు కదా?' అంటూ అడిగారు.

'అందుకే కదా సార్, అందరం కలిసే వెళ్తమంటున్నది. మాలో మాకు ఏతేడాలూ లేవు. ఉన్నవి రెండే రెండు గ్రూపులు. దానిని మీరే కలుపుతూ మొదటిలీటర్, రెండవ లీడర్ అంటూ అధారిటీలు ఇచ్చి మరీ ఒకటి చేసారు. మాలో మాకు స్నేహభావాలే తప్ప మరే గొడవలూ లేవూ రావూ...' అంటూ అనీల్ చెప్పాడు.

అయితే సరే! అలాగే వెళ్ళిరండి. ఒకటి మాత్రం చెప్తున్నా... అందరూ వినండి... మైఖేల్, సుశీల్  మిమ్మల్ని అక్కడ మానిటరింగ్ చేస్తారు. వాళ్ళ అదుపు ఆజ్ఞల్లో వాళ్ళ మాటవింటూ మీరు నడుచుకోవాలి. అంతేకాని మీ ఇష్టం వచ్చినట్లు మీరు బిహేవ్ చేయకూడదు. అక్కడ అమ్మాయిలూ, అబ్బాయిలూ మీరంతా సెపరేట్‌గా మసలాలి.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 39

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీలో ఎన్నికలు వగైరాలు లేకుండా మైఖేల్‌ను ఫస్ట్ లీడర్‌గా, సుశీల్‌ను సెకండ్ లీడర్‌గా అందరి బాధ్యతలు నిర్వహించమని ప్రిన్సిపాల్ చెప్పారు. ఆప్రకారంగా నడుచుకుంటూంటారు. ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు.***

***(ఇక చదవండి)***

మీ ఇష్టం వచ్చినట్లు మీరు బిహేవ్ చేయకూడదు. అక్కడ అమ్మాయిలూ, అబ్బాయిలూ మీరంతా సెపరేట్‌గా మసలాలి. కలిసిమెలిసి తిరగటాలు, వుండడాలు నాకిష్టం వుండదు. అలా మీరు చేసినట్లు నాకు తెలిసిందా.. మీరు వచ్చాక సస్పెండ్ చేసేస్తాను. మిమ్మల్ని! తెలిసిందా?! అంటూ హెచ్చరించారు.

'అలాగే సార్, మీరు చెప్పినట్లే చేస్తాం...' అంటూ అంతా హామీ ఇచ్చారు.

'మైఖేల్, సుశీల్ నే చెప్పింది విన్నారుగా! బాధ్యతంతా మీదే. అలా అయితేనే వెళ్ళండి! ఏమంటారు?' అంటూ ప్రిన్సిపాల్ అడగానే 'సరేసార్ మేము జాగ్రత్తగా చూసుకుంటాము. మీకు కానీ మన కాలేజీకికానీ, బ్యాడ్‌నేమ్ రానివ్వము' అంటూ హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ 'సరే వెళ్ళిరండి!' అని అనటంతో అందరూ ఆనందంగా అక్కడి నుండి కదిలారు బయటికి.

అందరూ సరదాగా పిక్నిక్ బస్సుని బ్యానర్‌లతో అలంకరించి బస్సెక్కారు. స్పాట్‌ని చేరేవరకూ కూడా అందరూ సరదాగా ఆటలు, పాటలు, క్విజ్ లు, అంతాక్షరిలు, ఇలాంటి సరాదాలు చేసుకున్నారు. గంటల ప్రయాణం నిమిషాల నిమిషాల ప్రయాణంగా జరిగి మొత్తానికి స్పాట్ చేరుకున్నారు. అందరూ ఎవరి బ్యాగ్‌లతో వాళ్ళు దిగారు. ముందుగా ఒక ప్లేసు చూసుకున్నారు. కూర్చోవటానికీ తినడానికీ వస్తువులు బరువులను అక్కడ వుంచడానికి. మొదట కాస్సేపు అక్కడ కూర్చున్న తర్వాత జట్లుజట్లుగా గుంపు గుంపులుగా నలుగురూ నాలుగు దిక్కులను చూసేవంకతో అటూ ఇటూ వెళ్ళిపోయారు. స్వప్న, రోజా, సుధలతో... ఊహ అంది... 'రాణి కూడా వస్తే బాగుండేదికదా!' అంటూ.

‘అవుననుకో, పాపం వాళ్ళమ్మగారికి అస్సలు బాగుండలేదుకదా! లేవలేకపోతున్నారామె. మంచం మీద నుంచి! అది అలాంటప్పుడు ఈ సమయంలో ఆవిడ్ని వదిలి ఎలా రాగలదు పాపం?’ రోజా అంది.

‘అవునే రోజా.. నువ్వు రాణి ఇంటి పక్కనే వుంటావుకదా, వాళ్ళమ్మగారు దానితో గొడవపడే రోగం తెచ్చుకున్నారట కదా! అది నిజమేనా? అసలేం జరిగిందే?’ ఊహ అడిగింది రోజాని.

‘ఏముందీ అది తన ప్రేమ విషయం అదే మైఖేల్‌ను ప్రేమించినట్లు పెళ్ళి చేసుకోవాలనుకున్నట్లుగాను చెప్పింది... ఆవిడ తన తమ్ముడినిచ్చి దానికి కట్టబెట్టాలని చూస్తోందట. అందుకే అది కంగారుపడి అసలు విషయం చెప్పేసింది...’ అంటూంటే మధ్యలో కలుగుజేసుకొని స్వప్న - చెప్పంగానే ఆవిడ రెచ్చిపోయి అరిచిందా? కొట్టిందా? అంతలా రోగం తెచ్చుకుని మంచం పడిపోవడానికి?’ అంది.

‘అంతపనీ చేసింది. రెచ్చిపోయి అరవడమేకాదు రెండు తగిలించిందటకూడా... అతను కులంవేరు. మన కులం వేరు. పైగా అతని తండ్రిది మరో కులం, ముస్లిం అతను. అతనే క్రిస్టియన్ కుర్రాడు దొరికితే వదిలేయ లేక తనింట్లో ఆశ్రయం ఇచ్చి కొడుకులా పెంచుకున్నాడు అక్కడికి వాళ్ళిద్దరివీ రెండు కులాలలు. దానికి తోడు నీది మూడో కులంగా వాళ్ళింటో కోడలిగా వెళతావా? సిగ్గులేదూ అంటూ కొట్టందట కూడా...

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**మహిళ - డైలీసీరియల్ - 40**

**మిస్టరీ**

***జరిగినకథ: కాలేజీలో ఎన్నికలు వగైరాలు లేకుండా మైఖేల్‌ను ఫస్ట్ లీడర్‌గా, సుశీల్‌ను సెకండ్ లీడర్‌గా అందరి బాధ్యతలు నిర్వహించమని ప్రిన్సిపాల్ చెప్పారు. ఆప్రకారంగా నడుచుకుంటూంటారు. ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు.***

***(ఇక చదవండి)***

క్రిష్టియన్ కుర్రాడు దొరికితే వదిలేయ లేక తనింట్లో ఆశ్రయం ఇచ్చి కొడుకులా పెంచుకున్నాడు అక్కడికి వాళ్ళిద్దరివీ రెండు కులాలలు. దానికి తోడు నీది మూడో కులంగా వాళ్ళింటో కోడలిగా వెళతావా? సిగ్గులేదూ అంటూ కొట్టందట కూడా...

'చెటకటంత కూతురిని కొట్టడం కూడానా? ఆవిడకి చేతులెలా వచ్చాయి?' సుంద అంది కోపంగా చూస్తూ.

'అయితే ఆ తర్వాత ఏం జరిగిందే? కాలేజీ కూడా మాన్పించేసిందా అందుకే ఆవిడ! పాపం అది ఓ వారంరోజులుగా కాలేజీకి కూడా రావడం లేదు...' ఊహ అడిగింది.

'ఏమో ఆ సంగతయితే తెలీదు కానీ, జరిగింది ఇది... మైఖేల్‌తో 'పెళ్ళిస్తూ ఆమెకిష్టంలేక అరిచీ, అరిచీ, ఇది ఎదరిస్తే. ఆవేశపడి మొత్తానికి గుండెనెప్పి తెచ్చుకుంది. ఆవిడకి తగ్గాలి. అప్పుడు అది కాలేజీకి రావాలి. అందాకా ఏ విషయాలో తెలీవు.. నేను చూడటానికి వెళ్తే కూడా వాళ్ళమ్మ నన్ను తిట్టింది.. అనుమానించింది. 'ఏం... ఆ మైఖేల్ ఊసులు తెచ్చావా నాకూతురి దగ్గరకు' అని మూతి ముడుచుకుంది రోజా.

'ఆవిడన్నదీ నిజమేకదా, మామగారిది ఓ మతం, ఎ,త పెంపుడు తండ్రయినా పెంచాడుగా, అల్లుడిదో మతం, కూతురిదో మతం, ఏం బావుంటుంది చెప్పు పెళ్ళి చేసుకున్నా!' స్వప్న అంది.

' ఈ సంగతి మైఖేల్‌కి తెలుసా?' ఊహ అడిగింది.

'బావుంది... నాకేం తెలుసు అతనికి తెలుసో లెదోనని.. అంది రోజా పోనీలే మనకదందుకులే... అసలే అతనోరకం మనిషి... ఒట్టి కోపిష్టి రకం...' సుధ అంది.

వీళ్ళు మాటలు ఇలా రాణి రానందుకు సాగిపోతున్నాయి. ఇంతలో వివేక్, పవన్, ప్రవీణ్, అనీల్ వచ్చారు. వస్తూనే, 'మొత్తానికి ఆడంగులు అనిపించుకున్నారు. కూర్చున్నచోటనే కూర్చుండిపోయారా కబుర్లు చెప్పుకుంటూ ఈ కబుర్ల కోసమయితే ఇక్కడిదాకా ఇంతదూరం రావటం ఎందుకు? అక్కడే ఎక్కడో క్లాసులు మానుకుని మరీ కూర్చొని చెప్పుకోవచ్చుగా... అనీల్ అన్నాడు నవ్వుతో...

'అదేంకాదు ఏదో మాటొచ్చి అదే మాట్లాడుకుంటూ కూర్చుండిపోయాం అంతే.. అంటూ లేచింది ఊహ. అందరూ ఎవరి జంటలతో వాళ్ళు అటూ ఇటూ కబురుచెప్పుకుంటూ మెల్లగా జారుకున్నారు. ఎంతయినా ప్రేమికులు కదా! ఒంటరితనం ప్రశాంత వాతావరణం కోరుకుంటారు. చల్లగా ఎవరికి వారు ఆ చెట్ల కిందకి ఈ చెట్లకిందకీ, పొదలచాటుకీ జారుకున్నారు. వాతావరణం చాలా బావుంది. ఆకాశం మబ్బులు కమ్మివుంది. చల్లని గాలులు హాయిని గొల్పుతూ వీస్తున్నాయి. ప్రశాంతత - పైగా ఏకాంతం, అందుకే ఆ నాలుగు జంటలూ కూడా కబుర్లు చెప్పుకుంటూ. చుట్టూ పరిసరాలనీ, మనుషులనీ కూడా మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు. ఎన్నడూ లేనిది ఆ వాతావరణం వాళ్ళని మరింత దగ్గరగా, ఒక

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 41

## మిస్టరీ

***జరిగినకథ: ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు. పిక్నిక్‌లో అందరూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ గ్రూపులుగా విడిపోయి తిరుగుతూ వుంటారు. అనిల్... ఊహ ఒంటరిగా ఒక పొదచాటున వుండటం చూసి మైఖేల్ కోపంగా పిలుస్తాడు.***

***(ఇక చదవండి)***

ప్రశాంతత - పైగా ఏకాంతం, అందుకే ఆ నాలుగు జంటలూ కూడా కబుర్లు చెప్పుకుంటూ. చుట్టూ పరిసరాలనీ, మనుషులనీ కూడా మర్చిపోయి ప్రవర్తిస్తున్నరు. ఎన్నడూ లేనిది ఆ వాతావరణం వాళ్ళని మరింత దగ్గరగా, ఒకరి నొకరు ఆనుకునేలా, గిలిగింతలు పెడ్తూ ఒకరి కౌగిలిలో ఒకరు ఒదిగిపోయేలా, చేసింది. ఆ గువ్వల జంటలను చూస్తే గువ్వపిట్టలకే అసూయ కలిగేలా వుంది.

సరిగ్గా అటువంటి సమయంలోనే మైఖేల్ అటుగా వచ్చాడు. అనిల్ ఊహలని ముందుగా చూసాడు. 'ఏయ్! అనిల్, అనిల్ నిన్నే ఏం చేస్తున్నావు అక్కడ? ఇలారా బయటకి అంటూ అరిచాడు కోపంగా...

అనిల్ వినిపించుకోలేదు. వినేస్థితిలో లేకుకూడా... ఏయ్ అనిల్ నిన్నే...' అంటూ అమాంతం వచ్చి కాలర్ పుచ్చుకొని వెనక్కి లాగాడు. ముందు అనిల్ నిర్ఘాంతపోయాడు. ఊహ సిగ్గుతో చచ్చిపోయింది. తలదించుకొని నాలుగడుగులు వెనక్కిపోయింది. అనిల్ తేరుకుని మైఖేల్‌ను చూస్తూ 'ఏంటీ నీ జబర్‌దస్తీ! నేనేం చేస్తే నీకెందుకు? ఆఁ... మేమిద్దరం లవర్స్‌మి. మా యిష్టం ఏమైనా చేసుకుంటాం. అడగడానికి నువ్వేవరు నా అబ్బవా? అమ్మవా? ఛల్‌బే...' అన్నాడు కోపంగా... అలాంటి భాషా మాటలు వినడం మొదటిసారి ఊహకి. అందుకే బిత్తరపోయి చూసింది. మైఖేల్ మాత్రం 'నేనెవరినా? మీ అంధరికి మానీటర్‌ని. మీ అందరి మంచి చెడ్డలు ఇలాంటి చెడు ఆవాంఛనీయాలు ఏమీ జరగకుండా చూడాలని ప్రిన్సిపాల్‌గారు నాకు ఆర్డరు వేసారు. రైట్స్ ఇచ్చారు. నా బాధ్యతను నేను సక్రమంగా చూసుకుంటానని నేను ఆయనకి మాట ఇచ్చాను. ప్రామిస్ చేస్తాను. అందుకే మీకీ పిక్నిక్ పర్మిషన్ వచ్చింది. పైగా వెధవపనులు చేస్తున్నదే కాకుండా ప్రశ్నిస్తున్నావా? నువెవ్వరు అంటూ?' అని గట్టిగా జవాబిచ్చాడు. ఇద్దరి మధ్యా అలాచాలాసేపు ఆమాటా ఈ

మాటా పెరిగి చివరికి ఒకరినొకరు కొట్టుకునే పరిస్థితి వచ్చింది. అది చూసి అందరూ అక్కడికి గుమిగూడారు.

'ఏం జరగింది? ఈ ఘర్షణ దేనికి' అంటూ వాళ్ళిద్దర్నీ చెరోవైపుకు లాగి బలంగా పట్టుకుంటూ అడిగారు.

'ఛీ!... ఛీ!... వాడొక విశ్వాసఘాతకుడు. వాడు నా క్లోజ్‌ఫ్రెండేమిటి? యూస్‌లెస్‌ఫెలో ...' అంటూ ఛీత్కరించాడు అనిల్.

'వాడోరోగ్... ఆడవాళ్ళతో ఎలా బిహేవ్ చేయాలో తెలియనివాడు. పెళ్ళి కాకుండానే ఊహని మభ్యపెడుతూ వాడుకోవాలని చూస్తున్నాడు. ఈ పిక్నిక్ స్పాట్‌లో వంటరిగా చూసి, పైగా ఓపెన్‌గా సిగ్గు శరం లేకుండా.. పశువులా' రెచ్చిపోయి సమాదానం ఇచ్చాడు అందరికీ మైఖేల్.

'నా యిష్టం, అడగడానికి నువ్వెవరు?' అంటూ అనిల్ వాళ్ళ చేతుల్లోంచి విడిపించుకుని వచ్చి మైఖేల్ కాలర్ పుచ్చుకున్నాడు.

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 42

## మిస్టరీ

***జరిగినకథ: ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు... పిక్నిక్‌లో అనిల్.. ఊహ ఒంటరిగా ఒక పొదచాటున వుండటం చూసి మైఖేల్ కోపంగా పిలుస్తాడు... వారిద్దరి వైఖరిని మైఖేల్ ఖండించడంతో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగుతుంది.***

***(ఇక చదవండి)***

'నా యిష్టం, అడగడానికి నువ్వెవరు?' అంటూ అనిల్ వాళ్ళ చేతుల్లోంచి విడిపించుకుని వచ్చి మైఖేల్ కాలర్ పుచ్చుకున్నాడు. ఇద్దరూ, అందరూ గట్టిగా పట్టుకున్నా, ఎవరిబలాలు వాళ్ళు ఉపయోగించుకుని ఆవేశంగా ఉద్రేకంగా ఒకళ్ళనొకళ్ళు కొట్టుకుని ఆఖరి తలలకి గాయం చేసుకున్నారు కూడా! ఇద్దరి తలలకీ రక్తం రావడం చూసి అందరూ భయపడ్డారు. సుశీల్ తన గ్రూపు వారితో వచ్చి అనిల్‌ని ఊహనీ నానా మాటలూ అని మైఖేల్‌కే బాగా సపోర్టు ఇచ్చాడు. సుశీల్ తనవైపుకి న్యాయం చెప్పడం, సపోర్టు ఇవ్వడం చూసి మైఖేల్ సుశీల్‌కి అనీల్ మీద మరింత చాడీలు చెప్పసాగాడు. అదిచూసి కొందరు అనిల్ వైపుకి మరికొందమంది మైఖేల్ సైడుకు వచ్చారు. వీళ్ళందిరినీ సుశీల్ అదే అవకాశంగా తన గ్రూపులో చేర్చుకుని, 'ఈరోజు నుంచి వీళ్ళంతా మన పార్టీలో వుంటారు. మనవాళ్ళు. మన దోస్తులు. వీళ్ళని మనం సపోర్టు ఇస్తూ చూసుకోవాలి' అంటూ మైఖేల్ చెయ్యి అంకుకుని షేక్‌హ్యాండ్ ఇచ్చి కౌగలించుకున్నాడు.

ఊహని సుశీల్ కూడా ప్రేమించాడు. కానీ ఊహకి సుశీల్ అంటే ఇష్టం ఏమాత్రం లేదు. అందుకే సరిగా మాట్లాడదు. ముక్తసరిగా వుంటుంది. సుశీల్ కూడా డిగ్రీ అదే కాలేజీలో చదివి ముందు నుంచీ అతనంటే అసహ్యం అని చెపుతున్నా వినకుండా, వన్‌వేలో ఊహని ప్రేమించసాగాడు. కానీ అనీల్‌ని ఊహ ప్రేమిస్తోందని, అనిల్ ఊహా ప్రేమించుకుంటున్నారనీ, అందుకే ఆమె తనని వేరుచేస్తూ, దూరంగా వుంచుతూ వుందని మొదటి నుండీ అనిల్ మీద కక్ష పెంచుకున్నాడు. అయితే అవకాశం కోసం ఏనాటినుంచో ఎదురుచూస్తూన్నాడు. అదీకాక, ఊహకోసం అనిల్ ఎం.బి.ఎ. ఎంట్రన్స్‌కి వచ్చాడని తెలుసుకునే, తనూ తనకిక చదువు ఇష్టం లేకున్నా, తల్లీ, మామయ్యల ప్రోత్సాహం, ప్రోద్బలంతో' ఊహకోసం ఇంకా తానుకూడా చదవాలి' అని అనుకుంటూ కష్టపడి ఎంట్రన్స్ పాసయి మొత్తానికి అందరితోపాటుగా తనూ సీటు సంపాదించుకున్నాడు. మొదటి నుండీ సుశీల్ అనీల్ మీద పగపట్టి వున్నాడు. అందుకే అదో సదవకాశంగా భావించి ముందుగా

మైఖేల్‌ని మరి కొంత మంది అనిల్ గ్యాంగ్‌లో వాళ్ళనీ తన వైపుకు లాగేసుకున్నాడు. అనీల్‌కి మైఖేల్ మాటలంటూంటే, పరాయి, విరోధి గ్రూపు వారితో చేరిపోతుంటే చాలా అసహ్యం, కోపం కలిగాయి. ఒకళ్ళనొకళ్ళు దుయ్యబట్టుకుంటూ తూలనాడుకుని రెచ్చిపోతూ, 'నీ అంతుచూస్తారా?' నీ అంతు నేనే చూస్తా రా?' ఇలా అనుకున్నారు.

'నా అంతు నువ్వేం చూడగలవు? డబ్బు దస్కం లేని నిరుపేదవు. నా డబ్బుతో ఆధారపడి బ్రతుకుతున్నవాడివి. నీ అంతే నేను త్వరలో తేల్చకుంటే నాపేరు అనీల్ కాదు... కాసుకో...' అంటూ అక్కడినించి తన గ్రూపు వారితో ఊహతో కదిలిపోయాడు.

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 43

## మిస్టరీ

***జరిగినకథ: ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు. పిక్నిక్‌లో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగుతుంది. సుశీల్ ఇదే అవకాశంగా తీసుకుని అనిల్‌ని నానామాటలూ అని మైఖేల్‌కి సపోర్టు చేసాడు. మిత్రులంతా రెండు గ్రూపులుగా విడిపోయారు.***

***(ఇక చదవండి)***

'నా అంతు నువ్వేం చూడగలవు? డబ్బు దస్కం లేని నిరుపేదవు. నా డబ్బుతో ఆధారపడి బ్రతుకుతున్నవాడివి. నీ అంతే నేను త్వరలో తేల్చుకుంటే నాపేరు అనీల్ కాదు... కాసుకో...' అంటూ అక్కడినించి తన గ్రూపు వారితో ఊహాతో కదిలిపోయాడు. మైఖేల్ సుశీల్‌తో కలిసి వెళ్ళాడు. ఊహ ఏడుస్తూంటే ఆమె ఫ్రెండ్సు ఓదార్చారు. 'ఏడవకే' అంటూ సరదాగా సాగవలసిన పిక్నిక్ కాస్తా గలాటాగా జరిగేసరికి అందరూ వచ్చేటప్పుడు వున్న సంతోషాలు, ఉత్సాహాలు, సంబరాలు, లేకుండానే వెళ్ళేటప్పుడు అతి నిరుత్సాహంగా తిరుగు ప్రయాణమయ్యారు

* * *

గ్రూపు చెదిరిపోయింది. అనిల్‌లో ఉత్సాహం బాగా తగ్గిపోయింది. కసితో శరీరం ఊగిపోతోంది. అది చూసి పవన్, ప్రవీణ్, వివేక్‌లు అనిల్ నువ్విలా సైలెంట్‌గా కూర్చోవటం మేము భరించలేకపోతున్నాము. ఆ మైఖేల్‌కి బుద్ధిచెప్పాలి. ఎలాగయినా మన దారిలోకి తెచ్చుకోవాలి. నీ పైసలెన్నో తిన్నాడు. ఆఖరికి నీకే ఎదురుతిరిగాడు. అంటూ ఒకరు...

'అవును... వాడికి బుద్ధిచెప్పాలి. అందుకు ఏదో ఒకటి చెయ్యాలి' అంటూ మరొకరు...

'చూడు అనిల్... నిన్నటిదాకా నీ తిండితినీ చివరికి నీకే ఎదురు తిరిగాడు ఆ రాస్కెల్. నువ్వు ఊఁ అను, తీసుకొచ్చి నాలుగుతన్ని నీ కాళ్ళమీద పడేస్తాను' అంటూ ఒకరు ఇలా తలోవిధంగా అనిల్‌ని రెచ్చగొడుతుంటే అనిల్ పళ్ళు కొరుకుతూ అన్నాడు ఆవేశంగా వాడేం నాకాళ్ళ మీద పడన్కక్కర్లేదు. నేను క్షమించనక్కర్లేదు. వాడు నా తిండి తింటూ ఆఖరికి నాకే ఎదురుతిరిగి అందరిలో నా పరువు తీసాడు. నేను, ఊహ ప్రేమికులం అని తెలిసీ పదిమందిలో వల్గర్‌గా మాట్లాడినా గుండెలో చిచ్చు పెట్టాడు. అందుకుగాను నేను

వాడి ప్రాణమే తీస్తాను. అందాకా నిద్రపోను. ఏమీ తినను. నాకు మనశ్శాంతి వుండదు, నా కడుపు మంట చల్లారదు.    పరువుకి బదులుగా ప్రాణమే తీస్తాను.

'ఎలా? అది సాద్యమనుకుంటున్నావా?' వివేక్ అన్నాడు.

'పోనీ బాగా కొట్టి వదిలేద్దాం భాయ్!' పవన్ అన్నాడు.

'ఆలోచించుకో, నీకు ఏది బాగనిపిస్తే అది చెయ్యటానికే నీ ఉప్పు తింటూ నీ వెంట మీ మంచి కోరి తిరుగుతున్నవాళ్ళం. బ్రతుకుతున్న వాళ్ళం. వాళ్ళలా మేము విశ్వాసం లేని వాళ్ళంకాదు. నీమీద ఆధారపడి బ్రతుకుతున్న పూర్‌ఫెలోస్‌మి. నీకు సంతోషం కలిగిస్తుందంటే మేము ముగ్గురం కలిసి ఏదైనా చేయడానికి సిద్ధమే... అనిల్... డోంట్‌వర్రీ.. అంటూ హామీ తెలిపాడు ప్రవీణ్.

'అదే మాట మీదుంటారా ముగ్గురూ?' అనిల్ అడిగాడు.

'ఆఁ...' ఒకేసారి అన్నారు ముగ్గురూ.

'అయితే మీ ముగ్గురూ కలిసి కిరాయిరౌడీలను ఏర్పాటు చేయండి. ఇదే కాలేజీలో.. ఆవరణలోనే అతను రక్తం మడుగులో నాక్కనిపించాలి.

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 44

## మిస్టరీ

***జరిగినకథ: ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు. పిక్నిక్‌లో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగుతుంది. అనిల్ మైఖేల్ పట్ల ద్వేషాన్ని పెంచుకుంటాడు. తనకు జరిగిన పరాభవానికి తగిన శాస్తి చేయాలనుకుంటాడు. అతనికి మిత్రులు వంతపాడతారు...***

***(ఇక చదవండి)***

నీకు సంతోషం కలిగిస్తుందంటే మేము ముగ్గురం కలిసి ఏదైనా చేయడానికి సిద్ధమే... అనిల్... డోంట్‌వర్రీ.. అంటూ హామీ తెలిపాడు ప్రవీణ్.

'అదే మాట మీదుంటారా ముగ్గురూ?' అనిల్ అడిగాడు.

'ఆఁ...' ఒకేసారి అన్నారు ముగ్గురూ.

'అయితే మీ ముగ్గురూ కలిసి కిరాయిరౌడీలను ఏర్పాటు చేయండి. ఇదే కాలేజీలో.. ఆవరణలోనే అతను రక్తం మడుగులో నాక్కనిపించాలి. అందుకు ఎంత డబ్బు ఖర్చయినా ఫర్వాలేదు. నేను భరిస్తాను. నాకు కావాల్సిందల్లా వాడి చావు. వాడు చచ్చినా ఆ కేసు ఆ రౌడీలమీదకు పోతుందేకానీ మన మీదకురాదు. అలా వాళ్ళని హెచ్చరించి మరీ, బాగా డబ్బుముట్టచెబుతాం. ఏదయినా గొడవ జరిగినా పోలీసులు పట్టుకున్నా మన పేర్లయితే చెప్పకూడదని బాగా హెచ్చరించి, అలా ఒప్పుకున్నటువంటి వారినే తీసుకురండి ఎంత డబ్బు ఖర్చయినా ఫర్వాలేదు. కాని మన పేర్లు బయటకు రాకూడదు. చెప్పకూడదు. బీ కేర్‌ఫుల్. నాక్కావల్సిందల్లా వాడి చావు. దట్సాల్...' అంటూ అనిల్ ఊగిపోయాడు ఆవేశంతో.

అనిల్ ఫ్రెండ్సు దానికి 'సరే! కంగారుపడకు... చూద్దువుగాని మా ఏర్పాట్లు' అన్నారు. ఆ తర్వాత అటుగా ప్రిన్సిపాల్ రావడం గమనించి ఎవరికి వారుగా తప్పుకుని ఎవరి క్లాసులకి వారు వెళ్ళిపోయారు. తర్వాత ఓ వారంలోగానే అనిల్ ఫ్రెండ్స్ అతను చెప్పిన విధంగా ఏర్పాటు చేశారు. అనిల్ కిరాయి గుండాలతో మాట్లాడి డబ్బు చెల్లించాడు. 'జాగ్రత్త మా నుంచే ఈ విషయం జరిగిందని మాత్రం బయటపడకూడదు! రేపు మాకు లాస్ట్ వర్కింగ్ డే! మళ్ళీ సెలవులు పూర్తయితేగానీ కాలేజీ తెరవరు. రేపటి ఉదయం ఈ పని జరిగిపోవాలి. లేదా కాలేజి తెరిచే వరకూ ఈ ఆవేశం తగ్గిపోయి మీకు అవకాశం డబ్బురాబడి మిస్సయిపోతారు. అందాకా ఈ పగతో నేనూ ఆగలేను. కాబట్టి రేపు ఉదయం కాలేజీ

ఆవరణలో వాడు పిట్టగోడమీద కూర్చొని మీకు వీపు చూపించేలా కూర్చుంటాడు. అలా నిత్యం పోజిస్తూ కూచోవడం బాగా అలవాటు. ఆ సయమంలో జరిగిపోవాలి. అదో స్టైల్ అనుకుంటాడు రోజా! కానీ, అదే సిట్టింగ్ తన ప్రాణాలకే ముప్పని వాడికే తెలీదు... ఇహి..హీ...హీ...' అంటూ నవ్వి అంతా చెప్పి డబ్బిచ్చి పంపేశాడు అనిల్.

ఆరాత్రి సుఖంగా ఆనందంగా పడుకున్నాడు అనిల్. తన కక్ష, కసి, అంతాతీరబోతోందని, ఓ అర్ధరాత్రివేళ ఫోను రింగయింది.

'హలో.. ఎవరూ?'

'నేను... నేనేరా మైఖేల్‌ని!'

'అనిల్ మాట్లాడరా... నేనేరా మైఖేల్‌ని... నీ ఫ్రెండ్‌ని నన్ను క్షమించరా.. నీకు చాలా ద్రోహం చేసాను... నాకు మనశ్శాంతి లేదురా నీకు అన్యాయం చేశానని.. అవమానించానని.. సారీ అనిల్ అయామ్ వెరీ సారీ...

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 45, 46

## మిస్టరీ

***జరిగినకథ: ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు. పిక్నిక్‌లో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగుతుంది. మిత్రులంతా రెండు గ్రూపులుగా విడిపోయారు. అవమానాన్ని భరించలేని అనిల్ మైఖేల్‌ని మర్డర్ చేయించాలని ప్లాన్ వేస్తాడు.***

***(ఇక చదవండి)***

ఆరాత్రి సుఖంగా ఆనందంగా పడుకున్నాడు అనిల్. తన కక్ష, కసి, అంతాతీరబోతోందని, ఓ అర్ధరాత్రివేళ ఫోను రింగయింది.

'హలో.. ఎవరూ?'

'నేను... నేనేరా మైఖేల్‌ని!'

'అనిల్ మాట్లాడరా... నేనేరా మైఖేల్‌ని... నీ ఫ్రెండ్‌ని నన్ను క్షమించరా.. నీకు చాలా ద్రోహం చేసాను... నాకు మనశ్శాంతి లేదురా నీకు అన్యాయం చేశానని.. అవమానించానని.. సారీ అనిల్ అయామ్ వెరీ సారీ...

'అనీల్ నీకు నా మీద బాగా కోపం వచ్చిందికదూ... అందుకే పలకడంలేదు కదూ... సారీ అన్నాను కదరా. నేను నిన్నూ ఊహనీ చాలా అవమానించాను. అందుకు కొట్టరా, తిట్టరా... ఆ సుశీల్‌గాడి మాటలు విని రెచ్చిపోయి అలా ప్రవర్తించాను. వాడు నా ద్వారా నీమీద కక్ష తీర్చుకోవాలని చూసాడని అనుకోలేదు రా. అందుకే ఓదార్పుగా, సపోర్టుగా, వాడు నన్ను చేరదీసేసరికి అటు లొంగిపోయాను. బాగా ఆలోచించుకుని చూస్తే నా తప్పిదం నాకు తెలిసింది. రేపటి నుండి యింక నేను నీతోనే వుంటాను. ఆ సుశీల్ గాడికే బుద్ధిచెప్పాను. నన్ను నమ్మ రా! నాకు నీతోనే స్నేహం కావాలి తప్ప మరేం వద్దురా... నా తప్పు నేను తెలుసుకున్నాను. ఇకపై అలా అధికారదాహంతో మెసలను. ముందు ఆ సుశీల్‌తో స్నేహం వదిలేస్తానని మాటిస్తానురా. ప్రామీస్ కూడా చేస్తున్నానురా... నీవు నన్ను క్షమించానని, నీ ఫ్రెండుగా మళ్ళీ నన్ను చేర్చుకుంటానని ఒక్కసారి చెప్పరా... అలా చెప్తే కానీ నాకు మనశ్శాంతి... నిద్రా... ఆకలి వుండవురా... ప్లీజ్ అనిల్, నన్ను క్షమించరా...' అవతలి నుంచి మైఖేల్ అన్నివిధాలా చెప్తున్నాడు. ప్రాధేయపడుతున్నాడు. అయినా అనిల్ వింటున్నాడేకానీ ఏమీ సమాధానం చెప్పలేకపోతున్నాడు. ఆఖరికి ఫోన్ పెట్టేవాడు.

ఎంత సేపు ఫోన్ అలా రింగవుతున్నా మళ్ళీ ఎత్తనూలేదు. సమాధానం చెప్పనూలేదు. ఆఖరికి ఆలోచించి ఆలోచించి అలాగే నిద్దరపోయాడు ఓ నిర్ణయానికి వచ్చి.

ఉదయం లేస్తూనే గడియారం వంకకు చూశాడు. తొమ్మిది గంటలయింది. ఆశ్చర్యపోయాడు. కంగారుపడ్డాడు. 'ఎలాగయినా తను వెంటనే ఈఘోరం ఆపాలి!' అనుకున్నాడు మనసులో, ఫ్రెండ్సును, గుండాలనీ, కలిసి ఆపేయాలని ఆదరాబాదరా బయలుదేరాడు. ఎక్కడా ఎవరూ ఇళ్ళదగ్గర దొరకలేదు. ఇంట్లోవాళ్ళు ఇప్పుడే బయటకు వెళ్ళారు. అని సమాధానాలు ఇచ్చారు. అనిల్‌కు గుండె దడదడలాడింది. సరాసరి కాలేజీకి బయలుదేరాడు. గేటుదాటి ఆవరణలోకి వచ్చాడు. దూరంగా తన ఫ్రెండ్సు పారిపోతూ కనిపించారు. మరో గుంపు అటుగా పారిపోతూ కనిపించారు. రక్తపు మడుగులో మైఖేల్ పడున్నాడు. పక్కన సుశీల్ అతని ఫ్రెండ్సూ కూర్చొని ఏడుస్తూ కనిపించారు.

**(సశేషం)**

విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 47

## మిస్టరీ

***జరిగినకథ: ఒకసారి పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుంటారు. పిక్నిక్‌లో అనిల్‌కి మైఖేల్‌కి ఘర్షణ జరుగుతుంది. అవమానాన్ని భరించలేని అనిల్ మైఖేల్‌ని మర్డర్ చేయించాలని ప్లాన్‌వేస్తాడు. లాస్ట్ వర్కింగ్ డే రోజు మైఖేల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో మర్డరవుతాడు.***

***(ఇక చదవండి)***

సరాసరి కాలేజీకి బయలుదేరాడు. గేటుదాటి ఆవరణలోకి వచ్చాడు. దూరంగా తన ఫ్రెండ్సు పారిపోతూ కనిపించారు. మరో గుంపు అటుగా పారిపోతూ కనిపించారు. రక్తపు మడుగులో మైఖేల్ పడున్నాడు. పక్కన సుశీల్ అతని ఫ్రెండ్సూ కూర్చొని ఏడుస్తూ కనిపించారు.

* * *

గతంలో తియ్యదనపు రోజులతోపాటు చేదునిజాలు, భయంకరమైన సంఘటనలూ కూడా సినీమా రీలులా అనిల్ కళ్ళముందు గిర్రుమని తిరిగి మెదడును మొద్దుబార్చివేస్తుంటే ఏడుస్తూ అరుస్తూ పిచ్చిపట్టిన వాడిలా జుట్టు పీక్కోసాగాడు. సరిగ్గా అదేసమయంలో మళ్ళీ ఫోన్ రింగయింది. అనిల్‌కి భయం ఎక్కువయింది. మళ్ళీ ఎవరో? డబ్బు అంతిస్తావా? ఇంతిస్తావా? అంటూ కాబోలు ఫోన్‌చేసి చస్తున్నారు. ఇప్పుడేం చేయాలి? ఇంట్లో ఈ మంత్రాల గొడవ, బయట ఈ తంత్రాల గొడవ!' అనుకుంటూ దుఃఖం దిగమింగుకోలేకా ఎవరికీ ఏ సంగతీ చెప్పుకోలేకా ఎవరికీ ఏ సంగతీ చెప్పుకోలేకా ఏడ్చేసాడు అఖరికి. ఆ ఫోన్ అలా రింగవుతూనే వుంది. చివరికి 'ఏం జరిగితే అదే జరగనీ' అనుకుంటూ ఫోన్ రిసీవర్ అందుకున్నాడు. అవతలి నుంచి హలో... హలో అని వినిపించింది. ఆ గొంతు వినగానే అనిల్‌కి ప్రాణం లేచివచ్చినట్లయింది. ఆ గొంతు ఎవరిదో కాదు. తన ఊహది.!

'ఊహా! నువ్వా? ... ' అంటూ ఆప్యాయంగా అడిగాడు.

'అవును నేనే... అనిల్... ఎలా వున్నావు?...

'మనసేం బాగోకా, ఆందోళనగా చావలేకా బ్రతకలేక, ఇలా సజీవంగా , ఈ సమాధిలాంటి గదిలో పడుంటున్నా...'

‘ఏం? ఏం జరిగింది? ఎనీ ప్రాబ్లెమ్స్?’

‘నీకేం తెలీదా?’ ‘ఏ విషయం?’

‘ఆరోజు లాస్ట్ వర్కింగ్ డే రోజున కాలేజీలో జరిగిన విషయం..’

‘నేనసలు ఆరోజు కాలేజీకి వస్తేగా? రానేలేదు! ఎలాగో యింక లాస్ట్ వర్కింగ్ డే కదాని బద్ధకించి ఊరుకున్నా... ఏం( ఇంతకీ ఏం జరిగిందేం?’

‘ఏం లేదు... ఏం లేదు... ఏం జరగలేదు..’

‘అయినా మీకు ఎప్పుడూ గొడవలు ఏవో ఒకటి ఉండనే వుంటాయిగా... అవి మీ రెండు గ్రూపులకీ బాగా అలవాటయిపోయింది. అందుకే నేనంతగా పట్టించుకోను...’

‘అదిసరే వదిలేయ్‌గానీ’ ఇన్నాళ్ళూ ఎందుకు ఫోన్ చేయలేదు?

‘హాలిడేస్ ఇచ్చాక ఒకసారి చేశాను. మీ నాన్నగారు మాట్లాడారు. మనని అనుమానిస్తూ మాట్లాడి, ఇంకెప్పుడూ ఫోన్ చెయ్యవద్దని వార్నింగ్ ఇస్తూ మాట్లాడారు’ బహుశా ఆ విషయంలోనే నిన్ను కస్టడీ చేసి బాధించి వుంటారు. అవునా? అందుకే మనసుబాలేదు. ఆందోళనగావుంది. అంటూ ఏవేవో దేవదాసు డైలాగు కొడుతున్నావు... సారీ అనీల్, నావల్ల మీ ఇంట్లో నీకు ప్రాబ్లెమ్స్ వచ్చాయి. ఐయామ్ వెరీ సారీ.. నేనసలు ఆరోజు ఫోన్ చేయకుండా వుండాల్సింది

**(సశేషం)**

**విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 48

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహ దగ్గర నుండి అనిల్‌కు ఫోన్ వస్తుంది. ఆమెతో తన బాధచెప్పుకోవాలనుకుంటాడు. కాలేజీ వివరాలు ఏమైనా తెలుసుకోవాలని అన్ని వివరాలు అడుగుతాడు. కాని లాస్ట్ వర్కింగ్‌డే రోజు తాను కాలేజ్‌కి రానందున తనకు వివరాలు తెలియవంటుంది.***

***(ఇక చదవండి)***

'మనసుబాలేదు. ఆందోళనగావుంది. అంటూ ఏవేవో దేవదాసు డైలాగు కొడుతున్నావు... సారీ అనీల్, నావల్ల మీ ఇంట్లో నీకు ప్రాబ్లెమ్స్ వచ్చాయి. ఐయామ్ వెరీ సారీ.. నేనసలు ఆరోజు ఫోన్ చేయకుండా వుండాల్సింది...' అంటూ ఊహ నొచ్చుకుంటూ మాట్లాడింది. 'నీవేం బాధపడకు. ఆ టాపిక్ మానాన్న దగ్గర ఏమీ ఎత్తలేదులే... నీకు ఫోన్ వచిస్సందిరా.. ఎవరో ఊహట. నీ లవ్వర్‌నంటూ వాగింది... అంటూ నిజంగా నీ లవ్వరా అని అడిగితే, కాదు నాన్నా ఆ అమ్మాయి అలా నీతో జోక్ చేసి ఏడ్పించి ఉంటుంది. చాలా ఫాస్ట్‌గర్ల్ అంటూ కవర్ చేసేశా... అసలు అదేం ప్రాబ్లం కాలేదులే.. నీవేం భయపడకు.

'మరి?'

'వేరే విషయంలో ... తర్వాత చెప్తానుగా... అది సరే నా గదిలో నెంబరుకే ఇది వరకు చెయ్యకపోయావా? నేను చేద్దామన్నా మీ అన్నయ్యతో భయం నాకు... అందుకే నిన్ను ఇబ్బంది పెట్టను'

'సరేలే, ఈ నెంబరయినా మీ పనిమనిషి ఇచ్చింది ఎలా అంటావా? మధ్యాహ్నం నీఅక ఫోన్ చేయాలనింపించి చేసా. మీరంతా గదిలో పూజలో వున్నారని మీ పనిమనిషి చెప్పింది. అయితే సరేలేకానీ అంతన్నేం డిస్టర్బ్ చేయకు. అనీల్ గదిలో ఉన్న ఫోన్ నెంబరు ఎంతో చెప్పు చాలు అన్నాను. వెళ్ళి చూసొచ్చి చెప్పింది. ఫర్వాలేదు. పనిమనిషి కూడా బాగానే తెలివైనది. అందుకే నెంబరు చూసొచ్చి టక్కున చెప్పగలిగింది...' ఆమె యింకా ఏదో మాట్లాడబోతోంటే అనిల్ అన్నాడు... 'ఫోన్ పెట్టేస్తున్నా... మా నాన్నా... మా బాబాయి నా గదివైపు వస్తున్నారు. ప్రశ్నలతో చంపేస్తారు. ఇంక.. నిన్ను కలిసాక అన్ని విషయాలు క్లియర్‌గా చెబుతాను. యముడిలా మీ అన్నయ్య అక్కడ నీకు కాపలాగా వుంటాడు. అందుకని నీవే ఫోన్ చెయ్యి. రోజూ రాత్రిపూట నీ ఫోన్ కోసం ఎదురు

చూస్తుంటాను... బై' అంటూ ఏమీ ఎరగనట్లు రిసీవరు పెట్టేసి, నిద్రపోతున్నట్లు నటించాడు. అదిచూసి నరసింహారావు తమ్ముడితో 'పోనీలే కాస్త ఉపశమనం కలిగినట్లుంది. హాయిగా నిద్రపోతున్నాడు' అన్నాడు.

'అవును బొమ్మకూడా బయటపడిందిగా! కాల్చేశారు కూడా!! అంతా హాయిగా వుంటుంది ఇంక అనిల్‌కి!!!' తృప్తిగా నిట్టూరుస్తూ అన్నాడు కామేశ్వరరావు అన్నగారితో ఇద్దరూ ఒకసారి దగ్గరగా వచ్చి చూసి, అనిల్ నిద్రలో వుండడం చూసి దుప్పటికప్పి, లైట్లు ఆర్పి ఎ.సి. వేసి, అలాగే తలుపులు దగ్గరగా వేసి మరీ వెళ్ళారు.

* * *

ఉదయం లేస్తూనే ముఖం కడుక్కుని కాఫీ టిఫెన్లు ముగించాడు అనిల్. స్నానంకూడా చేసి చక్కగా డ్రస్ చేసుకుని వచ్చి హాల్లో కూర్చున్నాడు. తండ్రి, బాబాయి, పిన్నితోపాటు పనివాళ్ళు కూడా ఆశ్చర్యపోయారు అనిల్‌లో వచ్చిన మార్పు చూసి. అదంతా చేతబడి వదిల్చిన మహిమే అనుకుంటున్నారు వాళ్ళంతా.

**(సశేషం)**

## విజేత, పుట : 7, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 49

## మిస్టరీ

***జరిగినకథ:** ఒక రోజు ఊహ దగ్గర నుండి అనిల్‌కి ఫోన్ వస్తుంది. ఆమెతో తన బాధచెప్పుకోవాలనుకుంటాడు. కాలేజీ వివరాలు ఏమైనా తెలుసుకోవాలని అన్ని వివరాలు అడుగుతాడు. కాని లాస్ట్ వర్కింగ్‌డే రోజు తాను కాలేజ్‌కి రానందున తనకు వివరాలు తెలియవంటుంది.*

***(ఇక చదవండి)***

ఉదయం లేస్తూనే ముఖం కడుక్కుని కాఫీ టిఫెన్లు ముగించాడు అనిల్. స్నానంకూడా చేసి చక్కగా డ్రస్ చేసుకుని వచ్చి హాల్లో కూర్చున్నాడు. తండ్రి, బాబాయి, పిన్నితోపాటు పనివాళ్ళు కూడా ఆశ్చర్యపోయారు అనిల్‌లో వచ్చిన మార్పు చూసి. అదంతా చేతబడి వదిల్చిన మహిమే అనుకుంటున్నారు వాళ్ళంతా. అది తెలుసుకున్న అనిల్ కులాసాగా హాయిగా నవ్వుతూ కనిపించడమేకాక వాళ్ళని మంచిగా పలకరించి మాట్లాడాడు. అదంతా దెయ్యం వదిలిని మహత్యం అని వాళ్ళు అనుకున్నారు. కానీ ఓ దేవత ఫోన్‌వల్ల అతనిలో ఆ ఉపశమనం, ఆనందం, ధైర్యం వచ్చాయని వాళ్ళకేం తెలుసు! అందుకే అనిల్ ఓ నిర్ణయానికి వచ్చాడు. సరాసరి తనే మంత్రగాళ్ళున్న గదిలోకి వచ్చాడు. వస్తూనే గదికి గడియ బిగించాడు. వాళ్ళు అనిల్‌ను భయంగా చూడసాగారు. 'ఏం చేస్తాడు ఇతడు మనల్ని... కొంపముంచి కొట్టడుకదా? నిన్న నిద్రమందు వెయ్యకపోవటం పొరపాటయ్యింది. అనుకున్నారు గురుశిష్యులు ఒకరినొకరు చూసుకుంటూ, గొణుక్కుంటూ, వాళ్ళు అనుకున్నంతా జరిగింది. ఇద్దరినీ అనిల్ చింతబరికతో చావబాదాడు.

'వెధవల్లారా... ఈ యింటికి కన్న వేద్దామనుకున్నారట్రా. నా వంకతో, నాకు చేతబడి జరిగి దెయ్యం పట్టిందంటూ మర్యాదగా అన్నీ సర్దుకుని, ఈ పూజలు ఇంక వేళతో చాలు, అబ్బాయికే నయం అయిపోయింది. మాకు ఇంక ఏ డబ్బూ అక్కర్లేదని వెళ్ళిపోతారా? లేదా? మీ అసలు గుట్టు బయట పెట్టాలా? మానాన్న నాలా చావబాదడు. పోలీసులకు పట్టించి, ఏడేళ్ళపాటు జైలుశిక్ష వేయించి జైలుకిటికీ ఊచలు లెక్కపెట్టిస్తాడు. నేను అసలు నిజం చెప్తున్నా... మా కాలేజీలో గొడవలు జరిగాయి. అందుకే నేనిలా డల్‌గా అయ్యాను అంతేగానీ, దెయ్యం, గియ్యం, చేతబడివల్లకాదు. ఆ సంగతి మీకూ తెలుసు! నాకూ తెలుసు!! ఇక నాన్నకి కూడా ఈరోజు చెప్పేద్దామనుకుంటున్నాను. అసలు నిజం అసలు విషయం. నన్ను తిట్టి వదిలిపెట్టినా, మిమ్మల్ని మాత్రం పోలీసులకు అప్పగించక మానరు. ఏం చెయ్యమంటారు?

మా నాన్నకి మీముందే నిజం చెప్పేయనా? లేకపోతే, మీరే నేను చెప్పినట్లుగా వెళ్ళిపోతారా? అనిల్ కొడుతూనే అన్నిమాటలూ మాట్లాడుతూ బెదిరించాడు. వాళ్ళు క్షణాల్లో సరంజామా అంతా సర్దేసుకుని 'బాబ్బాబు.. క్షమించు, ఏదో పొట్టకూటికోసం ఈ పుట్టెడు తిప్పలు. మేం మంచితనంగానే వెళ్ళిపోతాం. ఇంకేం డబ్బు పుచ్చుకోము.' అంటూ బటటికి వచ్చారు. అనిల్ నవ్వుకుంటూ వాళ్ళవెంబడి గది బయటికి వచ్చాడు. అంతా అదిచూసి ఆశ్చర్యపోయారు. వాళ్ళరో ఎవరికీ నోటమాట రాలేదు. గురువు వారి దగ్గరగా వచ్చి నమస్కరించి 'అయ్యా ఇంక మేము వెళ్తాము... అబ్బాయికి బాగా నయం అయింది. మంత్రాల అవసరంకానీ, మా అవసరం కానీ అబ్బాయికి ఇకలేదు.' అంటూ వెళ్ళబోతుంటే నర్సింహారావే అన్నాడు.. ఇదిగో ఈ డబ్బు తీసుకెళ్ళండి. మీ రుణం మాకెందుకు?

**(సశేషం)**

## విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 50

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహ దగ్గర నుండి అనిల్‌కు ఫోన్ వస్తుంది. ఆమెతో తన బాధచెప్పుకోవాలనుకుంటాడు. ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. దాంతో గదిలోకి వెళ్ళి భూతవైద్యులను పట్టుకుని కొట్టి బెదిరించి ఇంట్లోంచి వెళ్ళేలా చేస్తాడు.***

***(ఇక చదవండి)***

అనిల్ నవ్వుకుంటూ వాళ్ళవెంబడి గది బయటికి వచ్చాడు. అంతా అదిచూసి ఆశ్చర్యపోయారు. వాళ్ళరో ఎవరికీ నోటమాట రాలేదు. గురువు వారి దగ్గరగా వచ్చి నమస్కరించి 'అయ్యా ఇంక మేము వెళ్తాము... అబ్బాయికి బాగా నయం అయింది. మంత్రాల అవసరంకానీ, మా అవసరం కానీ అబ్బాయికి ఇకలేదు.' అంటూ వెళ్ళబోతుంటే నర్సింహారావే అన్నాడు.. ఇదిగో ఈ డబ్బు తీసుకెళ్ళండి. మీ రుణం మాకెందుకు?

'అబ్బెబ్బే... ఇంకేం అవసరంలేదు. ఆ ఇచ్చిందేచాలు. ఇంక మాకు శెలవా? అంటూ వెళ్ళిపోతూంటే నర్సింహారావుకి అనుమానం వచ్చింది. 'వీళ్ళలో ఇంతలో ఇంత మార్పా? ఇంకో వారం పది రోజులయినా పడుతుంది అన్నారు కదా? ఇంతలోనే సడెన్‌గా ఏం జరిగింది? అనుకుంటూ అనిల్‌కేసి చూసాడు. అనిల్ చిన్నగా నవ్వాడు. ఆరోగ్యంగా వున్నట్లు ఫీలింగ్ చూపించాడు. దాంతో ఆయన ఇంకేం మాట్లాడలేకపోయారు. అనిల్ నెమ్మదిగా గదిలోకి జారుకున్నాడు. ఇంక అక్కడే వుంటే ప్రాబ్లమ్స్ వస్తాయేమోనని...

* * *

ఆ రోజంతా సరదాగానే గడిపాడు అనిల్. రాత్రి ఎపుడవుతుందా అని ఎదురుచూస్తూ కూర్చున్నాడు. మొత్తం రోజంతా రాత్రి వరకూ టి.వి. ముందే గడిపాడు. సరిగ్గా రాత్రి పదకొండు గంటలకి ఫోను రింగయింది. ఆదుర్దాగా గది తలుపులు బిడాయించి మరీ వెళ్ళి ఎత్తాడు. 'హలో ఊహా.. నువ్వేనా?... అన్నాడు అవతలి గొంతు ఇంకా వినకుండానే. 'కాదురా రాస్కెల్.. నేను పాలిట యముడిని. ఇకపై ఊహకి ఫోనుచేసినా... ఊహ నీకు ఫోనుచేసినా ఊహని చంపేస్తాం! నీ హత్య కేసు బయట పెడతాం! ఈ హత్య కేసు నీకే తగిలిస్తాం! జాగ్రత్త!! ఇక ముందు ఊహకి ఫోన్ చెయ్యకు ఆమె చేసినా పెట్టేయి. మాట్లాడకు ఆమెను

ప్రేమించడం మానుకో లేదా, ఆమెని చంపేస్తాం!! తెలిసిందా?' అంటూ అవతరి గొంతు బెదిర్తూ అడిగింది.

'ఇంతకీ ఎవరు నువ్వు?'

'చెప్పానుగా నీ పాలిట యముడిననీ.. చెప్పింది చెయ్యి! నేను ఎవరయితే నీకెందుకురా... అనుక్షణం నిన్నూ, ఊహనీ కాపలా కాస్తున్నాం. ఫోనులో మాట్లాడుకున్నారో ఖబడ్దార్! జాగ్రత్త!ఏ!!' అంటూ మరోసారి హెచ్చరించి మరీ ఫోను పెట్టేసాడు అవతలి వ్యక్తి.

అనిల్‌కి మతిపోయినంత పనయింది. ఇంకా నయం, డబ్బు తేరా వెధవా, చవటా అని అనలేదు... డల్‌గా వుంటే నాన్నతో భయం. ఆనందంగా వుంటే ఈ దరిద్రపు ఫోనులు వుండనివ్వడంలేదు. పోనీ ఫోను కింద పెట్టేద్దామా అంటే నా ఊహ ఫోను చేస్తుందేమోనన్న ఆశ... చస్తున్నాను ఈ టెన్షన్‌తో! ఏమాత్రం నా అనీజీ బయటపడ్డా ఆ భూత వైద్యులను మళ్ళీ మానాన్న పిలిపిస్తాడాయె!! ఇలా ఆలోచిస్తూనో ఎప్పటికో నిద్రలోకి జారుకున్నాడు అనిల్

* * *

ఫోను రింగయింది.. శ్రీధర్ ఎత్తాడు.

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

**మహిళ - డైలీసీరియల్ - 51**

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. దాంతో గదిలోకి వెళ్ళి భూతవైద్యులను పట్టుకొని కొట్టి బెదిరించి ఇంట్లోంచి వెళ్ళేలా చేస్తాడు. తరువాత మళ్ళీ ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు.***

***(ఇక చదవండి)***

ఏమాత్రం నా అనీజీ బయటపడ్డా ఆ భూత వైద్యులను మళ్ళీ మానాన్న పిలిపిస్తాడాయె!! ఇలా ఆలోచిస్తూనే ఎప్పటికో నిద్రలోకి జారుకున్నాడు అనిల్

* * *

ఫోను రింగయింది.. శ్రీధర్ ఎత్తాడు. అతని గొంతు విని ఠక్కుమని ఆగిపోయింది. అలా నాలుగైదుసార్లు జరిగింది. ఇక విసుగొచ్చి 'అమ్మా ఊహా, నేను, బయటికి వెళ్తున్నాను... తలుపేసుకో... ఆ ఫోన్‌లో రాంగ్‌కాల్స్ వస్తున్నాయి జాగ్రత్త... ఎవరో కనిపెట్టు. వాళ్ళ భరతం నేను పడతాను...' అంటూ శ్రీదర్ వెళ్ళాడు. ఊహ తలుపేసుకుని వచ్చి హాల్లో టి.వి. చూస్తూ కూర్చుంది. కాస్సేపటికి ఫోను రింగయింది. ఊహ అందుకుంది 'హలో... అంది.

'ఆఁ నేనే మాట్లాడుతున్నా! అన్న అవతలి గొంతు వినిపించింది.

'ఎవరూ.. అనిల్, నువ్వేనా... అదేమిటి నీ గొంతు అలావుంది?' అంటూ ఊహ అడిగింది. అవతలి నుంచి వికటంగా నవ్వు వినిపించింది.

'ఏయ్! ఎవర్నువ్వు? ఎందుకలా నవ్వుతున్నావు? అంటూ కోపంగా అడిగింది.

'నేనా! అనిల్‌నయితేకాదు!'

'మరి?'

'నీ పాలిట యుముడిని... ఇక మీదట నీవు అనిల్‌కి ఫోన్ చెయ్యకూడదు. అనిల్ నీకు ఫోన్ చేసినా మాట్లాడకూడదు. అలాచేస్తే అనిల్‌ని చంపేస్తాం. నీవల్లనే నీ అనిల్ చస్తాడు జాగ్రత్త!!' నీవు అనిల్‌ని మర్చిపో! అతన్ని ప్రేమించావని, ప్రేమిస్తున్నావని తెలిసిందా

అనిల్‌ని చంపేయటం ఖాయం!!! ఈ విషయం ఎవరికయినా చెప్పావో నిన్నూ చంపేస్తాం' అంటూ ఫోన్ పెట్టేవాడా ఆ వ్యక్తి.

వాళ్ళెవరా? తననెందుకు బెదిరిస్తున్నారా? అని ఊహ ఎంతగానో ఆలోచించింది. కానీ అర్థం కాలేదు. 'బహుశా వాళ్ళ నాన్నా బామాయిలే కావొచ్చు' అనుకుంది. మళ్ళీ 'ఛీ.. వాళ్ళే అయితే నన్ను చంపేస్తామని భయపెట్టగలరే గానీ, వాళ్ళబ్బాయిని వాళ్ళే చ,పేసుంటామంటూ ఫోన్ చేస్తారా? మరెవరయినా అయివుంటారు ఈ వెధవలు... అనుకుని ఆలోచించుకుంటూ కూర్చుంది. అంతలో శ్రీధర్ తిరిగి వచ్చాడు. కాలింగ్ బెల్ శబ్దం విని వెళ్ళి తలుపు తీసింది. శ్రీధర్ లోపలికి వస్తూనే... ఏమ్మా అలా వున్నావు? అంటూ అడిగాడు. ఏం లేదన్నయ్య. నాకేం నేను బాగానే వున్నాను' అంది. ఏమందంటూ లోపలికి వెళ్ళిపోయింది. శ్రీధర్ ఇంకేం మాట్లాడలేదు.

* * *

అనిల్‌కి ఊహ ఫోన్ చేయడం మానేసింది. రెండు మూడు రోజులు చూసి అనిలే ఊహకి ఫోన్ చేశాడు. 'ఊహా.. నేను అనిల్‌ని' అనగానే ఊహ ఫోన్‌పెట్టేసింది. అలా ప్రయత్నిస్తూనే వున్నాడు. అయినా ఫోనులోకూడా ఊహ మాట్లాడడం లేదు అతనితో... అనిల్‌కి ఏం అర్థం కావటం లేదు. పిచ్చెక్కినట్లయింది. 'ఊహని కూడా ఆ రాస్కెల్స్ ఎవరో భయపెట్టారా ఏం? పాపం భయపడుతోంది నాతో మాట్లాడడానికే. కొంప ముంచి నాకు ఫోన్ చేసి బెదిరించింది వాళ్ళ అన్నయ్యేకాదుకదా! అనే అయితే తన చెల్లినే చంపేస్తానని బెదిరిస్తాడా ఏం? అతనయి వుండడు. ఏ వెధవో అయి వుంటాడు.

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**మహిళ - డైలీసీరియల్ - 52**

**మిస్టరీ**

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. దాంతో గదిలోకి వెళ్ళి భూతవైద్యులను పట్టుకొని కొట్టి బెదిరించి ఇంట్లోంచి వెళ్ళేలా చేస్తాడు. తరువాత మళ్ళీ ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు.***

***(ఇక చదవండి)***

'ఊహని కూడా ఆ రాస్కెల్స్ ఎవరో భయపెట్టారా ఏం? పాపం భయపడుతోంది నాతో మాట్లాడడానికే. కొంప ముంచి నాకు ఫోన్ చేసి బెదిరించింది వాళ్ళ అన్నయ్యేకాదుకదా! అనే అయితే తన చెల్లినే చంపేస్తానని బెదిరిస్తాడా ఏం? అతనయి వుండడు. ఏ వెధవో అయి వుంటాడు' అలా ఎన్ని రకాలుగానో తనకు తానే ప్రశ్నలు జవాబులు ఇచ్చుకుని నచ్చజెప్పుకున్నాడు. ఇంకెంత... శెలవులు అయిపోవచ్చాయి.. ఎలాగూ కలుస్తాము. మాట్లాడుకుంటాము. ఈ పాటిదానికి మనసు పాడుచేసుకోవడం ఎందుకు? టెన్షన్ పడడం ఎందుకు? 'అలా ఆలోచించుకుని మళ్ళీ ఆమెకు ఫోను చెయ్యలేదు. అయినా ఆరాత్రి అతనికి బెదిరింపు ఫోన్ రానే వచ్చింది.

'ఏరా.. నీకేం చెప్పాం? నీవేం చేస్తున్నావు? మళ్ళీ ఊహకి ఫోను చేస్తున్నావుకదూ? అయితే ఊహకి ముహూర్తం పెట్టేస్తాం!!'

'ఆమెకు నేను ఫోను చేసే మీకేంటి నష్టం? మీరెవరూ మధ్యన బెదిరించడానికి?'

'ఏరా నోరు వస్తోంది? అయితే రేపే ఊహ శవం మీ ఇంటి ముందు పడేస్తాం! అమర్డరు కేసు కూడా మీ ఇంటికి వచ్చి మీ నాన్నకు చెప్పేస్తాం!'

'వద్దు... వద్దు... అంత పనిచెయొద్దు. నేను ఊహకి ఫోను చెయ్యను. మాట్లాడను.'

'ప్రామిస్?'

'ప్రామిస్!!'

'సరే చూస్తాంగా..' అంటూ అవతలి వ్యక్తి ఫోను పెట్టేసాడు. ఎవరిజ వెధవలు, అస్తమానం ఫోను చేస్తూ బెదిరిస్తున్నారు. ఊహని ప్రేమిస్తే వీళ్ళకేంటంట నష్టం కష్టం.

అనుకున్నాడు తనలోతనే. ఎందుకో అతనికి ఆ రాత్రికి ఎంతకీ నిద్రపట్టనేలేదు చాలాసేపు ఊహ గురించిన ఆలోచనే అతనిలో దోబూచులాడాయి.

'ఏమ్మా ఊహా... యింకా నిద్రపోలేదా? ఏం ఆలోచిస్తున్నావు? కాలేజీ రీ ఓపెన్ ఎప్పుడు?' శ్రీదర్అడిగాడు.

'ఎల్లుండే అన్నయ్యా'

'ఏమిటాలోచిస్తున్నావు?'

'ఏం లేదు అన్నయ్య'

'లేదు. మీ ముఖం చూస్తూ దేనికో బాధపడుతున్నట్లుగా ఆలోచిస్తున్నట్లుగా, భయపడతున్నట్లుగా సందిగ్ధంగా వుంది. ఏమిటో దాచకు,డా చెప్పమ్మా'

'నీకు తల్లివయినా, తండ్రివయినా అన్నయినా నేనే కదా ఇంక నీకు.. అలాంటప్పుడు నీ మనస్సు నా దగ్గర దాస్తే నేనేం చెయ్యగలను చెప్పు?' అమె తల నిమురుతో ఆప్యాయంగా అడిగాడు.

ఊహకి కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. ఏం జరిగిందో చెప్పు అన్నాడు. ఊహ చెప్పనా వద్దా అని ఆలోచించుకుని ఏం లేదు అన్నయ్య, అనిల్ తన బెస్ట్ ఫ్రెండ్ కదా... ఈ మధ్య కనీసం ఫోన్ అయినా చెయ్యలేదు. ఫ్రెండ్షిప్ అంటే ఇదేనా. ఇంతేనా అని అనిపించి బాధపడుతున్నాను. అంతే కాదు. స్వప్న, రోజా, సుధ, రాణీ ఎవరూ కూడా ఫోను చెయ్యడం లేదు. అందుకే కాస్త బోరు ఫీలవుతూ వున్నాను. నీకు బాధపడుతున్నట్లు కనపడుతున్నాను... అనిల్ కూడా బాగా మారిపోయాడు అంది. చిన్నపిల్లలా ఏదేదో అంటూంటే శ్రీదర్ నవ్వుకుంటూ 'పిచ్చిపిల్లా ఇంకెంత? కాలేజీ తెరుస్తున్నారుకదా. అందరూ ఆనందంగా ఒకచోట కలుసుకోవచ్చు. అనిల్ నాకూ తెలుసు కదా. కనిపిస్తే నీ గురించి చెప్తానులే.. సరేనా? బెంగపడకు అని ఒక క్షణం ఆగి భోజనం చేశావా?

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 53

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. దాంతో గదిలోకి వెళ్ళి భూతవైద్యులను పట్టుకొని కొట్టి బెదిరించి ఇంట్లోంచి వెళ్ళేలా చేస్తాడు. తరువాత మళ్ళీ ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు.***

***(ఇక చదవండి)***

అని ఒక క్షణం ఆగి "భోజనం చేద్దామా? అదేం లేదా? నీవు తినే పడుకున్నావా.. లేక నాకోసం కూర్చున్నావాః అన్నా "లేదన్నయా... నీవు తొందరగా వస్తే నీతో కలిసి తిందాం. లేదా, అలాగే పడుకుందాం అని పడుకున్నా".

"రా, బోంచేద్దాం..."

"నాకాకలిగా కూడా లేదులే..."

"అదేం లేదు ఇద్దరం కలిసి తిందాం పద" అంటూ చెల్లిల్ని బలవంతంగా తీసుకెళ్ళాడు డైనింగ్ హాలు దగ్గరకు, ఊహ మాట్లాడుకుండా.

ఆ రోజు కాలేజీ రీఓపెన్ అయ్యేరోజు అనీల్ త్వరగా లేచి తయారయి ఓ గంట ముందుగానే బయలుదేరబోయాడు. కాలేజీకోసం - చదువు మీద ఆశక్తి వచ్చీ కాదు! ఊహ కోసం ఊహని చూడాలి. మాట్లాడాలి. ఎన్నో విషయాలు చర్చించుకోవాలి. ఎనో ఊసులు చెప్పుకోవాలి అన్న దాని గురించి త్వరగా వెళ్ళాలి కాలేజీకి అనేది మాత్రమే అతని లేపన. కానీ తండ్రి బలవంతమై టిఫిన్ కార్యక్రమం ముగించి బయలుదేరే సరికి ఆ గంటా ఇక్కడే గగనంగా గడిచిపోయింది. మొత్తానికి కాలేజీకి బయలుదేరాడు. సరిగ్గా కాలేజీకి దగ్గరగా వచ్చిన అతనికి, గేటు ముందర ఊహ - బైకు మీదున్న యస్.ఐ.తో మాట్లాడుతూండటం కనిపించింది. "అంటే, ఇంకా తనకోసం పోలుసులు ఎంక్వయిరీలు జరుపుతూనే ఉన్నారన్నమాట... ఇప్పడెలాగ? "అని మనసులో అనుకున్నా.. దడా, వణుకు, కంగారు, టెన్షన్ లాంటివి పుట్టి - తనకు తెలీకుండానే అనుకోకుండానే గట్టిగానే "నాకేం తెలీదు బాబోయ్... నేనీ హత్య చెయ్యలేదు. నన్నొదిలేయండి.. నన్నేం అడగకండి. "అంటూ మళ్ళీ బైకు స్టార్టు చేసి పారిపోయాడు. అది వినీ శ్రీధర్ ఊహని అడిగాడు. "ఎవరు తను? అనీల్ కదూ... అంటూ...

"అవును... అనీలే!" ఆమె ఆశ్చర్యపోతూ చెప్పింది. అదేమిటి? అతనూ కంగారుగా ఎవరూ అతని దగ్గర లేకున్నా బయపడ్తూ కాలేజీ ఆవరణలోకైనా రాకుండా ఏవేవో వాగి మరీ వెళ్ళిపోయాడు. అసమేలై ఉంటుంది.?" ఏమో అన్నయ్య నాకూ తెలీదు! బహుశా నిన్ను ఎప్పుడూ అతను ఈ డ్రెస్‌లో చూడలేదు కదా. అందుకే భయపడి వుంటాడు ఎవరో అనుకుని.. పోలీసుని చూసి భయపడి పారిపోవడానికి అనేమైననా చిన్నపిల్లాడమ్మా? నో, నో సమ్‌థింగ్ ఈజ్ రాంగ్... సమ్‌థింగ్ ఈజ్ దేర్... అతను దేనికో ఎందుకో భయపడుతన్నాడు. అందుకే నన్ను చూడగానే పారిపోయాడు!" అదికాదన్నయ్యా... నిన్ను ఇంత వరకూ ఇలా చూడలేదు కదా, ఎవరో అనుకుని ఉంటాడు..." "అయితే మాత్రం పారిపోతాడా? నిన్ను చూసాడుగా! నీకోసమయినా వచ్చి నిన్ను పలకరించవచ్చుగా.. అలా కాకుండా పారిపోయాడంటే ఏదో జరిగో చూసో ఉండాలి. సరేలే నువ్వెళ్ళు క్లాసుకి. నేవెళ్ళాలి అర్జంటుగా స్టేషన్‌కి. "చెల్లిల్ని అటు పంపి, శ్రీధర్ కదిలాడు అక్కడి నుండి "హు ఈ పోలీసోళ్ళ బుద్దే అంతే. తీగ దొరికితే చాలు డొంకంతా లాగి చూసి చూస్తారు... అనుమానం ముందుపుట్టి తర్వాతే వీళ్ళు పుట్టి ఉంటారు. "అలా అనుకుంటూ ఊహ ముందుకు కదిలింది. అనిల్ సరాసరి ఇంటికి వెళ్ళలేదు. అక్కడ తండ్రి అడిగే ప్రశ్నలకు తాను చెప్పలేనని జవాబులు. పార్కుకి వెళ్ళి కూర్చున్నాడు కాస్సేపు. "ఏం చేయాలా. ఇప్పుడెలాగ? అనుకుంటూ ఆలోచనలో పడ్డాడు. ఓ గంట గడిచాక మళ్ళీ కాలేజీ ముందుకు వచ్చి చూసాడు. ఎవరూ బయట కనిపించలేదు. "క్లాసులు జరుగుతున్నాయేమో అంతే నిశ్శబ్దంగా ఉంది. అనుకున్నాడు. లంచ్ బెల్ అయ్యే వరకూ అక్కడే దూరంగా ఓ హోటల్‌లో కూర్చుని టైము చూసుకుని బెల్ అవగానే, అందరి ఇవతలకు వచ్చే సమయంలో కాలేజీ వరకు వచ్చాడు. ఊహ తన ఫ్రెండ్‌తో వస్తూ కనిపించింది. చాటు నుంచి చూసాడు. ఊహ కాస్త దగ్గరకు రాగానే " ఊహా..." అంటే పిలిచాడు. ఊహా అనీల్ చూసింది. ఆశ్చర్యపోయింది. 'నువ్వా! అనీల్ ఇక్కడేం చేస్తున్నావు. క్లాస్ రాకుండా... అంది" కాస్త తలనెప్పిగా ఉండే రాలేదు కానీ, ప్రవీణ్, పవన్, వివేక్ వచ్చారా? పక్కడున్నారు?" అంటూ అడిగాడు. వాళ్ళూ రాలేదా! కనిపించలేదు మరి నాక్కూడా ఇంతవరకూ! అంటే రానట్లేగా?" రాలేదా.. వాళ్ళు రాలేదా? టెన్షన్ ఫీలవుతూ అన్నాడు అది చూసి ఊహ ఎందుకలా టెన్షన్ ఫీలవుతున్నావు. ఇవ్వాళ శెలవులయ్యాకా కాలేజీ తెరిచిన మొదటి రోజు కదా! ఏ ఏం చేస్తారులే. ఎవరు మాత్రం వస్తారులే అని అనుకుని రాలేదేమో ... అని ఒక నిమిషం.

**(రేపు కలుద్దాం...)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 54

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడాక అనిల్‌లో కొత్త ఉత్సాహం తొంగిచూస్తుంది. దాంతో గదిలోకి వెళ్ళి భూతవైద్యులను పట్టుకొని కొట్టి బెదిరించి ఇంట్లోంచి వెళ్ళేలా చేస్తాడు. తరువాత మళ్ళీ ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు.***

***(ఇక చదవండి)***

లంచ్ బెల్ అయ్యే వరకూ అక్కడే దూరంగా ఓ హోటల్‌లో కూర్చుని టైము చూసుకుని బెల్ అవగానే, అందరి ఇవతలకు వచ్చే సమయంలో కాలేజీ వరకు వచ్చాడు. ఊహ తన ఫ్రెండ్‌తో వస్తూ కనిపించింది. చాటు నుంచి చూసాడు. ఊహ కాస్త దగ్గరకు రాగానే " ఊహా..." అంటే పిలిచాడు. ఊహా అనీల్ చూసింది. ఆశ్చర్యపోయింది. 'నువ్వా! అనీల్ ఇక్కడేం చేస్తున్నావు. క్లాస్ రాకుండా... అంది"

కాస్త తలనెప్పిగా ఉండే రాలేదు కానీ, ప్రవీణ్, పవన్, వివేక్ వచ్చారా? పక్కడున్నారు?" అంటూ అడిగాడు.

'వాళ్ళూ రాలేదా! కనిపించలేదు మరి నాక్కూడా ఇంతవరకూ! అంటే రానట్లేగా?'

రాలేదా.. వాళ్ళు రాలేదా? టెన్షన్ ఫీలవుతూ అన్నాడు అది చూసి ఊహ ఎందుకలా టెన్షన్ ఫీలవుతున్నావు. ఇవ్వాళ శెలవులయ్యాకా కాలేజీ తెరిచిన మొదటి రోజు కదా! ఏ ఏం చేస్తారులే. ఎవరు మాత్రం వస్తారులే అని అనుకుని రాలేదేమో ... అని ఒక నిమిషం ఆగి 'అవునూ, ఇంకాకా అలా పారిపోయావేమిటి?' అంటూ అడిగింది.

'ఏం లేదు. ఆ ఇన్‌స్పెక్టర్ ఎవరో కానీ నీతో ఏం మాట్లాడుతున్నాడు? దేని గురించి ప్రశ్నిస్తున్నాడు? నీవేం చెప్తున్నావు?' అంటూ ఆదుర్దాగా అడుగుతో చెమటలు తుడుచుకుంటూంటే ఊహి నవ్వు వచ్చింది. అతను చిన్న పిల్లాడిలా పోలీసుని చూసి భయపడుతున్నట్లు మాట్లాడుతూంటే అతన్ని ఇంకా ఏడిపించి ఆటపట్టించాలని సరదా పడింది. మనసులో అయితే అనిల్ అన్నయ్యను గుర్తుపట్టలేదన్నమాట' అనుకుంది. సీరియస్‌గా మొహం పెట్టి... 'అతను ఇన్‌స్పెక్టర్...' కళ్ళు ఇంతగా చేసుకొని.

‘అది తెలుసులే... ఎందుకు వచ్చాడో, నిన్నేం అడుగుతున్నాడో అది చెప్పు...?’ కోపంగా అన్నాడు.

‘ఆఁ... ఇక్కడేదో మర్డర్ జరిగిందట... అదెవరు చేసారూ అంటే ఏమో నాకు తెలీదూ... అన్నాను... ఇంకా...’ అంటూ ఆమె ఏదో చెప్పబోతుండగా మళ్ళీ అటుగా శ్రీధర్ వచ్చాడు. అతన్ని చూడగానే అనిల్ సరేలే, నాకు అర్జంటు పనివుంది. అందుకే క్లాసులకు క్కూడా అటెండ్ కాలేకపోతున్నాను. మళ్ళీ వస్తాను. ఆ ఇన్‌స్పెక్టర్ ఎందుకో మళ్ళీ ఇటే తగలడుతున్నాడు. వస్తా. నీలా నేను ఏ జవాబులూ ఇవ్వలేను’ అంటూ అనిల్ జారుకున్నాడు. అంతా దూరం నుంచి శ్రీదర్ చూస్తూనే వున్నాడు. ఊహ అనిల్ కంగారుగా పారిపోవడం చూసి పకపకా నవ్వుతోంది. ‘ఏమ్మా! అంతగా నవ్వుతున్నావు?’ శ్రీదర్ అడిగాడు వస్తూనే.

‘ఏం లేదన్నయ్యా.... నువ్వటు వెళ్ళగానే లంచ్ టైము చూసుకుని అనిల్ వచ్చాడు. అతని భయం చూసి చిన్న జర్క్ ఇచ్చాను. అంతే సరిగ్గా అదే సమయానికి నువ్వు రావడం చూసి భయపడి పారిపోయాడు.’ అంటూ నవ్వుతుంటే ‘జర్క్ ఏమిటి? ఎలా ఇచ్చావు?’ క్లూ తెలుసుకోవాలని ఆరాతీశాడు. చెప్పాగా. నిన్ను అతను గుర్తుపట్టనేలేదు! ఎవరో ఇన్‌స్పెక్టర్ ఎందుకు వచ్చాడో అనుకుంటున్నాడు. అందుకే నీవు మా అన్నయ్యవని చెప్పకుండా ఇక్కడేదో మర్డర్ జరిగిందట అందుకే అన్ని వివరాలు అడుగుతున్నారు అని చెప్పగానే మళ్ళీ నీరాక చూసి పరార్’ అని మళ్ళీ నవ్వింది.

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**మహిళ - డైలీసీరియల్ - 55**

**మిస్టరీ**

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీ ఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు...***

***(ఇక చదవండి)***

చెప్పాగా. నిన్ను అతను గుర్తుపట్టనేలేదు! ఎవరో ఇన్‌స్పెక్టర్ ఎందుకు వచ్చాడో అనుకుంటున్నాడు. అందుకే నీవు మా అన్నయ్యవని చెప్పకుండా ఇక్కడేదో మర్డర్ జరిగిందట అందుకే అన్ని వివరాలు అడుగుతున్నారు అని చెప్పగానే మళ్ళీ నీరాక చూసి పరార్' అని మళ్ళీ నవ్వింది. ఆమె నవ్వులాటగా అంటున్నా అన్నయ్య తనని సునిశితంగా పరిశీలిస్తూ వివరాలు రాబడుతున్నాడని, అవి అనిల్‌కు ముప్పు కలిగించబోతున్నాయని ఆమె గ్రహించనే లేదు. మళ్ళీ తనే అతన్ని అడిగింది 'ఏం అన్నయ్యా మళ్ళీ వచ్చావు?' అని 'ఇక్కడ చిన్నపని తగిలి వచ్చాను. ఎలాగూ వచ్చానుకదా అని నిన్ను కలిసి పోదామని అనుకున్నాను. నువ్వు గేటులోనే ఎదురయ్యావు.

'ఇంకేం క్లాసులు లేవు ఈపూట. అందుకే ఇంటికి వెళ్ళిపోతున్నా'

'అయితే డ్రాప్ చెయ్యనా?'

'వద్దులే నే వెళ్తాను'

'పదమ్మా... దింపేస్తా'

'నా ఫ్రెండ్సుతో కాసేపు మాట్లాడుకొని ఇంటికి వెళ్తాను. నువ్వు వెళ్ళన్నయ్యా!'

'అలాగే' శ్రీదర్ వెళ్ళిపోయాడు. అతను అలా వెళ్ళగానే ఊహని ఫ్రెండ్స్ వచ్చి కలిసారు. 'మీకు మా అన్నయ్యంటే బయమా? దాక్కున్నారు అలా?' అంది.

'మాకేం బయంలేదు. మీ విషయాల్లో మేమెందుకని అక్కడే వుండిపోయాం' అన్నారు. అందరూ కాసేపు అలా ఇలా హాలీడేస్ ఎలా గడిపిందీ మాట్లాడుకుని ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు.

శ్రీధర్ అనిల్ ఇంటికి వచ్చాడు. శ్రీధర్‌ని చూడగనే అనిల్ గుండె జారిపోయినంత పనయింది. 'ఎవరుసార్... మీరెవరు? ఎందుకొచ్చారో తెలుసుకోవచ్చా?' అంటూ అడిగాడు గుమ్మంలోనే ఆపి.

'శ్రీధర్ నవ్వి' లోపలికి రానివ్వవా?

'రండి సార్! ఎవరికోసం... ఏం పనిమీద... అంటూండగా'

'నీకోసమే... నీ పనిమీదే...' నవ్వుతూ జవాబిచ్చాడు కూర్చుంటూ.

'నా కోసమా?' ఎదురుగా నిలబడి అడిగాడు.

'అవును... నేనెవరో తెలీదా? గుర్తుపట్టలేదా?'

'ఊహుఁ.... ఊహ అన్నయ్యని!'

'అలాగా? ఇంకా నెనెవరో నిజంగానే ఇన్‌స్పెక్టర్ అనుకున్నాను'

'నేను నిజంగానే ఇన్‌స్పెక్టర్‌ను'

కాస్త అనిల్‌కి ధైర్యం వచ్చింది. ఊహ అన్నయ్యే ఇన్‌స్పెక్టర్ అనగానే 'నేను మిమ్మల్ని ఒకటి రెండుసార్లు మాత్రమే చూశాను. అదీ సివిల్‌డ్రస్‌లో. అందుకని తెల్చుకోలేకపోయాను. సారీ! ఏం తీసుకుంటారు. కాఫీ, టీ, కూల్‌డ్రింక్....'

'నో థాంక్స్... నేను వాటికోసం రాలేదు. మీ నుంచి కొంచెం ఇన్‌ఫర్‌మేషన్ కావాలి. అందుకని వచ్చాను.'

'నానుంచా? నేనేం చెప్పగలను? దేని గురించి? అయినా నాకా విషయాలేం తెలీవు....' గబుక్కున కంగారులో నోరు జారి నాలుక్కరుచుకున్నాడు.

'ఏ విషయాలూ? నేనేం విషయాలు అడగబోతున్నానో మీకేం తెలుసు?'

మీరెందుకో భయపడుతున్నట్లు టెన్షన్ పడుతున్నట్లు ఏదో దాచాలని ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నారు పాపం... టెన్షన్ పడకండి. నేను మీ వాడినే. మీకు హెల్ప్‌చేయగలనూ. చేస్తానూకూడా...

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 56

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీ ఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు...***

***(ఇక చదవండి)***

'ఏ విషయాలూ? నేనేం విషయాలు అడగబోతున్నానో మీకేం తెలుసు?'

మీరెందుకో భయపడుతున్నట్లు టెన్షన్ పడుతున్నట్లు ఏదో దాచాలని ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నారు పాపం... టెన్షన్ పడకండి. నేను మీ వాడినే. మీకు హెల్ప్‌చేయగలనూ. చేస్తానూకూడా... ఎందుకంటారా? మీరు మాచెల్లెలి బెస్ట్‌ఫ్రెండ్ కదా...' అంటూనే అతని ముఖకవళికలు అబ్జర్వ్ చేయసాగాడు.

'నేనేం చాచడం లేదు. నాకే టెన్షన్ లేదు. మీరు నాకే హెల్ప్ చేయనక్కరలేదు. నన్ను అనవసరంగా కంగారుపెట్టకండి. నాకేం తెలీదు..'

'సరేలెండి, మిమ్మల్ని కంగారు పెట్టను. మీకేం తెలీదు... మరి నే వెళ్ళిరానా?'

'వెళ్ళండి'

'అంటే మళ్ళీ రావద్దనా?'

'పోలీసువాళ్ళను మళ్ళీ మళ్ళీ రావాలని ఎవరూప కోరుకోరు'

'ఎందుకూ'

'అనవసరపు క్వశ్చన్లతో, అనుమానాలతో వేధించి చంపుతారని...'

'ఏ నేరం చేయనప్పుడు... భయం ఎందుకు?'

'నాకేం భయం? అయినా మీరిలా వస్తే బాగుండదు. ఇంకా నయం... సమయానికి నాన్నా, పిన్నీ, బాబాయిలు ఎవరూ ఇంట్లోలేరు. పార్టీకని వెళ్ళారు'

'సరే నేవస్తా.. ఈసారి ఈ డ్రెస్‌లో కాదులెండి' అంటూ శ్రీధర్ బయలుదేరాడు. కానీ గేటులోనే అనిల్ పెద్దలు ఎదురయ్యారు. ఒకళ్ళనొకళ్ళు చూసుకున్నారు కానీ పలకరించుకోలేదు. శ్రీధర్ అందరినీ ఓసారి అలా చూసి బైకు స్టార్టుచేసి వెళ్ళిపోయాడు.

వాళ్ళు లోపలికి వచ్చారు. వస్తూనే అనిల్‌ను అడిగారు. ‘అతను ఊహ అన్నయ్య. క్యాజువల్‌గా వచ్చాడు. నా కాలేజి అవగానే నన్ను డ్రాప్‌చేసాడు అంతే....

‘ఏం నీబైకేమైంది?’ తండ్రి అడిగాడు.

‘పాడయింది. వెళ్ళేటప్పుడు- రిపేర్‌కిచ్చాను. వచ్చేటప్పుడు తెచ్చుకున్నాను.’

‘అదేమిటిరా, ఇప్పుడే కదా అన్నావు అతనొచ్చి డ్రాప్ చేసాడని...’ పిన్ని అనుమానపడుతూ అడిగింది.

‘అబ్బబ్బ... నేనేమయినా చిన్నపిల్లవాడినా? ప్రతి ఒక్కరూ ప్రశ్నలతో చంపేస్తారు?’ కసురుకుంటూ అన్నాడు.

‘పిన్ని అడిగినదానికి జవాబు చెప్పు’ తండ్రి గదమాయించారు.

‘చెప్పానుగా, వచ్చేటప్పుడు ఊహ అన్నయ్య బైకుమీద వచ్చాను. నా బైకుని బాగుచేసి మెకానిక్ తీసుకొచ్చి పెట్టాడు. ఇక్కడ... చాలా...’ ఈ సారి సర్దుకొని ఆలోచించుకుని జాగ్రత్తగా జవాబుచెప్పాడు. ఇంక ఎవరూ ఇంకేమీ మాట్లాడకుండా ఎవరు మానానవారు లోపలికి వెళ్ళిపోయారు.

భోజనం చేస్తుంటే శ్రీధర్ అడిగాడు ఊహని.

‘మీ ఫ్రెండ్ అనిల్ కాలేజీకి వస్తున్నాడా?’

‘లేదు... ఇంట్లో ఏవో పనులున్నాయట. అర్జంటువి. అందుకే రావడం లేదని చెప్పాడు. ఏం ఎందుకు?’

‘ఏంలేదు. మామూలుగా అడిగాను అంతే!’ అంటూ కాస్సేపు ఆగి... ‘అతను ఎలాంటి వాడు?’ అని అడిగాడు ‘మంచివాడే!’

‘అది కాదు నేనడుగుతుంది! భయస్తుడా? అని

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 57

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీ ఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు...***

***(ఇక చదవండి)***

'మీ ఫ్రెండ్ అనిల్ కాలేజీకి వస్తున్నాడా?'

'లేదు... ఇంట్లో ఏవో పనులున్నాయట. అర్జంటువి. అందుకే రావడం లేదని చెప్పాడు. ఏం ఎందుకు?'

'ఏంలేదు. మామూలుగా అడిగాను అంతే!' అంటూ కాస్సేపు ఆగి... 'అతను ఎలాంటి వాడు?' అని అడిగాడు 'మంచివాడే!'

'అది కాదు నేనడుగుతుంది! భయస్తుడా? అని

'కాదు...'

'మరెందుకు నన్ను చూస్తే భయపడుతున్నాడు? టెన్షన్‌తో నాలో లేనిపోని అనుమానాలు కలిగిస్తున్నవాడవుతున్నాడు'

'అలాంటిదేం లేదే అతనిలో. అతనేం పిరికివాడూ భయస్తుడూ కాదు. చాలా మంచివాడు. శ్రీమంతుడూ కూడా... అంతెందుకు మేము పిక్నిక్‌కు వెళ్ళినప్పుడు మైఖేల్‌తో తలపడ్డాడు. ఫైట్ చేసాడు. అందరూ ఇద్దర్నీ విడదీయాల్సి వచ్చింది. చాలాకష్టం మీద. అంతధైర్యం వుంది అతనికి' అని గొప్పతనం ఇదే అదనుగా అన్నయ్య చెవిలో వెయ్యాలనుకుని అడగనివి కూడా చెప్పింది. శ్రీధర్ ఆసక్తి చూపిస్తూ 'ఎందుకమ్మా, ఇద్దరికీ గొడవ జరిగిందా? ఏం జరిగిందసలు?'

'అనవరపు విషయాలలో అధికారదాహం ఎక్కువగా వున్న మైఖేల్ కలిగించుకున్నాడు. విద్యార్థుల స్వేచ్ఛా, ఆనందాలకు పిక్నిక్‌లో మానిటర్‌నన్న

అహంకారంతో ఇబ్బంది పెడితే, అనిల్ కలుగజేసుకుని ఫైట్ చేసాడు. అందుకే అనిల్ సాహసం, ధైర్యం గురించి నాకు తెలుసన్నాను. నీవన్నట్లు పిరికివాడుకాదు'

'అదీ నిజమే! ఏదైనా జరగరానిదీ, చెయ్యరానిదీ, చేస్తేనేకదా, మనిషి పిరికివాడిలా, భయస్తుడిలా, తన నీడను చూసుకుని తానే భయపడేలా తయారయ్యేది?'

'అవును అంతే!'

'మరి ఇవన్నెందుకూ చట్టాన్నీ, చట్టపు మనిషినీ చూసి భయపడుతున్నాడు? ఏం జరిగి వుంటుందంటావు?'

'ఏమో! అయినా అతను నిన్ను చూసి భయపడుతున్నాడని ఎందుకనుకుంటావు ఊరికే?'

నేను అనుకోవడం ఊహించుకోవడంలేదు. అతను నిజంగానే నన్ను చూసి భయపడుతున్నాడు.

'అదే! అలాగని కన్‌ఫర్మ్‌గా ఎలా చెప్పగలవన్నయ్యా?'

'ఎలా అంటావా? నిన్న వాళ్ళ నాన్న గారితో పనివుండీ నేను మా ఆఫీసర్ అక్కడికి వెళ్ళాము. అప్పుడు అతను నన్నుచూసి దాక్కున్నాడు. పిలిచినా రాలేదు. తర్వాత వచ్చాడు! ఎందుకు? అది కూడా నేను ఊహ అన్నయ్యనని చెప్పాకే!'

'అయితే మైఖేల్‌ను కొట్టాడుగా అందుకే పాపం భయపడుతున్నాడేమో! అతనేమైనా పోలీసు కేసుపెట్టి నిన్ను పంపించాడేమోనని...'

'అవును అదీ నిజమే! ఇంతకీ మైఖేల్ కాలేజీకి వస్తున్నాడా?'

'లేదు'

'ఏం ఎందుకూ?'

'నీ చోద్యం బలే బావుందన్నయ్యా! ఎవరెవరు ఎందుకు రారో. రావడం లేదో నాకేం తెలుస్తుంది?

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 58

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీ ఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు...***

***(ఇక చదవండి)***

'ఏం ఎందుకూ?'

'నీ చోద్యం బలే బావుందన్నయ్యా! ఎవరెవరు ఎందుకు రారో. రావడం లేదో నాకేం తెలుస్తుంది? ఆ మాటకొస్తే అనీల్ ఫ్రెండ్సెవరూ కాలేజీ రివోపెన్ చేసాక రావటంలేదు. ఎందుకో ఏమో నాకేం తెలుస్తుంది చెప్పు? ఏదో అనిల్ అంటే నాకు క్లోజ్ ఫ్రెండ్ కాబట్టి వచిన్చ మరీ విషయం చెప్పి వెళ్ళాడు. ఇంట్లో ఒత్తిడిగా అర్జెంటుగా పనులు తగిలాయని...' నవ్వుతూ చెప్పింది ఊహ. శ్రీదర్‌లు ఏటాపిక్‌లోనైనా చాలా డీప్‌గా అలా ఆలోచించుకుంటూ చర్చించుకొంటూ మాట్లాడుకోవటం అలవాటే! చాలా విషయాల్లో స్నేహితుల్లా చర్చించుకొంటారు. అందువల్ల ఏ అనుమానం ఊహకి అన్నయ్య విషయంలో రాలేదు. అందుకే ఏవీ దాచక అన్నయ్య అడుగుతున్నాడుకదా అని క్యాజువల్‌గా చెప్పుకుపోతోంది. కానీ శ్రీధర్‌లో అనీల్‌పట్ల అనుమానం డెవల్‌అయి, అన్ని విషయాలను చెల్లిలి ద్వారా మంచిగా మాటల్లోపెట్టి లాగేస్తున్నాడు. అది ఆమె గ్రహించుకోలేదు. 'చాలు ఇప్పటి చాలా విషయాలే లాగాను. ఇంకా అడిగితే ఆమెకు డౌట్ రావచ్చు. మిగతా విషయాలను చాచేయవచ్చు. మున్ముందు నాకేసుకు ఊహ సమాధానాలు, సలహాలు, సాక్ష్యాలు చాలా కావాలి. అన్నీ ఇప్పుడే అనుకొంటే అసలేంచెప్పదు. నాకన్నా తెలివైనదీ, చురుకైనదీ. అనుమానాలలో నన్ను మించిపోయినది. ఒకవేళ నా ప్రశ్నలు ఆమెకు అనుమానం లేపాయంటే మున్ముందు ఇంకేమీ చెప్పదు. అందుకే ఇంతటితో ఈ టాపిక్ వదిలేద్దాం... అని మనుసులోనే ఆలోచించుకొని, నిర్ణయించుకొని భోజనం పూర్తిచేసి లేచాడు. ఊహ అన్నీ సర్దుకుని వచ్చి పడుకొంటూంటే "చదవాల్సినవేవీ లేవమ్మా?" శ్రీధర్ అడిగాడు. ఆమెకు రోజూ రాత్రిళ్ళు చదువుకోవడం అలవాటు. అందుకనీ అలా అడిగాడు. "లేదన్నయ్యా!! అంటూ లైటార్పివచ్చి తన రూంలోకి వెళ్ళి పడుకొంది.

అనీల్ హాల్లో కూర్చుని ఏదో రాసుకుంటున్నాడు. తండ్రి అటుగావచ్చి ఆశ్చర్యంగా చూస్తూ.

'అనీల్ కాలేజీలు తెరిచారుగా... వెళ్ళటంలేదే? ఇంట్లోనే కూర్చుని చదువుకుంటున్నావేమిటి విచిత్రంగా... ' అంటూ అడిగారు అనీల్‌ని.

"ఎగ్జామ్స్ దగ్గరకొచ్చాయ్ నాన్నా ... పోర్షన్స్ అన్నీ ఐపొయాయి. నోట్సులు చాలా ఉన్నాయి. అవి కంప్లీట్ చేసుకోవాలి. ఎగ్జామ్స్‌కి బాగా ప్రిపేర్ అవ్వాలి. కాలేజీకి వెళ్ళిరావడంవల్ల టైం సరిపోవడంలేదు. పైగా మా ఫ్రెండ్స్ ఎవ్వరూ కూడా రావడంలేదు. అందుకే నేను ఇంట్లోనే కూర్చుని ఈ వర్కంతా పూర్తిచేసుకొంటున్నాను." చాలా ప్లాన్‌గా ముందే ఆలోచించుకొని తండ్రో, పిన్నో, బాబాయో ఇలా అడుగుతారని తెలిసి జవాబు రెడీ చేసుకుని సిద్ధంగా ఉన్నాడేమో ఠక్కున చెప్పాడు.

"సరేలే... భోజనం చేశావా?"

"లేదు...."

"ఏం ...?"

"ఆకలిగాలేదు..."

"బావుందిరా నీవరస! కష్టపడి అలా చదువుకొంటుంటే వయసులో ఉన్న వాడివి మరింతగా ఆకలి వెయ్యాలి! నడు ఇద్దరం కలిసి భోజనం చేసేద్దాం,"

"పిన్నీ, బాబాయి?"

వాళ్ళు బయటికి వెళ్ళారుగా ఇందాకనే ! అది చూడలేదా? మంచిదే నీఫుల్ కాన్సంట్రేషన్ అంతా చదువుమీదే ఉంచుతున్నావన్నమాట! వెరీగుడ్! పద భోంచేద్దాం... అంటూ ఆనందంగా అనీల్ భుజం తట్టి మరీ పిలుస్తుంటే అనిల్‌కి లేవక తప్పలేదు. ఇద్దరూ కలిసి డైనింగ్ రూంవైపునకు కదిలారు.

**(సశేషం)**

## విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 59

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీ ఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు...***

***(ఇక చదవండి)***

అనిల్ హాల్లో కూర్చుని పేపర్ చదువుకుంటున్నాడు. ఇంతలో శ్రీధర్ వచ్చాడు. వస్తూనే 'హాయ్ అనిల్' అన్నాడు. ఆ పిలుపు విని అనిల్ తలపైకెత్తి చూసిన అనిల్ ఆశ్చర్యపోయాడు. ఆ వచ్చింది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ అయినందుకూ, సివిల్‌డ్రస్‌లో మాంచి గెటప్‌తో, అందంగా తయారయి వచ్చినందుకు. పైగా తనో మంచి ఫ్రెండ్ అయినట్లుగా ఫీలింగ్ ఇస్తూ 'హాయ్ అని అంటూ వచ్చి పలకరించినందుకూ అనిల్ చాలా ఆశ్చర్యంగా చూసాడు. నవ్వుతూ వచ్చి కూర్చుని 'ఏమిటి ఆశ్చర్యమా? చెప్పానుగా? ఈసారి సివిల్ డ్రస్‌లో వస్తానని, వచ్చాను. ఇద్దరికి ఏ ఇబ్బందీ వుండదు. ఏమంటావు? అంటూంటే...

'నాకు అర్థం కావడం లేదు. మీరు ఎందుకిలా నావెంట...'

'పడ్తున్నాననా? ఏం లేదు. నాకేవో కొన్ని విషయాలలో అనుమానాలొచ్చాయి. వాటికి నీదగ్గర ఏదయినా సమాధానం క్లూ దొరుకుతుందేమోనని ఆశ... అంతేకాదు.. ఎదగాలని, ప్రమోషన్ కొట్టేయాలని కోరికగా వుంది.'

'మీరు రావడం వల్ల మా యింట్లో అనుమానాలు పుడతాయి. అందువల్ల నేను అనవసరంగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకే నేను నీ ఫ్రెండుగా, సివిల్ డ్రెస్‌లోనే కదా వచ్చిందీ?'

'నేను మీకు ఫ్రెండేమిటి?'

'ఏం కాకూడదా?'

'................'

'పోనీ ఊహకే ఫ్రెండువి. నాకూ ఫ్రెండుగా అవ్వొచ్చుగా.. అందులో నీకభ్యంతరం ఏముంటుంది?'

'నాకు పోలీసోళ్ళతో స్నేహం చెయ్యడం అంటే అంత ఇష్టం వుండదు'

‘ఎందుకు భయమా అన్ని విషయాలు కూపీ లాగుతారనే సంకోచమా?’

‘అదేమో నాకు తెలీదు. కానీ ఇష్టం వుండదు. సారీ...’ అంటూ లేవబోతుంటే... సరేలే, కొన్ని విషయాలు మీనుండి తెలుసుకోవాలి. చెప్తారా?

‘నాకేమి తెలియవు? నేనేవి చెప్పలేను’

‘నేనే విషయం గురించి వచ్చానో, అడగబోతున్నానో, ముందుగా మీకు తెలుసా నేనేం చెప్పను. అనేస్తున్నారు?...’ అంటుంటే ... అనిల్ చురుగ్గా చూసాడు శ్రీధర్ వైపు... ‘అలా చూడగానే సరిపోదు. నేనీ హత్యచేయలేదు. నాకేం తెలియదు. నన్నడగకండి... అంటూ ఎవరూ నిన్నేం అడగకుండానే రోడ్డుమీద అలా పిచ్చిపట్టిన వాడిలా అరుచుకుంటూ వచ్చేస్తావా? ఇంతకీ ఏం జరిగింది? ఏంచేసావు? ఏం చూసావు?’ శ్రీధర్ రెట్టిస్తూ అన్నాడు.

‘ఎవరినీ నేనేం చెయ్యనూలేదు. ఏదీనేను చూడనూలేదు. అసలు నేనలా అరుస్తూ రాలేదు ఎప్పుడూ...’ బుకాయిస్తూ అన్నాడు అనిల్.

‘దానికి సాక్ష్యం ఊహ వుంది’

‘ఊహా?’

‘అవును. ఊహ. నేనూ గేటుదగ్గర వుండగా నువ్వు అలా అరచి పారిపోయావు. నన్ను బుకాయించినా ఊహ సాక్ష్యం వుంది’

‘..........’

‘అసలేం జరిగింది? ఎందుకు భయపడుతున్నారు? నిజం చెప్తే నిన్ను ఊహ ఫ్రెండుగా నేను కాపాడతాను’

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 60

## మిస్టరీ

***జరిగినకథ: ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీ ఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు...***

***(ఇక చదవండి)***

‘అవును. ఊహ. నేనూ గేటుదగ్గర వుండగా నువ్వు అలా అరచి పారిపోయావు. నన్ను బుకాయించినా ఊహ సాక్ష్యం వుంది’

‘...........’

‘అసలేం జరిగింది? ఎందుకు భయపడుతున్నారు? నిజం చెప్తే నిన్ను ఊహ ఫ్రెండుగా నేను కాపాడతాను’

‘ఏమీ జరగలేదు... మీరు నన్ను కాపాడనూ అక్కర్లేదు... మీరు వెళ్ళిరండి..’

‘సరే ఇప్పుడు వెళ్ళినా మళ్ళీ వస్తాను... అప్పుడయినా అన్నీ చెప్పిస్తాను’ అంటూ వెళ్తోంటే, కామేశ్వరరావు, వాణీ ఎదురొచ్చారు. అతన్ని చూశారు. వచ్చి అనిల్‌ను ‘అతను మొన్న వచ్చిన ఇన్‌స్పెక్టర్ కదూ... మళ్ళీ ఎందుకు వచ్చాడు? ఏం జరిగిందసలు? ఏమయినా ప్రాబ్లెమా?’ అడిగాడు కంగారుగా బాబాయి కామేశ్వరరావు.

‘ఏం నాయనా, ఏం జరిగిందో చెప్పు’ వాణి లాలనగా అడిగింది

‘అబ్బా... ఏం జరగలేదు.. మొన్న నా ఫ్రెండే అయినా అతను డ్రెస్‌లో వస్తే అనుమానించారనే, పాపం ఇపుడు సివిల్ డ్రస్‌లో వచ్చాడు. ఇప్పుడూ అనుమానమేనా? ఏం జరగలేదు. ఇతను ఇక్కడెక్కడో ఏదో పని వుందని, వస్తుంటే ఉహ నా బుక్స్‌ను నాకివ్వమని పంపించింది. ఎగ్జామ్స్ దగ్గరకొస్తున్నాయి కదా, అందుకని తెల్సిందా? అంటూ అక్కడి నుండి లేచి వెళ్ళి పోయాడు తరగదిలోకి. ‘నిజమే అయ్యింటుందిలే. పాపం వాడిని అందరం విసిగించి అనుమానిస్తే ఏంచేస్తాడు?’ అనుకున్నారు ఇద్దరూ లోపలికి నడుస్తూ.

* * *

‘ఊహ తలుదువ్వుకుంటూంటే శ్రీధర్ వచ్చి నవ్వుతూ పలకరించాడు’

‘ఏమ్మా కాలేజీకా’

‘అవునన్నయ్యా!’

‘అప్పుడే టైమయిందా?’

‘యింకా లేదు. వంట పూర్తయింది. క్యారేజి సర్దుకున్నాను. నీకూ సర్దేశాను. అక్కడికి వంటింటిపని పూర్తయినట్లే. ఇంక నేను తయారయి వెళ్ళాలిగా.. అప్పటికీ సరిగ్గా టైమవుతుంది. వెళ్తాను...’

‘అయితే గంటసేపు ముస్తాబన్నమాట. అయినా ఎందుకమ్మా అంతసేపు ముస్తాబు? తెల్లగా, సన్నగా, నాజూగ్గా, పొడగాటి జడతో పెద్ద పెద్ద కళ్ళతో బాపుబొమ్మలాగా వుంటావు.

అట్లాంటి నీకు ఇంకా మెరుగులు ఎందుకా అని నా అనుమానం.' అంటుంటే.. 'ఫో అన్నయ్యా! నువ్వెప్పుడూ అంతే! పొగుడుతుంటావు. చిన్నప్పుడయితే నిజమేననికునేదాన్ని, కాని ఇప్పుడు నాకు తెలుసులే నువ్వు ఎగతాళి చేస్తున్నావని...' అంటూ మూతి ముడిచింది ఊహ.

శ్రీధర్ పకపకా నవ్వాడు. 'కాదులేమ్మా నేను నిజంగానే అంటున్నాను. అది సరేగాని మీ ఫ్రెండ్సంతా కేలేజీకి వస్తున్నారా? లేక నువ్వొక్క దానివే వెళ్ళి వస్తున్నావా?' అదీ గమ్మత్తుగానే అడిగాడు.

'ఏంకాదు. అందరూ వస్తున్నారు'

'ఏయ్ అబద్ధాలు చెప్పకు?'

'నేనేం అబద్ధాలు చెప్పడం లేదు. నా ఫ్రెండ్సంతా వస్తున్నారు. ఇక పోతే అనిల్. అతని ఫ్రెండ్స్ రావటం లేదు'

'ఏం ఎందుకూ?'

'ఏమో నాకూ తెలీడంలేదు' పోనీ 'మైఖేల్ వస్తున్నాడా?'

'మైఖేల్ నీకు తెలుసా?'

'ఆఁ అతను నా ఫ్రెండ్ బ్రదర్?'

'అతనూ రావడం లేదు. అయినా

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 61

## మిస్టరీ

***జరిగినకథ:** ఒకరోజు రాత్రి ఊహతో మాట్లాడవద్దని బెదిరింపు ఫోన్ కాల్ వస్తుంది. ఊహని కలిపి మాట్లాడవద్దంటారు. ఊహకి కూడా అలాగే అనిల్‌తో మాట్లాడితే చంపేస్తామని బెదిరిస్తారు. కాలేజీ రీ ఓపెనింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు...*

*(ఇక చదవండి)*

'నేనేం అబద్ధాలు చెప్పడం లేదు. నా ఫ్రెండ్సంతా వస్తున్నారు. ఇక పోతే అనిల్. అతని ఫ్రెండ్స్ రావటం లేదు'

'ఏం ఎందుకూ?'

'ఏమో నాకూ తెలీడంలేదు' పోనీ 'మైఖేల్ వస్తున్నాడా?'

'మైఖేల్ నీకు తెలుసా?'

'ఆఁ అతను నా ఫ్రెండ్ బ్రదర్?'

'అతనూ రావడం లేదు. అయినా మైఖేల్ ఓ కోపిష్టి. అధికారదాహం ఎక్కువ. ఆడపిల్లలను ఏమీ అనడుకానీ, అధికారం అందరిమీదా చెలాయిస్తూ తిట్లు తింటుంటాడు. అందుకే అనీల్‌కి మైఖేల్‌కి మధ్య అంత గొడవ జరిగింది. ఇద్దరూ కాలేజీలకు రావడం లేదు.

'అసలు మైఖేల్ బ్రతకివున్నాడా?'

'అదేమిటన్నయ్య.. అలా అడుగుతున్నావు?'

'ఏం లేదు... ఇద్దరూ తగవులాడుకున్నారన్నావు. అనిల్ కనిపిస్తున్నాడేకానీ, మైఖేల్ అస్సలు కనిపించడం లేదు. అసలు ఇంతకీ బ్రతికే వున్నాడా? లేదా? బ్రతికి చక్కగా వుంటే కాలేజీకి ఎందుకు రావడం లేదు. అనిల్ ఎందుకు భయపడుతున్నాడు? పైగా పెద్ద ఆరిందాలా ఇంట్లో ఏవేవో పనులున్నాయంటూ వంకపెట్టి కాలేజీ మానుకుని ఇంట్లోనే కూర్చున్నాడెందుకు? అంటూంటే...'

‘అబ్బబ్బా... అన్నయ్యా, నువ్వు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కాదు చేరాల్సింది... లాయర్ అవ్వాల్సింది. అన్నీ లా పాయింట్స్ లాగుతూ నన్ను అడుగుతూ చంపుతున్నావు. ఈ ప్రశ్నలకి సమాధానం నాదగ్గర లేదు కానీ, అనీల్‌ని, మైఖేల్‌ని వాళ్ళ ఇళ్ళకే వెళ్ళి, అడిగి, నీ అనుమానం తీర్చుకో...’ అంటూ పెద్దగా పట్టించుకోక బుక్స్ తీసుకోవడానికి వెళ్ళిపోయింది లోపలికి. మరో పదినిమిషాల్లో వచ్చి ‘వెళ్తున్నా అన్నయ్యా!’ అంటూ వెళ్తుంటే ‘ఆగు నేనూ అటే వస్తున్నా... కలిసివెళ్దాం...’ అంటూ తనూ బయల్దేరి వెళ్ళాడు. కాలేజీ దగ్గర ఊహదిగింది. ‘స్టేషన్‌కేనా?’ అని అడిగింది. ‘కాదు మైఖేల్ ఇంటికో, అనిల్ ఇంటికో వెళ్ళమన్నావుగా! అక్కడికి అంటూ నవ్వి కాదులే.. జోక్‌గా అన్నాను. స్టేషన్‌కే!! బై!’ అంటూ వెళ్ళిపోయాడు. ఊహ కాలేజీ ఆవరణలోకి నడిచింది.

ఊహ లోపలికి వెళ్ళగానే శ్రీధర్ కాసేపటికి కాలేజీకి మళ్ళీవచ్చాడు. ఈసారి సరాసరి ప్రిన్స్‌పాల్ రూమ్‌కే వచ్చి ప్రిన్సిపాల్‌ను మీట్ అయ్యాడు. ఒకళ్ళనొకళ్ళు విష్ చేసుకున్నాక శ్రీధర్ కూర్చుకున్నాడు. ప్రిన్స్‌పాల్ చిన్నగానవ్వి ‘ఊరకే రారు మహానుభావులు... అంటారు పెద్దలు! అలాగే పోలీసుల దృష్టి ఊరకేపడదు వేటిమీదా. ఏం పనిమీద వచ్చారో తెలుసుకోవచ్చా?’ అని అడిగాడు.

‘విషయం వుంది. మీ కాలేజీలో ఏమయినా ఈ మధ్య గొడవలు, కొట్లాటలు లాంటివి జరిగాయా?’

‘లేదు... అవేమయినా వుంటే మీకు కంప్లెయింట్ ఇచ్చేవాళ్ళము కదా? కాలజీలో ఏ గొడవలూలేవు. ప్రశాంతంగానే ఇప్పటి వరకూ సాగుతోంది. అయినా ఈ అనుమానం మీకు కలగడానికి కారణమేమైనా వుందా? ఎవరయినా కంప్లెయింట్ చేశారా?’

‘మైఖేల్ అనే విద్యార్థి మీ కాలేజీలోనే చదువుతున్నాడా?’

‘అవును’

‘అతనెలాంటి వాడు?’

‘మంచివాడే... నేనే అతని సమర్థతని చూసి మానిటరీ చేయవలసిందిగా కూడా చెప్పాము’

‘అలాగా! అతను కాలేజీకి వస్తున్నాడా?’

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 62

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఒపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. వాళ్ళ కాలేజీ ప్రిన్సిపాల్‌ను కలిసేందుకు కాలేజీకి వెళతాడు.***

***(ఇక చదవండి)***

‘మైఖేల్ అనే విద్యార్థి మీ కాలేజీలోనే చదువుతున్నాడా?’

‘అవును’

‘అతనెలాంటి వాడు?’

‘మంచివాడే... నేనే అతని సమర్థతని చూసి మానిటరీ చేయవలసిందిగా కూడా చెప్పాను’

‘అలాగా! అతను కాలేజీకి వస్తున్నాడా?’

‘తెలీదు... వాళ్ళ క్లాసు లెక్చరర్‌ని పిలిచి అడుగుతాను, ఏ సంగతీ తెలుస్తుందీ’ అంటూ ఫ్యాన్‌చేత వెంటనే క్లాసు లెక్చరర్‌ని పిలిచి విషయం అడిగారు. ఆయన ‘రీ ఓపెన్ అయినప్పటినుండీ రావటంలేదు. అంతేకాదు, లాస్ట్ వర్కింగ్ డే రోజున అంటే శలవులిచ్చే ముందురోజున కూడా అతను రాలేదు. క్లాసులో విద్యార్థులు చాలా మందే హాజరుకావడం లేదు.’ అంటూ చెప్పాడు ఆయన. ‘సరే మీరు వెళ్ళండి... థాంక్స్ ఫర్ యువర్ ఇన్‌పర్మేషన్’ అని శ్రీధర్ అన్నాడు. లెక్చరర్ వెళ్ళిపోగానే ప్రిన్సిపాల్ అడిగారు.

ఆఁ ఇపుడు చెప్పండి ఇన్‌స్పెక్టర్ గారూ... అసలేం జరిగింది?

‘అదిచెప్పేముందు మరో ప్రశ్న అడగాలి మిమ్మల్ని... అన్లీణ అనే విద్యార్థి వస్తున్నాడా? తెలీదు... వాళ్ళ లెక్చరర్‌నే పిలిచి అడగాలి అంటారా.’ అంటూ నవ్వుతూనే వ్యంగ్యంగా అడిగాడు శ్రీధర్.

దానికి ఆయన నవ్వి... 'భలేవారే... అది తెలుసులెండి. అనిల్‌కూడా ఈ మధ్యలో రాలేదు కాలేజీకి. చదువుల మీద శ్రద్ధ అలా ఏడ్చింది ఈ మగలప్లిలలకి... ఇంతకీ పాయింటు చెప్పారుకారు? అంటూ మళ్ళీ అడిగారు.'

'ఏం లేదు... మీ కాలేజి రీ ఓపెనింగ్ రోజునే మా స్టేషన్‌కి యూసఫ్ అనే ఓ వ్యక్తి వచ్చి మైఖేల్ కనిపించడం లేదనీ, తను కొన్నాళ్ళుగా ఊళ్ళోలేనని, పనుల మీద పై ఊళ్లో ఎక్కడో ఉన్నాని, కాలేజీకి సెలవులిచ్చినట్లుగా కూడా తెలియదని, ఇంకా కొడుకు కాలేజీ చదువులోనే వున్నాడని అనుకున్నానని, తీరా వచ్చాక, ఇరుగు పొరుగువారు, మైఖేల్ ఇన్నాళ్ళుగా తమకి కనిపించనేలేదని, ఇంటికీ రాలేదని, ఇంటి పట్టునే లేడని, చెప్పారని చెప్పాడు. ఇక్కడి కొచ్చి ఆరాతీయగా కాలేజీ శలెవులిచ్చి ఇన్నాళ్ళుగా ఇవాళే తెరిచారు అటూ ఇక్కడ చెప్పారుట. తోటి విద్యార్థులు. ఆఖరిరోజు కూడా రాలేదుకాలేజీకి డుమ్మా కొట్టాడు' అంటూ వెక్కిరిస్తున్నట్లు చెప్పారుట. దానితో ఆయన ఏడుస్తూ పరుగెత్తుకువచ్చి తనకేదో అనుమానంగా వుంటంటూ 'కొడుకు కనిపించడంలేదు' అంటూ కంప్లెయింట్ ఇచ్చాడు. నేను ఆరోజు నుండి వెరిఫికేషన్‌లోనే వున్నాను.

తీగచివరి ఆధారం దొరికింది. ఇంక డొంక కదపక ఊరుకోను. మళ్ళీ వస్తాను సార్... దయ వుంచి నాతో సహకరించండి అంటూ శ్రీదర్ లేచివెళ్ళాడు. ప్రిన్సిపాల్‌కి కంగారు, భయం, వణుకు లాంటివి కలిగాయి. ఆ సడన్ న్యూస్ వినేసరికి. 'ఇప్పుడేం జరుగుతుందో.. ఇదేమిటి. ఏదో హాయిగా, ఏ గొడవలూ లేకుండా రోజులు గడుస్తున్నాయనుకుంటూ తను ఫీలవుతుంటూ ఆ పిల్లాడేమిటి ఇలా మాయమయ్యాడు? ఇంతకీ ఏం జరిగింది? వీళ్ళు వాళ్ళు ఏమని కొట్టుకొని ఏమయినా చేసుకున్నారా? ఖర్మ! అట అనిల్ గ్రూపు, ఇటు మైఖేల్ గ్రూపు కలిసికట్టుగా కాలేజీకి రావడం లేదంటే? అనుకుంటూ ఓ క్షణం ఆలోచించి ఆడపిల్లలను పిలిపించి అడిగారు. 'నాకు తెలీకుండా మన కాలేజీలో ఈ రెండు గ్రూపుల మద్య

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 63

## మిస్టరీ

***జరిగినకథ: ఇటు మైఖేలు గ్రూపు కలిసికట్టుగా కాలేజీకి రావడం లేదంటే?' అనుకుంటూ ఓ క్షణం ఆలోచించి ఆప పిల్లను పిలిపించి అడిగారు. 'నాకు తెలీకుండా మనకాలేజీలో ఈ రెండు ఎ గ్రూపుల మధ్య ....***

***(ఇక చదవండి)***

ఇప్పుడు ఇదో గోలా? అని అనుకుంటూ - ఓ క్షణం ఆలోచించి, ఆడపిల్లలను పిలిపించి అడిగారు. "నాకు తెలీకుండా మన కాలేజీల్లో ఈ రెండు గ్రూపుల మధ్య ఏవయినా గొడవలు జరిగాయా?" అంటూ "లేదు సార్... అలాంటిదేం జరగలేదు..." అంటూ చెప్పారు. వాళ్ళంతే. "కాలేజీలో వాళ్ళ మధ్య ఏ గొడవా జరగలేదు కదా, డెఫెనిట్ కదా.... ష్యూర్ కదా..." మళ్ళీ రెట్టిస్తూ అడిగారు. "లేదు సార్" అన్నారు వాళ్ళు. "అయితే వెళ్ళండి" అంటూ పంపించేసి "అమ్మయ్య అనుకుంటున్నారు. బయటికొచ్చాకా ఒకమ్మాయి అంది. అదేమిటి పిక్నిక్‌లో ఈ రెండు గ్రూపుల మధ్య గొడవా ఫైట్ జరిగింది కదా! లేదంటారేం? అంటూ ఆయన అది అడగలేదు... కాలేజీలో కాలేజీల అంటూ వత్తి వత్తి గుచ్చి గుచ్చి అడుగుతున్నారు అంతే! అంతే గానీ ఎప్పుడో వెళ్ళి వచ్చిన, ఎప్పుడో ఏదో అల్లర్లు జరిగిన పాల విషయాల గురించి కాదు పిచ్చిదానా అంటూ తన అతి తెలివి బయటపెట్టుకుఉంది. సమాధానం రూపంలో అందరూ అదీ పాయింట్... దీని తెలివంటే తెలివి! అంటూ తలా జల్లకాయా తగిల్చారు ఆ అమ్మాయి నెత్తిమీద ఆ అమ్మాయి మురిసిపోయింది.

'ఏం, అన్నయ్య అలా కూర్చున్నావు. ఏం జరిగింది? అంటూ వచ్చి అడిగింది ఊహ. "ఏం లేదమ్మా... ఏదో, ఒక కేసు గురించి డీప్‌గా ఆలోచిస్తున్నాను అంతే! అన్నాడు. "నాకు చెప్పు ఆ కేసేమిటో? మీ కేసులూ, మీ గొడవలూ అన్నీ - నాకు చెప్పావు - నాతో చర్చిస్తావు కదా ఎప్పుడూ! అవుననుకో, ఇది మీ కాలేజీ గొడవలే!

"వ్వాట్ మీ కాలేజీ గొడవా! నాకు తెలిసీ మా కాలేజీలో ఎటువంటి ఏ గొడవలూ జరగలేదే! ఎందుకంటే, నేను ఏ రోజూ సహజంగా కాలేజీ మానలేదు. ఏఁ ఎవరయినా కంప్లయింట్ ఇచ్చారా? అలా గొడవలు జరిగినట్లుగా?"

"అవును...!!

"ఎవరూ?"

"మైఖేల్ తండ్రి యూసఫ్..."

"మూసఫా... ఏమని ఇచ్చాడు?"

"మైఖేల్ కనిపించటం లేదని - ఇంటికే రాలేదని...."

"మరి నువ్వు ఎంక్వయిరీ చేస్తున్నావా?"

"చేస్తూనే ఉన్నారు..."

"ఏం, ఆచూకీ దొరకలేదా?"

"అలాగా! ఏమై ఉంటాడు... గొడవలూ ఏమీ లేవు, ఆ రోజు పిక్నిక్‌లో జరిగిన ఫైటింగులూ రజసలూ తప్ప! అదయినా ఇన్ని రోజులు ఉంటుందా కక్షగా? పిక్నిక్‌కి వెళ్ళి వెళ్ళి వచ్చాకా కూడా కొన్ని రోజులు యింకా కాలేజీ రన్ అయిందిగా, ఆ తర్వాతే హాలీడేస్ ఇచ్చారు. రీ ఓపెన్ అయినాక ఏ గొడవలూ లేవు వాళ్ళు ఎవరూ ఇంకా కాలేజీకి రానేలేదు!" అలా ఆలోచిస్తూ అన్నట్లుగానే అనేక విషయాలు బయట పెట్టేసింది ఊహ, తనకు తెలీకుండానే తానే!" సరేలెమ్మా, నే అలా వెళ్ళి వస్తాను. పని ఉంది అర్థంటుంది అంటూ శ్రీధర్ బయటకు వెళ్ళాడు. "అయ్యా, ఇన్‌స్పెక్టర్ గారూ... నా బిడ్డని నాకు చూపించండి. కంప్లయింట్ ఇచ్చి ఇన్నాళ్ళయినా ఇంకా మీరు నా బిడ్డని నాకు ఇవ్వలేదు..." యూసఫ్ అన్నాడు ఏడుస్తూ వచ్చి "బావుందండీ, ఏదో, మీ బిడ్డని నా జేబులో నేను ఉంచుకొని మీకు ఇంకా ఇవ్వనట్లుగా మాట్లాడుతున్నారు... నేను అదే పనిలో ఉన్నాను. ఏదనయినా పోగొట్టుకున్నంత ఈజీగా దొరకదుకదా... మీరు కంప్లయింట్ ఇచ్చారు కదా? ఇంక అది మా డ్యూటీ. మీరు నిశ్చింతగా ఉండండి.." శ్రీధర్ చెప్పాడు.

"ఎలా ఉండగలనండీ బాబు"

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 64

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. వాళ్ళ కాలేజీ ప్రిన్సిపాల్‌ను కలిసేందుకు కాలేజీకి వెళతాడు.***

***(ఇక చదవండి)***

నేను అదే పనిలో ఉన్నాను. ఏదనయినా పోగొట్టుకున్నంత ఈజీగా దొరకదుకదా... మీరు కంప్లయింట్ ఇచ్చారు కదా? ఇంక అది మా డ్యూటీ. మీరు నిశ్చింతగా ఉండండి..'' శ్రీధర్ చెప్పాడు.

''ఎలా ఉండగలనండీ బాబూ ఇన్‌స్పెక్టరు గారూ... కన్నప్రేమ కంటే పెంచిన ప్రేమ గొప్పదంటారు. నాది పెంచిన ప్రేమ''

''అంటే...?''

'మైఖేల్ నా ఫ్రెండ్ కొడుకే. తల్లీ తండ్రీ అతని చిన్నతనంలోనే పోతే ఆ పసిపిల్లాడిని అప్పటినుంచి నేనే పెంచుకొచ్చాను. మా బీబీ పోయి కూడా చాలా ఏళ్ళయింది నాకున్నదల్లా ఆ కొడుకొక్కడే. నాకు ఇంకెవరూ లేరు.. నా బిడ్డని నాకు ఇయ్యరా ప్లీజ్.. బాబూ...

'ఇదీ మరీ బాగుంది. చెప్పానుగా... నీ కొడుకును నా జేబులో దాచుకున్నట్లు ఇచ్చేయరా బాబూ' అంటూ అడుగుతున్నారు.. కంగారుపడకండి! నేనూ అదే పనిలో వున్నాను.

'ఎప్పటిలోగా ఇస్తారు బాబూ' ఆత్రంగా అడిగాడు యూసఫ్.

''ఏదీ మీదగ్గర తీసుకున్న అప్పా?

'కోపంగా అన్నాడు శ్రీధర్ మళ్ళీ మళ్ళీ యూసఫ్ అలాగే మూర్ఖంగా అడుగుతుంటే!

'కాదు బాబూ... నా కొడుకును'

'సాధ్యమైనంత త్వరలో.. సరేనా, వెళ్ళిరండి..' అంటూ పంపేసి తల బాదుకున్నాడు... 'ఇదెక్కడి కేసురా బాబూ.. అర్థం చేసుకోడు...' అనుకుంటూ తర్వాత వాచ్ చూసుకుని ఓ నిమిషం ఏదో ఆలోచించుకుని ఓ నిర్ణయానికి వచ్చిన వాడిలా బయలుదేరాడు బైకెక్కి!

'హాయ్ అనిల్... హౌఆర్‌యూ?' అంటూ చిరునవ్వు చిందిస్తూ ఒక చేత్తో టోపీ పట్టుకొని మరో చేత్తో లాఠీ ఊపుకుంటూ వచ్చాడు శ్రీధర్. అనిల్‌కి నోటమాట రాలేదు. ఏంచేయాలో తెలీలేదు. ఇంట్లో అందరూ వున్నారు. తమిద్దరి మధ్యా ఏం సంభాషణ జరిగినా అందరూ వింటారు. కొంపమునిగిపోతుంది. లేనిపోని ప్రశ్నలు, తిట్లు, సతాయింపులు! ఇప్పుడెలాః ఈ ఇన్‌స్పెక్టరు ఇప్పుడొచ్చాడేంటి? నా ప్రాణాలకు శనిలా? అనుకుంటూ పైకి మాత్రం నవ్వి ఏం మళ్ళీ ఇటు వచ్చారు? అంటూ అడిగాడు అనిల్.

'లోపలికెళ్ళి కూర్చుందామా?' అన్నాడు శ్రీధర్.

'వద్దు... ఇక్కడే చెప్పండి. లోపల మా వాళ్ళంతా వున్నారు. బావుండదు. అయినా మీకు నాతోపని ఏమిటి అస్తమానం వస్తున్నారు? ఏదోవంకతో మన మధ్యన స్నేహం బావుండదని చెప్పానుగా...'

'నేనందుకురాలేదు... ఈసారి?' సాగదీస్తూ సమాధానం ఇచ్చాడు శ్రీధర్.

'మరి?' కోపంగా అన్నాడు శ్రీధర్.

'నీనుండి విషయాలు కావాలి!'

'నాకేం తెలియవు అని చెప్పానుగా!'

'ఇక దాచీ లాభం లేదు.' అనిల్... విషయానికొస్తున్నాను. మైఖేల్ కనిపించడం లేదట. వాళ్ళ ఫాదర్ కంప్లయింట్ ఇచ్చారు చాలారోజుల క్రితమే. అందుకే ఆ ఇన్‌వెస్టిగేషన్‌లో నీమీద అనుమానం వచ్చే డైరెక్ట్‌గా విషయం మీ ముందు చర్చిస్తున్నాను.

'అతను కనిపించకపోవడానికీ నాకూ మధ్య సంబంధం ఏమిటి?'

'వుంది... మీ ఇద్దరిమధ్యా ఘర్షణ జరిగిందనీ తెలిసింది. అప్పటి నుంచే అతను కనిపించడంలేదని కూడా తెలిసింది. అంటే నీకే తెలుసుండాలి ఏ విషయం?'

'ఇది మరీ బాగుంది.. ఘర్షణ ఎప్పుడో, ఎక్కడో జరిగింది.

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 65

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. యూసఫ్ తన కొడుకు కనపడట్లేదని కంప్లయింట్ ఇచ్చాడు. మైఖేల్ గురించి వాకబు చేస్తుంటాడు శ్రీధర్....***

***(ఇక చదవండి)***

'వుంది... మీ ఇద్దరిమధ్యా ఘర్షణ జరిగిందనీ తెలిసింది. అప్పటి నుంచే అతను కనిపించడంలేదని కూడా తెలిసింది. అంటే నీకే తెలుసుండాలి ఏ విషయం?'

'ఇది మరీ బాగుంది.. ఘర్షణ ఎప్పుడో, ఎక్కడో జరిగింది తర్వాత మా మధ్య మైత్రి బాగానే సాగింది. ఏ గొడవలూ లేవు. అదీకాక, కాలేజీ విద్యార్థుల మధ్య అప్పుడప్పుడూ ఏవేవో చిన్న చిన్న ఘర్షణలు జరుగుతూనే వుంటాయి. వాళ్ళు మళ్ళీ అలాగే ఇది షరామామూలే అందరికీ. అలాంటి చిన్న విషయాన్ని, అదీకాక ఎప్పుడో జరిగినదానిని పట్టుకొని అతనెవరో కనిపించడం లేదంటే వచ్చి నన్నడుగుతారేమిటి? వెళ్ళి ఇంకెవరినైనా అడగండి. ఘడియ ఘడియకూ వచ్చి నన్ను ఆరాలు తీయకండి. ప్లీజ్ వెళ్ళండి...' అంటుంటూ. ఆ మాటలు లోపలికి వినిపించాయేమో. 'బయట అనిల్ ఎవరితోనో ఘర్షణ పడుతున్నాడు...' అంటూ నర్సింహారావు అడిగాడు తమ్ముడిని. 'గొడవేం కాదు ఎవరో వస్తే మాట్లాడుతున్నట్లున్నాడు' కామేశ్వరరావు బదులిచ్చాడు అక్కడి నుండి కదలకుండానే.

'నా మొహంలావుంది. అది వాడి గొడవే! అని వాణి కలుగజేసుకుని వచ్చిచూసింది. ఆశ్చర్యపోయింది. 'మీరా ఇన్‌స్పెక్టర్... ఏం జరిగింది? మావాడు ఎందుకు మీమీద అరుస్తున్నాడు? రండి, లోపలికి రండి! పెద్దవాళ్ళం మేము ఉన్నాముగా. లోపల... అక్కడ మాట్లాడుకుందాం ఏమున్నా... ఇక్కడ బయటెందుకు. అందరూ చూసేలా... ' అంటూ లోపలికి పిలిచింది వాణి. అనిల్ పిన్నిని కోపంగా చిరాగ్గా చూసాడు. వాళ్ళతోపాటు లోపలికి వస్తూ 'అయిపోయింది నాపని... ఈ వేళతో అయిపోయింది... అనుకుంటూ తలబాదుకున్నాడు చేతులతో...

ఇన్‌స్పెక్టర్‌ను చూసి అన్నదమ్ములిద్దరూ ఆశ్చర్యపోయారు. 'ఏం జరిగిందీ, మీరు వచ్చారేం?' అని అడిగారు.

'సారీసార్... అనిల్ నుంచి కొంచెం ఇన్ఫర్మేషన్ కావాల్సి ఉంది. అడిగితే అతను చెప్పడం లేదు. సరికదా గొడవపడుతున్నాడు' అంటూ అనిల్ వంక చూసాడు.

'ఏ విషయంలో? దేనికీ?' అంటూ కామేశ్వరరావు అడిగాడు కంగారుపడుతూ..

'ఏం లేదు... టూకీగా చెప్పేస్తాను వినండి. వీళ్ళ కాలేజీలో రెండు గ్రూపులున్నాయి. అనిల్ గ్రూపు, మైఖేల్ గ్రూపు అని, వీరిద్దరి మధ్యా పిక్నిక్‌లో ఏదో ఘర్షణ జరిగింది. తర్వాత నుండి మైఖేల్ మాయమయ్యాడని, కనిపించడం లేదని వాళ్ళకాలేజీ వాళ్ళేకాక అతని తండ్రి యూసఫ్ కూడా కంప్లయింట్ ఇచ్చాడు. వాళ్ళూ చెప్పారు... అప్పటి నుంచే అతను కాలేజీకి రావడం లేదంటూ... అందుకే ఇతన్ని అడుగుతున్నాను మర్యాదగా... 'అతనేమయ్యాడు... ఏం చేసావు? ఏం జరిగింది?' అంటూ కానీ, నాకేం తెలియదు అనే సమాధానం తప్ప ఇతను మరేం చెప్పటం లేదు. అందువల్ల పదేపదే వచ్చే అవసరం నాకు కలుగుతోంది. ఈసారి సాక్ష్యాధారాలతో వస్తాను. అప్పుడు అరెస్టు చేయాల్సిన పనిపడుతుంది. మీ ఇష్టం...' అంటూ శ్రీధర్ నిక్కచ్చిగా మాట్లాడుతుంటే.. 'మీరు అనేది అబద్ధం.. అను అప్పటినుండీ కనిపించకపోవడం ఏమిటి? కాలేజీ సెలవులిచ్చేదాకా కూడా వాచ్చాడు. కావాలంటే ఎవరినయినా అడగండి. అంటెండెన్స్ చూడండి మీకే తెలుస్తుంది.

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 66

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. వాళ్ళు కాలేజీ ప్రిన్సిపాల్‌ను కలిసేందుకు కాలేజీకి వెళతాడు.***

***(ఇక చదవండి)***

ఈసారి సాక్ష్యాధారాలతో వస్తాను. అప్పుడు అరెస్టు చేయాల్సిన పనిపడుతుంది. మీ ఇష్టం...' అంటూ శ్రీధర్ నిక్కచ్చిగా మాట్లాడుతుంటే.. 'మీరు అనేది అబద్ధం.. అను అప్పటినుండీ కనిపించకపోవడం ఏమిటి? కాలేజీ సెలవులిచ్చేదాకా కూడా వాచ్చాడు. కావాలంటే ఎవరినయినా అడగండి. అంటెండెన్స్ చూడండి మీకే తెలుస్తుంది.

'అయితే ఆఖరిరోజునే రాలేదన్న మాట' దానికి అనిల్ 'వచ్చాడు, ఆరోజునా వచ్చాడు...'గట్టిగా అరిచాడు.

'కానీ, నీవన్నట్లు నేనూ ఆ అటెండెన్స్ వారిపై చేసుకునే వచ్చాను ఇక్కడికి... ఆ ఆఖరురోజున మాత్రం అతనికి హాజరుపడలేదు. అంటే అతను రాలేదనేగా కాలేజీకి, కానీ నీవు వచ్చాడంటూ చాలా గట్టిగా అరిచిమరీ చెప్పావు. పైగా అతను కన్పించకుండా మాయం అయిందీ, అదే రోజు నుండీ అంటూ కంప్లయింట్ వచ్చింది, సో... శ్రీధర్ అంటూంటే

'సో... చెప్పండి' అనిల్ దబాయించాడు.

'దబాయించకు.. నీకు అతని గురించి మిగతా విషయాలు ఖచ్చితంగా తెలిసి వుండాలి. మర్యాదగా చెప్పకుండా దాచాలని చూసావంటే వచ్చి అరెస్టు చేయడమే నా తక్షణ కర్తవ్యం అవుతుంది. పైగా ఆరోజు కాలేజీ గేటుముందు నన్ను చూసి కంగారుగా పారిపోతూ నాకేం తెలీదు, నేనే హత్య చేయలేదు, నన్నొదిలేయండి' అంటూ నీ అంతట నీవే అరిచావు. చెప్పానుగా... ఊహ సాక్ష్యం వుందని అంటూ శ్రీధర్‌ని నిందుతునిగా నిలబెట్టి వేధిస్తుంటే నర్సింహారావుకు కోపం వచ్చింది.

'ఏమిటండీ అతనిమీద ఏదో ఘోరమైన నేరం రుద్దేయాలని చూస్తున్నారు. చిన్నవాడిని చేసి దమాయిస్తూ భయపెతున్నారు. ఎకాయకి హత్యాగిత్యా అంటూ నేరంమోపి

ఏదో ప్రమోషన్ కొట్టేయాలని చూస్తున్నారు. నా కొడుకు ఎప్పుడూ అలాంటి పని చెయ్యడు. మీరనవసరంగా కెలక్కుండా వెళ్ళిరండి' అంటూ సీరియస్‌గా అన్నాడు. అది విని శ్రీధర్ 'వెళ్తాను... కానీ ఈసారి అరెస్టు వారెంటుతోనే ఖచ్చితంగా వస్తాను. అపుడు తప్పించుకోలేడు.' అంటూ వెళ్ళిపోయాడు. అతను అటు వెళ్ళగానే, అనిల్ కూడా మెల్లగా లోపలికి జారుకోబోయాడు. 'ఆగు... ఇటురా...వచ్చి ఇక్కడ కూర్చో వెధవా!' అంటూ తండ్రి కోపంగా పిలిచాడు అనిల్‌ని. పిల్లలా వచ్చి కూర్చున్నాడు. 'అసలేం జరిగిందో ఏదీ దాచక నిజం అంతా కక్కు లేదా అనుభవిస్తావు నువ్వే! మేమెవరం మధ్యలో కసిగా కలుగుచేసుకోము. నువ్వు కనక మా ముందు విషయాలు ఏవీ దాచికప్పిపుచ్చి గొడవలు తెచ్చుకున్నా.. మర్యాదగా, నిజమేదో, నిర్భయంగా, మా ముందు వుంచు. మేము ఏం చేయాలో ఆలోచిస్తాము' తండ్రి అన్నాడు కూల్‌నెస్ తెచ్చి పెట్టుకున్నట్లు నటిస్తూ.

అనిల్ ఏదీ చెప్పలేదు. ఏమీ మాట్లాడలేదు. తలవంచుకుని కూర్చున్నాడు.

'చెప్పరా చెప్పు. మీ నాన్న అడుగుతున్నారు కదా! నీవేదయినా చెప్తేగా మాకు తెలిసేది! ఏ గొడవ జరగనిదే. ఆ అనుమానంలో ఇన్‌స్పెక్టర్ ఇంతదూరం ఎందుకిలా ఇన్నిసార్లు నీకోసం రాడుకదా? ఏదో చేసే వుంటావు.'

అవును... ఈ ప్రబుద్ధుడు, బుద్ధిగా చాలాకాలం నుంచి ఇల్లు కదలకుండా ఇంటిపట్టునే ఉన్నాడంటే నే......

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 67, 68

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. వాళ్ళు కాలేజీ ప్రిన్సిపాల్‌ను కలిసేందుకు కాలేజీకి వెళతాడు.***

***(ఇక చదవండి)***

'చెప్పరా చెప్పు. మీ నాన్న అడుగుతున్నారు కదా! నీవేదయినా చెప్తేగా మాకు తెలిసేది! ఏ గొడవ జరగనిదే. ఆ అనుమానంలో ఇన్‌స్పెక్టర్ ఇంతదూరం ఎందుకిలా ఇన్నిసార్లు నీకోసం రాడుకదా? ఏదో చేసే వుంటావు.'

అవును... ఈ ప్రబుద్ధుడు, బుద్ధిగా చాలాకాలం నుంచి ఇల్లు కదలకుండా ఇంటిపట్టునే ఉన్నాడంటే నే నాకు అనుమానం కలిగింది. తండ్రి కోపాన్ని కంట్రోల్ చేసుకుంటూ.

'ఇంకా నయం వీడుచేసిన నిర్వాకానికి భయపడి ఇంట్లోనే పగలు కూర్చుంటూ రాత్రిపూట తిరుగుతుంటే చేతబడీ, దెయ్యం పట్టిందీ అని అనుకున్నాం. ఎంతో డబ్బు అనవసరంగా ఖర్చుచేశాం. ఇంతా చేస్తే బయట గొడవలు, అల్లర్లు, జరిపి భయంతో ఇంట్లో దాక్కున్నాడన్న మాట. అయితే ఏదోనేరం చేసే వుంటాడు. ఏరా ఏమీ చెప్పవేం? చెప్పు' బాబాయి గదమాయించాడు.

'అబ్బ ... వాడినేం కంగారు పెట్టకండీ వాడే అంతా చెప్తాడు. వాడు తన మంచిచెడ్డలనీ, కష్టసుఖాలనీ మనకికాక, మరెవరికి చెప్పుకుంటాడు. తప్పలు అందరూ చేస్తారు. తప్పు చేయందేవరు కనుక? అంతా వాడే చెప్తాడు...' వాణి అనిల్‌ను సముదాయిస్తున్నట్లు, మద్ధతు ఇస్తున్నట్లు మాట్లాడుతూ అసలు విషయం గ్రహించేందుకు అలా మాట్లాడింది. పిన్ని అండ చూసుకుని అనిల్ మెల్లగా జరిగిందంతా అందరికీ చెప్పాడు. ఆఖరికి తనను ఎవరో బ్లాక్‌మెయిల్ చేసింది, అందుకోసమే తాను అలా అర్ధరాత్రి వేళల్లో బయటకు వెళ్ళిభట్లు కూడా చెప్పాడు. ఎంత డబ్బు ఖర్చుచేసిందీ, వాళ్ళకు ఇచ్చిందీ కూడా చెప్పాడు. అంతా విన్న ముగ్గురుకీ ముఖాలు మాడిపోయాయి. మతిపోయినంత పనయింది. ఏం చేయాలో, ఏం అనాలో, ఏం నిర్ణయించాలో కూడా అర్ధం

కాలేదు. ఒకవిధంగా అనిల్ అంతటి ఘోరం జరిపాడంటే అపనమ్మకం, బాధ, దుఃఖం వారిలో చోటుచేసుకున్నాయి. ముగ్గురూ స్థాణువుల్లా బొమ్మల్లా కూర్చుండిపోయారు. ముగ్గురిలో ఒకేరకంగా ఆలోచన మెదిలింది. అసలు మైఖేల్ ఉన్నాడాః చనిపోయాడా? చనిపోతే ఎవరు చంపినట్లు? వాళ్ళా? వీడా? వీడు చంపేసి మాకు చెప్పడంలో కవర్ చేసుకుంటు వాళ్ళమీదకు నేక్గా చెప్పాడా? ఛస్తే శవం ఏమయినట్లు. బ్రతికితే మనిషేమయినట్లు? హత్యానేరం వీడిమీదకు రాదుకదా? పిల్లలందరి సాక్ష్యంవల్ల? ఎలా? ఇప్పుడేం చేయాలి? చాలా క్లిష్టపరిస్థితి వచ్చిపండిందే. ఎలా? ఎలా? బయటపడడం? ఇదే ఆ ముగ్గురిలో ఆలోచన. ఇంకేం ఎవరూ ఏమీ మాట్లాడలేదు. చర్చించుకోలేదు. అందరిలో మౌనపోరాటం. అతని భవిష్యత్తు గురించిన ఆరాటం. ఎవరికి వారుగా ఎవరిని ఉజూసై డిస్టర్బ్ చేసుకోకుండా వారి వారి గదుల్లోకి వెళ్ళిపోయారు.

‘అయ్యా! ఇన్‌స్పెక్టర్‌గారూ మా విషయం ఏంచేశారు? నా కొడుకు జాడ తెలిసిందా?’ ఏడుస్తూ అడిగాడు యూసఫ్.

‘ఏడవకండి... చెప్పానుగా... అదే పనిలో వున్నాను. సరైన సాక్ష్యాలు, ఆధారాలు లేనిదే అరెస్టూ చేయలేము. మీరేం కంగారుపడకండి. ఇది కాలేజీపిల్లలగోలకదా?’

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 69

## మిస్టరీ

***జరిగినకథ:** కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. వాళ్ళ కాలేజీ ప్రిన్సిపాల్‌ను కలిసేందుకు కాలేజీకి వెళతాడు.*

***(ఇక చదవండి)***

'అయ్యా! ఇన్‌స్పెక్టర్‌గారూ మా విషయం ఏంచేశారు? నా కొడుకు జాడ తెలిసిందా?' ఏడుస్తూ అడిగాడు యూసఫ్.

'ఏడవకండి... చెప్పానుగా... అదే పనిలో వున్నాను. సరైన సాక్ష్యాలు, ఆధారాలు లేనిదే అరెస్టూ చేయలేము. మీరేం కంగారుపడకండి. ఇది కాలేజీపిల్లలగోలకదా?' కాస్త జాగ్రత్తగా డీల్ చేయాల్సి వస్తోంది. అంతే! అదే ఏ రౌడీయిజమో, గుండాయిజమో, దొంగతనాల గురించో అయితే అనుమానితులుగా కూడా అరెస్టు చేయవచ్చు' అని ఓక్షణం ఆగి, ఆలోచించి 'మీరుకూడా ఒకసారి కాలేజీలో ఏం జరిగిందో అసలు కనుక్కోకపోయారా? అలాచేస్తే కూడా మనకి ఆధారం దొరుకుతుంది.' అంటూ శ్రీధర్ అంటూంటే, యూసఫ్ 'ఆపని నేనెప్పుడో చేసాను' మొన్నమొన్నటిదాకా మైఖేల్ అనిల్ గ్రూపులో ఫ్రెండే... మరి పిక్నిక్‌లో దెబ్బలాడుకుని వేరే పార్టీలో అదే వేరే గ్రూపులో చేరిపోయాడట! అది చూసి కక్షగట్టి ఈ అనిల్ అతని ఫ్రెండ్స్ మావాడ్ని బెదరించారుటకూడా! వాళ్ళే వాడిని ఏదో చేసివుంటారు. కాస్త దయచేసి వాళ్ళను పట్టుకొని నాలుగు తగిలించయినా ఆరాతీద్దురా...' అంటూ యూసఫ్ ఆవేశంగా అంటూంటే...

శ్రీధర్ మొఖం ట్యూబ్‌లైట్‌లా వెలిగింది. అదే మాటలు కంప్లయింట్‌గా మీరే వారిపేర్లుకూడా రాసి ఇవ్వండి... మిగతా విషయాలు నేను చూసుకుంటాను' అంటూ రాయించుకున్నాడు మొత్తం యూసఫ్ చేత వివరంగా యింక మీరెళ్ళండి. నేను పిలిచినప్పుడు రండి. అంతేకానీ రోజూ రానక్కరలేదు. ఇంక ఇది మా బాధ్యత! మా పోలీస్ డిపార్ట్‌మెంట్ వున్నది మీ అందరికోసం. మీరంతా మాతో సహకరిస్తే అంతేచాలు మాకు.'

'తప్పు మీ దగ్గర వుంచుకొని మా పోలీసోళ్ళని, మా డిపార్ట్‌మెంట్‌ను అంటే ఏం లాభం? మీరూ అంతే! అంతా అయినాక ఆఖరికి మాకు ఇన్‌పామ్‌చేస్తారు ఏ

విషయాన్నయినా. ఎందుకూ? మమ్మల్ని చూసో.. మాడిపార్ట్‌మెంట్‌కు భయపడో అసలు ఈ పోలీసోళ్ళకి ఇన్‌ఫామ్ చేద్దామా వద్దా అని సవాలక్షలుగా ఆలోచించుకుని కానీ మాకు తెలియజేయరు. మీ నుండి మేము కోరేదల్లా సానుభూతి, గ్రహింపు, చేయూత కోపరేషన్ అంతే! మేమంటే భయపడకండి కానీ గౌరవించండి!! మమ్మల్ని మాసేవల్నీ గుర్తించండి.

మా పోలీసులు ఏ నేరపరిశోధన కోసమైనా మీ దగ్గరకొచ్చి వివరాలు, విషయాలు చూసిందీ, విన్నదీ, సాక్ష్యాలూ, సమాచారాలూ, ఆచూకీలు, ఏవి కావాలని అడిగినా... మీరు దాచకుండా భయపడకుండా మాకెందుకు బాబూ ఈ దిక్కుమాలిన గొడవ అనుకోకుండా సహకరించండి. తోచిన సమాచారం అందించండి. అదే చాలు! నేరాలు వాటికవే తగ్గిపోతాయి. మీరంతా అనుకున్నట్లుగా దొందా - పోలీసు ఒకటే కాదు. అది గుర్తుంచుకోండి. ఇది నా ఒక్కడి ఆవేదనకాదు. మా పోలీసులందరి సందేశం!!' అంటూ ఆవేశంగా శ్రీధర్ అంటూంటే, చాలా మంది పోలీసులు చుట్టూ చేరారు. అందరూ తమ మనసులోని భావాన్ని వ్యక్తం చేసినందుకు అభినందనాపూర్వకంగా చూస్తూ నిలబడ్డాడు.

యూసఫ్ 'సేర్ నేను బయలుదేరనా?

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 70

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

అందరూ తమ మనసులోని భావాన్ని వ్యక్తం చేసినందుకు అభినందనాపూర్వకంగా చూస్తూ నిలబడ్డాడు.

యూసఫ్ 'సేర్ నేను బయలుదేరనా? అంటూ సెలవుతీసుకుని వెళ్ళిపోయాడు.

అనిల్ ఫ్రెండ్స్‌ను ముందుగా రిక్వెస్టుచేసి ఇంటరాగేషన్ ప్రారంభించాడు శ్రీధర్. చెట్టును నరకాలంటే ముందే వేళ్ళనుంచీ మొదలు నుంచి నరకడం కన్నా కొమ్మల నుంచి నరుక్కుంటూ రావటమే బెటరని ఆలోచించే, ఈ నిర్ణయానికి వచ్చి ముందుగా వీళ్ళని అరెస్టు చేసి తీసుకువచిస్చ సెల్‌లో వేశాడు. ఇంటరాగేషన్ చేస్తూ చూడండి... మర్యాదగా నేనడిగిన ప్రశ్నలకు నిజం చెప్పండి. అందువల్ల మీకు దెబ్బలు, పనిష్మెంటులూ, శిక్షలూ అన్నీ తగ్గిపోతాయి. లేదా, ఒళ్ళు హూనం చేసేస్తాను. అని హెచ్చరించి, ఆ తరువాత ప్రవీణ్‌ని చూస్తూ అన్నాడు.

'అసలేం జరిగింది... మైఖేల్‌ని ఎవరు చంపారు?'

'నాకేం తెలీదు సార్!'

'ఏరా నువ్వు...' అంటూ పవన్‌ని అడిగాడు.

'నాకూ తెలియదుసార్ నన్ను నమ్మండి...'

'అలాగా... ఏరా నీకేమయినా తెలుసా పోనీ?'

'నాకు మాత్రం కొంచెం తెలుసు!' వివేక్ అన్నాడు.

'ఏమిటది'

'మైఖేల్ కనిపించడం లేదని అనుమానం వచ్చి మాకేమయినా తెలుసునేమోననే ఆశాభావం కలిగి మీరు మా ముగ్గురిని అరెస్టు చేసి తీసుకువచ్చారు. కానీ మాకు ఏమీ తెలీదు' ఆ జవాబుకి శ్రీధర్‌కి బాగాకోపం వచ్చి, అమాంతం అతని జుట్టు పట్టుకులాగి, 'ఏరా జోక్ చేస్తున్నావా?' నాతో కొంచెం తెలుసు అంటో నీవు చెప్పే జవాబు ఇదా రాస్కెల్ అంటూ లాఠీతో రెండు తగల్నిచ్చి... 'నిజం చెప్పు నీకేం తెలుసో....' లేదా మక్కెలిరగతంతాను... నీవు తెలివి గల ఖూనీకోర్‌లా వున్నావు. చూడబోతే ... ఈ హత్య ఎవరు చేశారు? అనీలా? మీరా? మైఖేల్ శవం ఏమయింది? లేదా అతను బతికే వున్నాడా? ఎక్కడున్నాడు? ఏసంగతి నాకు తెలియాలి. కమాన్ టెల్ మీ... టెల్ మీ.... కమాన్.. శ్రీధర్ మరో రెండు తగిలిస్తూ కోపంగా ఆవేశంగా అరుస్తూ అడిగాడు.

వివేక్ గట్టిగా ఏడుస్తూ... 'అయ్యా బాబోయ్!' నాకేం తెలీదండీ... బాబూ అంటూ అరవసాగాడు. 'గొంతుచించుకుని అరిచినా, ఏడ్చినా మీ ముగ్గురినీ విడిచిపెట్టను. నాకు నిజం చెప్పరా బ్రతికి పోతారు. లేదా చిత్రహింసల నరకాలు ఎన్నో రకాలు చూపిస్తాను...' అంటూ ముగ్గురినీ... 'నిజం చెప్పండిరా వెధవల్లారా... కాలేజీలు పోయి హాయిగా బుద్ధిగా చదువుకోండిరా అంటూ పెద్దలు పంపిస్తూంటే మీరు చేసే నిర్వాకాలు ఇవట్రా? అమ్మాయిలను ఏడిపించటాలు, గొడవలు, దెబ్బలాటలు, చివరికి మర్డర్లు కూడా చేయటానికి వెనకాడరు కదరా మీరు.... మర్యాదగా నిజం చెప్పండి. లేదా ఇంతకన్నా శిక్ష మీరు అనుభవిస్తారు... ఉతికాడు శ్రీధర్. అయినా ముగ్గురూ ఏమీ చెప్పారుకాదు, దెబ్బలు తింటూనే వున్నారుకానీ...

'మాకేం తెలియదండీ! అతను చనిపోయాడా? ఉన్నాడా? ఎవరు చేసారు? ఎందుకు చేసారు? అంటూ మమ్మల్ని అడిగితే మాకేం తెలుస్తుంది?

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

**మహిళ - డైలీసీరియల్ - 71**

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఒపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

మర్యాదగా నిజం చెప్పండి. లేదా ఇంతకన్నా శిక్ష మీరు అనుభవిస్తారు... ఉతికాడు శ్రీధర్. అయినా ముగ్గురూ ఏమీ చెప్పారుకాదు, దెబ్బలు తింటూనే వున్నారుకానీ...

'మాకేం తెలియదండీ! అతను చనిపోయాడా? ఉన్నాడా? ఎవరు చేసారు? ఎందుకు చేసారు? అంటూ మమ్మల్ని అడిగితే మాకేం తెలుస్తుంది?' 'మమ్మల్ని కొట్టినంతమట్టుకు చాలు. వదిలేయండి' అంటూ బ్రతిమలాడుకోసాగారు. అయినా శ్రీధర్ వదిలిపెట్టలేదు. మరో నాలుగు ఉతికి 'నేను రెండో కోటా మరో విధంగా ఇస్తా... ఇంక మిమ్మల్ని ఈ సెల్ నుంచి... అంటూ వాళ్ళని సెల్‌లోవుంచి తాళం బిగించి బయటికొచ్చాడు.

ఆ రాత్రి శ్రీధర్ ముగ్గురినీ ఒక గదిలోకి తీసుకెళ్ళి, కళ్ళలోకి, లైట్లు, ఐసుముక్కల టార్చెర్, వగైరా ట్రీట్‌మెంట్లు ఇవ్వగా, ఇవ్వగా అతను పెట్టే నకరం భరించలేక 'బాబోయ్ ఇన్‌స్పెక్టరుగారూ మమ్మల్ని వదిలేయండి. మేం నిజం చెబుతాం' అని కాళ్ళు పట్టుకున్నారు.

'హూ. చెప్పండి... నిజం చెప్పానని చెప్పి మళ్ళీ అబద్ధం చెప్పారో జాగ్రత్త' అంటూ హెచ్చరించాడు.

'అనిల్... అనిల్... అనిల్... అంటూ ఒకరు చెప్తారని ఒకరు, ముగ్గురూ మొదటిపదం అని మళ్ళీ నువ్వే చెప్పు అన్నట్లు సైగలు చేసుకుంటూంటే... 'ఏరా సైగలు చేసుకుంటున్నారు. కోరస్‌గా అనిల్, అనిల్ అంటూ ఆగిపోతున్నారు? చెప్తారా లేదా?'

'ఆఁ చెప్తాం'

'ఎరో ఒకరు చెప్పండి. ముగ్గురూ కోరస్‌గా చెప్పారో ఛీరేస్తా!'

‘సార్... అనిల్‌కీ, మైఖేల్‌కీ పిక్నిక్‌లో ఏదో విషయానికి గొడవ జరిగింది’ అంటూ వివేక్ అంటూంటే... ‘ఏ విషయంలోరా అదీ. మీకు తెలిసే వుంటుంది. చెప్పరా’ అంటూ గదమాయించాడ.

‘తెలవదు సార్ నిజంగా చెప్తున్నా... మొత్తానికి ఇద్దరికీ మధ్య గొడవ జరిగిందిసార్. అప్పుడు అనిల్ అన్నాడు మైఖేల్‌ని నీ అంతు చూస్తానని’ తర్వాతేం జరిగిందో తెలియదు.

‘ఎందుకు తెలియదు నీకు.. నీకు కాదు వీళ్ళకి కూడా అంతే తెలుసు... మొదటి నుంచీ చివరిదాకా.. అంతే చెప్తారా.. లేదా? నాచేత కోటాలు ఇప్పించుకుంటూ ఇన్‌స్టాల్‌మెంట్‌లో చెప్తారా జరిగిన కధంతా...?’ అంటూ పొట్టలో ఒక్కటిచ్చాడు గిలార్చుకుపోయేలా వివేక్‌ను.

‘అబ్బా’ అంటూ అరిచాడు వివేక్.

‘ఏరా అబ్బ గుర్తొచ్చాడా? ఇప్పుడు అమ్మని కూడా గుర్తుకు తేవాలా? మీలాంటి బిడ్డల్ని కన్నవాళ్ళనేం ఉద్ధరిస్తారురా... ఇలాంటి కష్టాల్లోనో బాధల్లోనో తప్ప అమ్మనీ అబ్బనీ తల్చుకోనివాళ్ళు ఆఁ’ అంటూ ముగ్గురినీ పొట్టలో పొడిచాడు. లాఠీతో బలంగా ముగ్గురూ కెవ్వున అరిచారు. వాళ్ళు ముగ్గురూ ఆ చిత్రహింసను భరించలేకపోయారు. కొట్టకండి సార్ కొట్టకండి. మాకు తెలుసున్నంతవరకు చెప్పగలం కానీ ఏదో తన్నులు, శిక్షలు తప్పించుకోవాలనుకుని అబద్ధాలు, కల్పితాలు చెప్పలేంకదా సార్! ప్రవీణ్ అన్నాడు ఏడుస్తూ.

‘ఏరా నీతులు చెబుతున్నావా? గోతులు తీసిందికాక? అవేం చెల్లవు? మీచేత నిజం ఎలా కక్కించాలో నాకు బాగా తెలుసు’ అంటూ కానిస్టేబుల్‌ని పిలిచి ‘సలసలా మరిగిన హాట్‌వాటర్ సిద్ధంగా వుందికదా’ అని అడిగాడు.

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

**మహిళ - డైలీసీరియల్ - 72, 73**

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

‘ఏరా నీతులు చెబుతున్నావా? గోతులు తీసిందికాక? అవేం చెల్లవు? మీచేత నిజం ఎలా కక్కించాలో నాకు బాగా తెలుసు’ అంటూ కానిస్టేబుల్‌ని పిలిచి ‘సలసలా మరిగిన హాట్‌వాటర్ సిద్ధంగా వుందికదా’ అని అడిగాడు.

ఆ... వుందిసార్! చెప్పాడు కానిస్టేబుల్.

‘వీళ్ళ ముగ్గురిని అక్కడికి తీసుకుని పద... ముందు ఆ మరిగే నీటిలో వీళ్లకి వినోదం జరిపి, ఆ తర్వాత గోళ్ళు పీకే కార్యక్రమం. ఆ తర్వాత పీకిన గోళ్ళున్నచోట కారంపోసి భగభగామండించే కార్యక్రమం వరుసగా జరపించేస్తే కానీ, విందుభోజనం తినిపిస్తేకానీ వీళ్ళు మన దారిలోకి వచ్చేలా లేదు.’ అంటూ లాక్కెళుతూంటే... ముగ్గురూ ఇన్‌స్పెక్టర్ కాళ్ళమీదు పడి ‘నిజం చెప్పేస్తాం.. మమ్మల్ని రక్షించండి... క్షమించి వదిలేయండి...’ అంటూ బ్రతిమలాడుకున్నారు.

ఆఁ నువ్వు చెప్పరా జరిగిందేమిటో... పవన్‌ని అడిగాడు శ్రీధర్.

పవన్, ఏడుస్తూ కళ్ళు తుడుచుకుంటూ ‘సార్.. మైఖేల్ హత్యకు గురయ్యాడు. అనిల్ అలా అనడం.. పటబట్టడం, కక్షతీర్చుకుంటాననడం వరకూ మేమూ విన్నాం.. కానీ అలా చేస్తాడని ఊహించలేదు.. ‘అయితే అనిల్ మైఖేల్‌ని చంపేయడం మీరు కళ్ళారా చూసారా?’

‘చూడలేదుసార్!’

‘మీరెవరు చంపుతుంటే చూసారు?’

‘ఎవరూ చంపుతుండగా చూడలేదు. కింద రక్తపు మడుగులో మైఖేల్ శవం పడుతుంది. గేటు అవతల నుంచి అనిల్ పరుగెత్తుతున్నాడు. అది చూసి మేము ఆపని

అనీలే చేసి వుంటాడని అనుకుంటున్నాము. అందుకే ఆనాటి నుండి అతనితో టచ్‌లో వుంచకుండా వున్నాము. మాకూ అనిల్ ఇక కనిపించలేదు...'

శవం ఏమయింది?

'తెలీదు సార్. మేము భయంతో పారిపోయాము అక్కడి నుండి'

'హత్యల వరకూ వచ్చిందంటే ఏదో అక్కడ బలమైన కారణమే వుండి వుంటుంది. మర్యాదగా అది చెప్తారా? లేదా? మీ వాటాగా ఓ కోటా ఇమ్మంటారా?' అని అడిగాడు.

'అనిల్ ఊహలు డీప్‌గా ప్రేమించుకున్నారు. వాళ్ళు పిక్నిక్‌లో కాస్త చదువుగా వుండడం చూసి మానిటర్ చేస్తున్న మైఖేల్ అభ్యంతరం చెప్పాడు. ఆ విషయంలో ఇద్దరికీ గొడవ జరిగింది.' అంటూ అతను చెప్తున్నా శ్రీధర్ మనసు ఇక్కడ లేదు. ఊహ అనగానే ఏం జరిగిందోనని అయితే ఊహ వల్ల ఇద్దరు మగవాళ్ళ మధ్య గొడవ జరిగిందన్నమాట. ఇంతకీ ఊహ అనిల్ డీప్‌గా మూవ్ అయ్యారంటే.. ఎలా? వెంటనే తెలుసుకోవాలి? ఈ గొడవకీ ఊహకీ భాగముందా?' అనుకుంటూ వెంటనే వాళ్ళని సెల్‌లోకి తోసేసి, కానిస్టేబుల్స్‌ని హెచ్చరించి కాపలాగా వుంచి మరీ బయల్దేరాడు. మళ్ళీ వచ్చి వీళ్ళ సంగతి చూస్తా!' బీకేర్‌ఫుల్!' అంటూ ముగ్గురూ కూడా వినేలా అని ఇంటికి వెళ్ళాడు శ్రీధర్.

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 74

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

ఇంతకీ ఊహ అనిల్ డీప్‌గా మూవ్ అయ్యారంటే.. ఎలా? వెంటనే తెలుసుకోవాలి? ఈ గొడవకీ ఊహకీ భాగముందా?' అనుకుంటూ వెంటనే వాళ్ళని సెల్‌లోకి తోసేసి, కానిస్టేబుల్స్‌ని హెచ్చరించి కాపలాగా వుంచి మరీ బయల్దేరాడు. మళ్ళీ వచ్చి వీళ్ళ సంగతి చూస్తా!' బీకేర్‌ఫుల్!' అంటూ ముగ్గురూ కూడా వినేలా అని ఇంటికి వెళ్ళాడు శ్రీధర్.

'ఊహా.. ఊహా...!!' అంటూ అరుస్తూనే లోపలికి వచ్చాడు శ్రీధర్.

'ఏంటన్నయ్యా?' ఎదురువస్తూ అడిగింది ఊహ. అన్నయ్య తనని సామాన్యంగా అలా కోపంగా పేరు పెట్టి పిలవడు. కానీ ఈరోజేమిటి అలా పిలుస్తున్నాడు? ఏం జరిగి వుంటుంది చెప్మా? అలా ఆలోచిస్తూ వుంది మనసులో

'పిక్నిక్‌లో ఏం జరిగింది?' కోపంగా అడిగాడు.

'చెప్పాగా! గొడవ జరిగిందని'

'ఎవరెవరికి?'

'అనీల్‌కి, మైఖేల్‌కి మధ్య'

'ఎందువల్ల? ఎవరివల్ల?'

'నాకేం తెలుసు?'

చెంపచెళ్ళుమనిపించాడు. ఊహకి కళ్ళముందు నక్షత్రాలు కనిపించాయి. కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. ఏడుస్తూ చెంప రాసుకుంటూ 'అన్నయ్యా!' అంది

'అన్నయ్య మీద ఏమాత్రం గౌరవం వున్నా చెప్పు'

‘ఏం జరగలేదు’

‘ఏం జరగలేదా?’

‘ఎవరివల్లో? ఎందుకో అంటే నాకేం తెలుస్తుంది?’ అంతే! మళ్ళీ చెంప చెళ్ళుమనిపించాడు.

‘అమ్మా!’ అంది.

‘ఏం అమ్మగుర్తుకు వచ్చిందా? కాలు జారేటప్పుడు అమ్మ గుర్తుకు రాలేదా?’ అని అడిగాడు.

‘అన్నయ్యా! నేనలాంటి దాన్ని కాదు. అలాంటి పని నేనెప్పటికీ చెయ్యను. అలా చేస్తానని ఎలా అనుకున్నావన్నయ్యా? ఎలా వూహించుకున్నావు?’ ఏడుస్తూ శ్రీధర్ కాళ్ళమీద పడి అంది.

‘మరి? అనిల్, స్నేహితుడా? నీ ప్రేమికుడా?’

‘మొదట స్నేహితుడే’! ఇప్పుడు రెండోది కూడా! అలా అని మేము ఎప్పుడూ తప్పుదోవన నడవలేదన్నయ్యా! నన్ను నమ్ము!’

‘మరెందుకు వాళ్ళిద్ధరి మధ్య గొడవ జరిగింది?’

‘మేము ఇద్దరం కాస్త దగ్గరగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాం. అది అతనికి నచ్చలేదు. మా మీద పెత్తనం చేయబోయాడు. అది నచ్చని అనిల్ తిరగబడ్డాడు. అది కక్షలుగా మార్చుకున్నారు ఇద్దరూ.’

‘ఆ కక్షవల్లే మైఖేల్‌ని అనిల్ మర్డర్ చేశాడు. మైఖేల్ తండ్రి అనిల్ పేరు, వాళ్ళ ఫ్రెండ్స్ పేర్లూ రాసిచ్చాడు కంప్లయింట్‌లో. తన పిల్లాడి ఆచూకీ తెలియడం లదనీ, వాళ్ళమీద అనుమానం వుందనీ, ఇన్వెస్టిగేషన్‌లో వాళ్ళ ఫ్రెండ్స్ నీపేరు చెప్పారు. వెంటనే ఇంటికి పరుగెత్తుకు వచ్చాను. అనిల్ చంపాడా ఆ మైఖేల్‌ని? నీవయినా నిజం చెప్పు’

‘అనిల్ అటువంటి వాడు కాదన్నయ్యా! వట్టి పిరికివాడు. మేకపోతు గాంభీర్యం చూపిస్తాడు పైకి మాత్రం, కాని వట్టి పిరికివాడు. అతను చంపి వుండడు’

‘మరి? అతని ఫ్రెండ్స్ చంపివుంటారు’

వాళ్ళు మరీ భయస్తుల్లా వున్నారు. నాలుగు దెబ్బలకే భయపడి వణికి చస్తున్నారు. అందుకే అనిల్ చేసివుంటాడు. అందుకే దాక్కుంటున్నాడు.

(సశేషం)

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 75, 76

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

అనిల్‌ని సెల్‌లోవేసి, 'ఏరా మర్డర్ చేసి కామ్‌గా ఆ శవానిస్న ఎక్కడ దాచేసావ్‌రా? దహనం చేసావా ఎక్కడన్నా సీక్రుట్ ప్లేస్‌లో? నిజం చెప్తావా? లేదా వొళ్ళు హూనం చేయమంటావా? అంటూ లాఠీకి పనిచెప్పాడు శ్రీధర్.

'నాకేం తెలీదు బాబోయ్... నాకేం తెలీదు... నేనే హత్యా చేయలేదు... ఆ శవం సంగతీ నాకు తెలియదు.' అంటూ ఏడ్చాడు అనిల్.

'ఎందుకు తెలీదు. ఎలా తెలీదు. నిజం చెప్తావా లేదా? గోళ్ళు తీసి కారంపొడి వేయమంటావా? నీ ఫ్రెండ్స్‌కి ఆ విందులు పసందులు మర్యాదలు అన్నీ చేస్తున్నాము. అందుకే నీ పేరు చెప్పారు. నిజం కక్కారు' అంటూ గోళ్ళలో పిన్నులు గుచ్చుతుంటే అనిల్ గిలగలా కొట్టుకున్నాడు. ఏడుస్తూనే ఫ్రెండ్స్‌ని వాపనార్థాలు పెట్టాడు. 'ఆ దుర్మార్గులు నా తిండీ, డబ్బూ, తిన్నదే కాక జల్సాలు చేసిందేకాక, ఆఖరికి వాళ్ళు చేసిన ఖూనీని నామీదకు తోసేస్తారా? విశ్వాస ఘాతకులు... కుళ్ళి కుళ్ళి చస్తారు..' అంటూంటే... ఆ మాటను శ్రీధర్ క్యాచ్‌చేసి... 'ఏమిటిరా... ఆ ఖూనీ నువ్వు చేయలేదా? వాళ్ళు చేసారా అయితే నువ్వు చూశావా? సాక్ష్యం చెప్తావా కోర్టులో అంటూ అడిగాడు.'

'నేను వాళ్ళు మర్డర్ చేస్తుంటే చూడలేదుకానీ, వాళ్ళు ముగ్గురూ పారిపోతుండడం మాత్రం కళ్ళారా చూసాను.'

'అయితే ఆ శవం ఏమయినట్లు? ఎవరు తీశారు?'

'అదేమో నాకు తెలియదు. ఆ శవాన్నీ పారిపోతున్న ఆ ముగ్గురినీ చూసేసరికి నాకు భయం దడ వణుకు వచ్చి పరుగెత్తి వెనక్కయినా చూడకుండా బైకుమీద ఎక్కి పారిపోయాను.'

‘అయితే, ఆ శవం సంగతినీకూ తెలియదంటావ్, అంతేనా?’

‘అవును, అదే నిజం.. నిజమే చెప్తున్నాను నేను... నామాట నమ్మండి’

‘పోనీ హత్యచేసిందెవరో చెప్పు’

‘నాకు తెలీదు... వాళ్ళు ముగ్గురూ పారిపోవడం చూసామనీ, అందుకే ఆ హత్యచేసి వుంటావని అనుకుంటున్నామంటూ.. మరి నీవూ అలాగే అంటున్నావ్... అందరూ కలిసి నాదగ్గరే నాటకాలాడుతున్నారా?’ అని శ్రీధర్ రెచ్చిపోయి లాఠీతో మరో కోటాగా అనిల్‌ని, ఆ తర్వాత వాళ్ళనీ, కలిపి ఓ సెల్‌లో వేసాడు. అందరూ నువ్వు అంటే నువ్వే అని దెబ్బలాడుకోవడం చూసి, శ్రీధర్ బల్లమీద లాఠీతో కోపంగా గట్టిగా కొట్టాడు. ‘ఎవరన్నదీ నేను తేలుస్తాగా? మీకెందుకు కంగారు? మీరో ఎవరు నేరస్థులో, లేదా అందరికీ వాటా వుందో, అందరూ నేరస్తులేనా అన్నది నేను నిరూపిస్తాను. కంగారుపడకండి. మీకిచ్చే బహుమతులు మీకిస్తే మీరే ఆనందంగా చెప్తారు. రేపీపాటికల్లా అన్ని నిజాలూ...’ అంటూ బయటికెళ్ళి పోయాడు.

సరాసరి ఇంటికి వెళ్ళినా ఊహతో ఏమీ మాట్లాడకుండా భోజనం కూడా చేయకుండా డ్రెస్ మార్చుకుని, స్నానంచేసి ఫ్రెష్ అయి వచ్చి తన గదిలోకి దూరి లైటార్పి పడుకున్నాడు. ఊహ కూడా అన్నయ్యని ఇంకేం పలుకరించడానికి సాహసించలేదు. వెళ్ళి తన గదిలో తాను పడుకుంది. చెల్లెలి మీద అతనికి కోపం, అనుమానం కలిగాయి అవి రెట్టింపయి ఆమెను హింసిస్తానేమోనన్న భయం కలిగింది.

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 78

## మిస్టరీ

***జరిగినకథ: బెయిల్‌మీద బయటికొచ్చినా కోర్టుకు హాజరుపరిచే బాధ్యతను ఫ్యామిలీ లాయర్ అయిన ఈయనదే కదా.. బెయిల్ ఇవ్వటానికి, ఆయనకు లేని అభ్యంతరం బెయిల్ పుచ్చుకుని ఒదలటానికి***

***(ఇక చదవండి)***

శ్రీధర్ రెచ్చిపోయాడు. లాటీకి బాపని చెప్పాడు. ఒక్కొక్కళ్ళకి రక్తాలు కారేలా కొట్టాడు. లాడర్ అన్నాడు. 'హేమంత్ నిర్ణయించుకున్నదీ, ప్లాన్‌లేసుకున్నదీ నిజం సార్... కానీ మేం చెయ్యలేదు... వీళ్ళలో ఆ పైసలు మిగుల్చుకోవాలనీ ఆపని ఖతమ్ చేసినారు. మాకొచ్చిన గిరాఖీ పోగొట్టినారు బద్మాష్‌లు. లుచ్చాగాళ్ళు.. మేం ఆడకొచ్చేసరికే శవం రక్తంలో పడి ఉంది. ఆ పకకన వాళ్ళలో ఎవరో ఓ పిల్లగాడు ఏడుస్తూ కూర్చున్నాడు. మేం రౌడీలం, గూండాలం అయినా మాకు ఓ న్యాయం ధర్మం ఉందిసార్... అంటూంటే వివేక్ అన్నాడు.. ఏదో జ్ఞాపకం తెచ్చుకున్నవాడిలా "సార్.. మేం వచ్చి చూసేసరికి అటునుంచి అనిల్ పోవడం కనిపించింది అన్నాము కదా సార్. అంతే కాదు, తన గ్రూపులోకి కొత్తగా మైఖేల్‌ని ఫ్రెండుగా చేర్చుకున్న మరో గ్రూపు లీడర్ సుశీల్ అక్కడ శవం పక్కనే కూర్చుని ఏడుస్తూ కనిపించాడు సార్. మామీద కక్షని మైఖేల్‌మీద చూపించి, ఏమీ ఎరగనట్లు ఏడుస్తూ కూర్చుని ఉండవచ్చుకాదా సార్... ఆ నేరం మా విరోదాల వల్ల మామీదకే వస్తుందని ఆలోచనతో ఆ పని అతనే చేసి ఉండవచ్చు కదాసార్..." అతని మాటల్లో కాస్త నిజం, క్లూ, ఉందనిపించినా, శ్రీధర్ మాత్రం కోపంగా - "మీరంతే ఎన్ని కబుర్లయినా చెప్తారురా మానుంచి నేరం తప్పించుకోవటానికి.. అంతేకానీ నిజం చెప్పరు... ఒకళ్ళమీద ఒకళ్ళు రుద్దుకుంటున్నా మీరందరు నేరుస్తులే.... ఈ హత్యకి కారకులు మీరందరూ... మీ వెనుక ఇంకెంతమంది ఉన్నారో అదీ తీస్తాను, చూస్తాను. అందాకా మీరెవరినీ వదిలేదిలేదు. ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ చేస్తాను. మీ అందరిపేర్లు అందరి జాతకాలు అందులో ఉంచాను. మీరంతా కోర్టుకి రావాల్సిందే... శిక్ష అనుభవించాల్సిందే.. నేరాలు చేస్తారు పైగా తప్పించుకోవాలని చూస్తారు... శిక్షకు భయపడేవాళ్ళయితే ముందే నేరం చెయ్యకుండా జాగ్రత్తపడాలి. బుద్ధిమంతులుగా ఉండాలి." అంటూ అందరిగ్న సెల్‌లో బంధించి - బయటికొచ్చి కూర్చున్నాడు. ఇంతలో నర్సింహారావు - కామేశ్వరావు లాయర్‌తో కలిసి వచ్చారు. అనీల్ తండ్రి బెయిల్ అడిగాడు. కానీ శ్రీధర్ ఇవ్వనన్నాడు. "వీళ్ళంతా వీళ్ళ వీళ్ళ నేరాలు చాలావరకు ఒప్పుకున్నారు. అసలు నిందితుడు దొరికే ఈ సయమంలో నేను

ఎవరినీ బెయిల్‌మీద ఒదలను. ఒదిలే సవాల్ లేదు. ఈ నేరంలో అందరికీ భాగం ఉందని వాళ్ళే ఒప్పుకున్నారు. సారీ, ఇక మీరెళ్ళవచ్చు... నా దగ్గర ఏ రికమండేషన్లు పనికిరావు. నేను వృత్తికి న్యాయానికి ధర్మానికి కట్టుబడినవాడిని. అంతేగానీ గిట్టుబాటు ఎక్కువగా ఉంటుందని ఆశించి నేరాలను కప్పిపుచ్చే లాయర్నీ, ఆశాజీవినీ కాదు... ఇక మీరెళ్ళవచ్చు. నేరం చేసామంటూ నిందితులే రాసిచ్చారు. ఒప్పుకున్నారు..." అంటూ శ్రీధర్ లేచాడు. శ్రీధర్ సంగతి తెలిసిన నర్సింహారావు "బెయిల్‌మీద బయటికొచ్చినా కోర్టుకు హాజరుపరిచే బాధ్యతను ఫ్యామిలీ లాయర్ అయిన ఈయనదే కదా... బెయిల్ ఇవ్వటానికి ఆయనకు లేని అభ్యంతరం బెయిల్ పుచ్చుకుని ఒదలటానికి మాకేమిటి అభ్యంతరం?". "  ఈ చట్టం నా చుట్టంకాదు! నాకు వీలుగా నడుచుకునేందుకు నేరస్తులు ఇక్కడి నుంచి కోర్టుకే కానీ విడిపించుకునో, పారిపాయో, బెయిళ్ళమీదో రాలేరు. పోలేరు. నానుంచి... అదీకాక మీరాక టూలేట్... ఈ లోగా నేను వారి నుంచి అన్ని నిజాలు, నేరం చేసినట్లుగానూ, ఒప్పందం చేశాను. రాయించేసుకున్నాను. అందుకే అసలు వదలను. చెప్పానుగా, మీరాక టూలేట్ అయిందని" నవ్వుతూ వ్యంగ్యంగా అన్నాడు. "ఈ సీటు, ఈ ఊరు, ఈ పదవీ, నీకు పర్మనెంటు అనుకోకు... గిర్పాటువేస్తే పోయి అడవుల్లో పడతావు." నర్సింహారావు కోపంగా అన్నాడు. సిన్సియర్ పోలీసోళ్ళ గతి అదే అని మాకు తెలుసు! అయినా నా వృత్తి పట్ల నాకు గౌరవం ఉంది. దానికే తప్ప నేను దేనికీ తలవంచను! ఓ.కె. ఇక మీయిష్టం వచ్చినట్లు మీరు చేసుకోవచ్చు... అంటూంటే అనీల్‌ని కలిసి, ఓసారి చూసి కళ్ళు తుడుచుకొని, "నీవేం భయపడకు - వీడి అంతు నేను చూస్తాను. నిన్ను బయటకు లాగుతాను" అంటూ చెప్పి బయలుదేరారు నర్సింహారావు - తమ్ముడు - లాయరు. శ్రీధర్ గర్వంగా నవ్వుకున్నాడు.

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 79

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

బయటికొచ్చాక నర్సింహారావు అన్నారు, విచారంగా మొఖం పెట్టి లాయర్‌తో...

'ఇదేమిటి లాయర్‌గారూ... ఇలా జరిగింది. మీరు వచ్చినా బెయిల్ మీద వదలడం లేదేమిటి' అంటూ...

'నేను వూరెళ్ళడం, నేను వచ్చేదాకా మీరు వేచికూర్చోవడం, ఈలోగా ఆ ఇన్‌స్పెక్టర్ ఇన్వెస్టిగేషన్ ఇంట్రాగేషన్ రెండూ పూర్తిచేసుకుని నేరాలు దోషుల చేత కక్కించడం, వప్పించడంకాక, రిటర్న్‌గా కూడా రైటింగ్‌లో రాయించేసుకుని కేసుని పగడ్బందీగా బంధించి కూర్చున్నాడు. అలాంటి సిట్యువేషన్‌లో బెయిల్ దొరకడం కష్టం. అయినా మించి పోయిందేంలేదు. మరోసారి ప్రయత్నిద్దాం మరోరూపంలో. లేదా కోర్టునుంచే ఆరోజు సరాసరి బెయిల్ మీద తీసుకొద్దాం మొదటి విచారణ జరగ్గానే...' అంటూ సర్దిచెప్పాడు. ఈ కేసు క్రిటికల్‌గా వుందని ఆయనా గమనించే నరసింహారావుకు అలా సర్దిచెప్పారు. ఆ తర్వాత లాయర్ అటు వెళ్ళగానే వీళ్ళు ఇటు ఇంటివైపుకి బయలుదేరారు. ఇంటికి రాగానే వాణి అడిగింది ఎదురువచ్చి ఆదుర్దాగా. 'ఏం జరిగింది? అబ్బాయి ఏడి? ఎలా వున్నాడు? తీసుకు వాచ్చారా మీతో? ఏడీ... నాయనా.. అనిల్... అనిల్ అంటూ పాపం అనిల్ కోసం వెతుకుతూ అడిగింది. ఆమెకి అనిల్ అంటే ప్రాణం. అతను కనిపించకపోయే సరికి దుఃఖం ఆగలేదు. విలవిలా కొట్టుకుంటూ ఏడుస్తూ అడిగింది. ఆమె మనసు వాళ్ళకు తెలుసు కనక విసుక్కోకుండా, లోపలికి తీసుకువెళ్ళి, కూల్‌చేసి, జరిగింది చెప్పారు. ఆమె ఇంకా ఏడుపు అందుకుంది.' అయితే వాడు నేరం చేశానని ఒప్పేసుకున్నడా? వాడికి జైలు శిక్షా, కోర్టు తప్పదా? మనకి ఇంత డబ్బు ఆస్తి వుందికదా ఇదంతా పోయినా ఫర్వాలేదు. దీనిని పణంగా పెట్టయినా వాడిని రక్షించండి... ఏవండీ మిమ్మల్నే... బావగారూ.. మిమ్మల్నికూడా... ఎలాగయినా వాడిని విడిపించుకురండి' అంటూ ఏడుస్తూంటే...

‘ఏ విధంగా వాడిని తేగలము? ఆ ఇన్‌స్పెక్టర్‌గాడు డబ్బు మనిషి కాదాయె. వీడా నిందలు నేరాలు ఒప్పేసుకుని కూర్చున్నాడాయె. ఇప్పుడు పొజిషన్ చాలా క్రిటికల్‌గా వుంది. మన శుంఠవల్ల. వట్టి పిరికిగొడ్డు. నాలుగు తగిలించేసరికి నిజం కక్కి కూర్చున్నాడు. నాకూ మతిపోయింది ఇనెస్పెక్టర్ చెప్పింది విన్నాకా?..’ అంటూ కామేశ్వరరావు అరిచాడు కోపంగా.

‘కంగారుపడకండి. అలా వాడిని వాడి ఖర్మకు వదిలేయము కదా. కంగారెందుకు?’ అని నర్సింహారావు అంటూంటే.

‘కంగారంటారేమిటండీ .. బావగారూ. ఈలోగా వాడు పోలీసు లాఠీదెబ్బలకు, చిత్రహింసలకు బలైపోడా...’ ఏడుస్తూ అంది వాణి.

‘అవెనన్నయ్యా! వాణి అన్నదీ నిజమే! పాపం అనిల్ దెబ్బలకీ, చిత్రహింసలకూ తట్టుకోలేడు కదా’ మాధగా అన్నాడు.

‘అలాగని మీరనుకుంటున్నారా? వాడేం అవి తినకముందే ప్రళయం ముంచుకొచ్చిందని గ్రహించే, ఎంతో కొంత నిజమే చెప్పి తప్పించుకుని వుంటాడు. అందుకే సెల్‌లో కూడా వాడు ఫ్రెష్‌గా వున్నాడు. ముందు నేనూ కంగారుపడ్డాను.

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 80

## మిస్టరీ

***జరిగినకథ: ఇటు మైఖేల్ గ్రూపు కలిసికట్టుగా కాలేజీకి రావడంలేదంటే? అనుకుంటూ ఓ క్షణం ఆలోచించి ఆడపిల్లలను పిలిపించి అడిగారు. 'నాకు తెలీకుండా మన కాలేజీలో ఈ రెండు గ్రూపుల మధ్య...***

***(ఇక చదవండి)***

ముందు నేను కంగారుపడ్డాను. కానీ తర్వాత వాడిని చూసాక ధైర్యం వచ్చింది. అదీకాక ఇన్‌స్పెక్టర్ చెప్పాకా, అదే నిజం చెప్పి తన్నులు తప్పించుకున్నాడు మీవాడు అని చెప్పంగానే తెలివైన పనే చేసాడు ఆపదలో ఒక్కోసారి నిజాలు చెప్పడమే మేలు ఆబద్ధాలతో కప్పిపుచ్చుకోవాలనుకోవడాలు, ఓ అబద్ధం అలా చెప్పుకుంటూపోయి సమస్యను జటిలం చేసుకనేదికన్నా ఒక్కోసారి నిజాలే మేలుచేస్తాయి. మనవాడూ మంచిపనే చేసాడు. ఇప్పుడు కాకున్నా లాయర్ కోర్టునించి విడిపిస్తానన్నాడు. బెయిల్ మీద... కానీ ఏం జరుగుతుందో అది... అన్నిటికీ ఆ భగవంతుడే ఉన్నాడు. నేరాలు చెయ్యకూడదు! చేసాకా శిక్షలూ అనుభవించాలి! తప్పదు ఎవరయినా! వాడూ అంతే!! వేదాంతం వల్లించి విరక్తిగా మాట్లాడు, ఓ కంట కన్నీరుకారుస్తూనే తన గదివైపుకు వెళ్ళిపోయారు నర్సింహారావు. ఎంతయినా తండ్రి మమసు కదా? తపించదా ఏం. నా మనసు ఊరుకోదు. సరిపెట్టుకోదు - నాది తల్లి మనసు, ఆడ మనసు... అంటూ ఓదార్చటం తప్ప అతనూ ఏం చేయలేక పోయాడు ఆ సందర్భంలో.

శ్రీధర్ కాలేజీకి వచ్చి ప్రిన్సిపాల్‌ని కలిసాడు. ప్రిన్సిపాల్‌కి విష్ చేసి వచ్చి కూర్చుని జరిగిందంతా చెప్పాడు శ్రీధర్. ఆయన ఆశ్చర్యపోవటం తప్ప మరేం మాట్లాడలేకపోయాడు, ఇంత జరిగినా నా వరకూ ఏ విషయం ఎవరూ తేలేదు. అసలు అలాంటి టాపిక్‌లు కానీ, గొడవలు కానీ అనుమానాలు కానీ, ఇంత ఘోరం జరిగినా ఎందుకు బయటపడలేదు... ఇది అంతా ఓ మిరాకిల్‌గా జరిగిందా? ఇది అంతా ఒక మిస్టరీ లా ఉందే! చాలా ప్లాన్లు చేసి ఉంటారు. ఈ గ్యాంగ్ అంతా కలిసి అంటూంటే.

"సుశీల్ అడ్రస్ కావాలి. అతను కాలేజీకి వస్తున్నాడే?"

"ఆఁ, అతను రెగ్యులర్‌గా వస్తున్నాడు, నిన్నకూడా వచ్చాడు. అయినా, అడ్రసు తీయించి ఇమ్మంటే ఇస్తాను..." అంటూంటే

రెగ్యులర్‌గానే వస్తున్నాడా? అయితే అతనేం చేసి ఉండడా? ఎందుకంటే వీళ్ళు,తా భయంతో అటెండ్ అవటమూ లేదు. క్లాసులకీ రావటంలేదు! నేరం చేసారు కాబట్టి భయపడ్డారు, భయపడ్డారు కాబట్టీ కాలేజీకే రావటం మానేసారు. మరి అతను నిజాయితీగా నిర్భయంగానే రావటం మానేసారు. మరి అతను నిజాయితీగా నిర్భయంగానే వస్తున్నాడంటే ఆశ్చర్యంగానే ఉంది. వీళ్ళంతా తాము బచాయినా అడ్రసూ తీసుకుంటే అనుమానం స్పందం మీద అతన్నీ అరెస్టు చేస్తా ఎందుకయినా మంచిది! మరికొన్ని విషయాలు సేకరించవచ్చు. ఈ కేసుకు సంబంధించి అతన్ని అరెస్టు చేయటం వల్ల... మొత్తంమీద చూడబోతే అన్లీణ అతని ఫ్రెండ్స్ కలిసి గూండాల సాయంతో మైఖేల్‌ని చంపించి అతనే శవాన్ని కూడా మాయం చేయించి ఉండవచ్చు! ఈ వివరాలు అక్కడ కూర్చుని ఏడ్చిన ఏకైక వ్యక్తి సుశీల్ అంటున్నారే కనుక వీళ్ళు అతన్నే పట్టుకుంటే మిగతా వివరాలే కాదు, అసలైన హంతకుడూ దొరికిపోతాడు దెబ్బకి... "ఇలా ఆలోచిస్తూ తనలో తాను అనుకుంటూ పథకాలు వేసుకుంటూ మనసులోనే ప్రశ్నలూ జవాబులు, అందించుకుంటున్న శ్రీధర్‌ని డిస్టర్బ్ చేస్తూ ప్రిన్సిపాల్ ఇదిగోనండీ సుశీల్ ఇంటి అడ్రస్ కూడా అడిగారుకదా తీసుకోండి అంటూ ఇచ్చాడు. అది తీసుకుని ఓసారి చూసి చదివి, జేబులో ఉంచుకుంటూ ఈ రోజు సుశీల్ వచ్చాడా కాలేజీకి? వస్తే ఓసారి పిలిపిస్తారా ఇక్కడికి? ఇప్పుడే పిలిపిస్తా కూర్చోండి! అంటూ ప్యూన్‌కి చెప్పి పంపించాడు అతన్ని తీసుకురా, కానీ ఏ విషయం చెప్పకు, వచ్చాకా అతనే తెలుసుకుంటాడు" అంటూ ప్యూన్ వెళ్ళి ఓ పదినిమిషాల్లో వచ్చాడు.

"సార్, వచ్చాడుట కాలేజీకి.. కానీ, క్లాసెస్ ఏమీ ఈ రెండు లాస్ట్ పీరియడ్స్‌కే లేవట... అందుకనీ పిల్లలందితోపాటు అతనూ వెళ్ళిపోయాడట లీజర్ పీరియడ్స్ అని... వాళ్ళ క్లాసులో ఎవరూ లేకపోవడం చేసి అంటూ ప్యూన్ వివరించాడు వచ్చి.

"మంచి పని చేసావులే..." అంటూ నవ్వి, ప్రిన్సిపాల్ విన్నారుగా 'అన్నాడు శ్రీధర్‌తో సరే, అతని విషయం నేను చూసుకుంటానులెండి, కానీ, నాకు కావాల్సిన ఇన్‌ఫర్మేషన్ అవీ మీరు ఇస్తుండాలి. అడ్రసులు కూడా ఇస్తుండాలి. ఇంకా ఏవయినా, ఎవరివయినా, కావల్సి వస్తే..., అవసరమనకుంటే, ఇది మీ కాలేజీ గొడవా, మీ కాలేజీ స్టూండెంట్స్ గొడవా, కేసూ కాబట్టి మిమ్మల్నీ కోర్టుకి రప్పిస్తే రావల్సి వుంటుంది. మీకూ తెల్సిందే చెప్పవచ్చు. అంటూ శ్రీధర్ కదిలాడు అక్కడి నుండి ప్రిన్స్‌పాల్‌నుండి సమాధానం కూడా ఆశించకుండా.

**(సశేషం)**

## విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 81-82

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

"మంచి పని చేసావులే..." అంటూ నవ్వి, ప్రిన్సిపాల్ విన్నారుగా 'అన్నాడు శ్రీధర్‌తో

'సరే, అతని విషయం నేను చూసుకుంటానులెండి, కానీ, నాకు కావాల్సిన ఇన్‌ఫర్మేషన్ అవీ మీరు ఇస్తుండాలి. అడ్రసులు కూడా ఇస్తుండాలి. ఇంకా ఏవయినా, ఎవరివయినా, కావల్సి వస్తే..., అవసరమనకుంటే, ఇది మీ కాలేజీ గొడవా, మీ కాలేజీ స్టూండెంట్స్ గొడవా, కేసూ కాబట్టి మిమ్మల్నీ కోర్టుకి రప్పిస్తే రావల్సి వుంటుంది. మీకూ తెల్సిందే చెప్పవచ్చు. అంటూ శ్రీధర్ కదిలాడు అక్కడి నుండి ప్రిన్స్‌పాల్‌నుండి సమాధానం కూడా ఆశించకుండా.

శ్రీధర్‌కి చాలా ఆనందంగా ఉంది. చాలా తక్కువ కాలంలోనే ఎందరినో పట్టుకోగలిగాను. అరెస్టు చేయగలిగాను ఎన్నో ఈ కేసుకు సంబంధించిన విషయాలు సేకరించుకోగలిగాను. ఇంకా కొంచెం కృషి చేస్తే బోనులో దోషులను నిలబెట్టి ఈ కేసులో తాను విజయం సాధించగలను అనుకుంటూ సంబరపడ్డాడు. సరాసరి సుశీల్ ఇంటి అడ్రస్‌ను వెతుకుతూ వెళ్ళాడు. ఆ అడ్రసు చూపించి, ఆ యింటికి తాళం వుండడం చూసి, పక్కవాళ్ళను అడిగాడు' సుశీల్ అనే కాలేజీ కుర్రాడు వుండే ఇల్లు ఇదేనా' అంటూ..

'అవును ఇన్‌స్పెక్టర్ గారూ... ఇన్నాళ్ళూగా అని ఇల్లు ఇదే! ఈ కానీ, మొన్నీమధ్యనే లోపలివైపున పాపం ఇల్లంతా వానకు తడిసి కూలిపోవడం వల్ల ఇల్లు ఖాళీచేసి వెళ్ళక తప్పిందికాదు. ఏం చేస్తారూ వాళ్ళు మాత్రం? అసలే అనారోగ్యంతో బాధపడుతున్న తల్లి... ఆమెను తడిలో ఎన్నాళ్ళు నానుస్తూ వుంటారు గనుక... అందుకే ఖాళీ చేసేసారు. అంటూ ఓ ముసలమ్మ నానుస్తూ సాగదీస్తూ చెప్తూంటే... 'అదిసరే.. ఇంతకీ ఎక్కడికి వెళ్ళారు? ఎక్కడుంటునానరో తెలుసా?'

'తెలియదండీ.'

‘ఇంట్లో ఎవరెవరు వుంటారు?’

‘సుశీల్, వాళ్ళ అమ్మ, వాళ్ళ మామయ్యనండీ’

‘తండ్రి లేదా అతనికి?’

‘లేడు పాపం! తల్లి కుట్టుమిషన్ పనిచేస్తూంటుంది. మామయ్యకి పెళ్ళికాలేదు. అందుకే వచ్చిన సంపాదన ఇక్కడే పెడతాడు.’

‘సుశీల్ ఎలాంటివాడు?’ అంటూంటే... పక్కింటి అతను ‘చాలా మంచివాడండీ... ఎవరికీ ఏ సహాయం కావాలన్నా చేసే మనస్తత్వం వున్నవాడు. ఏంబాబూ మీరొచ్చారు? ఏమన్నా నేరం చేశాడా అతను? అయినా అతను అలాంటి వాడుకాడే! చాలా అభ్యుదయ భావాలు కలవాడు. అతనికి కోచింగ్ అంతా అతని తల్లీ, మేనమామలే ఇస్తారు. అందుకని మంచి గుణాలు తప్ప చెడు గుణాలు, చెడు సావాసాలు అతనికి లేనేలేవు. అంటూంటే...’

‘అది సరే! ఇప్పుడు ఎక్కడుంటున్నారో, వాళ్ళు చెప్పగలరా? అతనితో చిన్నపని పడింది?’ తెలివిగా అడిగాడు శ్రీధర్.

‘తెలీదండీ’

‘మీ ఎవరికీ తెలీదా?’

‘లేదండీ’

‘సరే వస్తాను...’ అంటూ ‘ఏం ఇరుగుపొరుగో ఏమీ తెలుసుకోరు. తెలుసుకున్నా చెప్పరు’ అనుకున్నాడు మనసులో మళ్ళీ బయలుదేరుతూ

**(సశేషం)**

**విజేత, మే 3, 2002, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 83

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

'ఏయ్ సుశీల్, మర్యాదగా చెప్తున్నాను విను. నా జోలికి రాకు, నాకు నువ్వంటే ప్రేమలేదు సరికదా అసహ్యం వేస్తుంది. వెళ్లవతలకి. ఇంకెప్పుడూ నావెంట పడకు. సతాయించకు. నేను అనిల్‌ను తప్ప ఎవరినీ ప్రేమించను. పెళ్ళాడను ఇదే నా నిర్ణయం' అంటూ కనిపించిన ఆటో ఒకటి అటువైపుగా వస్తూంటే ఆపి, ఎక్కి వెళ్ళిపోయింది. సుశీల్ అలా కసిగా చూస్తూ వుండిపోయాడు. 'నిన్ను కాదే అనాల్సింది. ఆ అనిల్‌గాడ్ని... అంతు చూడాలి వాణ్ణి.. ఈమధ్యన కాలేజీలో కనిపించడంలేదు. కనిపిస్తేనా పొడిచిపారేస్తా వెధవని. నావిషయాలలో అన్న సుఖాలలో, ఆనందాలలో అడ్డుగా నిలుస్తున్నాడు. ముందు వాడి అంతుచూసి, ఆ తర్వాతే నిన్ను నా దానిగా చేసుకుంటాను. అందాకా నిద్రపోను. నీ అందం, నీ శరీరం, మీ ప్రేమా నాకే సొంతం కావాలి... అవి ఎలా కావో అదీ చూస్తాను.. ముందుగా అనిల్ అంతుచూస్తాను...' ఇలా మనసులో గొణుక్కుని తిట్టుకుని పళ్ళు కొరుకుతూ అక్కడి నుండి కదిలాడు.

రోజూ శ్రీధర్ మఫ్టీలోనే కాలేజీ ముందే బీట్‌వేసుకుని కూర్చుంటున్నా సుశీల్‌ను పట్టుకోలేక పోయాడు. అతను కాలేజీకి రావడం లేదు. మారిన ఇంటి అడ్రసు ఎవరూ చెప్పడం లేదు. ఏం చేయాలా అని ఆలోచిస్తూ... అనుకోకుండా అదే మాట చెల్లెలి ముందు అనేసాడు. దానికి ఆమెకి మొన్న జరిగిన సంభాషణ గుర్తొచ్చి అన్నీ వివరంగా అన్నగారితో చెప్పింది. తరువాత రోజు 'మా అమ్మకి జబ్బుగావుంది కాబట్టి నేను ఇంటిపట్టునే వుంటున్నా. కాలేజీకి వచ్చాక నీపనిచెప్తా! అంటూ బెదిరించి వెళ్ళాడని అందుకే అతను కాలేజీకి రావడం లేదని, ఈరోజో, రేపో వస్తాడు కంగారుపడకని చెప్పింది.

'ఇల్లు నీకు తెలుసా?'

'లేదు'

'సరేలే పద. కాలేజీ ముందు డ్రాప్‌చేసి వెళ్తాను. దారిలో అతను కనిపించినా పట్టుకోవచ్చు.'

'వద్దులే అన్నయ్యా! నిన్ను ఈ డ్రెస్‌లో చూస్తే పారిపోతాడు దెబ్బకి' అంది ఊహ.

ఇద్దరూ ఎవరికి వారుగా వెళ్ళిపోయారు.

శ్రీదర్ ఆలోచనలో పడ్డాడు. వీళ్ళు సుశీల్ పేరు చెప్పారు. ఆతను చూస్తే  ఏభయం లేకుండా కాలేజీకి వస్తున్నాడు పైగా అనిల్ విషయం అతనికి ఇంకా తెలిసినట్లులేదు. అందుకే అతని అంతుచూస్తా... నిన్ను లవ్‌చేస్తున్నా అంటూ ఊహదగ్గర ఏవేవో వాగుతున్నాడు. అంటే దీన్నిబట్టి చూస్తే సుశీల్‌కేదీ తెలియదా? తెలిసీ తెలియనట్లు నటిస్తున్నాడా కేడీగాడు? ఈ కేసులో ఇంకా ఎంత మంది ఇన్‌వాల్వ్ అయి వున్నారో! ఇదొక

'మిస్టరీ'గా తయారయింది. ఈ 'మిస్టరీ' తొలగించి అసలు దోషిని రుజువుచేసేసరికి తలకి తోక మొలిచేటట్లుంది. ఇలా ఆలోచిస్తూ స్టేషన్‌కి చేరుకున్నాడు. వచ్చి కూర్చున్నవెంటనే ఫోను వచ్చింది. అతనికి.

'హలోసార్! ఇక్కడ ఎల్లమ్మ గుట్టపైన ఒక శవం పడివుంది. మీరు వెంటనే వస్తే బాగుంటుంది.' అంటూ ఫోను పెట్టేశారు. ఫోను చేసింది ఎవరో ఎక్కడి నుంచో కూడా చెప్పలేదు. ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి వెంటనే ఫోను పెట్టేశారు. బహుశా మాయమైన మైఖేల్ శవం అక్కడ పడేసి వుండరుకదా?

**(సశేషం)**

**విజేత, మే 4, 2002, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 84

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

'హలోసార్! ఇక్కడ ఎల్లమ్మ గుట్టపైన ఒక శవం పడివుంది. మీరు వెంటనే వస్తే బాగుంటుంది.' అంటూ ఫోను పెట్టేశారు. ఫోను చేసింది ఎవరో ఎక్కడినుంచో కూడా చెప్పలేదు. ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి వెంటనే ఫోన్ పెట్టేశారు. బహుశా మాయమైన మైఖేల్ శవం అక్కడ పాడేసి వుండరుకదా? వెళ్ళి చోస్తే 'మిస్టరీ' తొలగిపోతుంది. అనుకుంటూ కానిస్టేబుల్స్‌ని తీసుకుని హుటాహుటిన బయలుదేరాడు శ్రీధర్. మరి కొంతసేపటికి ఆ స్థలం చేరాడు. ఫార్మాలిటీస్ అన్నీ పూర్తిచేసారు. ఫోటోలు తీయడం ముగ్గు చుట్టూతా వేయడం అక్కడ ఏవేవి చేయాలో అన్నీ పూర్తిచేసుకున్నాక అక్కడో నలుగురు అబ్బాయిలు వుంటే అడిగాడు. 'మీలో మంచి, మానవత్వం వున్న ఏ వ్యక్తో మాకు ఫోన్ చేసి చెప్పబట్టి మేము రాగలిగాము. మీకు థాంక్‌ణస చెప్పాలి. పైగా బహుమతి అందివ్వాలి. ఎవరా వ్యక్తి? భయపడకుండా ముందుకు వచ్చి మా థాంక్స్, బహుమతి అందుకోండి. ప్లీజ్!' అంటూ శ్రీధర్ అంటూంటే... వాళ్ళు ఒకళ్ళ మొఖాలు ఒకళ్ళు చూసుకున్నారు. 'భయం లేదు చెప్పండి. మీలో ఎవరు?' అంటూంటే ఒకతను 'చూసింది నలుగురం అయినా ఫోన్ చేసిందివాడే... కాస్త ధైర్యస్తుడు వీడే మాలో...' అంటూంటే శ్రీధర్ 'అయితే నలుగురూ వున్నారన్నమాట.'

'ఆఁ వున్నాం సార్... మీరిచ్చేది నలుగురం పంచుకుంటాం..'

'అయితే పదండి మాతో అక్కడిస్తాను బహుమతి. మీకు సరిసమానంగా...' అంటూ జీపెక్కిస్తుంటే...

'అదేంటిసార్. ఎక్కడికీ...' అంటూన్నా వినకుండా జీపెక్కించేసారు. 'చెప్తాగా కంగారెందుకు?' అంటూ.

జీపు కదిలింది. శవాన్ని పోస్టుమార్టంకి పంపించి, తను స్టేషన్‌కి వాళ్ళను తీసుకుని మరీ వచ్చి సెల్‌లో దించాడు.

'ఇది అన్యాయం సార్! మేము మీకు పోనీలే అని ఇన్‌ఫర్మేషన్ ఇస్తే మమ్మల్నే అనుమానించి సెల్‌లోకి తోస్తారా? అందుకే మీ పోలీసు డిపార్ట్‌మెంట్ వారికి ప్రజలెవ్వరూ సాయం చేయరు.' అంటూ ఆఫోను చేసిన వ్యక్తి విరుచుకుపడుతుంటే... శ్రీధర్ కళ్ళెర్రచేసాడు.' మా అనుమానాలు, అంచనాలు, ఏవీ వృధాకావు. అబద్ధంకావు. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ రాగానే అన్నీ తెలుస్తాయి. అందాకా కంగారెందుకు? అంటూ కాసేపాగి, మరీ ఆ రిపోర్టుకోసం బయలుదేరాడు శ్రీధర్. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్‌లో ఆ హత్య కొన్ని గంటల క్రితమే జరిగిందని తెలిసింది. అతని ఫ్యాంట్ బ్యాక్ ప్యాకెట్‌లోని పర్సులో అతని ఐడెంటిటి కార్డు, ఫోటోతోపాటు ఎం.బి.ఎ. స్టూడెంట్, పేరు మైఖేల్ అని తెలిసింది. శ్రీధర్ ఆశ్చర్యపోయాడు. ఎప్పుడో హత్యా- రక్తం మడుగు అని అనుకున్న మైఖేల్ అప్పుడు చావలేదు. ఇపుడు నిజంగా హత్యకు గురయ్యాడు. ఇంత కాలంగా ఇతన్ని దాచిమరీ, వాళ్ళని ఏడ్పించి, వాళ్ళు అప్పుడే నమ్మేలా చేసి, ఈ రోజు మాత్రం చంపేశారంటే.. కారణం? ఇంతకీ ఆ పని ఎవరు చేసుంటారు? ఆ నలుగురినీ నాలుగు తంతే సరి అసలు విషయాలు బయటికి వస్తాయి....' అని ఆలోచించుకుని ఆ రిపోర్ట్ తీసుకుని సరాసరి స్టేషన్‌కి వచ్చాడు. 'ఇన్నాళ్ళూ ఏదో హత్యకేసు దొరికింది. పట్టేశాను మొత్తం గాంగ్ నా కస్టడీలో వున్నారనుకున్నాను. ఇన్నాళ్ళూనేను పడ్డ శ్రమంతా వృధాయేనా.

**(సశేషం)**

## విజేత, మే 5 2002, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 85

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

'ఇన్నాళ్ళూ ఏదో హత్యకేసు దొరికింది. పట్టేశాను మొత్తం గాంగ్ నా కస్టడీలో వున్నారనుకున్నాను. ఇన్నాళ్ళూనేను పడ్డ శ్రమంతా వృధాయేనా. ఈ మైఖేల్ ఇప్పుడు చావడమేమిటి? నాకు ఫోన్ చేసి చెప్పడం ఏమిటి? ఇలా దారిపొడుగునా ఆలోచిస్తూనే స్టేషన్‌కి చేరిన శ్రీధర్, సరాసరి సెల్ తీసుకుని లోపలికే వచ్చాడు. వస్తూనే కోపంగా ఆవేశంగా నలుగురినీ ఉతికిపారేశాడు.

'చెప్పండిరా, అతన్ని మీరే చంపేశారుకదూ? పైగా ఏమీ ఎరగనట్లు, ఎవరిమీదకో పోతుందన్నట్లు ఫోన్‌చేసి చెప్పి పెద్దమనుషుల్లా మేం వచ్చి శవాన్ని తీసుకునేవరకూ మాకు అనుమానం రాకుండా అక్కడే నిలబడి వున్నారు.. మీరే చేశారు ఈ హత్య. నిజం ఒప్పుకోండి.. లేదా నా ట్రీట్‌మెంట్ తట్టుకోలేరు. అంత ఎత్తు గట్టుమీద ఎవరూ రాని, చోట మీరూ శవం మాత్రమే వున్నారు. మీకొక్కళ్ళకే అక్కడేం పనివుందని అంతెత్తుకు వెళ్ళారు. ఆ గుడి వున్నది మీ ఒక్కరికేనా? మీకెలా తెలిసింది? అంత భక్తివచ్చిందిరా? అంతెత్తునున్న పాడుబడ్డ గుడికి వెళ్ళడానికి? అంటే ఈ పనిచేయడానికే వెళ్ళారన్నమాట.' అంటూ నానాహింసలు పెడ్తూ అడుగుతున్నా... ఒక్కళ్ళూ సమాధానం చెప్పలేదు. ఆఖరుకి గోళ్ళు పీకి పుండుమీద కారం చల్లే కార్యక్రమం మొదలుపెట్టాక దారిలోకి వచ్చారు వాళ్ళు.

'సార్... అంతా చెప్తాము సార్... జరిగిందంతా చెప్తాము సార్...'

'ఆఁ చెప్పండి మీలో ఒకరు'

మేము సుశీల్ ఫ్రెండ్సుమి సార్.

'సుశీలా?'

'అవును సార్! పమ్.బి.ఎ. కాలేజీ విద్యార్థులం మేమంతా ఈ మైఖేల్‌ను చాలారోజులుగా సుశీల్ ఇక్కడ బంధించి వుంచాడు. కొట్టలేదు. తిట్టలేదు. బాగానే చూసుకుంటున్నాడు మైఖేల్‌ని. కానీ మేమంతా ఇతన్ని రోజూలాగే ఇక్కడ కట్టేసి భోజనానికి వెళ్ళి వచ్చేసరికి ఇతను చనిపోయి అక్కడ పడివున్నాడు. ఎవరు చంపారో మాకు తెలియదు.'

'సుశీల్ ఎక్కడ?'

'తెలీదు సార్... ఉదయం మాతోపాటే భోజనానికి దిగి వచ్చాడు అప్పటినుండీ ఇంకా రాలేదు. మీకు మేము ఫోన్ చేసేటప్పటికి వరకూ.. ఈ పాటికి వచ్చినా మైఖేల్ చంపబడిన విషయం తెలియదు కాబట్టి మేము పారిపోయాం అనుంకుంటాడు. సాధారణంగా మాలో ఒకరం మైఖేల్‌కు కాపలాగా వుంటామండీ రోజూ. కానీ ఈరోజే నలుగురం బయలుదేరి వెళ్ళాం. అతన్ని గట్టింగా బంధించి నోట్లో గుడ్డలు కుక్కి మరీ వెళ్ళాం. తీరా వచ్చి మేం నలుగురం చూసే సరికి మైఖేల్ హత్య చేయబడ్డాడు. అందుకే బయంవేసి ఫోన్‌చేశాం.' అంటూ ఒకడు పూర్తి వివరాలు చెప్పాడు.

'అయినా శ్రీధర్ నీవు రచయితవి కూడానా?' అని అడిగాడు.

'కాదండీ!'

'పందుకంటే కథని చక్కగా మలిచి చెప్పావు. ఇంత జరిగాకా ఈ హత్యతో మీ నలుగురుకూ సంబంధం లేదంటే.. నేను నమ్మాలా? నమ్ముతానా?' అంటూ ట్రీట్‌మెంట్ ఇప్పించాడు.

వాళ్ళు గిలగిలా కొట్టుకున్నారు. 'నేను మళ్ళీ వచ్చేలోగా నిజం చెప్పాలి. లేదా ఈసారి కళ్ళనిండాకారం పోయిస్తా...' అంటూ హెచ్చరించివెళ్ళాడు శ్రీధర్.

**(సశేషం)**

## విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 86

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో***

***పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

వాళ్ళు గిలగిలా కొట్టుకున్నారు. 'నేను మళ్ళీ వచ్చేలోగా నిజం చెప్పాలి. లేదా ఈసారి కళ్ళనిండాకారం పోయిస్తా...' అంటూ హెచ్చరించివెళ్ళాడు శ్రీధర్. వాళ్ళను లాక్కొచ్చి సెల్‌లో వేసి తాళం బిగించారు కానిస్టేబుల్స్. శ్రీధర్‌కి నిజం తెలిసింది. ఈ హత్యకేసులో గతంలో బంధించిన వారెవరికీ బాధ్యత లేదని. ఇది సుశీలే అనాడు ఏడుస్తూ కూర్చున్నట్లుగా చేసి, అందరినీ నమ్మించి, భయపెట్టి, అప్పుడు మనిషినే దాచేసి ఇప్పుడు చంపి వుంటాడు. అందుకే పారిపోయి వుంటాడు. ఆనాటి శవం అబద్ధం. ఈనాటి శవం నిజం. అంటే ఇందులో సుశీల్ పాత్రే ప్రముఖత వహించింది. ఇలా ఆలోచించుకునీ, రేపటి రోజున వీళ్ళందరికీ వార్నింగు ఇచ్చి, కండిషన్స్ చెప్పి వదిలేస్తాను. అసలు దొంగలూ, హంతకులూ ఈ నలుగురూ సుశీలే అయి వుంటారు. వాళ్ళ గురించిన జాగ్రత్తలు కానిస్టేబుల్స్‌కి అప్పగించి 'ఉదయం వస్తాను. అందాకా వాళ్ళూ వీళ్ళూ జాగ్రత్త' అని చెప్పి బయలుదేరాడు శ్రీధర్ ఇంటికి. అతనికి చాలా అలసటగా చికాగ్గా అనిపించి ఫ్రెష్ అయివచ్చి, ఊహను భోజనం చేసేయమని చెప్పి వెళ్ళి కామ్‌గా పడుకున్నాడు.

సుశీల్ అనిల్ ఇంటికి వచ్చాడు ఎవరూ కనిపించలేదక్కడ. మెల్లగా హాల్లోకి తొంగిచూసాడు. అక్కడ నర్సింహారావు కూర్చుని ఏదో ఆలోచిస్తూ కనిపించాడు.

'అనిల్.. అనిల్' అంటూ ఇవతలినుండే పిలిచాడు సుశీల్' లేడుబాబూ....!

'లేడాండీ... ఎక్కడికి వెళ్ళాడు? ఎప్పుడు వస్తాడు?'

'ఆదేవుడికే తెలియాలి గానీ, ఎవరు బాబూ నువ్వు? ఇలా వచ్చావు? ఇటురా! అంటూ పిలిస్తే సుశీల్ లోపలికి వచ్చాడు.

'ఎవరూ లేరాండీ'

'నీ కెవరు కావాలీ మా అనిలేకదా.. వాడు లేడు. ఇంట్లో అంటావా. ఇంకెవరూ లేదు. ఉన్నవాళ్ళు పనిమీద అలా వెళ్ళారు. ఇంతకీ నీకేం కావాలి?' అంటూంటే.. 'ఆగండి... చెప్తా' అంటూ విజిల్ వేసాడు.

అంతే! ఓ నలుగురు లోపలికి వచ్చారు. గూండాల్లా వున్న ఆ నలుగురూ అమాంతం ముసలాయన మీద దుప్పటి ముసుగు కప్పి, నోరునొక్కేసారు. ఇంతలో రంగయ్య, రత్తమ్మలు అది చూసి అరుస్తూ పరుగెత్తుకు వచ్చారు. వాళ్ళిద్దర్నీ తోసేసి కిందకు నెట్టేసి

మరీ ముసలాయన్ని ఎత్తుకొనిపోయి కార్లో కుదేసి తీసుకెళ్ళిపోయారు. ఓ గంటకి కానీ కామేశ్వరరావు. వాణీలు రాలేదు. వారొచ్చాక విషయం పని వారిద్దరినుండి విని కంగారు పడ్డారు. వెంటనే పోలీసుస్టేషనుకు బయలుదేరారు. ఈలోగా అక్కడ శ్రీధర్ అందరికీ వార్నింగులూ అవీ ఇచ్చి మరీ విడిచిపెట్టాడు. వాళ్ళు బయటకి వస్తున్న సమయంలో కామేశ్వరరావు వాణీలు అనిల్‌కు ఎదురయ్యారు ఏడుస్తూ.

‘ఏం ఫర్వాలేదు బాబాయ్! నన్నువదిలేసారు. అసలు నేరస్థులను మన ఇన్‌స్పెక్టరుగారు పట్టుకున్నారుట!’ అన్నాడు అనిల్.

‘అలాగా, పోనీలే మంచి విషయం చెప్పావు. ఇప్పుడు నీ బెంగ వదిలిందంటే, మీనాన్నను ఇంట్లోంచి ఎవరో దుండగులు వచ్చి ముసుగుకప్పిమరీ లాక్కెళ్ళారు. ఏం చేస్తారో? ఏమోనని భయంగావుంది....’

**(సశేషం)**

## విజేత, మే 7 2002, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 87

## మిస్టరీ

***జరిగినకథ:** కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్*

*(ఇక చదవండి)*

'ఏం ఫర్వాలేదు బాబాయ్! నన్నువదిలేసారు. అసలు నేరస్థులను మన ఇన్‌స్పెక్టరుగారు పట్టుకున్నారుట!' అన్నాడు అనిల్.

'అలాగా, పోనీలే మంచి విషయం చెప్పావు. ఇప్పుడు నీ బెంగ వదిలిందంటే, మీనాన్నను ఇంట్లోంచి ఎవరో దుండగులు వచ్చి ముసుగుకప్పిమరీ లాక్కెళ్ళారు. ఏం చేస్తారో? ఏమోనని భయంగావుంది.... ఇన్‌స్పెక్టరుగారూ... ఎలాగయినా మా బావగారిని వెతికి ఇవ్వండి. ఆ వెధవలు ఏ డబ్బుకోసం ఆశపడి ఎత్తుకెళ్ళారో ఏమో.. లేదా చంపేస్తారేమోనని భయంగా వుంది ఇన్‌స్పెక్టర్‌గారూ...' అంటూ భోరుమన్నారు. శ్రీధర్ వారిని కూర్చుండబెట్టి నచ్చజెప్పాడు. ధైర్యం చెప్పాడు. ఎలాగయినా వెతికి పట్టుకుంటానని హామీ ఇచ్చాడు. మిగిలిన వాళ్ళంతా వెళ్ళిపోగానే శ్రీధర్ సరాసరి సుశీల్ ఫ్రెండ్స్ వున్న సెల్‌లోకి వెళ్ళి, వాళ్ళను నానా హింసా పెట్టాడు. శ్రీధర్‌కి ఊహ మాటలు గుర్తుకు వచ్చాయి. నీవు నాకు దక్కాలంటే అనిల్‌ను లేపేయాలి. లేదా పగతీర్చుకునేలా చేయాలి అన్నాడట. అంటే అతను లేడుకాబట్టి అతని తండ్రిని ఎత్తుకుపోయి వుండొచ్చు. అసలు సుశీల్ జాడ ఇల్లు తెలుసుకుని ముందుగా అతన్ని అరెస్టు చేయాలి. అన్న ఆలోచనరాగానే సెల్‌లోకి వెళ్ళి సుశీల్ ఫ్రెండ్స్‌ను బాదిపారేశాడు. వాళ్ళు సుశీల్ వుండే ఇంటి అడ్రస్ చెప్పారు ఏడుస్తూనే... అంతే... పెద్దపులిలా అరుస్తూ కొంతమంది కానిస్టేబుల్స్‌ను వెంటబెట్టుకొని మరీ సుశీల్‌ను అరెస్టుచేయడం కోసం బయలుదేరి వెళ్ళాడు.

అనిల్ ఊహకు ఫోన్ చేశాడు. ఊహ ఆనందంగా ఉత్సాహంగా, 'హలో అనిల్... నువ్వా ఎలాగున్నావు? బావున్నావా? ఏమిటి ఎక్కడి నుండీ ఫోను? అన్నయ్య లేడా అక్కడ? అంటూ పలకరించింది.

‘ఛ! నేను ఫోన్‌చేస్తుంది స్టేషన్ నుండి కాదు. విడుదలై వచ్చాను. అంటే ఈ కేసుతో మనకు సంబంధం లేదని, మీ అన్నయ్య తెలుసుకున్నాడో, ఏమో వార్నింగులు, కండిషన్లు చెప్పి మరీ మా నలుగురినీ పంపాడు. ఒకసారి నిన్ను కలవాలి అర్జంటుగా. ఎప్పుడు మనం కలుసుకునే చోటుకి వస్తావా?

‘వస్తాను.. ఓ పావుగంటలో అక్కడుంటాను. నువ్వు వచ్చేయ్!’ అంటూ రిసీవర్ పెట్టేసింది.

ఊహకి చాలా ఆనందంగా వుంది. అనిల్‌ని అలా రోజుల తర్వాత కలుసుకుంటున్నందుకు. తనివితీరా మాట్లాడుకోని దుఃఖం అంతా కన్నీటిరూపంలో కడిగేయాలి. ఇలా ఆలోచిస్తూ ఊహ త్వరత్వరగా తయారయి బయలుదేరింది. ఓ పావుగంటకల్లా వాళ్ళ లవ్ స్పాట్‌కు చేరింది. అప్పటికే అక్కడికి వచ్చి నిలబడ్డాడు అనిల్. ఊహని చూడగానే అనిల్‌కి ఎంతో ఆనందం కలిగింది. కళ్ళనీళ్ళు గిర్రున తిరిగాయి. అమాంతం ఇద్దరూ పరుగెత్తివచ్చి హత్తుకుని ముద్దులు పెట్టేసుకున్నారు. ఓ పదినిమిషాలకు గానీ ఇద్దరూ తేరుకోలేదు. తరువాత వెళ్ళి ఓ చోట కూర్చున్నారు. దేనికీ రమ్మన్నావు. అడిగింది ఊహ.

నాన్నని ఎవరో కిడ్నాప్ చేశారు. స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చి వచ్చాము. ఇది ఎవరు చేశారో అర్థం కావడంలేదు.

**(సశేషం)**

## విజేత, మే 8 2002, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 88

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్***

***(ఇక చదవండి)***

అనిల్ ఊహ వెళ్ళి ఓ చోట కూర్చున్నారు. దేనికీ రమ్మన్నావు. అడిగింది ఊహ.

నాన్నని ఎవరో కిడ్నాప్ చేశారు. స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చి వచ్చాము. ఇది ఎవరు చేశారో అర్ధం కావడంలేదు. స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చి వచ్చాం. ఎవరిపనో, ఎందుకు చేశారో ఏమో తెలియడంలేదు. అదీకాక నేనువచ్చిన మరో విషయం. మీ అన్నయ్య నా గురించి ఏమంటున్నాడు నీతో చెప్పగలవా?' అని అడిగాడు.

'అన్నయ్య కొన్ని విషయాలు చెప్తాడు. కొన్ని విషయాలు చెప్పడు. నానుంచి ఇన్‌ఫర్మేషన్ కోసం కొన్ని విషయాలు మాత్రమే చర్చించాడు. అయితే మీలో ఏదో నిజాయితీ. నేరం చేయనట్లు ప్రూఫ్ లభించినట్లుంది. అందుకే వదిలిపెట్టాడు. అది మాత్రం నిజం. కాకుంటే అన్నయ్య మహా కర్కోటకుడు. వృత్తికి తప్ప మరో విషయానికి ఇంపార్టెన్స్ ఇవ్వడు. ఇంత కన్నా అన్నయ్య విషయంలో నేనేం చెప్పలేను. ఎందుకంటే అన్నయ్యని అంచనా వేయడం, చదవడం, చాలా కష్టం. ఓ పట్టాన తన మనసు, తన భావాలూ, దొరకనివ్వడు' అంటూ ఓ నిమిషం ఆగి,

'ఏం ? ఏమయింది?' అంది.

'ఏం? ఏమయింది?' అంది.

'ఏం లేదు ఈ కేసు విషయంలో నీతో ఏమయినా అన్నాడా? అని అడుగుతున్నాను?'

'అసలేం జరిగింది?' మైఖేన్‌ని ఎవరు చంపారు? ఒక వేళ నీవే చంపినా నాకు చెప్పు. అన్నయ్యకి చెప్పనులే.

ఊహ ఇలా అనగానే అనిల్ షాక్ తిన్నాడు. 'ఎంతయినా పోలీసు అన్నయ్య బుద్ధిలో, తెలివితేటలూ చెల్లెలికి రాకపోతాయా? మంచితనం చూపించి అసలు విషయం లాగాలని భయపడకుండా నేను పిలవగానే వచ్చేసిందంటే శ్రీధరే పంపించి ఉంటాడు. అసలు విషయం నువ్వే నిరూపించాలి. ఈ సాయం చెల్లిలిగా నువ్వు చేసిపెడ్తే ప్రమోషన్ సంపాదించుకుంటాను. అని చెప్పి అతనే ప్రోత్సాహించి వుంటాడు అని తన ప్రేమనే అనుమానించాడు అనిల్. ఊహపై సందేహపడ్డాడు. ఈ రోజుల్లో అన్నింటిలో కల్తీలే. ఏదీ నమ్మలేకుండా ఎవరినీ నమ్మలేకుండా వున్నాము. ఆఖరికి ప్రేమికుల ప్రేమల్లో భార్యాభర్తల బంధాల్లో, సంబంధాల్లో కూడా కల్తీలే.. స్వార్థాలే... ' అని అనుకున్నాడు.

'నీకయినా నేను ఏ సమాధానం నిజం అసలు ఏం జరిగింది? అలా ఎందుకు జరిగిందో, ఇలాంటివేమీ ఇప్పుడు చెప్పను. దయవుంచి ఇవి మాత్రం నన్నేమి అడగకు...' అని ఒక నిమిషం ఆగి...

'అసలే మా నాన్న ఏమయ్యారో అని బాధపడుతున్నా, కంప్లెయింట్ ఇచ్చినా మాత్రం వెతికి పట్టుకోగలరా? పట్టుకున్నా మనిషిగానే మాకు అప్పగించగలరా? లేక....' ఆ మాటలంటూంటే అనిల్ కళ్ళవెంబడి నీళ్ళు జలజలా రాలసాగాయి. అది చూసి ఊహ చలించి పోయింది.'

'అలా అనకు అనీల్' అని ఏదో జ్ఞాపకం వచ్చిన దానిలా ఆఁ మొన్న ఆ మధ్యన ఏం జరిగిందో తెలుసా?' అంటూ సుశీల్ తనతో అన్నమాటలు గురించి వివరంగా చెప్పింది. అంతావిని అనీల్ అయితే ఈపని ఆ సుశీల్‌గాడే

**(సశేషం)**

**విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**మహిళ - డైలీసీరియల్ - 89**

**మిస్టరీ**

***జరిగినకథ: ఇటు మైఖేల్ గ్రూపు కలిసికట్టుగా కాలేజీకి రావడం లేదంటే? అనుకుంటూ ఓ క్షణం ఆలోచించి ఆడపిల్లలను పిలిపించి అడిగారు. 'నాకు తెలీకుండా మనకాలేజీలో ఈ రెండు గ్రూపుల మధ్య...***

***(ఇక చదవండి)***

'అలా అనకు అనీల్' అని ఏదో జ్ఞాపకం వచ్చిన దానిలా ఆc మొన్న ఆ మధ్యన ఏం జరిగిందో తెలుసా?' అంటూ సుశీల్ తనతో అన్నమాటలు గురించి వివరంగా చెప్పింది. అంతావిని అనీల్ అయితే ఈపని ఆ సుశీల్‌గాడే చేసుంటాడు. అసలు వాడివల్లే నాకన్నా కష్టాలు దాపురించాయి. హత్య చేసే ఆలోచన చేసేంత ధైర్యమూ తెగింపూ, వాడివల్లవచ్చాయి నాకు... ఈ పనీ నా చేత అంతే నేరము చేయిందే కాక, వాడే చేసి ఉంటాడు. వాడిని మర్డర్ చేసేంత అవకాశమూ ఇప్పుడు వాడే నాకిచ్చాడు. నాకష్టాలకు మూలమైన వాడిని నేనిక బ్రతకనివ్వను. పద పోదాం..... "అంటూంటే ఊహ అతని మాటలు ఆవేశం ఉద్రేకం అతని మాటల్లోని అర్థాలు గ్రహించీ ఆశ్చర్యపోయింది. భయపడి పోయింది. అనీల్ బైకు ఎక్కమన్నా... తను ఆటోలో వెళ్తానని బయలుదేరింది ముందుకు అనీల్ ఇంక ఆమెని పట్టించుకునే స్థితిలో లేకా, "సరే, నీ యిష్టం..." అంటూ వెళ్ళిపోయాడు. అతని ఆలోచనా, ధ్యాసా అంతా ఇప్పుడు సుశీల్ మీద ఉంది. అతన్ని హతం చేయాలని ఉంది. అందుకే ఆవేశంలో తనేం మాట్లాడుతున్న కూడా ఊహ ముందు ఆలోచించుకోలేదు. గబగమా మాట్లాడేసాడు అన్నీ ఆవేశంలో, ఆనాలోచితంగా, దాంతో వాటిని ఊహ క్యాచ్ చేసుకుంది. బాగా ఆలోచనలో పడింది.

అయితే నాచేత అంత నేరము చేయించింది! వాడివల్లే హత్య చేసేంత ధైర్యమూ, తెగింపు, ఆలోచనా, వచ్చాయి..." అన్నాడుంటే ఈ పని అనీల్ చేసి ఉండాలి. ఖచ్చితంగా చేసిఉండాలి. పైగా ఇప్పుడు మరో మర్డర్ చేయాలని వెళ్ళాడు సుశీల్‌ని. ఓ మైగాడ్! అనీల్ హంతకుడా! నిజంగానే హంతకుడా? లేదంటే! అనీల్ మంతకూడా? నిజంగానే హంతకుడా? లేదంటే ఇలాంటి మాటలు ఎందుకు వస్తాయి. ఇక ముందు అనీల్‌ని కలవకూడదు. రేపు తనని ఎదిరిస్తే నన్ను ఇలాగే చంపేస్తాడు ఆలోచించకోకుండా ఇలా అనుకుంటే, ఆలోచించుకుంటూ ఎదురుగా ఓ కాళీ ఆటో వస్తుంటే పిలిచి, అడిగే ఎక్కి కూర్చుంది. ఆటో కదిలిన ఆమె ఆలోచనలు మాత్రం ఆగలేదు అంతటితో

సుశీల్ నర్సింహారావుని తీసుకువచ్చి ఓ గదిలో బందించాడు. కుర్చీలో కూలదోసి గట్టిగా కదలలేకుండా కట్టేసాడు. అసలే సుశీల్ ఇల్లు ఇండిపెండెంట్‌గా ఓ మూలగా సిటీకే చాలా దూరంగా ఏకాంతంలో ఉంది. అక్కడ ఏం అరిచినా, ఏం జరిగినా, ఏం చేసినా, అడిగే నాదుడు కానీ, వినిపించుకునే వారు కానీ, రక్షించేవారు కానీ ఎవరూ ఉండరు - లేరు! ఎందుకంటే అది అంతే నిర్జన ప్రదేశంగా ఉంటుంది. ఏవో అక్కడక్కడ కొన్ని కొన్ని ఇళ్ళు మాత్రమే ఇండిపెంటెంట్స్‌వి కట్టబడే ఉన్నాయి. అందుకే జనసంచారం తక్కువ. నర్సింహారావు ప్రయత్నించాడు అరవటానికి. కానీ ఎవరికీ వినిపించటంలేదు అతని గొంతు ఇల్లు కూడా చాలా పెద్దది. చుట్టూ ప్రహరీ ఎత్తైన గోడలతో.... ఇనుపగేటు పూర్తిగా కవర్‌షీటుతో... ఇలా ఉంటే ఆ ముసరాయన గొంతు సౌండ్ బయటకు ఎలా వినిపిస్తుంది? ఆందుకే వినిపించటం లేదు అరిచినా బయటికి.

"ముసలాడా అరవకా ఏడవకా పడుండు. నీ కొడుకు నిన్న వెతుక్కుంటూ వస్తాడు. అప్పుడు నేనే వాడిని కతమ్ చేసి, నీ నుంచి కొన్ని పనులు కావాలి అవి చేయించుకొని వదిలేస్తాను. అందాకా కుక్కిన పేనులా పడుండు. అరిచావో, నోట్లో గుడ్డలు, ముక్కులో దూదులూ కుక్కేస్తా! చచ్చి ఊరుకుంటావు." అంటూ హెచ్చరించి బయటికి వచ్చి గదికి తాళం బిగించాడు సుశీల్.

అటువైపు ఉన్న ఓ విడిగదిలో తల్లీ మామ్య కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఏదో సీరియస్‌గా సుశీల్ అక్కడికి వచ్చాడు. అతన్ని చూసి ఆనందంగా "అనీల్‌ని తీసుకొచ్చావా? అంటూ అడిగారు. సుశీల్ ఆనందంగా వికటంగా విలన్‌లా ఓ పెద్ద నవ్వు నవీ... " వాడిని కాదు, వాడి అబ్బని తీసుకొచ్చాను. ఆ గదిలో బందించి వచ్చాను. ఇదిగో ఈ తాలాలు వేసి వచ్చాను. అంతే కాదు. కుర్చీలో కూలేసి గట్టిగా బంధించి మరీ వచ్చాను" అంటూ పెద్ద గొప్ప ఘనకార్యం చేసిన వాడిలా చెప్తుంటే, అతని మామ గోపాలంకి చాలా కోపం వచ్చింది. రెచ్చిపోయాడు.

"ఏరా జేలా... నీకు మేము చెప్పిందేమిటి? నీవు చేసుకుకొచ్చిందేమిటి? ఈ ముసలాడు ఎందుకు మనకు? అనీల్? అనీల్‌గాడే కావాలి మనకు అర్జెంటుగా, వీడితో మనకేం పని? అప్పుడెలాగు?" చాలా కంగారు, టెన్షన్ పడుతూ అడిగాడు గోపాలం.

"వాడు నాకు కనిపించలేదు. అందుకే వాడి అబ్బని ఎత్తుకొచ్చా. వీడికోసమయినా వాడు రాకచస్తాడు? అప్పుడు లేపేద్దాం. తండ్రీ కొడుకులిద్దర్నీ కలిపి, మన పని పూర్తికాకానే."

"నీ ఆలోచనా, సలహా, వాకువద్దు... మేం చెప్పిందే చెయ్యరా అంటే నీవు చేస్తున్నదేమిటి? మా ప్లాన్ ఏమిటో నీకు తెలుసా?"

“తెలీదు... ఇంత వరకు నేను మిమ్మల్ని అడగను లేదు. అడిగిన కొన్నిసార్లు కూడా మీరు చెప్పనూ లేదు. ఇంతకీ మీ ప్లాన్ ఏమిటీ? అంటుంటే, గోపాలం కోపంగా అన్నాడు,”

“ఏం వేళాకోళంగా ఉందా? పీకెల మీదకు వచ్చింది పరిస్థితి... నీకేం తెలుసు? ఇంకా చిన్నపిల్లాడిలా మాట్లాడున్నావు... ఇప్పుడెలాగే అక్కా?... నీ కొడుకు చేసిన నిర్వాహం విన్నావుగా ఏం చేద్దాం?” అంటూ నీరజని అడిగితే “ఏం కంగారుపడకు, వాడెలాగూ తండ్రిని వెతుక్కుంటూ ఇక్కడికే వస్తాడు,” అంటూ ధైర్యం చెప్పింది.

“అలా అనీ ఎలా గెస్ చేస్తున్నావు?”

“ఎందుకా? మొన్న ఊహని సుశీల్ బెదిరించాడు. అదిరించాడు. తన లవ్ గురించి చెప్పి అనీల్ అంతు చూస్తాననీ

**(సశేషం)**

విజేత, పుట : 11, జి. రామలక్ష్మి - హైదరాబాదు

**మహిళ - డైలీసీరియల్ - 90**

**మిస్టరీ**

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్.***

***(ఇక చదవండి)***

‘‘ఎందుకా? మొన్న ఊహని సుశీల్ బెదిరించాడు. అదిరించాడు. తన లవ్ గురించి చెప్పి అనీల్ అంతు చూస్తానని కూడా చెప్పాడుకదా... ఆ అమ్మాయి వెళ్ళి అతనికి చెబుతుంది ఖచ్చితంగా. అతను అనుకుంటాడు అపుడు... ‘నన్ను ఎత్తుకెళ్ళాలని వచ్చేసరికి నేను లేకపోవడంతో అదే కోపంతో వాడే నాన్నను ఎత్తుకెళ్ళి దాచివుంటాడు’ అని అతనూ ఆలోచిస్తాడు. ఆవేశపడ్తాడు. కోపంలో అనాలోచింతగానే ఈ గహలోకి అడుగుపెడతాడు. అపుడు దొరికిపోతాడు మనకి. ఇంక తప్పించుకోలేడు తనకు పడే శిక్ష గురించి, ఇంక అతని బ్రతుకూ తండ్రి బ్రతుకూ అంతటితో ఫినిష్’... అంటూ వివరంగా తన ఆలోచనంతా చెప్పింది.

‘నిజంగా అలాగే జరుగుతుందంటావా అక్కా? ఒకవేళ జరగకపోతే...’

‘ఛీ నీ బ్రతుకుమీద నిప్పులు పొయ్య! ఎప్పుడూ నీ అనుమానాలు అపశకునపు మాటలే తప్పనిసరిగా ఆలోచించలేవా? అనిల్ వస్తాడు. సుశీల్ వాడిని నాలుగు తంతాడు. కసి తీర్చుకుంటాడు. తన ఊహను వాడి ఊహగా చేసుకుంటాడు. దట్సాల్! అంతే! అక్కమాటకీ తిరుగులేదు. పద, పోయి ఆ ముసలాడిని చూసొద్దాం’ అంటూ లేస్తుంటే...

‘వద్దక్కా... వద్దు. నీవు ఆడ మనసుతో మనిషివి మారిపోయి కరిగిపోతే....’ గోపాలం వారించబోతుంటే...

‘హుఁ ... ఇంకా కరగడానికి ఏముంది? కాలిపోయిన వత్తి కాలిపోగా మిగిలిన మైనపుముద్ద లాంటిదాన్ని నేను! ఇంకా ఏం కరుగుతాను? కరిగేందుకు ఏముంది నాలో?’ అంటూ ముందుకు సాగింది. వెనకే సుశీల్ గోపాలం వచ్చారు. సుశీల్ తలుపులు తెరిచాడు. నర్సింహారావు అటువేపుగా తలతిప్పి కూర్చుని వున్నాడు. వెనక్కి తలుపు వైపుకి

చూడాలంటే కూడా చూడలేదు. నీరజ నవ్వింది. కొడుకుకేసి చూసి గర్వంగా చూసుకుంది. 'ఏంటమ్మా నవ్వుతున్నావు? అలా చూస్తున్నావు?' సుశీల్ అడిగాడు తల్లిని. ఏంలేదు. నీ తెలివికి గర్వం నవ్వు, రెండూ వచ్చాయి. వాడిని అటుతిప్పి కూర్చోబెట్టి తాళ్ళతో గట్టిగా బంధించి వస్తే గర్వం కలిగింది నీ తెలివికి' అంటూ మెచ్చుకుంటూ నర్సింహారావు ముందుకు వచ్చింది. ఆమె వెనకే గోపాలంకూడా ముందుకు వచ్చాడు. నీరజని చూడగానే నర్సింహారావు ఆశ్చర్యపోయాడు. షాక్ తిన్నాడు. నోటమాట పెగల్లేదు. ఆశ్యర్యంతోపాటు ఆనందం, ధైర్యమూ, రెండూ కలిగాయి. నోరుపెగల్చుకొని వణుకుతున్న కంఠంతో ... 'నీరజా... నువ్వా?' అన్నాడు.

'ఆహాఁ ... ఫర్వాలేదే.. మనిషినీ గుర్తుపట్టారు. పేరూ గుర్తుపట్టారు. వెరీగుడ్ మెమెరీ. ఫర్వాలేదు. ఈ వయసులోనూ బాగా జ్ఞాపకశక్తి వుందన్నమాట. బుర్ర బాగానే పనిచేస్తోందన్నమాట. ఎందుకు చెయ్యదు? కోట్లబలం... ధనబలం? అదంతే...' వ్యంగ్యంగా అంటూంటే... నర్సింహారావు అదోలాచూస్తూ 'ఏమిటి నీరజా?... నేనే నీ నర్సింహారావుని మర్చిపోయావా?'

'ఆ మర్చిపోయాను... నిన్నూ... నీ జ్ఞాపకాలను నీ వాగ్దానాలను, నీ మాటలను, నీ రూపాన్ని. నిన్ను నేను గుర్తుంచుకునేలా ఏదీ చేయలేదు... ఒక్క అపనింద... పెళ్ళికాని తల్లీ అని తప్ప.

**(సశేషం)**

**విజేత, మే 11 2002, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

**మహిళ - డైలీసీరియల్ - 91, 92**

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్.***

***(ఇక చదవండి)***

'ఆ మర్చిపోయాను... నిన్నూ... నీ జ్ఞాపకాలను నీ వాగ్దానాలను, నీ మాటలను, నీ రూపాన్ని. నిన్ను నేను గుర్తుంచుకునేలా ఏదీ చేయలేదు... ఒక్క అపనింద... పెళ్ళికాని తల్లీ అని తప్ప.

'నీరజా'

'అవును... నీవల్ల నేను చాలా కష్టాలు పడ్డాను. వీథిన పడ్డాను. నిందలు - అపనిందలు మోసాను. ఆఖరికి నీవల్లనే నవమసాలు మోసి ఈ సుశీల్‌ను కన్నాను. నీవు నాకు మిగిల్చింది ఈ గుర్తులే! ఓ మాంచి ప్రేమికుడిగా, ఆప్తుడిగా కాక, ఓ మోసగాడిలా, ఓ కసాయివాడిగా మాత్రమే నీవు నాకు గుర్తున్నావు. అందుకే నీకీ శిక్ష నేను వేస్తున్నాను.'

'శిక్షా?'

'అవును... శిక్షే.'

'చూస్తావుగా...'

'ఈ సుశీల్ నన్ను అనవసరంగా తీసుకొచ్చి బంధించి హింసిస్తున్నాడనుకున్నాను. నిన్ను చూడంగానే ప్రాణం లేచి వచ్చింది. నన్ను రక్షిస్తావని... కానీ నీవే వాడిచేత ఇలా చేయించి ఆనందిస్తున్నావని తల్చుకుంటేనే బాధగా ఉంది. ప్లీజ్ నీరజా వాడికి నేనెవరో చెప్పి విడిచిపెట్టు...' అంటూ నర్సింహారావు బ్రతిమాలాడుకుంటుంటే... నీరజ వికటంగా దొంగల రాణిలా నవ్వి, పోజిస్తూ...

'వాడికి అంతా తెలుసు! ఒక రోజు నిన్నూ అనిల్‌ను మేము కారులో వెళ్తూంటే చూసాము. అనిల్‌ను చూపించి అతను నా ఫ్రెండు, మా కాలేజీలోనే చదువుతున్నాడు. అని

సుశీల్ చెప్పాడు. ఆ పక్కనే వున్న నిన్ను నేను చూసాను. ఏ.సీ. కారులో మీరు, కాలినడకన పుట్‌పాత్‌మీద మేము. మా ఈ లెవల్ అదీ.. మీ లెవల్ ఇదీ... నిన్ను నమ్ముకున్నందుకు అని ఎంతో బాధపడ్డాను. విచారించాను. ప్రేమ కోసం నేను పెళ్ళికోసం మరొకామె, ప్రేమకు చిహ్నంగా పుట్టిన బిడ్డకు అపనిందలు, దరిద్రాలు, పెళ్ళికి చిహ్నంగా పుట్టిన బిడ్డకు ఆస్తులు, ఏ.సి. కారులు, అంతస్థులు, నాకు చాలా కోపం బాధ వువ్వెత్తున కలిగాయి. అందుకే నీమీద పగ సాధించడానికే నా కొడుకును ఒక పావులాగా వాడుకున్నాను. వాడిచేత ఏ తల్లీ నేర్పించనివీ, చేయనివీ వాడికి నేర్పించి చేయిస్తూ నీ మీద కక్ష తీర్చుకుంటున్నాను.'

'ఏం చేస్తా? చంపేస్తా? పోలీ అలాగే కక్ష తీర్చుకో.. కానీ అనీల్ జోకికి మాత్రం పోకండి. పాపం వాడు ఇప్పటికే చాలా కష్టాలు అనుభవిస్తున్నాడు. నిజానికి నీకు నేను ఆనాడు ఎలాంటి ద్రోహం చెయ్యాలని అనుకోలేదు. అనుకోకుండా పరిస్థితుల ప్రభావం వల్ల, వత్తిడి, బలవంతం, వల్ల మా పెళ్ళి జరిగిపోయింది. విషయం నీకు తర్వాత, మా పెళ్ళి గురించి చెప్దామని వచ్చాను. కానీ మీరు ఇల్లు ఖాళీచేసి ఎటో వెళ్ళపోయారని ఆ చుట్టుప్రక్కలవాళ్ళు చెప్పారు' అంటూంటే...

'ఇది ప్రతి సినిమాలోనూ ఇద్దరు ఆడాళ్ళను కట్టుకోవాలని, వాడుకోవాలని చూసిన, మగాడు చెప్పే మాటలే డైలాగ్‌లే.. విని.. విని బోర్ కొడుతోంది. ఏవెధవా తను మోసం చేసిన స్త్రీ ఎదురుపడగానే నిజం మాత్రం చెప్పడు. చెప్పలేడు... ఇలాంటి సినిమా రొటీన్ డైలాగ్స్ చెప్తారు. తప్పించుకోవాలని... అవెందుకు గానీ, ఇప్పుడు నీ సంగతి నీ కొడుకు సంగతి చూసుకో... '

'ఏం చేస్తావు'

**(సశేషం)**

## విజేత, మే 12 2002 , జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 93

## మిస్టరీ

*జరిగినకథ: కాలేజీ రిఒపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్.*

*(ఇక చదవండి)*

'ఇది ప్రతి సినిమాలోనూ ఇద్దరు ఆడాళ్ళను కట్టుకోవాలని, వాడుకోవాలని చూసిన, మగాడు చెప్పే మాటలే డైలాగ్‌లే.. విని.. విని బోర్ కొడుతోంది. ఏవెధవా తను మోసం చేసిన స్త్రీ ఎదురుపడగానే నిజం మాత్రం చెప్పడు. చెప్పలేడు... ఇలాంటి సినిమా రోటీన్ డైలాగ్స్ చెప్తారు. తప్పించుకోవాలని... అవెందుకు గానీ, ఇప్పుడు నీ సంగతి నీ కొడుకు సంగతి చూసుకో...'

'ఏం చేస్తావు? ఏం చేయబోతున్నావు? అయినా వాడు నీకు అదనంత చోట ఒక విధంగా సేఫ్టీ ప్లేసులోనే వున్నాడు. ఒకందుకు వాడికి అలాంటి పరిస్థితి కలగటమూ ఆ దేవుడు చేసిన మేలే. నీలాంటి కిరాతకులు చేతిలో పడకుండా...'

'ఎలా పడడు? ఎందుకు పడడు? చూద్దువుగానీ కాసేపటికల్లా!' అంటూంటే... నర్సింహారావు మనసులో నవ్వుకున్నాడు. 'పిచ్చిది వాడు ఇంకా బయట వున్నాడనుకుంటోంది. నన్ను వెతుక్కుంటూ ఇక్కడు రాకపోతాడా నా బిడ్డ అని, కానీ వాడు నాలుగ్గోడలమధ్యా వున్నాడని వీళ్ళకేం తెలుసు? అనుకున్నాడు.

'పిచ్చివాడు ఎందుకో నవ్వుకుంటున్నాడు. ఏజ్ బార్ అయ్యిందిగా! అందుకేనేమో! నవ్వుకోని.. కాసేపటికి వాడు కూడా వచ్చి ఇరుక్కుంటే అపుడు నవ్వులే కాదు ప్రాణాలే ఎగురుతాయి గాల్లో...' ఆమె మనసులో అనుకుంటూ అదోలా నవ్వింది.

గోపాలం అక్కని చూస్తూ మీసాలు మెలేసాడు. 'వీడి అంతు నే చూస్తాలే ఇంకా' అన్నట్లుగా, సుశీల్ తల్లినీ మామనీ గర్వంగా చూసాడు. 'మంచిపనిచేసానా? అన్నట్లుగా! ఈలోగా ఇంటి ముందు ఓ పోలీస్‌వ్యాన్ ఓ బైక్ వచ్చి ఆగాయి. వ్యాన్‌లో నుండి పోలీసులు చాలామంది బిలబిలా దిగివచ్చి సుశీల్ చుట్టూ నిలబడ్డారు. వెనకే శ్రీధర్ వచ్చాడు. 'అరెస్ట్

హిమ్' అన్నాడు. అతన్ని అరెస్ట్ చేస్తుంటే నీరజ, గోపాలం బిత్తరపోయారు. నర్సింహారావు 'రండి ఇన్‌స్పెక్టరుగారూ ఆ వెధవ నన్ను ఎత్తుకొచ్చి ఇక్కడ కట్టేసి నానా హింసలూ పెడుతున్నాడు. ఇదంతా అనిల్ మీద పగతోనే చేస్తున్నామంటూ అతను నన్ను వెతుక్కుంటూ రాగానే ఖతమ్ చేస్తామంటూ భయపెడుతున్నారు ఈ వెధవలు ముగ్గురూ కలిసి. మీరు సమయానికి వచ్చారు. నన్ను, నా బిడ్డనీ రక్షించండి. మా మీద పగతో కాలేజీ స్టూడెంట్ కాబట్టీ వీడే మైఖేల్‌ని కూడా ఆరోజు చంపి మావాడి మీద పెట్టి వుంటాడు. మీరు ముందు వాడి అంతు చూడండి. అన్ని నిజాలూ బయటకి వస్తాయి. అంటూ తన బాధను చెప్పుకున్నాడు. ఆయన కట్లు విప్పారు పోలీసులు. మీ అనీల్‌కి ఏమీ కాలేదు. కాదుకూడా. అదుగో అతను కూడా ఇక్కడికే వచ్చాడు.' అంటూ శ్రీధర్ చెప్పాడు. 'నాన్నా అంటూ వచ్చి అనిల్ తండ్రిని కౌగలించుకున్నాడు.

'అనిల్! నువ్వు ఎలా?... ' అంటూ నర్సింహారావు ఆశ్చర్యపోతుంటే మొదటిసారి అనుమానస్పదంతో వీళ్ళను అరెస్టుచేసి కోర్టు ముందు నిలబెట్టాను. కానీ మళ్ళీ కోర్టు పిలుపూ, డేటూ వచ్చేలోగా ఇచ్చిన డేటు గడువు వుందికదా...

**(సశేషం)**

**విజేత, మే 13 2002, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మహిళ - డైలీసీరియల్ - 96

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్.***

***(ఇక చదవండి)***

అనిల్! నువ్వు ఎలా?... ' అంటూ నర్సింహారావు ఆశ్చర్యపోతుంటే మొదటిసారి అనుమానస్పదంతో వీళ్ళను అరెస్టుచేసి కోర్టు ముందు నిలబెట్టాను. కానీ మళ్ళీ కోర్టు పిలుపూ, డేటూ వచ్చేలోగా ఇచ్చిన డేటు గడువు వుందికదా... 'నాన్నా...!' అంటూ వచ్చి అనీల్ తండ్రిని కౌగిలించుకున్నాడు.

'నీవు ఎలా.. ఎలా... !' అంటూ ఆశ్చర్యపోతూంటే

'మొదటిసారి అనుమానంతో వీళ్ళను అరెస్ట్ చేసి కోర్టు ముందు నిలబెట్టాను. కానీ, మళ్ళీ కోర్టు పిలుపూ, డేటూ, వచ్చేలోపల ఇచ్చిన డేటుకు ఇంకా గడువు వుంది కదా.. ఈలోగా సిన్సియర్‌గా, బాగా సీరియస్‌గా, రాత్రింబగళ్ళు ఇన్‌వెస్టిగేషన్ చేసి, మరో గ్యాంగ్‌ని పట్టుకున్నాను. ఈ కేసు మీదే! ఇంట్రాగేషన్‌లో వీళ్ళ గ్రూపు నిజాయితీ బయటపడి ఈ సుశీల్ గ్రూపు దొరికిపోయింది. మీరనుకున్నట్లు మైఖేల్ ఆరోజు చావలేదు... ఈరోజు చంపబడ్డాడు. అదే ఈ సుశీల్ చేతిలో... అందుకే ఇతన్ని అరెస్టు చేస్తున్నాం...' అంటూ లాక్కెడుతోంటే నీరజా, వాళ్ళ తమ్ముడు గోపాలం, వాళ్ళ కాళ్ళకు అడ్డంపడి, సునీల్‌ని వదిలేయండి.

వాడిదేం తప్పులేదు. వాడు చిన్నపిల్లాడు. పాపం! నా బాధనీ, నా దుఃఖాన్నీ, నాకు జరిగిన అన్యాయాన్నీ భరించలేకా నేనాడించినట్లు ఆడాడు. నేను చెప్పిందల్లా చేసాడు. వాడదేమీ తప్పులేదు...' అంటూ వెంటపడే వాళ్ళని పోనివ్వలేదు.

'చూడమ్మా... ఇతను ఈ ఉదయం మైఖేల్‌ని చంపేసాడు. ధారుణంగా హత్యచేసి వచ్చి ఇంట్లో దాక్కున్నాడు.' అంటూ శ్రీధర్ అంటూంటే సుశీల్ ఆశ్చర్యపోయాడు.

నేనలాంటి పనేం చెయ్యలేదు! ఒట్టు! అతన్ని కొండమీద బంధించి నా ఫ్రెండ్సుని కాపలా ఉంచాను. ఎందుకలా చేసానంటే, ఆరోజు అనీల్‌ని, అనీల్ గ్రూపు వాళ్ళనీ, ఇతన్ని

తలమీద కొట్టి తలకు గాయిం అవగా, రక్తం బాగా కారీ మైకం వచ్చి రక్తం మడుగులో పడిపోతే చనిపోయినట్లుగా మైఖేల్‌పై నేను ఏడుస్తూ నటించి, ఆ తర్వాత వాళ్ళు పారిపోగానే ఇంటికి తీసుకువచ్చి, మైఖేల్ చికిత్స ఇప్పించి మామూలు మనిషిని నేనే చేసాను. అలా చచ్చిపోయినట్లూ, శవం అన్నట్లూ, నమ్మించింది, వాళ్ళను టెన్షన్‌కి, భయానికీ, అశాంతికీ గురిచేసి కాలేజీకి రాకుండా చేస్తే ఊహ నా దగ్గరై నాకు చేరువవుతుందని ఆశతో! అంతేకానీ నేను ఈ రోజు మైఖేల్‌నేమీ చంపలేదు! మీదంతా అబద్ధం కావాలంటే నాతో రండి. కొండమీద మైఖేల్‌నీ నా ఫ్రెండ్స్‌నీ చూపిస్తాను. అంతే కానీ నేనేం మర్డర్ చెయ్యలేదు...' సుశీల్ అంటూంటే

'వెధవా, ఖూనీ చేసింధికాకా, కథలూ, కాకరకాయలూ, చెప్తున్నావా...' అంటూ లాఠీతో నాలుగు తగిలించాడు శ్రీధర్. సుశీల్ గిలగలా కొట్టుకున్నాడు. తల్లి ప్రాణం అది చూసీ తట్టుకోలేక పోయింది. విలవిలలాడి పోయింది. ఆమాంతం వచ్చి శ్రీధర్ కాళ్ళను చుట్టేసింది. 'వాడిని వదిలేయండి! వాడిదేం దోషం లేదు. ఇవన్నీ వాడిచేత చెప్పించి, చేయించింది మేమే ఇన్‌స్పెక్టర్‌గారూ.. ఈ తప్పంతా మాదే.. మేమే ఆడించాము. పాపం అమ్మా! మామయ్యా అంటూ వాడు మేం ఎలా చెప్పే ఆలాచేశాడు.

**(సశేషం)**

## విజేత, మే 14 2002, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 95

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్.***

***(ఇక చదవండి)***

ఆమాంతం వచ్చి శ్రీధర్ కాళ్ళను చుట్టేసింది. 'వాడిని వదిలేయండి! వాడిదేం దోషం లేదు. ఇవన్నీ వాడిచేత చెప్పించి, చేయించింది మేమే ఇన్‌స్పెక్టర్‌గారూ.. ఈ తప్పంతా మాదే.. మేమే ఆడించాము. పాపం అమ్మా! మామయ్యా అంటూ వాడు మేం ఎలా చెప్పే ఆలాచేశాడు. అంతే! నాబిడ్డ ఏ నేరం చేయలేదు. ఈ హత్యచేసింది నాతమ్ముడు. చేయించింది నేనూ. అందుకే అది అనీల్ మీదకు తోసేయాలనే ప్లాన్‌చేసే, అనిల్‌ను తీసుకువచ్చే వంకతో ఇవన్నీ వీడికేం చెప్పకుండా, తెలీయనీయకుండా సుశీల్‌ను ఆవంకతో ఉదయమే పంపిచేశాం.'

'అవును ఇన్‌స్పెక్టరుగారూ.. నేనే ఆ పని, అక్క పగతీర్చుకోవడం కోసం చేసివచ్చాను. వీళ్ళంతా భోజనాలకు రాగానే చాటుగా వెళ్ళి ఆ పని పూర్తిచేసుకువచ్చాను. ఈలోగా సుశీల్ అనీల్‌ను తెస్తే ఈ నేరం అతని మీద రుద్దేయాలని మేమిద్దరం ప్లాన్ చేస్తాం. అందుకే ఇంతవరకూ పాపం సుశీల్‌కే తెలియదు. మైఖేల్ నాచేత ఉదయమే చంపబడ్డాడని... ఈ నేరం మాది. శిక్ష కూడా మాకే పడాలి. వాడిని వదిలేసి మా ఇద్దర్నీ పట్టుకుని వెళ్ళండి. పెద్దలంకదా అని విలువిస్తే ఆ మర్యాదను కాపాడుకోకుండా, వాడి జీవితంతోనూ, వాడి భవిష్యత్తుతోనూ ఆడుకున్నాం అంటూంటే...

'మీరెవరెవరు నిందితులో, మీరెవరెరికి ఏ యే శిక్షలు విధించాలో లేదా, విడిచిపెట్టాలో అదంతా కోర్టు నిర్ణయిస్తుంది. మా వంతు దోషులకు పట్టుకునేంత వరకే! శిక్షలు అమలుపరిచేది న్యాయ విచారణ జరిపేది కోర్టు. మీ ముగ్గురూ రాకతప్పదు...' అంటూ నిర్దయగా ముగ్గుర్నీ అరెస్టుచేసి, శ్రీధర్ తీసుకెళ్ళాడు. అనిల్ తన బైకుమీద తండ్రి నరసింహారావును ఎక్కించుకుని బయలుదేరాడు.

ఇంటి ముందు బైక్ ఆగింది. అనిల్, నరసింహారావు దిగి ఇంట్లోకి వస్తుంటే వాణీ, కామేశ్వరరావు ఆశ్చర్యంతో ఆనందంతో ఎదెరు వచ్చారు. ఆప్యాయంగా అన్నయ్యను నిమిరాడు కామేశ్వరరావు. వాణి ఆనందంగా 'బావగారూ... మీకేం కాలేదుకదా? ఆ వెధవలు మిమ్మల్ని ఏం చెయ్యలేదు కదా!' అంది.

'లేదమ్మా! ఈలోగానే శ్రీధర్. అనిల్, పోలీసులతో సహా అక్కడికి వచ్చి నన్ను రక్షించారు.' అంటూ జరిగిందంతా చెప్పారు.

'పోనీలే అన్నయ్యా! మీరిద్దరూ కులాసాగా తిరిగివచ్చారు. మాకు అంతేచాలు... మీరిద్దరికీ ఏం జరుగుతుందో, ఏమవుతారోనని చాలా భయపడ్డాం... మీరు క్షేమంగా తిరిగిరావాలని మొక్కుకోని దేవుళ్ళంటూ లేరు మాకు' కామేశ్వరరావు అన్నాడు. అందరూ ఆనందంగా కబుర్లు చెప్పుకొని భోజనాలకు కదిలారు.

శ్రీధర్ ఊహకి అంతా వివరంగా చెప్పాడు. సుశీల్ వాళ్ళని అరెస్టుచేసినట్లు, రేపు కోర్టులో కేసుంది బోనెక్కుతారు వాళ్ళు. అంటూ కూడా చెప్పాడు. ఊహకి చాలా ఆనందం కలిగింది. అన్నయ్య చెయ్యందుకుని మొత్తానికి సాధించావు అన్నయ్యా! పట్టుదలా, దీక్షా, కృషీ, వృత్తిపట్ల భక్తీ, ఇవన్నీ నిన్ను చూసే నేర్చుకోవాలి ఎవరైనా... నీ వుద్దేశ్యంలో అనిల్, అతని ఫ్రెండ్స్ నిర్దోషులనేకదా! చలా థాంక్స్!' అంది ఆనందపడిపోతూ. చెల్లిలి ముఖంలో అంత ఆనందం, ఉత్సాహం, సంతోషం, యాక్టివ్‌నెస్ చూసి ఎన్నాళ్ళయిందో.. అనుకున్నాడు మనసులో.

**(సశేషం)**

విజేత, మే 15 2002, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## మహిళ - డైలీసీరియల్ - 96

## మిస్టరీ

***జరిగినకథ: కాలేజీ రిఓపినింగ్ రోజున కాలేజీకి వచ్చిన అనిల్ ఊహ పక్కన ఒక ఇన్‌స్పెక్టర్‌ను చూసి భయపడి పారిపోతాడు. అది ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ దృష్టిలో పడుతుంది. దాంతో అనిల్ గురించి ఎంక్వయిరీ ప్రారంభిస్తాడు. మైఖేల్ తండ్రి రాసిచ్చిన కంప్లయింట్ ప్రకారం చర్యతీసుకునేందుకు ఉద్యుక్తుడౌతాడు శ్రీధర్.***

***(ఇక చదవండి)***

మొత్తానికి సాధించావు అన్నయ్యా! పట్టుదలా, దీక్షా, కృషీ, వృత్తిపట్ల భక్తీ ఇవన్నీ నిన్ను చూసే నేర్చుకోవాలి ఎవరైనా... నీ వుద్దేశ్యంలో అనిల్, అతని ఫ్రెండ్స్ నిర్దోషులనేకదా! చలా థాంక్స్!' అంది ఆనందపడిపోతూ. చెల్లిలి ముఖంలో అంత ఆనందం, ఉత్సాహం, సంతోషం, యాక్టివ్‌నెస్ చూసి ఎన్నాళ్ళయిందో.. అనుకున్నాడు మనసులో. అదే మాట అన్నాడు కూడా! 'నీవిలా సంతోషంగా ఎప్పటికీ వుండాలంటే ఏంచెయ్యాలమ్మా?' అంటూ నీకు తెలియదా అన్నయ్యా! నాకేం కావాలో, ఎవరు కావాలో?'

'తెలివైనదానివే... చదువు పూర్తికాని.. నీవు కోరుకున్నది నీకు. నా బాధ్యతగా తెచ్చిస్తా!! అన్నాడు తనూ నవ్వుతూ

శ్రీధర్ అందరినీ కోర్టుకు హాజరుపరిచాడు. న్యాయవిచారణ జరుగుతోంది మొదటి నుంచీ సబ్‌మిట్ చేసిన అందరి పేర్లూ వరుసగా పిలుస్తూ విచారణ జరిపారు జడ్జి. అందరూ ఎవరు చెప్పాల్సింది వారు చెప్పారు.

సుశీల్ రకరకాల గొంతులు మార్చి తన తల్లీ మామయ్యలు చెప్పినట్లుగానే తను, తన ఫ్రెండ్సూ కలిసి అనిల్‌ను భయపెట్టి డబ్బు లాగామని, లేదంటే ఈ హత్య మేము కళ్ళారా చూసాము. పోలీసులకు నిన్ను పట్టించేస్తాము' అంటూ రోజు రాత్రిపూట మేమే ఫోన్లు చేసి భయపెడ్తూ డబ్బు గుంజామంటూ చెప్పాడు. అంతేకాదు. మైఖేల్ తండ్రి యూసఫ్‌లా కూడా మేమే ఫోనుచేసి భయపెట్టాం. డబ్బు లాగటానికి, అతన్ని టెన్షన్ పెట్టడానికీ, ఊహని నా సొంతం చేసుకోవడానికే మైఖేల్‌ని నేనే వెనక నుంచి కొట్టి రక్తంలో అతనుండగా, మైకం కమ్మి పడిపోగా, వీళ్ళు చూడడం, భయపడి పారిపోవడం, చూసి అది ఓ అవకాశంగా భావించి మైఖేల్ చనిపోయినట్లుగా మీదపడి ఏడ్చాను. వాళ్ళంతా పారిపోగానే అతనిని నేనే మాయం చేశాను. వీళ్ళు రౌడీలను నియమించి మాట్లాడుకోవడం, హత్య చేయించాలనుకోవడం, టైము పెట్టుకోవడం నాకు తెలిసి, నేనే మందాపనిచేసాను. అప్పటికీ ఇంకా ఆ రౌడీలు రాలేదు. నేను మైఖేల్‌ను దాచానే కానీ చంపలేదు అంటూ సుశీల్ తను చేసిన తప్పులన్నింటినీ ఏమీ దాచకుండా చెప్పేశాడు.

నీరజ కూడా, నర్సింహారావుమీద ఉన్న పగతోనే తనకీ తనకొడుక్కీ అతను అన్యాయం చేసాడనే, కక్షతీర్చుకోవాలని ఈ గేమ్ అంతా తన కొడుకుచేత తనే ఆడించానని ఒప్పుకుంది. అనిల్‌ని ఇరికించి అతని తండ్రికి ఉసురుపెట్టాలనే మైఖేల్‌ని తన తమ్ముడిచేత చంపించి, ఈ కాలేజీ పిల్లలను రాజకీయనాయులు, సినిమావాళ్ళు, గూండాలు, రౌడీలు ఉపయోగించుకున్నట్లే తను వెనుక వుండీ నాటకం ఆడి వాళ్ళను పావుల్లా ఉపయోగించుకున్నాం' అంది.

ఇదంతా కూడా అంత సులభంగా ఒప్పుకోవడానికి కారణం కన్నతల్లి మమకారం! కడుపుతీపి!! సుశీల్ పక్కడ శిక్షపడుతుందోననే భయంతోనే అంతా ఒప్పేసుకుంది అందరిముందూ.

గోపాలం కూడా, తనకి ముందు, వెనకా, అక్కా, సుశీల్ తప్ప ఇంకెవరూ లేరని, అక్క చిన్నతనంలోనే ఈ నర్సింహారావు వుచ్చులోపడి జీవితం నాశనం చేసుకుని పెళ్ళికాని తల్లిగా మిగిలిపోయి బాధలూ, కష్టాలూ, ఎన్నో అవమానాలు అనుభవించిందనీ, అందుకే ఆమె సుఖం సంతోషం కోసం, ఆమె కసి, పగ చల్లార్చడం కోసం ఆమె ఏం చెప్పినా చేశానంటూ ఒప్పుకున్నాడు. ఈ హత్య తనే చేసానంటూ ఒప్పుకున్నాడు.

అందరికీ విచారించాక, ఈ ముగ్గురికీ తగిన శిక్షను విదించి, మిగతా వారిని హెచ్చరింఛి మందలించి వదిలేయడం జరిగింది కోర్టు తీర్పులో.

అనిల్, ఊహ, ప్రవీణ్, స్వప్న, పవన్ రోజా, అందరూ ఆనందంగా చేతులు కలుపుకున్నారు. కోర్టు జనాలు అనేది కూడా చూసుకోకుండా తుళ్ళపడుతూంటే అక్కడున్న పెద్దలు వారించారు.

'ఆఁ ఆ... తొందరపడవద్దు. ముందు చూపు ముఖ్యం. చదువులు కానీయండి. కౌగిలింతలకేం కంగారు?' అంటూ నవ్వుకుంటూ చేతులు కలుపుకుని సంతోషంగా బయటికి నడిచారు. తను చేపట్టిన కార్యక్రమం ఇంత తొందరగా, సులభంగా ముగుస్తుందని ఊహించని శ్రీధర్ అలా ముగిసేసరికి ఎంతో ఆనందంగా, గర్వంగా ఫీలయ్యాడు. అందరి అభినందనలూ అందుకుంటూ ముందుకు నడిచాడు.

(సమాప్తం)

xxxxxxxxxxxx